ఉపనిషత్సుధ

- చర్ల గణపతిశాస్త్రి



ఆధ్యాత్మిక గ్రంథ నిలయం
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం - 533101.

ఓమ్

సరస్వత్యై నమః

హరిః ఓమ్

ఆర్ష విజ్ఞాన పరిషత్తు

ఉపనిషత్సుధ

మొదటి యంజలి భాగము-1

ఈశావాస్య కేన కఠ ప్రశ్నోపనిషత్తులు

మూల తాత్పర్య పద్యానువాద సహితము

★

చర్ల గణపతిశాస్త్రి

ఉపక్రమణిక

మన భారతీయ విజ్ఞానమున కంతకు మూలము వేదములు. శబ్దాకారమును బొందిన జ్ఞానములె వేదములు. వేదములను శ్రుతు లనియు నందురు. పరమేశ్వరుని నిశ్వసితము లగు వేదములు సమాధ్యవస్థ యందు ఋషులచే శ్రుతము లగుటవలన శ్రుతు లనియుఁ బిలువఁ బడెను. ఈ శ్రుతిమంత్రములను దర్శించిన ఋషులు మంత్రద్రష్టలని పిలువఁ బడిరి. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణ వేదము అని వేదములు నాలుగు. ప్రతి వేదము విషయమును బట్టి సంహితలు, బ్రాహ్మణములు, ఆరణ్యకములు, ఉపనిషత్తులు అని విభజిపబడెను. వేదములను పై విధముగ విభజించిన మహర్షి బాదరాయణుఁడు. వేదములను విడఁదీయుటచే వేదవ్యాసుఁడు (వేదములను విడదీసినవాఁడు) అని యతనికిఁ బేరు గలిగెను. ఈ వేదముల చివరి భాగములు ఉపనిషత్తులు. ఇవి వేదముల చివర నుండుటవలన వీనికి వేదాంతము లనియు, శ్రుతిశిరస్సు లనియుఁ బేరు గలిగినది. ఉపనిషత్తు లనఁగా అవిద్యను, అజ్ఞానమును నశింపఁజేయునవి.

ఈ యుపనిషత్తులు సర్వశిరోధార్యములై మహోదాత్తములై పరమేశ్వరతత్త్వబోధకములై యున్నవి. ఇవి వేదశాఖలనుబట్టి (౧౧౮౦) పదునొకండువందల యెనుబది. ఋగ్వేదమునకు (౨౧) ఇరువదియొక్క శాఖలు, యజుర్వేదమునకు (౧౦౯) నూటతొమ్మిది, సామవేదమునకు (౧౦౦౦) వేయి, అథర్వణవేదమునకు (౫౦) ఏబది శాఖలు. మొత్తము ౧౧౮౦ పదునొకండు వందల యెనుబది శాఖలు. ఒక్కొక్క శాఖకు ఒక్కొక్క ఉపనిషత్తు గలదు. అందు సారతరమైనవి నూటయెనిమిది. నూట యెనిమిదింటిలో ముఖ్యమైన పండ్రెండు ఉపనిషత్తులకు శ్రీశంకర భగవత్పాదులు భాష్యము రచించిరి. శ్రీవిద్యారణ్యాచార్యులు ఈనూట యెనిమిది యుపనిషత్తులకు భాష్యము రచించిరి. అందు వేదములు

మాణముగలది యాత్మ" యని దిగంబరులును అనేక విధములుగాఁ జెప్పిరి. అవి వేదబాహ్యము లగుటయేకాక పురుషార్థములకు ఉపయోగింపవు కాన అవి యాదరింపఁ దగినవి గావు.

"అసుర్యా నామ తే లోకా, అంధేన తమసాఽఽవృతాః
తాం స్తే ప్రేత్యాఽభిగచ్ఛంతి, యే కే చాత్మహనో జనాః"

అనియు ఆత్మను నిరసించు పైవారి మతమును ఈశావాస్యోపనిషత్తులోని (సూ. తాత్పర్యము, ఈశ, 3) మూఁడవమంత్రము నిరసించుచున్నది.

మఱి వేదములు పౌరుషేయములా అపౌరుషేయములా యను విషయమును గూర్చి యిచ్చట వారివారి యాశయములను దెలిపెదను. "చతుర్ముఖుని హృదయంబున ఓంకారనాదము వ్యక్తమయ్యెను. ఆ ప్రణవనాద సహాయము చే బ్రహ్మ తన నాలుగు ముఖంబులనుండి నాలుగు వేదములను కలుగఁజేసెను" అని వేదములు మానవులనుండి గాక బ్రహ్మ ముఖమునుండి పుట్టినట్టు భాగవతాది పురాణములు చెప్పుచున్నవి.

"స్వయంభూ రేష భగవాన్, వేదో గీతః స్వయంభువా
శివాద్యా ఋషి పర్యంతాః, స్మర్తారోఽస్య న కారకాః"

భగవంతుఁడు తనకుఁ దానే పుట్టినవాఁడు అనఁగా జన్మ లేనివాఁడు. ఆస్వయంభువుచేత వేదము గానము చేయఁబడినది. శివుఁడు మొదలుగా ఋషులందఱు వేదమును స్మరించినవారే గాని కర్తలు గారు అని శాస్త్రములును వేదమునకు అపౌరుషేయత్వమునే యుద్ఘాటించుచున్నవి. "పైప్పలాదము, కాలాపము, కాఠకము, జనకుఁడు, యాజ్ఞవల్క్యుఁడు, గార్గి, మైత్రేయి మొదలగు పురుషనామములు వేదములందుఁ గనిపించుటచేతను, ఆపురుషులు జననమరణములు గల

వారు గాన వారినిగూర్చి చెప్పబడిన శ్రుతులను అనిత్యపురుష నిర్మితములని చెప్పఁదగియుండుట చేతను వేదములు పౌరుషేయములే గాని యపౌరుషేయములుగావు" అని శంకించుకొని "శబ్దము నిత్యము. ఆ శబ్దరాశియగు వేదమును జదివిన దర్శించిన యాయా మనుల నామధేయములను బట్టి ఆయా వేదభాగములకు పైప్పలాదాది నామములు గలిగెను. మఱి జనకుఁడు, యాజ్ఞవల్క్యుఁడు మొదలగు పేర్లు తండ్రి మొదలగు నర్థములను బోధించు వ్యుత్పన్నపదములే గాని తత్తత్పురుషనామధేయములు గావని సమాధానము చెప్పి పూర్వమీమాంసయందు జైమిని మహర్షి వేదములు అపౌరుషేయములే యని సిద్ధాంతీకరించెను. మఱియు జ్ఞానమును బోధించుటకు ఆఖ్యాయికా రూపముగా ఆయాపేర్లు పెట్టి శ్రుతి చెప్పెనేగాని యవి జనన మరణ సహిత మానవ నామధేయములు గావనియు బుధులు చెప్పుదురు. "ధాతా—యథాపూర్వ మకల్పయత్" "బ్రహ్మ పూర్వమువలెనే సూర్యచంద్రాదులను సృజించెను" "యథర్తా వృతులింగాని నానా రూపాణి పర్యయే, దృశ్యంతే తాని తాన్యేవ యథా భావా యుగాదిషు", "ఋతువులు మాఱునపుడు పూర్వ ఋతుచిహ్నము లగు పువ్వులు కాయలు వర్షములు ఎండ చలి మొదలగునవి తిరుగ తిరుగ వచ్చినవే వచ్చుచు నట్లు గనిపించుచున్నవో యట్లే యుగయుగమందును అప్రపంచభావములే తిరుగ తిరుగ కలుగుచుండును" అని చెప్పి, వేదములను బూర్వ పూర్వ యుగము లందున్నవే తరువాత యుగములందును ఆనాదిగా వ్యక్తము లగుచుండునని శాస్త్రములు దెలుపుచున్నవి. ఇట్లు వేదములు అపౌరుషేయములని ప్రాచీన శాస్త్రములు తెలుపుచున్నవి.

ఇంక వేదములందుఁ బ్రతిపాదింపఁబడిన విషయమును గూర్చి కొంచెదిగఁ దెలిసికొందము. నివృత్తిరూపమైన మోక్ష సాధమును ఎఱుకుటకుఁ బ్రవృత్తిరూపమైన ధర్మము, ధర్మముతో గూడిన

యర్థకామములు మొదటి సోపానములై ఆవశ్యకములై యున్నవి. నివృత్తి యనగా సంసారమునందలి కోరికలనుండి మనసును ముక్తిపై మరలించుట. ప్రవృత్తి యనఁగా సంసారమందె యుండి ధర్మయుక్తములగు సత్కర్మ లాచరించుట. స్వస్వధర్మములను ఆశ్రమ ధర్మములను యథావిధిగఁ బాటించుచు నింద్రియ నిగ్రహము గల వాఁడై మనుష్యుఁడు క్రమక్రమముగా మోక్షసాధమును జేరవలసి యున్నది. అందు చే జ్ఞానమునకు సహకారులగు కర్మలు చేయవలయునని వేదములు చెప్పుచున్నవి. "త్రైగుణ్యవిషయా వేదాః" "సత్త్వరజ స్తమో రూపగుణములకు సంబంధించిన విషయములు గలవి వేదములు" అనియు గీత చెప్పుచున్నది.

వేదోక్తకర్మలు ఏదో యొక కోరికతోఁ జేయఁబడునవిగాన అవి కామ్యకర్మ లనఁబడను. ఆ కామ్యకర్మలను జేయునపుడు మనుజుఁడు ఫలాభిలాషియై యుండును. ఫలము ననుసరించి సుఖదుఃఖాది ద్వంద్వ ములకు వశుఁడై పాపపుణ్యాది బద్ధుఁడు గావలసి వచ్చును. అట్టి పాప పుణ్యాది బంధము నుండి ముక్తుఁడగుటకు నిష్కామరూప మగు మోక్షమునే పరమావధిగా గ్రహింపవలెనని యుపనిషత్తులు ఘోష లిడుచు చున్నవి.

అట్టి పరమ ప్రయోజనమగు మోక్షమును బొందుటకుఁ దన స్వరూపమును ఆనందరూపమగు పరమేశ్వరు స్వరూపమును ఆత్మ తత్త్వమును తెలిసికొనవలసి యున్నది. ఇవి యన్నియు నొకటే కాని భిన్నములు గావు. ప్రహ్లాదాది భక్తులు నామరూపాది సహితమును సగుణము నగు పరమేశ్వర రూపమును దర్శించినట్లు పురాణములు చెప్పుచున్నవి. ఉపనిషత్తులు నిర్గుణరూపమునే ప్రధానముగ బోధిం చుచు సగుణోపాసన ద్వారా నిర్గుణోపాసన చేయవలయునని చెప్పు చున్నవి. మానవులు తప్పక కర్మలు చేయుచునే జీవింపవలయు

ననియు నిర్గుణబ్రహ్మమును దనస్వరూపమును బొందుటకు గర్మలు సహకారు లనియు అందు దెలుపఁ బడెను. సగుణరూపము నారాధించువారు ఆయా లోకములను జేరి గాని యీ లోకమందేగాని క్రమముగా నాత్మజ్ఞానము పొంది ముక్తిని బొందవలయునని నిరూపించినవి.

పురుషుఁడు ఆత్మ బ్రహ్మము మొదఁగు పదములు పరమేశ్వరునికిఁ బర్యాయ పదములుగ ఉపనిషత్తులలో వాడఁబడినవి. పురుషుడనఁగా హృదయమను పురమున శయనించు వాఁడు. ఆత్మ యనఁగా అంతట వ్యాపించినది. బ్రహ్మము అనఁగా బృహత్స్వరూపము గలది. ఈ నామముల వ్యుత్పత్త్యర్థములను బట్టియు ఉపనిషత్తులందును, గీతాములందును బోధింపఁబడిన దానినిబట్టియుఁ జూడఁ బరమేశ్వరుఁడు నామరూపాదులు లేనివాఁడును నామరూపాద్యతీత మహాచైతన్య శక్తియనియుఁ దెలియుచున్నది "నేనీ యోగశాస్త్రమును పూర్వము సూర్యునికిఁ జెప్పితిని, సూర్యుఁడు మనువునకుఁ జెప్పెను" ఇత్యాది గీతా సూక్తులనుబట్టి శ్రీకృష్ణుఁడు తాను భౌతికదేహ యుతుఁడు గాక నామరూపాద్యతీత శక్తిస్వరూపుఁడని మనము గ్రహింపవలయును. కనుకనే యీ యోగశాస్త్రము భగవద్గీతయైనది. అయితే నామరూపాదులు లేని బహ్మమునుండి నామరూపాదులు గలిగి భిన్నభిన్న రూపములు గల ప్రపంచ మెట్లుగలిగెనని ప్రశ్న యుదయించు చున్నది. ఈప్రశ్న శ్వేతకేతువు తండ్రియైన యుద్దాలకుని అడుగఁగా అతఁడు "ఒక మఱ్ఱిపండు తెమ్మని, దానిని జీల్చి యందును సూక్ష్మముగా నున్న యొక మఱ్ఱిగింజను జీల్చి యందేమి యున్నదో చూచి చెప్పుమనెను" శ్వేతకేతువు ఆమఱ్ఱిగింజను జీల్చి యందేమి లేదనెను. అట్లు ఏమియు లేని సూక్ష్మమునుండి యంత పెద్ద మఱ్ఱిచెట్టు ఏవిధముగా బయలుదేఱునో యట్లే నామరూపాదులు లేని బ్రహ్మమునుండి నామరూపాదులు గల యీ ప్రపంచము

(ఛాందోగ్య ౧ ౨-౧-3) గలుగునని చెప్పెను. పరమేశ్వరుడు నామ రూపాదులు లేనివాఁడు గనుకనే సర్వవ్యాపకుఁడును అనంతశక్తి యుక్తుఁడును అయి యున్నాడు. బ్రహ్మము సర్వవ్యాపక మైనదని ఉద్దాలకుఁడు కుమారుఁడగు శ్వేతకేతువునకు చెప్పఁదలఁచి "నీటిలో ఉప్పుగడ్డను గలుపుమని యానీటిని పైని లోపల మధ్య అంతట రుచి చూచి యెట్లున్నదో చెప్పు" మనెను. అప్పుడు శ్వేతకేతువు నీరు అంతటను ఉప్పనగా నున్నదనెను. అప్పుడు నీటిలోఁ గలిసిపోయిన ఉప్పుగడ్డవలె ప్రపంచస్వరూపముగా మాఱిన చైతన్య స్వరూపుడగు పరమేశ్వరుఁడు అంతటను నిండి నామరూపాది రహితుఁడై చైతన్య మయుఁడై సర్వవ్యాపియై యుండెనని చెప్పెను.

అట్టి పరమేశ్వరునితో నైక్యమొందుటకును శాశ్వతానందమును బొందుటకును సాధనములు ఉపనిషత్తులలోనే చెప్పఁబడెను. ధన పుత్రాది వ్యామోహము గలవారీపరమేశ్వరునిఁ గాంచలేరని యందే యుద్ఘోషింపఁబడినది.

"న సాంపరాయః ప్రతిభాతి బాలం
ప్రమాద్యంతం విత్తమోహేన మూఢం"

"ధనవ్యామోహముచేఁ బ్రమాదపడువాని కీమోక్ష పదము ప్రతిభాసించదు."

"నాఽయమాత్మా ప్రవచనేన లభ్యో
న బహునాశ్రుతేన యమేవైష వృణుతే తేన లభ్య
స్తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వాం"

"ఈయాత్మ వేదాధ్యయనముచేతఁగాని బుద్ధిచేతఁగాని కేవల బహుశాస్త్ర జ్ఞానముచేతఁగాని లభింపదు. ఈయాత్మను అన్నివిధముల దర్శింపఁగోరువాఁడె దీనిని బొందును. వానికే యీ యాత్మ తనరూప మును వివరించును."

నాఽవిరతో దుశ్చరితా న్నాఽశాంతో నాఽసమాహితః
నాఽశాంతమనసో వాపి, ప్రజ్ఞానేనైన మాప్నుయాత్"

దుష్ప్రవర్తననుండి మరలనివాఁడును, శాంతిలేనివాఁడును, నిశ్చలత్వము లేనివాఁడును, చంచలబుద్ధియును దీనిని బొందలేదు. ఆత్మజ్ఞానముచేతనే దీనిని బొందును.

"నవిత్తేన తర్పణీయో మనుష్యః"
"మానవుఁడు ధనముచేఁ దృప్తిపొందువాఁడు కాఁడు."

అని యీవిధముగా శ్రుతులు మనోవాక్కాయ కర్మలలో పవిత్రత శాంతి యున్నఁగాని ధనాది వ్యామోహములను వీడినఁగాని యీపరమానందమగు బ్రహ్మస్వరూపమును గాంచలేఁడని తెలుపుచున్నవి.

కాని శాశ్వతానంద స్వరూపమైన బ్రహ్మముతో నైక్యము పొందుటకు సోపానములగు ధర్మమును ధర్మముతోఁ గూడిన యర్థకామములను యథావిధిగ నాచరించుచు ఉపనిషత్తులలో బోధింపఁబడిన బ్రహ్మమును గాంచి క్రమముగా నిష్కాములై ఆప్తకాములై జనులు పరమపురుషార్థమును నిత్యమును నగు బ్రహ్మానందమును బొందుదురు గాక.

విజ్ఞానపరిషత్తు
వాల్తేరు.

ఇట్లు
చర్ల గణపతిశాస్త్రి.

శ్రుతులు రస సముద్రంబులు
శ్రుతులన్ మథియించునట్టి సురలు మహర్షుల్
శ్రుతిఁబడిన దుపనిషత్సుధ
సతతం బది గ్రోలువారె సత్యానందుల్

నిత్య మనంత మనాద్యము
శ్రుత్యంత జ్ఞేయ మఖిల లోకాశ్రయమున్
సత్యస్వరూప మవ్యయ
మత్యంతానందతత్త్వ మనయముఁ గొలుతున్.

తొలి నారాయణుఁ డాత్మ రూపమున నెందున్ క్షీరమట్లొప్పి లీ
లలకై పాలమీఁగడ యటుల్ వ్యక్తాకృతిన్ బొంది, ని
ర్మలమాకాశము, నందు గాలి, జ్వలనం బాపై, నటన్ నీరు నం
దిల, యన్నంబయి జీవియై వెలుఁగు నా యీశున్ సదా మ్రొక్కెదన్.

శ్రీనారాయణబుధు వి
జ్ఞానధురీణుని ననేకశాస్త్రజ్ఞుఁ గవీ
శానుని జనకు గురుఁ దలఁచి
జాను తెనుఁగునందు నుపనిషత్సుధఁ గూర్తున్.

వివిధకృతులఁ బత్ని సుశీల, విమల కమల
చర్ల బుద్ధనారాయణశాస్త్రి విదుల
మృదుల యను నాసుతులు నాంధ్రులెఱుఁగఁ దెనుఁగు
సలిపితిని చర్ల గణపతిశాస్త్రి నేను

వాజసనేయసంహితోపనిషత్
వా
ఈశావాస్యోపనిషత్
(శుక్లయజుర్వేదాంతర్గతా)

ఓమ్

శాంతిమంత్రః

పూర్ణ మదః పూర్ణ మిదం, పూర్ణాత్పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణ మాదాయ, పూర్ణ మే వావశిష్యతే.

ఆ బ్రహ్మ మంతట వ్యాపించినది. నామరూపసహితమైన యీ జగమును అంతట వ్యాపించినదె. ఆ పూర్ణమైన బ్రహ్మమునుండి పూర్ణమైన జగము బయలుదేరుచున్నది. జగమునకు పూర్ణత్వమును గలిగించి యీపూర్ణమైన బ్రహ్మమె మిగిలియున్నది.

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓమ్

ఈశావాస్య మిదంసర్వం, యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుంజీథాః, మాగృధః కస్య స్విద్ధనం. ౧

జగతియందు మార్పుచెందు నిది యంతయుఁ బరమేశ్వరునిచే నిండి యుండెను. దానిని త్యాగముచే నిన్ను రక్షించుకొనుము. దేని గోరకుము. ఇది యెవరి ధనము ?

కుర్వన్నేవేహ కర్మాణి, జిజీవిషే చ్ఛతం సమాః
ఏవం త్వయి నాన్యథేతో౽స్తి, న కర్మ లిప్యతే నరే. ౨

ఈ లోకమందు కర్మలు చేయుచునే నూరుసంవత్సరములు జీవింపఁ గోరవలయును. మఱియొక మార్గము లేదు. ఇట్లు జీవింపఁ గోరు నరుఁడవయిన నీకు అశుభకర్మములు అంటుకొనవు.

వాజసనేయ సంహితోపనిషత్తు
లేక
ఈశావాస్యోపనిషత్తు
(శుక్లయజుర్వేదములోనిది)

ఓమ్

శాంతి మంత్రము

కం. పూర్ణము బ్రహ్మము జగ మిది
పూర్ణము; మాపూర్ణమునుండి పూర్ణము వెడలెన్
పూర్ణంబగు నీజగతికిఁ
బూర్ణత్వము గూర్చి యింకఁ బూర్ణమె మిగులున్.

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓమ్

కం. భగవంతుఁడు భువి మాఱుచు
నగపడు నీప్రతిపదార్థమందును నుండెన్
తగ నది త్యాగము చే నిపు
డె గాచికొను; కోరకు; మిది యెవరి ధనంబొ. 1

సంస్కృతమున "ఈశావాస్య" అని మొదలు పెట్టఁబడుటచే ఈశావాస్యోపనిషత్తు అని పేరు వచ్చెను. అవిద్యను అజ్ఞానమును నశింపఁ జేయునది గాన ఉపనిషత్తు అని వ్యుత్పత్తి.

కం. ధరఁ గర్మలు చేయుచునే
నిరతము నూరేండ్లు బ్రతుక నెంచఁగ వలయున్
మఱొకగతి లేదు నీ కిఁక
నరసి యిటులు చేయఁ గర్మ లంటవు నరునిన్. 2

కర్మలు=అగ్నిహోత్రాది కర్మలని పూర్వులు, స్వస్వభావోచిత కర్మలని నవీనులు.

అసుర్యా నామ తే లోకాః, అంధేన తమసా వృతాః
తాం స్తే ప్రేత్యాభిగచ్ఛంతి, యే కే చాత్మహనో జనాః. 3

అజ్ఞానాంధకారముతో నావరింపఁబడిన యసుర్యము లనులోకములు గలవు. ఆత్మను నిరసించు జనులు చనిపోయిన పిదప ఆలోకములను పొందుదురు. కట్టెలు, బొగ్గులు, వత్తికంటె వేఱుగా అగ్ని యున్నట్లు దేహములకంటె వేఱుగా ఆత్మ యున్నది. అది లేదని నిరసించువారు స్థావరాదులైన యాసురజన్మలను బొందుదురని భావము.

అనేజ దేకం మనసో జవీయో, నైనద్దేవా ఆప్నువన్ పూర్వమర్షత్
తద్ధావతోఽన్యా నత్యేతి తిష్ఠత్, తస్మిన్నపో మాతరిశ్వాదధాతి. ४

ఆత్మ కదలదు, ఒకటె. మనసుకంటె వేగము గలది. దీనిని దేవులు= (ఇంద్రియములు) సమీపింపలేరు. అది ముందుగానే పోవును. అది కదలనిదై పరువెత్తికొనిపోవునట్టి యితరేంద్రియములను అతిక్రమించి పోవును. ఆ యాత్మ యున్నపుడు వాయువు ప్రాణులకు ఆయా చేష్టాదిశక్తులను విభజించుచున్నది. ఆత్మపదమునకు వ్యుత్పత్తి యీ విధముగాఁ జెప్పబడినది.

"యచ్చాప్నోతి య దాదత్తే, యచ్చాత్తి విషయా నిహ
య చ్చాస్య సంతతో భావ, స్తస్మా దాత్మేతి కీర్త్యతే"

"అన్నిటిని వ్యాపించునది, అన్నిటిని దనయందు లయింపఁ జేయునది, విషయముల ననుభవించునది, త్రాటియందుఁ బాముగుణ ములువలె దీనియందు ప్రపంచరూపము లారోపింపఁబడునుగాన "ఆత్మ" అని వ్యుత్పత్తి.

తే. గీ. కల వసుర్యంబు లనెడిలోకములు గొన్ని
నిరత మజ్ఞానతిమిరబంధురము లవ్వి
అజ్ఞులై యాత్మ నిరసించు నట్టిజనులు
పోదు రాలోకములు చనిపోవు పిదప. 3

లోకములు=చూడఁబడునవి అనఁగా అనుభవింపఁబడునవి జన్మ లని శంకరులు. అసు=ప్రాణములందు, ర=క్రీడించువారు, అసురులు= విషయంబులందు ఆసక్తిగలవారు, వీరు పొందు లోకములు=అసుర్య లోకములు అనఁగా స్థావరతిర్యగాది జన్మలని భావము.

మధు. మెదల దొకటె యాత్మము, కాని మించు మనోజవంబు
గదియ లేరు దేవులు దాని; కాని ముందదియె పోవు
అది కదలకయె పరువెత్తు నన్నింటిని దాటిపోవు
అదియె యుండఁగ వాయువు ప్రాణుల పనులు దిద్దు. 4

దేవులు=ద్యోతనస్వభావముగల నేత్రాది జ్ఞానేంద్రియములని శంకరులు. ఆత్మ ఆకాశమువలె సర్వవ్యాపియు నామరూపాదులు లేనిదియుఁ గాన కదలకయె యన్నిటిని దాటి యుండునని భావము.

తదేజతి తన్నైజతి, తద్దూరే తద్వంతికే
తదంతరస్య సర్వస్య, తదు సర్వస్యాస్య బాహ్యతః. ౫

ఆయాత్మ కదలును, అది కదలదు, అది దూరముగ నున్నది. అట్లే దగ్గరగ నున్నది. అది యీ సర్వప్రపంచము యొక్క లోపల నున్నది. అది యీ సర్వప్రపంచము యొక్క వెలుపలను ఉన్నది.

యస్తు సర్వాణి భూతాని, ఆత్మన్యేవానుపశ్యతి
సర్వభూతేషు చాత్మానం, తతో న విజుగుప్సతే. ౬

ఎవఁడు సర్వప్రాణులను ఆత్మయందే చూచునో, అన్నిప్రాణులందు ఆత్మను జూచునో వాఁడు అట్లు చూచుటవల్ల ఇతరులను ఏవగించుకొనఁడు.

యస్మిన్ సర్వాణి భూతాని, ఆత్మైవాభూద్విజానతః
తత్ర కో మోహః కః శోక, ఏకత్వ మనుపశ్యతః. ౭

ఎప్పుడు తెలిసినవానికి సర్వభూతములు ఆత్మగనే యయ్యెనో అప్పుడు అన్నిచోట్ల ఏకత్వమును జూచువానికి మోహ మేది? శోక మేది?

స పర్యగా చ్ఛుక్ర మకాయ మవ్రణ
మస్థావిరం శుద్ధ మపాప విద్ధం
కవి ర్మనీషీ పరిభూః స్వయంభూ
ర్యాథాతథ్యతోఽర్థాన్ వ్యదధా చ్ఛాశ్వతీభ్యః సమాభ్యః ౮

ఆ యాత్మ అంతట వ్యాపించినది. శుద్ధమైనది, కాంతిమయమైనది, శరీరము లేనిది, నరములు లేనిది, పాపము లేనిది, అన్నిటిని జూచునది, మనస్సునకుఁ బ్రభువైనది. అన్నిటిపై నున్నది, తనకుఁ దానె పుట్టినది, అది తగినట్లు సర్వపదార్థములను శాశ్వత సంవత్సరముల వఱకుండునట్లు గావించెను.

కం. అది కదలును మఱి కదలదు
అదెవరి కందనిది గాని యందఱ కందున్
అది యన్నిటిలోపలఁ గల
దది యన్నిటి బయటఁ గూడ నగపడుచుండున్. ౫

ఆత్మ యాకాశమువలెఁ గదలని దైనను గదలు చున్నట్లు గనిపించును. దానిని బొందఁ గోరినవారి కందును. కోరనివారి కందదని భావము.

తే. గీ. ఆత్మ జ్యోతియందె యఖిలభూతంబులు
అఖిలభూతములను నాత్మ జ్యోతి
నరసి వానియందు నైక్య మొందుటవల్ల
నీతఁ డెవని నేవగించుకొనఁడు. ౬

ఆ. వె. జ్ఞానియా నరునకు సర్వభూతంబులు
నాత్మజ్యోతి రూపమైన యపుడు
అన్ని యెడల నైక్య మరసెడువానికిఁ
జూడ మోహ మేది శోక మేది. ౭

మధు. ఆత్మ యఖిలజగద్వ్యాప్త మమలంబు ద్యుతిమయంబు
ఆత్మ కొడలు వాడులు లేవు వ్యాధి పాపమ్ము లంట
వాత్మ సర్వద్రష్ట, మనీషి యఖిలస్రష్టయు స్వయంభు
వాత్మ తీర్చె శాశ్వత ముండునటు లన్ని యుక్తరీతి. ౮

అగ్నికి బొగ్గు, కట్టెలు, వత్తి లేనట్లు ఆత్మకు ఒడలు, వాడులు మొదలైనవి లేవు. ఎట్లు అగ్ని యొకజ్యోతియో అట్లే ఆత్మయుఁ దేజస్సే, బొగ్గు మొదలైనవి అగ్నిని బైకిఁ గనిపింపఁ జేయునట్లు ఒడలు ఆత్మను బైకిఁ గనిపింపఁ జేయును. కాన బొగ్గు మొదలైనవి ఆఱిపోయినను అగ్ని ఆఱనట్లు ఒడలు పోయినను ఆత్మ నశింపదని భావము.

అంధం తమః ప్రవిశంతి యేఽవిద్యా ముపాసతే
తతో భూయ ఇవ తే, తమో య ఉ విద్యాయాం రతాః ౯

ఎవరు అవిద్యను=(కర్మను) ఉపాసింతురో వారు అజ్ఞానాంధకారమునఁ బ్రవేశింతురు. ఎవరు విద్యయందు=(దేవతోపాసనయందు) ఆసక్తులై యుందురో వారంతకంటె ఎక్కువ అజ్ఞానాంధకారమునఁ బ్రవేశింతురు.

అన్య దేవాహు ర్విద్యయా, అన్య దాహు రవిద్యయా
ఇది శుశ్రుమ ధీరాణాం యే న స్తద్విచచక్షిరే. ౧౦

విద్యచేత ఒక విధమైన ఫలమును అవిద్యచే మఱియొక విధమైన ఫలమును గలుగు నని పండితులనిరి. ఎవరు మాకు ఆకర్మను జ్ఞానమును వివరించి చెప్పిరో యట్టిధీరులనుండి యిది వింటిమి.

విద్యాం చాఽవిద్యాంచ, య స్తద్వే దోభయం సహ
అవిద్యయా మృత్యుం తీర్త్వా, విద్యయాఽమృత మశ్నుతే. ౧౧

విద్యను అవిద్యను రెండింటిని గూడ నేమనుష్యుఁడు తెలిసికొనునో వాఁడు అవిద్యచే మృత్యువును=(స్వాభావికమైన కర్మను జ్ఞానమును) దాఁటి విద్యచే అమృతమును=(దేవతాస్వరూపమును) బొందును.

అంధం తమః ప్రవిశంతి యేఽ, సంభూతి ముపాసతే
తతో భూయ ఇవతే తమో, య ఉ సంభూత్యాం రతాః ౧౨

ఎవరు నామరూపాదులు లేని బ్రహ్మమును ఉపాసింతురో వారు అజ్ఞానాంధకారమును ప్రవేశింతురు. ఎవరు నామరూపాదులుగల బ్రహ్మమువందు ఆసక్తులై యుందురో వారింకను అధికమైన యజ్ఞానాంధకారమును బ్రవేశింతురు.

కం. నిరతము కర్మనె గొలిచెడు
నరుఁ డజ్ఞానాంధకార నరకమునఁ బడున్
నిరతము విద్యనె గోరెడు
నరుఁ డింక మహాంధకార నరకమునఁ బడున్. ౯

విద్యను=దేవతోపాసనను అని పూర్వులు. కర్మను=జ్ఞానరహిత కేవల కర్మను, విద్యను=ఆచరణరహిత కేవల విద్యను అని నవీనులు.

తే. గీ. ఒక్క కర్మనె గొలిచిన నొకఫలంబు
ఒక్కవిద్యనె గొలిచిన నింకొకఫలంబు
ప్రాప్త మగు నని ప్రాజ్ఞులు పలుకుచుంద్రు
పెద్దలు వచింప దీనిని వింటి మేము. ౧౦

"కర్మణా పితృలోకో విద్యయా దేవలోకః" (కేవల కర్మోపాసనచేఁ బితృలోకమును కేవలదేవతోపాసనచే దేవలోకము గలుగును అని శ్రుతి.

తే. గీ. కర్మములను విద్యను గూడఁ గలిపి రెండు
తేట తెల్లముగ నెవండు తెలిసికొనునొ
వాఁడు కర్మచేతను మృత్యుపదము దాఁటి
పిదప విద్యచే నమృతంపుఁ బదము నొందు. ౧౧

మృత్యుపదమును=విద్యకుఁ బ్రతిబంధకమైన స్వాభావిక పుణ్యపాపాది కర్మను, దానికి సంబంధించిన జ్ఞానమును, అమృతపదము=దేవతాత్మ భావమును.

కం. నిరతంబు ప్రకృతిఁ గొలిచెడు
నరుఁ డజ్ఞానాంధకార నరకమునఁ బడున్
నిరతంబు వికృతిఁ గొలిచెడు
నరుఁ డింక మహాంధకార నరకమునఁ బడున్. ౧౨

ప్రకృతిని=నామరూపాదులు లేని బ్రహ్మమును, వికృతిని=నామ రూపాదులుగల బ్రహ్మమును, దీనినే హిరణ్యగర్భుఁడనియు నందురు.

అన్య దేవాహుః సంభవా, దన్య దాహు రసంభవాత్
ఇతి శుశ్రుమ ధీరాణాం, యే న స్తద్విచచక్షిరే. ౧౩

నామరూపాదులు గల బ్రహ్మమువల్ల ఒకవిధమైన ఫలమును నామ రూపాదులు లేని బ్రహ్మమువల్ల మఱియొకవిధమైన ఫలమును గలుగు నని పెద్దలు చెప్పిరి. ఎవరు మాకు వానిని గూర్చి వివరించి చెప్పిరో యా పండితులవల్ల విని వింటిమి.

అసంభూతిం చ వినాశం చ, య స్తద్వేదోభయం సహ
వినాశేన మృత్యుం తీర్త్వా, ఽసంభూత్యాఽమృత మశ్నుతే. ౧౪

నామరూపాదులు లేని బ్రహ్మమును, నామరూపాదులు గల బ్రహ్మ మును గూడ నెవఁడు తెలిసికొనునో వాఁడు నామరూపాదిసహిత బ్రహ్మముచే మృత్యువును నామరూపాదిరహిత బ్రహ్మముచే అమృత మును బొందును.

హిరణ్మయేన పాత్రేణ, సత్యస్యాఽపిహితం ముఖం
తత్త్వం పూష న్నపావృణు, సత్యధర్మాయ దృష్టయే. ౧౫

బంగారుపాత్రిచేత సత్యముయొక్క (సూర్యమండలమందలి బ్రహ్మము యొక్క) ముఖము గప్పఁబడియున్నది. ఓ పోషకుఁడగు సూర్యుఁడా! సత్యమె ధర్మము గల నాకొఱకు సత్యదృష్టికొఱకు ఆ పాత్రియొక్క యావరణమును తొలగింపుము.

పూష న్నేకర్షే! యమ! సూర్య!,
ప్రాజాపత్య! వ్యూహ రశ్మీన్ సమూహ
తేజో యత్తే రూపం కళ్యాణతమం తత్తే
పశ్యామి యోఽసా వసౌ పురుషః సోఽహ మస్మి. ౧౬

ఓ పోషకుఁడా! ఒంటిగా తిరుగువాఁడా! అన్నిటిని నియమించు వాఁడా! సూర్యుఁడా! ప్రజాపతితనయా! నీ కిరణములను ఉప సంహరింపుము. నీ తేజస్సును ఏకము చేయుము. మిక్కిలి శుభమైన నీరూపమును చూతును. ఈ నీలో నున్న పురుషుఁడను నేనే.

తే. గీ. ఒక్కప్రకృతినె గొలిచిన నొక్కఫలము
ఒక్కవికృతినె గొలువ నింకొక్కఫలము
ప్రాప్త మగు నని ప్రాజ్ఞులు పలుకుచుంద్రు
పెద్దలు వచింప దీని వింటి మేము. ౧౩

తే. గీ. ప్రకృతి వికృతులను గలిపి యొకెడ నెంచు
తేట తెల్లముగ నెవండు తెలిసికొనునొ
వాఁడు వికృతిచేతను మృత్యుపదము దాఁటి
పిదపఁ బ్రకృతిచే నమృతపుఁ బదము పొందు. ౧౪

వికృతియగు హిరణ్యగర్భు నుపాసించుటచే నణిమాద్యైశ్వర్యమును, ప్రకృతి నుపాసించుటచేఁ బ్రకృతిలయరూపమైన యమృతపదమును బొందునని భావము.

తే. పైపయి మెఱుఁగు బంగరుపాత్రచేఁ
గరము సత్యదేవత మోము గప్పఁబడియె,
సత్య మగు ధర్మమార్గదర్శనము కొఱకు
పోషకుఁడ! తొలఁగింపు మీమూఁతపాత్ర. ౧౫

పోషకుఁడ!=సూర్యుఁడా! ఇందు సూర్యోపాసనద్వారా పరమేశ్వరోపాసన చేయఁబడుచున్నది పోషకుఁడ! అనుదానికి పోషించు పరమేశ్వరా అనియుఁ జెప్పఁగొనవచ్చును. ఇందు ఆశయే బంగరు పాత్రగఁ జెప్పఁబడెను.

తే. పెంచి యొంటిపై నడపెడు విభుసుతుఁడవు
కిరణముల నాపి తేజ మొక్కెడకుఁ జేర్పు
భాస్కరా! నీప్రసన్నరూపంబు గాంతు
నీనడుమ నున్న పురుషుఁడ నేనె సుమ్ము. ౧౬

“య ఏషోఽంత రాదిత్యే” అని పరమేశ్వరుఁడు సూర్యమండల మధ్యవర్తి యని యుపనిషత్తులలో వర్ణింపఁబడియె. శరీరమను పురములో శయనించువాఁడు గానఁ బురుషుఁ డని వ్యుత్పత్తి.

వాయు రనిల మమృత మ, థేదం భస్మాంతం శరీరం
ఓం క్రతో స్మర, కృతం స్మర, క్రతో స్మర కృతం స్మర. ౧౭

ఇప్పుడు చనిపోవునాశరీరములోని ప్రాణవాయువు అధిదైవరూపమైన సర్వవ్యాపియైన గాలిలోఁ గలియుఁగాక. ఈ శరీరము భస్మమగుఁగాక. ఓ సంకల్పరూపమైన జీవుఁడా! చేసినదానిని స్మరింపుము. ఓజీవుఁడా చేసిన దానిని స్మరింపుము.

అగ్నే! నయ సుపథా రాయే
అస్మాన్, విశ్వాని దేవ వయునాని విద్వాన్
యుయో ధ్యస్మ జ్జుహురాణ మేనో
భూయిష్ఠాం తే నమ ఉక్తిం విధేమ. ౧౮

ఓయగ్నీ! మమ్ము కర్మఫలభోగరూపమైన ధనము కొఱకు మంచి మార్గముగుండ నడపుము. ఓదేవ! నీవు సర్వకర్మలను జ్ఞానములను దెలిసినవాఁడవు. మేము చేసినపాపమును పోఁగొట్టుము. నీకు మిక్కిలి నమస్కారవాక్యములను బలుకుదును.

శాంతి మంత్రః

ఓమ్

పూర్ణ మదః పూర్ణ మిదం, పూర్ణాత్పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణ మాదాయ, పూర్ణ మేవావశిష్యతే.

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః

ఇతి

ఈశావాస్యోపనిషత్.

ప్రాణమమృతంపు గాలిలో లీనమగుత
అవల ఈశరీరమును భస్మాంతమగుత
ఓయి సంకల్పమయజీవ! యీయదెల్ల
మఱచిపోకు చేసినదెల్ల మఱచిపోకు. 17

అగ్నిదేవ! జ్ఞానంబుల కబ్ధినీవు
ప్రబల మానందమొంద సత్పథిని నడపు
క్షేమము చేయు పాపముల నశింపఁజేయు
ఇవె నమోవాకములను గావింతు మెన్నొ

శాంతిమంత్రము

ఓమ్.

పూర్ణము బ్రహ్మము జగమిది
పూర్ణమ యాపూర్ణ నుండి పూర్ణము వెడలెన్
పూర్ణంబగు నీజగతికిఁ
బూర్ణత్వము గూర్చి యిఁకఁ బూర్ణమె మిగులున్.

ఓమ్.

శాంతి శ్శాంతి శ్శాంతిః

ఇది

ఈశావాస్యోపనిషత్తు.

తలవకారోపనిషత్
వా
కేనోపనిషత్
(సామవేదాంతర్గతా)

ప్రథమఃఖండః
శాంతిమంత్రః
ఓమ్

సహ నా వవతు, సహ నౌ భునక్తు సహ వీర్యం కరవావహై
తేజస్వి నా వధీత మస్తు, మా విద్విషావహై 1

పరమాత్మ మమ్మిద్దఱనుగూడ రక్షించుఁగాక. మమ్మిద్దఱనుగూడఁ బోషించుఁగాక. మేమిద్దఱముగూడ విద్యాసామర్థ్యమును బొందుదుము గాక. మేము చదివినది తేజస్సు గలదై సార్థక మగుఁగాక, మేమిరువురుము పోరాడకుందుముగాక.

ఓమ్ ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః
శ్రోత్రమథో బల మింద్రియాణి చ సర్వాణి 2

నాయంగము లైన వాక్కు, ప్రాణము, కన్ను, చెవి, శక్తి యన్ని యింద్రియములును సంతృప్తిగా నుండుగాక.

సర్వం బ్రహ్మౌపనిషదం, మాఽహం బ్రహ్మ నిరాకుర్యాం
మామా బ్రహ్మ నిరాకరో దనిరాకరణ మస్త్వనిరాకరణం మేఽస్తు 3

ఉపనిషత్తులు తెలుపునది అంతయు బ్రహ్మమె. నేను బ్రహ్మమును నివారింపకుందునుగాక. బ్రహ్మ నన్ను నిరాకరింపక పోవుఁగాక. నిరాకరింపకుండుట యగుఁగాక, నన్ను నిరాకరింపక పోవుఁగాక.

తలవకారోపనిషత్తు

లేక

కేనోపనిషత్తు

(సామవేదములోనిది)

మొదటి ఖండము.

శాంతిమంత్రము

ఓమ్.

మమ్మీశుఁ డేలుతన్ మముఁ బెంచుఁగావుతన్
మేము తగు సామర్థ్య మెపు డొందుఁగావుతన్
మేము చదివిన దెల్ల మిగులఁ దేజిల్లుతన్
మే మెపుడు నేద్వేష మెఱుఁగకయె యుండుతన్.

ఇది గురుశిష్యుల పరస్పర ప్రార్థనము. ఈ యుపనిషత్తులలో దెలిసికొన్నది యనుభవనములోనికి వచ్చి సార్థకము కావలయు నని భావము. 1

నా యంగముల్ వాక్కు ప్రాణంబు కన్నుల్ చెవుల్ శక్తి
సర్వేంద్రియంబుల్ సదా సత్యధర్మంబులో కార్యముల్
చేయు సామర్థ్యముల్ గల్గి సంతృప్తితో నుండుతన్. 2
ఉపనిషత్తుల్ ప్రబోధించు సర్వంబు బ్రహ్మంబె, యా బ్రహ్మ
మున్ నేను వారింపకే యుండుతన్ నన్ను బ్రహ్మంబు
వారింపకే యుండుతన్ నన్ను వారింపకే యుండుతన్.

ఉపనిషత్తులలో ప్రబోధింపఁబడిన బ్రహ్మమును బొందుటకుఁ దగు సాధనము జేయుదునుగాక యని భావము. 3

తదాత్మని నిరతే, య ఉపనిషత్సు ధర్మా_స్తే
మయి సంతు తే మయి సంతు. 4

అట్టి యాత్మయందు ఆసక్తి గలవానియందును, ఉపనిషత్తులందును ఏధర్మములు గలవో యవి నాయందుండుఁగాక అవి నాయందుండుగాక.

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః

శిష్యః.

కేనేషితం పతతి ప్రేషితం మనః
కేన ప్రాణః ప్రథమః ప్రైతి యుక్తః
కేనేషితాం వాచ మిమాంవదంతి
చక్షుశ్శ్రోత్రం క ఉదేవో యునక్తి 1

ఎవనిచేఁ గోరఁబడి ప్రేరేపింపఁబడినదై మనసు తన విషయము లపైఁ బడుచున్నది. ఎవనిచేఁ బ్రేరేపింపఁబడి ప్రధాన మగు ప్రాణము పని చేయును. ఎవనిచేఁ బ్రేరేపింపఁబడిన యీ వాక్కును జనులు పలుకుదురు కంటిని చెవిని ఏదేవుఁడు ప్రేరేపించును.

ఆచార్యః :—

శ్రోత్రస్య శ్రోత్రం మనసోమనో
యద్వాచోహవాచం స ఉ ప్రాణస్య ప్రాణః
చక్షుషశ్చక్షు రతిముచ్యధీరాః
ప్రేత్యాఽస్మాల్లోకాదమృతాభవన్తి 2

దేవుఁడు చెవికిఁ జెవివంటివాఁడు, మనస్సునకు మనస్సు వంటివాఁడు వాక్కునకు వాక్కు, ప్రాణమునకు ప్రాణము, కంటికి కన్ను. పండితులు ఈ యింద్రియ రూపమును విడిచి, యాత్మను దెలిసికొని ఈలోకమునుండి పోయి అమృతులగుదురు.

ఉపనిషత్ప్రోక్తులంమున్ బ్రశాంతాత్మలౌ వారియందెట్టి
ధర్మంబు లొప్పునో యట్టి ధర్మంబులుం గూడ నా
యందు వర్తిల్లుతన్ సర్వదా యవ్వి నాయందు వర్తిల్లుతన్

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః

శిష్యుఁడు :—

మధు. ఎవనియిచ్ఛ ప్రేరణాల కధీనమై మనసు మెసలు
ఎవనియిచ్ఛ ప్రేరణాల కధీనమై ప్రాణ ముండు
ఎవనియిచ్ఛ ప్రేరణాల కధీనమై వాక్కు పలుకు
ఎవనియిచ్ఛ కధీనమై యీ చెవుల్ కనులు చూచు.

సంస్కృతమున "కేన" అను పదముచే ఈ యుపనిషత్తు ప్రారంభింపఁ బడుటచే కేనోపనిషత్తు అని పేరు గలిగెను. 1

ఆచార్యుఁడు :—

మధు. అన్నిటికి మూల మగునీశుఁ డామనస్సునకు మనసు
ప్రాణములకుఁ బ్రాణము; మఱి వాక్కులకెల్ల వాక్కు,
చెవులకుఁ జెవి, కండ్లకుఁ గన్ను, స్థిరమతుల్ వానిఁగాక
వాని మూలపురుషుఁ గొల్చి మే నేఁగ ముక్తిగాంత్రు.

అన్ని యింద్రియములకు ఆయాశక్తుల నిచ్చువాఁడు పరమేశ్వరుఁడే యని తలఁచు పండితులు మోక్షము పొందుదురని భావము. 2

న తత్ర చక్షుర్గచ్ఛతి న వాగ్గచ్ఛతి నో మనో
న విద్మో న విజానీమో యథైతదనుశిష్యాత్.
అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి
ఇతి శుశ్రుమ పూర్వేషాం యే నస్తద్వ్యాచచక్షిరే. 3

ఆ బ్రహ్మదగ్గరకు కన్ను వెళ్ళలేదు, వాక్కు వెళ్ళలేదు, మనస్సు వెళ్ళలేదు, తెలిసికొనలేము, ఎట్లు దీనిని తెలుపవలెనో ఎఱుంగము, అది తెలిసినదానికంటె మఱొకటి, తెలియని దానికంటెను మఱొకటే, మాకు దానిని వివరించి చెప్పిన పూర్వులవలన ఇట్లు వింటిమి.

యద్వాచాఽనభ్యుదితం యేన వాగభ్యుద్యతే
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే. 4

ఏది వాక్కుచే ప్రకటము కాదో దేనిచే వాక్కు వెలువడునో అదే బ్రహ్మమని తెలిసికొనుము, నామరూపాది సహితముగా జనులచేఁ బూజింపబడునది బ్రహ్మము గాదు.

యన్మనసా న మనుతే యేనాహుర్మనో మతం
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే. 5

దేనిని మనస్సుచే జనులు తలంపలేరో దేనిచే మనస్సు తలంచునని అందురో అదే బ్రహ్మమని నీవు తెలిసికొనుము. నామరూపాది సహితముగా జనులచేఁ బూజింపఁబడునది బ్రహ్మము గాదు.

తే. గీ. కనులు దానిఁ జూడవు వాక్కు వినుప లేదు
మనసు గన లేదు, తెలియము వినుచు తెలుఁగ
మదెఱిఁగినది కాదు, తెలియనిదియుఁ గాదు
పెద్దలు వచింప దీనిని వింటి మేము. 3

ఆపరమాత్మను కన్ను మొదలగునవి తెలిసికొనలేవు. అది ఇటువంటిదని చెప్పశక్యముగాని దగుటవలన తెలిసిన వస్తువులకంటె తెలియని వస్తువులకంటెను వేఱైనదని భావము.

తే. గీ. ఏది వాక్కులచేతను నెఱుఁగబడదో
దేనిచేతను వాక్కులు తెలియఁబడునో
అదియె బ్రహ్మమని తెలియు మంతె కాని
ఆయుపాసించెడునది బ్రహ్మంబు గాదు. 4

తే. గీ. ఎయ్యది మనస్సుచేత భావింపఁబడదో
దేనిచేతను మనసు భావింపఁగలదో
అదియె బ్రహ్మమని తెలియు మంతెగాని
ఆయుపాసించెడునది బ్రహ్మంబు గాదు. 5

యశ్చక్షుషా నపశ్యతి యేన చక్షూంసి పశ్యతి
తదేవ బ్రహ్మత్వం విద్ధి నేదం యదిదముపాసతే. 6

దేనిని జనము కంటిచేతఁ జూడలేరో, దేనిచేత కన్నులు చూచుచున్నవో అదే బ్రహ్మమని తెలిసికొనుము. నామరూపాది సహితముగా జనులచే బూజింపఁబడు నది బ్రహ్మము గాదు.

యచ్ఛ్రోత్రేణ నశృణోతి యేన శ్రోత్రమిదం శ్రుతం
తదేవ బ్రహ్మత్వం విద్ధి నేదం యదిద ముపాసతే. 7

దేనిని జనము చెవులచేత వినలేరో దేనిచేత ఈ చెవి వినుచున్నదో అదే బ్రహ్మమని తెలిసికొనుము, నామరూపాది సహితముగా జనులచేఁ బూజింపఁబడునది బ్రహ్మము గాదు.

యత్ప్రాణేన న ప్రాణితి యేన ప్రాణః ప్రణీయతే
తదేవ బ్రహ్మత్వం విద్ధి నేదం యదిదముపాసతే. 8

దేనిని జనులు ముక్కుచే వాసన చూడలేరో దేనిచేత ముక్కు వాసన చూడఁగలదో అదే బ్రహ్మమని తెలిసికొనుము, నామరూపాది సహితముగా జనులచేఁ బూజింపఁబడునది బ్రహ్మము కాదు.

ఇతి ప్రథమఃఖండః

అథ ద్వితీయఃఖండః

ఓమ్

ఆచార్యః.

యది మన్యసే సువేదేతి దభ్ర మేవాపి నూనం
త్వం వేత్థ బ్రహ్మణో రూపం య దస్య
త్వం యదస్య దేవే ష్వథ ను మీమాంస్య మేవ తే. 1

తే. గీ. ఏది కన్నులచేత దర్శింపఁబడదొ
దేనిచేతను గనుల కు దృష్టి గలిగె
అదియె బ్రహ్మమని తెలియు మంతె కాని
ఆయుపాసించెడునది బ్రహ్మంబు గాదు. 6

తే. గీ. ఏది చెవులచేతను నాలకింపఁబడదొ
వీను లవి దేనిచేతను వినుచునుండు
అదియె బ్రిహ్మమని తెలియు మంతె గాని
ఆయుపాసించెడునది బ్రిహ్మంబు గాదు. 7

తే. గీ. ముక్కుచే దేని జాడలు పొందలేము
దేనిచే ముక్కు వాసన తెలిసికొనునొ
అదియె బ్రిహ్మమని తెలియు మంతె కాని
ఆయుపాసించెడునది బ్రిహ్మంబు గాదు.

ఇందు మూలమందలి ప్రాణపదము ప్రాణవాయువునకు స్థానమైన ఘ్రాణేంద్రియము ను తెలుపునని తెలియునది. 8

ఇది మొదటిఖండము.

ఇంక
రెండవఖండము.
ఓమ్

ఆచార్యుఁడు :—

తే. గీ. తెలిసె బ్రిహ్మ బాగుగ నని తలఁతు వేని
తెలిసినదియు ద్వైవములలో నరసినదియు
స్వల్ప మేః నీవు మీమాంస సల్పవలయుః

శిష్యః—మన్యే విదితం.

"నేను బ్రహ్మమును బాగుగాఁ దెలిసికొంటినని నీవు తలంచినచో నిశ్చయముగా ఆబ్రహ్మరూపము గూర్చి తెలిసికొన్నదియు దైవములలో బ్రహ్మ రూపముగాఁ జూచినదియు స్వల్పమే. ఆబ్రహ్మమును గుఱించి ఇంకను నీవు మీమాంస చేయవలసి యున్నది", అని గురు వనఁగా "నాకు బ్రహ్మరూపము తెలిసిన"దని తలంతు నని శిష్యుఁ డనెను.

నాఽహం మన్యే సువే దేతి, నో నవే దేతి వేద చ
యో న స్తద్వేద తద్వేద, నో నవే దేతి వేద చ. 2

బ్రహ్మమును బాగుఁగ దెలిసికొంటినని నేను దలఁపలేను, తెలిసికొన లేదని గాని తెలిసికొంటి నని గాని తలంపను. "తెలిసికొన లేదని గాని తెలిసికొంటి ననిగాని నేను తలఁపను" అని యీ మా బ్రహ్మచారులలో నెవ్వఁడు ఆబ్రహ్మమును గూర్చి తెలిసికొనునో వాఁడే యీ బ్రహ్మమును దెలిసికొనును.

యస్యాఽమతం తస్య మతం, మతం యస్య న వేద సః
అవిజ్ఞాతం విజానతాం, విజ్ఞాత మవిజానతాం.

ఇది శ్రుతివాక్యము. ఎవనికి బ్రహ్మస్వరూపమింతే యని నిశ్చయముగాఁ దెలియదో వానికి బ్రహ్మస్వరూపము తెలిసినది. ఎవనికి బ్రహ్మస్వరూపమింతే యని తెలియునో వాఁడా బ్రహ్మస్వరూపము నెఱుఁగఁడు. బ్రహ్మస్వరూప మింతే యని తెలిసికొన్న వారికిఁ దెలియఁబడలేదు. బ్రహ్మస్వరూప మింతే యని తెలిసికొన్న వారి కాబ్రహ్మస్వరూపము బాగుఁగ దెలియ"దని నిశ్చయము గలుగును. బాగుగఁ దెలియదను వారికి "మాకా బ్రహ్మస్వరూపము తెలిసిన"దని నిశ్చయము గలుగును.

శిష్యుడు:—

బ్రహ్మమది తెలిసెనని తలఁతు నేను

బ్రహ్మము నామరూపాదిరహితము శాంతము అద్వైతము ఏకము వ్యాపినిత్యముకాన మనుష్య శరీరాదులందును, అగ్ని, సూర్యుఁడు మొదలగు వానియందును, నీవు బ్రహ్మముగఁ దెలిసికొన్నది స్వల్పమే యని భావము.

తే. గీ. బ్రహ్మ సరిగఁ దెలిసె నని తలంపలేను
తెలియ దని తెలిసె ననియుఁ దలఁపలేను
"తెలియ దని తెలిసె ననియుఁ దలఁప" ననుచు
వేరు మాలోన నది గాంచు వారె గాంచు.

బ్రహ్మము శబ్దస్పర్శ నామరూపాదులు లేక సర్వ విలక్షణమైనది కాన అది పూర్తిగఁ తెలియఁబడినదియుఁ దెలియనే తెలియక పోయిన దియుఁ గాదని భావము. 2

తే. గీ. తెలియ దని యెవ్వఁ డను, వాఁడె తెలిసికొనియె
తెలియునని యెవ్వఁడను, వాఁడె తెలిసికొనఁడు
అది తెలిసినవారికిఁ దెలియనిదె యగును
అది తెలియనివారికిఁ దెల్పి నట్టి దగును.

ఆచార్య శిష్యులవాక్యము పిదప శ్రుతియే స్వయముగ నిట్లు చెప్పి నది. బ్రహ్మస్వరూపము అవాఙ్మానస గోచరమును సర్వవిలక్షణ మును గాన బ్రహ్మస్వరూపము బాగుగ తెలిసిన దనుకొన్న వారికి ఆ బ్రహ్మముసరిగఁ దెలియ దని నిశ్చయ మగును. బ్రహ్మస్వరూపము బాగుగ దెలియ దనకొన్న వారికి ఆ బ్రహ్మము సరిగఁ దెలిసినదని నిశ్చయ మగునని భావము. 3

ప్రతిబోధవిదితం మత, మమృతత్వం హి విందతే
ఆత్మనా విందతే వీర్యం, విద్యయా విందతేఽమృతం.

కట్టెలు మొదలగువానియందు వానికంటె విలక్షణమైన యగ్ని తోఁచునట్లు బుద్ధిగత విషయ జ్ఞానములకంటె విలక్షణముగ సాక్షిగాఁ దోఁచు బ్రహ్మము ప్రతి బోధలోను (లేక గురు బోధచేఁ గాని) దెలియంబడినదై బాగుగఁ దెలియఁబడును. ఆత్మ విజ్ఞానముచే సామర్థ్యమును బొంది ఆత్మబోధక విద్యచే అమృతత్వ మొందును. 4

ఇహ చే దవేదీ దథ సత్య మస్తి, న చే దిహావేదీ
న్మహతీ వినష్టిః, భూతేషు భూతేషు
విచిత్య ధీరాః, ప్రేత్యాఽస్మాల్లోకా దమృతా భవంతి.

నరుఁడు ఈ లోకమందె బ్రహ్మమును దెలిసినచో మఱి యీ జన్మ ధన్యమగును. ఇందె బ్రహ్మము దెలియనిచో మహావినాశము గలుగును, అన్ని ప్రాణులలోను ధీరులు ఆబ్రహ్మము దెలిసికొని యీలోకము వీడి అమృతు లగుదురు. 5

ఇది ద్వితీయః ఖండః

అథ

తృతీయః ఖండః

బ్రహ్మ హ దేవేభ్యో విజిగ్యే, తస్య హ బ్రహ్మణో
విజయే దేవా అమహీయంత, త ఐక్షంతాఽస్మాక
మేవాయం విజయోఽస్మాక మేవాయం మహిమేతి.

బ్రహ్మము దేవతలకొఱకు అసురులను జయించెను. ఆ బ్రహ్మ జయింపఁగా దేవతలు మహిమను బొందిరి. "ఈ జయము, ఈ మహిమ, మాదే" యని దేవత లపుడు అనుకొనిరి.

తే. గీ. బోధబోధను సాక్షిగా బోధపడిన
నది తెలియు; దానిఁ గను జనుఁ డమృతుఁడగును
ఆత్మవిజ్ఞానమునను సామర్థ్య మొంది
పిదప నాత్మవిద్యను మోక్షపదవిఁ గాంచు.

ఆత్మస్వరూప విజ్ఞానముచే శక్తిని బొంది యాత్మవిషయక జ్ఞానముచే మోక్షమును బొందు నని భావము. 4

మధు. ఇహమునసె బ్రహ్మఁ గనినచో నీజన్మ ధన్య మగును
ఇహమునసె బ్రహ్మఁ గననిచో నెంతొ యనర్థ మగును
మహిని నెల్ల ప్రాణులలోన ధీరు లాత్మమును జూచి
యిహము వదలి పిదపఁ గృతకృత్యులై ముక్తిఁగాంత్రు. 5

ఇది
రెండవ ఖండము.

ఇంక
మూఁడవ ఖండము.

తే. గీ. దేవదానవ రణమున దేవతలకు
జయము నీశుఁడు గూర్చె నాజయమునందు
దేవతలు మహిమను బొంది, "యావిజయము
తన్మహిమయుఁ దమదె" యని తలఁచినారు. 1

తద్ధైషాం విజజ్ఞౌ, తేభ్యో హ ప్రాదు ర్బభూవ
త న్న వ్యజానంత, కి మేత ద్యక్ష మితి.

ఈ దేవతలయొక్క మిథ్యాభిమానమును బ్రహ్మము తెలిసికొని వారి కొఱకు తాను ప్రత్యక్షమయ్యెను. అంతట ఈ పూజ్యమగు పదార్థ మేమొ ఆ దేవతలు తెలిసికొనలేకపోయిరి. 2

తే౽గ్ని మబ్రువన్, జాతవేద ఏత ద్విజానీహి
కిమిదం యక్ష మితి, త థేతి తదభ్యద్రవత్.

ఓజాతవేదుఁడా! యీ పూజ్యమైన పదార్థ మేమొ దానిని దెలిసికొను మని యీదేవతలు అగ్నితో అనిరి. అట్లే యని యాయగ్ని యీ పదార్థ మును సమీపించెను. 3

త మభ్యవద త్కో౽సీ, త్యగ్ని ర్వా అహ మస్మీ త్యబ్రవీ
జ్జాతవేదా వా అహ మస్మీతి.

ఆపదార్థము "నీవెవరవు" అని యగ్ని నడిగెను. "నేను అగ్నిని, జాతవేదుఁడను (సర్వజ్ఞుఁడను) గాఁ గూడ నుంటి" నని యగ్ని యనెను. 4

తస్మిం స్త్వయి కిం వీర్య మితి
అపీదం సర్వం దహేయం, యదిదం పృథివ్యామితి.

అట్టి నీయందు దెట్టిశక్తి గలదని యాపదార్థ మడిగెను. "ఈ భూమియం దున్న సమస్తమును దగులఁబెట్టుదు"నని యగ్ని యనెను. 5

తే. గీ. వారి తలఁపెఱింగి యీశుండు వారియెదుట
నపుడె యద్భుతాకృతిని బ్రత్యక్ష మయ్యె
అంత నాపూజ్య మైనపదార్థ మేమొ
తెలిసికొనలేక పోయిరి దేవగణము. 2

తే. గీ. అంత దేవత లగ్నితో ననిరి యిట్లు
సరగఁ దెలిసికొ మ్మది యేమొ జాతవేద!
ఎఱుఁగు మాపూజ్య మగువస్తు వేమొ యనఁగ
నట్లె యని దాని కడ కగ్ని యరిగెఁ దొరగ. 3

ఆ. వె. అగ్నిఁ జూచి పిదప నాపూజ్య మగువస్తు
వెవర వీవటంచుఁ బృచ్ఛ చేసె
అగ్ని యిట్టు లనియె "నగ్నిహోతృఁడ నేను
పేరువడితి జాతవేదుఁ డనియు." 4

కం. "అగుచో నీయం దేవిధ
మగుశక్తి గల"దని యాపదార్థము పలుకన్
"జగమునఁ గలుగు చరాచర
మగు నన్నిటిఁ గాల్ప నేర్తు"నని యగ్ని యనెన్. 5

తస్మై తృణం నిదధా, వేత ద్దహేతి, తదుప ప్రేయాయ
సర్వజవేన, త న్నశశాక దగ్ధుం, సతత ఏవ నివవృతే
నైత దశకం విజ్ఞాతుం యదేత ద్యక్షమితి.

దీనిని దహింపుమని యొకతృణము నుంచెను. తన సర్వశక్తితో అగ్ని దానిని సమీపించెను. దానిని దహింపలేక అగ్ని "యీ పూజ్య పదార్థమేమొ తెలిసికొన శక్యముగా"దని యక్కడ నుండి వెను కకు మరలెను. 6

అథ వాయు మబ్రువన్, వాయ వేత ద్విజానీహి
కి మేత ద్యక్షమితి, తథేతి తద భ్యద్రవత్.

ఓవాయువా! యీ పూజ్యమైన పదార్థమేమొ దీనిని తెలిసికొనుమని యా దేవతలు గాలితో ననిరి. అట్లే యని యా వాయువు ఆపదార్థ మును సమీపించెను. 7

త మభ్యవదత్కో௨సీతి, వాయు ర్వా అహ మస్మీ
త్య బ్రవీ న్మాతరిశ్వా వా అహ మస్మీతి.

ఆవస్తువు "నీ వెవరవు" అని వాయువు నడిగెను. "నేను వాయువను మాతరిశ్వుఁడను (ఆకాశమందుఁ దిరుగువాఁడను)గాఁ గూడ నుంటినని వాయువనెను. 8

తస్మిం స్త్వయి కిం వీర్యమితి, అపీదం సర్వ
మాదదీయ యదిదం పృథివ్యా మితి.

అట్టినీయం దెట్టి శక్తి గలదని యాపదార్థ మడిగెను. ఈ భూమి యందు గల సమస్తమును ఆకర్షింపఁగల నని వాయువనెను. 9

తే. గీ. "కాల్చు మటు లేని" యొక్క గడ్డిపరక
నగ్ని యెదుట నీశుఁడు వైచె నగ్ని యంత
బలముకొలఁదిఁ గాల్పఁగఁ బూని వ్యర్థుఁడగుచుఁ
దెలిసికొనఁ జాల నని వెన్క తెన్నుపట్టె. 6

తే. గీ. అంత సురలు వాయువుతోడ ననిరి యిట్లు
త్వరగఁ దెలిసికొ మ్మది యేమొ వాయుదేవ!
యెఱుఁగు మాపూజ్యమగు వస్తు వేమొ యనఁగ
నట్లె యని వాయు వయ్యెడ కరిగెఁ ద్వరగ. 7

ఆ. వె. అనిలుఁ జూచి పిదప నాపూజ్య మగువస్తు
వెవర వీవటంచుఁ బృచ్ఛ చేసె
వాయు విట్టు లనియె వాయుదేవుఁడ నేను
వృద్ధులంద్రు, మాతరిశ్వుఁ డనియు. 8

కం. "అగుచో నీయం దేవిధ
మగు శక్తిగల" దని యాపదార్థము పలుకన్
జగమునఁ గలుగు చరాచర
మగునన్నిటి లాగివైతు నని వాయు వనెన్. 9

తస్మై తృణం నిదధా వేత దాహ త్వేతి, తదుప ప్రేయాయ
సర్వజవేన తన్న శశాకాదాతుం స తత ఏవ నివవృతే
నైత దశకం విజ్ఞాతుం యదేత ద్యక్ష మితి. 10

దీని ఆకర్షింపుమని యది యొకతృణము నుంచెను. తన సర్వ శక్తితో వాయువు దానిని సమీపించెను. దానిని ఆకర్షింపలేక వాయువు "ఈ పూజ్య పదార్థమేమొ తెలిసికొన శక్యముగా" దని యక్కడ నుండి మరలెను.

అ థేంద్ర మబ్రువన్ మఘవ న్నేత ద్విజానీహి కి మేత
ద్యక్ష మితి, తథేతి, తదభ్యద్రవత్ తస్మా త్తిరోదధే 11

"ఓ యింద్రుడా! యీ పూజ్యమైన పదార్థమేమొ తెలిసికొను" మని యా దేవతలు ఇంద్రునితో నఁరి. అట్లే యని యింద్రుఁడు దానిని సమీపించెను. అంత ఆ పదార్థము అక్కడ నుండి మాయ మయ్యెను.

స తస్మి న్నేవాకాశే స్త్రియ మాజగామ బహుశోభమానా
ముమాం హైమవతీం, తాం హోవాచ కి మేత ద్యక్ష మితి. 12

ఆ యాకాశమందే స్త్రీరూపము ధరించి, ఎక్కువ శోభగల బంగరు భూషణములు గల పార్వతిని జూచి సమీపించి ఆ ఇంద్రుఁడు ఈ పూజ్య పదార్థ మేమని యడిగెను.

ఇది తృతీయః ఖండః

అథ చతుర్థః ఖండః

సా బ్రహ్మేతి హోవాచ బ్రహ్మణో వా ఏత ద్విజయే
మహీయధ్వ మితి, తతో హైవ విదాంచకార బ్రహ్మేతి. 1

"బ్రహ్మయొక్క యీ విజయమువలన మీరు మహిమ పొందితిరి" యని యుమాపార్వతి చెప్పెను. పిదప 'ఇది బ్రహ్మ' మని ఇంద్రుడు తెలిసికొనెను.

తే. గీ. "లాగు మఱు లేఁ" యని యటుల్ గడ్డిపరక
వాయు నెదుట నీశుఁడు వైచె వాయు వంత
బలముకొలఁది లాగఁగఁ బూని వ్యర్థుఁ డగుచుఁ
దెలిసికోనఁ జాల నని వెన్క తెన్ను పట్టె.

తే. గీ. అంత దేవత లింద్రుతో ననిరి యట్లు
ఇపుడె తెలిసికొ మ్మది యేమొ యింద్ర! నీవు
ఎఱుఁగు మాపూజ్య మగు వస్తు వేమొ యనఁగ
నట్లె యని చేర నది మాయ మయ్యె నచట. 11

కం. సురపతి మిన్నున బంగరు
మెఱుఁగుల మేన మెఱయు పరమేశ్వరి గనియెన్
మఱి యీ పదార్థ మేమని
యెఱుఁగఁగ నయ్యాదిశక్తి నింద్రుం డడిగెన్. 12

ఇది
మూఁడవ ఖండము.

ఇంక
నాల్గవ ఖండము.

తే. గీ. "అదియె బ్రహ్మ; యా బ్రహ్మజయంబు వలన
అధిక మగు మహిమను మీర లందినారు"
ఇట్టు లాదిశక్తి వచింప నింద్రుఁ డపుడు
దీని బ్రహ్మముగా లోనఁ దెలిసికొనియె. 1

తస్మా ద్వా ఏతే దేవా అతితరా
మివాఽన్యాన్ దేవాన్ యదగ్ని ర్వాయు
రింద్ర స్తే హ్యేన న్నేదిష్ఠం పస్పృశు
స్తే హ్యేన ప్రథమో విదాంచకార బ్రహ్మేతి. 2

ఎందువల్ల అగ్ని, వాయువు, ఇంద్రుడు, వీరు ఈ బ్రహ్మమును దగ్గరగా ముట్టుకొనిరో వీరే ఈ బ్రహ్మమును ముందుగా తెలిసికొనిరో అందువల్ల ఈ దేవతలు ఇతర దేవతలకంటే శ్రేష్ఠులై యుండిరి.

తస్మా ద్వా ఇంద్రోఽతితరా మివాఽన్యాన్ దేవాన్ స హ్యే
న న్నేదిష్ఠం పస్పర్శ స హ్యేనప్రథమోవిదాంచకారబ్రహ్మేతి. 3

ఎందువలన ఇంద్రుడు ఈ బ్రహ్మమును దగ్గరగా ముట్టుకొనెనో దీని బ్రహ్మముగా మొదట తెలిసికొనెనో అందువలన ఇంద్రుడు ఇతర దేవతలకంటే శ్రేష్ఠుడయ్యెను.

త స్యైష ఆదేశో య దేత ద్విద్యుతో వ్యద్యుతదా ఇతీతి
న్యమీమిష దా ఇత్యధిదై వతమ్. 4

ఆ బ్రహ్మముయొక్క ఈ యుపదేశము మెఱుపుయొక్క మెఱుపు వలె జరిగినది. ఇది దేవతల సమీపమున కనుఱెప్పపాటు కాలమున జరిగెను. ఇది అధిదేవతావిషయక మైనది.

అథాధ్యాత్మం య దేత ద్గచ్ఛతీవ చ మనోఽనేన
చై త దుపస్మర త్యభీక్ష్ణం, సంకల్పః. 5

ఇంక ఆత్మనుగూర్చి యుపదేశము చేయబడుచున్నది. ఏ మనస్సు ఈ బ్రహ్మమును తెలిసికొనబోవు చున్నదివలె నున్నదో యీ మనస్సుచేతనే సాధకుడు ఈ బ్రహ్మమును స్మరించు చున్నాడు. ఇదే సంకల్పము.

తే. గీ. తొలుత నగ్నియు వాయు విం(ద్రుఁడును దాని
బ్రహ్మముగఁ దెలిసికొని దాని స్పర్శభాగ్య
మొందుకతమున దేవతలందు వారు
శ్రేష్ఠులై యుత్తమఖ్యాతిఁ జెందినారు. 2

తే. గీ. బ్రహ్మదరి కేగి యా స్పర్శభాగ్య మంది
మొట్టమొదటనె తెలిసికొన్నట్టి కతన
ఎల్ల దేవతలందు నాయింద్రుఁ డంత
నెంతయును శ్రేష్ఠుఁడై గణియింపఁబడియె. 3

తే. గీ. ఇటుల బ్రహ్మోపదేశంబు చిటికెలోన
మెఱపు మెఱసినరీతిని మెఱసిన యది
మఱియుఁ గనురెప్పపాటులో జరిగెను: నధి
దేవతాపరముగ నిది తెలుపఁబడియె. 4

తే. గీ. ఇంక నాత్మపరముగ వచింపఁబడును
మనసు బ్రహ్మమున్ గనఁ బైన మయినయటులఁ
జనును; సాధకుం డాబ్రహ్మ మనసుతోడఁ
గరము స్మరియించు; శుద్ధసంకల్ప మిదియె. 5

తద్ధ తద్వనం నామ తద్వన మిత్యుపాసితవ్యం
సయ ఏతదేవం వేదాభిహైనం సర్వాణిభూతాని సంవాంఛంతి 6

ఆబ్రహ్మము ఆ ప్రాణిజాతమునకు వనమువంటిది. (=సేవింపఁదగినది) కాన "తద్వన" మని ఆబ్రహ్మము నుపాసింపవలయును. దానిని దెలిసినవానిని సర్వభూతములు సేవించును. ఎట్లు వనమునకుఁ గలిగినట్టి సంబంధమె ప్రాణులకు బ్రహ్మమునకుఁ గలదఁటయుఁ దెలియునది.

ఉపనిషదం భో బ్రూహీత్యుక్తా త ఉపనిషత్
బ్రాహ్మీం వావ త ఉపనిషద మబ్రూమేతి. 7

"ఓ భగవంతుఁడా! ఉపనిషత్తును జెప్పుము" అని యడిగితివి గాన నీకి యుపనిషత్తు చెప్పఁబడెను. ఇంక నీకు బ్రహ్మమును గుఱించిన యుపనిషత్తును జెప్పెదము అని గురువు శిష్యునితో ననెను.

తస్యై తపో దమః కర్మేతి ప్రతిష్ఠా
వేదాః సర్వాంగాని, సత్య మాయతనం. 8

ఆ యుపనిషత్తునకు తపస్సు ఇంద్రియనిగ్రహము. అగ్నిహోత్రాది కర్మలు వేదములు వేదాంగములగు శిక్ష కల్పము వ్యాకరణము నిరుక్తము ఛందస్సు జ్యోతిషము ఇవి యాధారమైనవి. సత్యము నివాసస్థానము.

యో వా ఏతా మేవంవే దాపహత్య పాప్మాన
మనంతే స్వర్గేలోకే జ్యేయే ప్రతితిష్ఠతి 9

ఎవఁడిట్లు ఈ బ్రహ్మవిద్యను దెలిసికొనునో వాఁడు పాపమును బోఁగొట్టుకొని అనంతమైన యుత్తమమైన ఆనందమయమైన పరబ్రహ్మమందు నిలుచును.

తే. గీ. బ్రహ్మ మది, వృక్షములఁబోలు ప్రాణితతికి
వనముగఁ బ్రసిద్ధమాట "తద్వన" మటంచు
బ్రహ్మము నుపాసనము చేయవలయు; దీనిఁ
దెలియు నరుని భూతములెల్లఁ గొలుచుచుండు.

తత్ =ఆ ప్రాణిసమూహమునకు, వనము=సేవింపదగినది అని వ్యుత్పత్తి, వన=సంభక్తౌ అవి ధాతువు (నారాయణ విరచిత కేనోపనిషద్దీపిక ననుసరించి యీ వ్యాఖ్య) 6

తే. గీ. "ఓయి భగవంతుఁడా! నాకు నుపనిషత్తు
చెప్పఁడని యంటి" వది గాన నిప్పు డిటుల
నుపనిషత్తు చెప్పఁబడెను; నిపుడె బ్రహ్మ
దెలుపు నుపనిషత్తు నింక బోధింతుమోయి.

ఇది శిష్యుని గూర్చి గురువు చెప్పిన వాక్యము. 7

తే. గీ. తపము దమమును నగ్నిహోత్రాది క్రియలు
అఖిల వేదంబులు మఱి వేదాంగములును
ఆయుపనిషత్తునకు నాశ్రయంబు లగును
సత్య మొకటె దానికి నివాసస్థలంబు. 8

దమము=ఇంద్రియ నిగ్రహము, శిక్ష, వ్యాకరణము, నిరుక్తము, ఛందస్సు, జ్యోతిషము, కల్పము అనునవి వేదాంగములు.

తే. గీ. దీని నెవఁ డిట్లు చక్కఁగఁ దెలిసికొనునొ
వాఁడు పాపంబు నంటక స్వచ్ఛమతిని
నంతు లేక శ్రేష్ఠమయి యానంద మయిన
నిర్గుణ బ్రహ్మపదమున నిలుచు నిలుచు. 9

శాంతి మంత్రః ఓమ్

సహ నా వవతు, సహనౌ భునక్తు సహవీర్యం కరవావహై
తేజస్వి నా వధీత మస్తు, మా విద్విషావహై.

పరమాత్మ మమ్మిద్దఱను గూడ రక్షించుఁగాక, మమ్మిద్దఱను గూడ బోషించుఁగాక, మేమిద్దఱము గూడ విద్యాసామర్థ్యమును బొందుదుముగాక. మేము చదివినది తేజస్సుగలదై సార్థకమగుఁగాక, మేమిరువురము పోరాడకుందుముగాక.

ఓం అప్యాయంతు మమాంగాని వాక్ప్రాణ శ్చక్షుః
శ్రోత్ర మథో బల మింద్రియాణి చ సర్వాణి.

నాయంగములైన వాక్కు, ప్రాణము, కన్ను, చెవి, శక్తి యన్ని యింద్రియములును సంతృప్తిగా నుండుఁగాక.

సర్వం బ్రహ్మోపనిషదం, మాఽహం బ్రహ్మనిరాకుర్యాం
మామా బ్రహ్మనిరాకరోద నిరాకరణ మస్త్వ నిరాకరణం మేఽస్తు.

ఉపనిషత్తులు తెలుపునది అంతయు బ్రహ్మమె. నేను బ్రహ్మమును నిరాకరింపకుందునుగాక. బ్రహ్మ నన్ను నిరాకరింపక బోవుఁగాక, నిరాకరింపకుండుట యగుఁగాక, నన్ను నిరాకరింపక పోవుఁగాక.

తదాత్మని నిరతే, య ఉపనిషత్సు ధర్మాస్తే
మయిసంతు తే మయి సంతు.

అట్టి యాత్మయందు ఆసక్తిగలవానియందును, ఉపనిషత్తులందును ఏ ధర్మములుగలవో యవి నా యందుండుఁగాక. అవి నాయందుండుఁ గాక.

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః

ఇది చతుర్థః ఖండః

కేనోపనిషత్ సమాప్తా.

శాంతి మంత్రము.

ఓమ్

మమ్మాశుఁడేలుతన్ మముఁ బెంచుఁ గావుతన్
మేము తగు సామర్థ్య మెపు డొందుఁ గావుతన్
మేము చదివినదెల్ల మిగులఁ దేజిల్లుతన్
మేమెపుడు నేద్వేష మెఱుఁగకయె యుండుతన్.

ఇది గురుశిష్యుల పరస్పర ప్రార్థనము. ఈ యుపనిషత్తులలోఁ దెలిసి కొన్నది యనుభవములోనికి వచ్చి సార్థకము కావలయునని భావము.

నాయంగముల్ వాక్కు ప్రాణంబు కన్నుల్ చెవుల్ శక్తి
సర్వేంద్రియంబుల్ సదా సత్య ధర్మంబు లే కార్యముల్
చేయు సామర్థ్యముల్ గల్గి సంతృప్తితో నుండుతన్
ఉపనిషత్తుల్ ప్రబోధించు సర్వంబు బ్రహ్మంబె యాబ్రహ్మమున్
నేను వారింపకే యుండుతన్ నన్ను బ్రహ్మంబు వారింపకే
యుండుతన్ నన్ను వారింపకే యుండుతన్.

ఉపనిషత్తులలో ప్రబోధింపఁబడిన బ్రహ్మమును పొందుటకుఁ దగు సాధనము జేయుదునుగాక యని భావము.

ఉపనిష త్సూక్తులందున్ ప్రశాంతాత్ములా
వారియం దెట్టి ధర్మంబు లొప్పారునో యట్టి ధర్మం
బులుం గూడ నాయందు వర్తిల్లుతన్ సర్వదా
యవ్వి నాయందు వర్తిల్లుతన్.

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః

ఉపనిషత్సుధా కఠోపనిషత్

(కృష్ణ యజుర్వేదాంతర్గతా)

ప్రథమాధ్యాయే ప్రథమా వల్లీ.

శాంతిమంత్రః

ఓమ్.

సహ నా వవతు సహనౌ భునక్తు సహ వీర్యం కరవావహై
తేజస్వి నా వధీత మస్తు మా విద్విషావహై॥

తా. పరమాత్మ మమ్మిద్దఱను రక్షించుఁగాక. మమ్మిద్దఱను బోషించుఁగాక. మే మిద్దఱము కూడ విద్యాసామర్థ్యమును బొందుదుముగాక. మే మిద్దఱము చదివినది తేజస్సు గల దగుఁగాక. మే మిరువురము పోరాడకుందుముగాక.

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓమ్ ఉశన్ హ వై వాజశ్రవసః సర్వవేదసం దదౌ
తస్య హ నచికేతా నామ పుత్ర ఆస. 1

తా. వాజశ్రవసుఁడు యజ్ఞఫలమును గోరినవాఁడై యజ్ఞమందు తన ధన మంతయు దానము చేసెను. అతనికి నచికేతుఁ డను పుత్రుఁడు గలఁడు.

తం హ కుమారం సంతం దక్షిణాసు నీయమానాసు
శ్రద్ధా వివేశ సోఽమన్యత॥ 2

ఉపనిషత్స్వధ కఠోపనిషత్తు

(కృష్ణ యజుర్వేదము లోనిది)

మొదటి యధ్యాయమున మొదటివల్లి

శాంతిమంత్రము.

ఓమ్.

మమ్మిర్వుఱ కేలుతన్ మముఁ బెంచుఁ గాపుతన్
మేము తగు సామర్థ్య మెపు డొందఁ గావుతన్
మేము చదివిన దెల్ల మిగులఁ దేజిల్లుతన్
మే మెప్పుడున్ ద్వేష మెఱుఁగకయె యుండుతన్.

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః

క. మును వాజశ్రివసుండను
ఘనుఁ డిమ్మహి యజ్ఞఫలము కాంక్షించి కడున్
ధనమంత దానమిడె; నా
తనికిన్ నచికేతుఁ డనెడి తనయుం డుండెన్॥

వివ:- ఈ యుపనిషత్తు కఠమహర్షి చే దర్శింపఁబడినది గానఁ గఠోపనిషత్తు అని పిల్వఁబడెను.

తే. తండ్రి దక్షిణల్ విశ్వజిద్యాగమందు
ఋత్విజులకు సదస్యుల కిచ్చుచుండ

ఋత్విక్కులకు సదస్యులకు దక్షిణ లీయఁబడుచుండఁగా సత్పురుషుఁడైన యీ కుమారునికి శ్రద్ధ గలిగెను. అతఁ డిట్లు తలఁచెను.

పీతోదకా జగ్ధతృణా, దుగ్ధదోహా నిరింద్రియాః
అనందా నామ తే లోకా, స్తాన్ స గచ్ఛతి దదత్॥ 3

ఇదివఱకు నీరుత్రాగి యిప్పుడు త్రాగలేక, ఇదివఱకు గడ్డితిని యింకఁ దినలేక, ఇదివఱకుఁ బాలిచ్చి యింకఁ బాలివ్వని, యింక ఈనలేని గోవులను దానము చేయువాఁడు ఆనందకరముగాని లోకములను పొందును.

స హోవాచ పితరం, తత (తాత) కస్మై మాం దాస్యసీతి
ద్వితీయం తృతీయం తం హోవాచ, మృత్యవే త్వా దదామీతి 4

'తండ్రీ! నన్నెవరికిచ్చెదవు' అని యతఁడు తండ్రితో ననెను. రెండవ సారి మూఁడవసారి తండ్రి నడిగెను. "మృత్యువు కొఱకు నిన్నిచ్చెదను" అని తండ్రి కోపముతో ననెను.

(భాష్యం) స ఏవముక్తః పుత్ర ఏకాంతే పరిదేవయాంచకార.
(తా. చూ. ప్రక్క)

బహూనామేమి ప్రథమో, బహూనామేమి మధ్యమః
కిం స్విద్యమస్య కర్తవ్యం, యన్మయాఽద్య కరిష్యతి॥ 4

చాలమంది శిష్యులలో నేను మొదటివాఁడనుగ నుంటిని. చాల మందిలో మధ్యముఁడనుగానైన నుంటిని. నేను యమునికిఁ జేయవలసినదేమి? నావల్ల అతని కేమి లాభము కలుగును?

(భాష్యం) తథాపి తత్పితుర్వచో మృషా మాభూ దిత్యేవం మత్వా పరిదేవనాపూర్వకమాహ పితరం శోకావిష్టం "కిం మయోక్త" మితి.
(చూ. తాత్పర్యము ప్రక్క)

అమలగుణుఁడైన నచికేతుఁ డాత్మఁ బెంబ
యెద సదుద్దేశ ముదయింప నిట్లు తలఁచె॥ 2

ఆ. "నీరు ద్రావలేని, నెమరు వేయఁగలేని
పాల నీయని, యీఁకఁ జూలు గనని
యావు లిచ్చు దాత యసుఖంబులై యుండు
భువనములను నెప్పుడు పొందుచుండు" 3

తే. అనుచుఁ దలపోసి తండ్రితోఁ దనయుఁ డపుడు
తండ్రి! నన్నెవ్వరికి నీయఁ దలఁచి నాఁడ
వనుచు నినుమాఱు మువ్మాఱు లడుగ నలిగి
యముని కర్పింతు నిన్నని యనియెఁ దండ్రి॥ 4

(భాష్యము) తండ్రిచే నిట్లు పలుకఁబడి ఏకాంతమందు పుత్త్రు డిట్లు విచారించెను.

ఆ. వె. పదురలోన నేను మొదటివాఁడుగ నుంటి
పోని నడిమివాఁడ నేని యగుదు
నట్టి నేను యముని కాచరించున దేమి
యిపుడు నన్నుఁ గని యముఁ డేమిపొందు॥ 5

(భాష్యము) అయినను తన తండ్రి మాట యబద్ధము కారాదని తలఁచి 'నేనేమి యంటిని' అని విచారించు తండ్రితో విచారముతో నిట్లనియె.

అనుపశ్య యథా పూర్వే ప్రతిపశ్య తథాఽపరే
సస్యమివ మర్త్యః పచ్యతే, సస్యమివాఽఽజాయతే పునః 6

మన పూర్వులెట్లు నడచిరో చూడుము. ఇప్పటివారు కూడ ఎట్లు నడచుచున్నారో జూడుము. మనుష్యుఁడు పంటవలెఁ బండి రాలును. పంటవలె దిరిగి పుట్టును.

(భాష్యం) సఏవముక్తః పితాఽఽత్మనః సత్యతాయై ప్రేషయామాస. సచ యమభవనం గత్వా తిస్రో రాత్రీరువాస యమే ప్రోషితే. ప్రోష్యాఽఽగతం యమ మమాత్యా భార్యా వా ఊచుః
(చూ. తా. ప్రశ్న)

వైశ్వానరః ప్రవిశత్యతిథి ర్బ్రాహ్మణో గృహాన్
తస్యైతాం శాంతిం కుర్వంతి హర వైవస్వతోదకం. 7

అతిథియైన బ్రాహ్మణుఁడు ఇంటికి అగ్నిహోత్రుఁడై ప్రవేశించును. అతనికి జనులు శాంతిని కూర్చెదరు. యముఁడా! యతనికి నీళ్లు తెమ్ము.

ఆశాప్రతీక్షే సంగతం సూనృతం చేష్టాపూర్తే పుత్రపశూంశ్చ సర్వాన్
ఏతద్వృంక్తే పురుషస్యాల్పమేధసో యస్యాఽనశ్నన్ బ్రాహ్మణో గృహే.

ఎవనియింట బ్రాహ్మణుఁడు భుజింపక యుండునో యా యల్పబుద్ధి గల పురుషుని యాశను (=తెలియని పొందఁదగిన స్వర్గాది ఫలమును) ప్రతీక్షను (=తెలియఁదగిన రాజ్యాదిఫలమును) సత్సంగ ఫలమును, ప్రియవాక్కులవల్ల సిద్ధించిన ఫలమును, యజ్ఞఫలమును, నూయి త్రవ్వించుట మొదలగు వానివల్ల వచ్చిన ఫలమును, పుత్రులను బశువులను అన్నిటిని ఇది నశింపఁజేయును.

కం. మన పూర్వుల నేఁటి ప్రజన్
గనుఁగొను మేరీతి వారు నడచిరో భువిలో
మనుజుఁడు సస్యము పోలిక
ననయము పండుచును జనన మందుచు నుండున్. 6

(భాష్యము) ఇట్లు చెప్పఁగాఁ దండ్రి తన సత్యమును నిలుపుకొనుటకుఁ గొడుకును బంపెను. ఆ నచికేతుఁడును యముని యింటికి వెళ్ళి యముఁడు ఎక్కడికో వెళ్ళఁగా నప్పటనే మూఁడు రాత్రిలు భుజింపక యుండెను. తిరిగి వచ్చిన యమునితో అతని మంత్రిలు గాని భార్యగాని యిట్లనిరి.

తే. గీ. అతిథియై గృహస్థులయిండ్ల కరుగుదెంచు
బ్రాహ్మణుండు సాక్షాత్తుగా వహ్నినుమ్మ
ఆతనిని శాంతిపఱచెద రార్యు లెల్ల
నంబువులఁ దెమ్ము యమ! వాని కర్ఘ్య మీయ॥ 7

వివ:-ఒకతిథి కంటె నెక్కువగా నింట నుండనివాఁకు అతిథి. బ్రాహ్మణుఁడు=బ్రహ్మవేత్త.

తే. గీ. ఎవనియింట బ్రాహ్మణుఁడు వస్తువడియుండు
నట్టివాని జ్ఞాతాఽజ్ఞాత ప్రాప్యఫలము
సూనృతము, యజ్ఞఫలితంబు, సుతులు పసులు
పూర్తములు సర్వము నశించి పోవుఁ జుమ్మి॥ 8

వివ:-జ్ఞాతాఽజ్ఞాత ప్రాప్యఫలము=జీవుల కర్మలనుబట్టి కలుగు తెలిసి పొందఁదగు రాజ్యాధి ఫలములు, అజ్ఞాత ఫలము=తెలియని పొందఁదగిన స్వర్గాది ఫలములు, సూనృతము=ప్రియవాక్యఫలము, పూర్తములు =చెఱువు, తోట, నూయి, గుడి మొదలగువానిచేఁ గల్గు ఫలములు.

(భాష్యం) ఏవముక్తో మృత్యు రువాచ నచికేతస
ముపగమ్య పూజాపురస్సరః (తా. చూ. ప్రక్క)

తిస్రో రాత్రీ ర్య దవాత్సీ ర్గృహే మేఽనశ్నన్ బ్రహ్మ న్నతిథి ర్నమస్యః
నమ స్తేఽస్తు బ్రహ్మన్ స్వస్తి మేఽస్తు తస్మా త్ప్రతి త్రీన్వరాన్ వృణీష్వ.

ఓ బ్రాహ్మణుఁడా! నమస్కరింపఁదగిన యతిథివై వచ్చి నాయింట భుజింపక యెందువల్ల మూఁడు రాత్రు లుంటివో యందువల్ల ఒక్కొక్క రాత్రి కొక్కొక్కవరము చొప్పున మూఁడు వరములు కోరుకొనుము. ఓబ్రాహ్మణుఁడా! నీకు నమస్కార మగుఁగాక. నాకు శుభ మగుఁగాక.

నచికేతః—

శాంతసంకల్పః సుమనా యథా స్యా ద్వీతమన్యు ర్గోతమో
మాఽభిమృత్యో త్వత్ప్రసృష్టం మాఽభివదే త్ప్రతీత,
ఏత త్త్రయాణాం ప్రథమం వరం వృణే.

ఓ యముఁడా! నాతండ్రియగు గోతముఁడు శాంతించిన సంకల్పము కలవాఁడై ప్రసన్నుఁడై నన్నుఁగూర్చి కోపము లేనివాఁడై నన్ను నీచే విడువఁబడినవానినిగా నమ్మి ప్రీతితోఁ బల్కునట్లు ఈమూఁడు వరములలో మొదటి వరముగా దీని నడుగుచున్నాను.

యమః—

యథా పురస్తా ద్భవితా ప్రతీత, ఔద్దాలకి రారుణి ర్మ త్ప్రసృష్టః
సుఖంరాత్రీః శయితా వీతమన్యు స్త్వాం దదృశివాన్
మృత్యుముఖా త్ప్రముక్తం.

అరుణుని కుమారుఁడైన యుద్దాలకుఁడు నాచే ననుజ్ఞ పొందినవాఁడై యిదివఱకువలె నీయందు నమ్మకము గలవాఁడై యుండును. కోపము వీడి సుఖముగా రాత్రులందు నిద్రించును. నిన్ను మృత్యు ముఖము నుండి విడినవానినిగాఁ జూడఁగలఁడు.

(భాష్యము) ఇట్లు పలుకఁగా యముఁడు నచికేతుని సమీపించి పూజించి యిట్లనియె.

తే. గీ. ఓయి బ్రహ్మస్వరూప! చేదోయి మోడ్చి
మ్రొక్కెదఁగు నతిథిగ వచ్చి మూఁడు నాళ్ళు
పస్తుపడి యుంట నుంటివి; వీపాప మేమి
పోరయనటు కోరుకొను మూఁడు వరము లిపుడు. 9

నచికేతుఁడు :-

మృత్యుముఖమునఁ బడిన వీఁడేటి కనెడు
తలఁపు శాంతిల గౌతముం డలుక యుడిగి
ఈవు నను ముక్తుఁ జేయుట యెల్ల నమ్మి
ప్రీతి మాటాడఁ దొలి వరంబిమ్ము యముఁడ! 10

యముఁడు :-

నాయనుగ్రహంబున నరుణాత్మజుండు
నీదుతండ్రి యుద్దాలకుం డెప్పటివలెఁ
బ్రీతిఁ గని యల్లకయె నీవు మృత్యుముఖము
గడచు టది చూచి సుఖనిద్ర గాంచు నిశల. 11

నచికేతాః —

స్వర్గే లోకే న భయం కించ నాస్తి, న తత్ర త్వం న జరయా బిభేతి
ఉభే తీర్త్వాఽశనాయా పిపాసే, శోకాతిగో మోదతే స్వర్గలోకే

తా. స్వర్గలోకమున ఏభయమును లేదు, అక్కడ నీవు లేవు. ముసలితనముచే అక్కడి జనము భయపడరు. ఆఁకలి దప్పికల రెంటిని దాటి విచారములేక స్వర్గలోకములో ఆనందింతురు.

స త్వమగ్నింస్వర్గ్యమధ్యేషి మృత్యో, ప్రబ్రూహి త్వం శ్రద్ధధానాయ మహ్యం స్వర్గలోకా అమృతత్వంభజంత ఏత ద్వితీయేన వృణే వరేణ

తా. ఓ మృత్యుదేవతా! స్వర్గసాధనమగు నగ్ని నెఱుఁగుదువు. శ్రద్ధగల నాకు దానిని జెప్పుము. స్వర్గమందలి వారు చావును బొందరు. ఇదే రెండవ వరముచే నడుగుచున్నాను.

యమః —

ప్రతే బ్రవీమి తదు మే నిబోధ, స్వర్గ్యమగ్నిం నచికేతః ప్రజానన్
ఆనందలోకాప్తి మథో ప్రతిష్ఠాం, విద్ధి త్వ మేతం నిహితం గుహాయాం

తా. ఓ నచికేతుఁడా! స్వర్గమునకు సాధనమైన యగ్నిని గూర్చి ఎఱుఁగుదును. నీకు దానిని బాగుగఁ జెప్పెదను దానిని నావల్లఁ దెలిసికొనుము. దీనిని స్వర్గలోకము పొందించుదానినిగను జగత్తున కాధారమైన దానినిగను, విద్వాంసులబుద్ధి యను గుహలో నున్న దానినిగను దెలిసికొనుము.

లోకాది మగ్నిం త మువాచ తస్మై, యా ఇష్టకా యావతీ ర్వా
యథా వా స చాపి తత్ప్రత్యవద ద్యథోక్త మథాస్య మృత్యుః
పున రేవాహతుష్టః. 15

తా. లోకమున కాధారమైన యగ్నిఁ గూర్చి యముఁడు నచికేతునకుఁ జెప్పెను. దానికెన్ని ఇటుకలు కావలయునో ఎంతవి గావలయునో ఎట్లు చేయవలెనో కూడఁ జెప్పఁగా నచికేతుఁడు యముఁడు చెప్పిన రీతిగాఁ జెప్పెను. అంత అది విని మెచ్చుకొని తిరుగ యముఁ డనెను.

నచికేతుఁడు :—

తే. గీ. స్వర్గమం దెట్టి రోగాది భయము లేదు
చంపుటకు నీవు లేవుగా ! జరయు రాదు
ఆఁకలిని దప్పికను దాఁటి శోక మేమి
పొందక యట నుందురఁట యానందముగను. 12

తే. గీ. స్వర్గవాస్తవ్యు లమృతత్వ పదవి గాంత్రు
అట్టిస్వర్గసాధన మైన యగ్ని నెఱుఁగు
దీవు యమ ! స్వర్గమున శ్రద్ధ నెసఁగునాకు
నగ్ని నెఱిఁగింపు మిదియె రెండవ వరంబు. 13

యముఁడు :—

తే. గీ. అగ్ని నెఱుఁగుదు, స్వర్గసంప్రాప్తి హేతు
నగ్ని నెఱిఁగింతు నచికేత ! యరసికొనుము
అదియు స్వర్గసాధనము లోకాశ్రయంబు
హృదయగుహా నుండునది యని యెఱుఁగుమోయి. 14

తే. గీ. యముఁడు లోకాది యగు నగ్ని నపుడ చెప్పె
నెట్టి యిటుకలో యవి యెన్ని యెట్లు చేయ
నగునో కూడఁ జెప్పఁగ నాతఁ డట్లె సరిగఁ
జెప్ప విని మెచ్చి యముఁ డంతఁ జెప్పె మరల. 15

త మబ్రవీ త్ప్రీయమాణో మహాత్మా వరం తవేహాద్య
దదామి భూయః తవైవ నామ్నా భవితాఽయ మగ్నిః
సృంకాం చేమామనేకరూపాం గృహాణ.

తా. మహాత్ముఁడైన యముఁడు సంతోషించినవాఁడై నచికేతుని కిట్లనియె. ఇప్పుడు నీ కింకొక వర మిచ్చెదను. నీ పేరుతోనే యీయగ్ని ప్రసిద్ధిపొందును. అనేక రూపములు గల యీ మాలికను లేక అనేక భోగములు గల యీ మార్గమును గ్రహింపుము.

త్రిణాచికేత స్త్రిభి రేత్య సంధిం త్రికర్మ కృ త్తరతి జన్మమృత్యూ
బ్రహ్మజజ్ఞం దేవ మీడ్యం విదిత్వా నిచాయ్యేమాం శాంతి
మత్యంత మేతి.

తా. మూఁడుసార్లు నచికేతాగ్నిని చయనము చేసినవాఁడై, తల్లి దండ్రుల గురువుల శాసనప్రకారము నడచి యజ్ఞములు, దానము, వేదాధ్యయనములు చేసినవాఁడు చావుఁబుట్టుకలను దాఁటును. బ్రహ్మ మునుండి పుట్టి జ్ఞానరూపుఁడైన, స్తుతింపఁదగిన దేవుని తెలిసికొని చూచి యత్యంతమైన ఈశాంతిని బొందును.

త్రిణాచికేత స్త్రయ మేత ద్విదిత్వా య ఏవం విద్వాం శ్చినుతే
నాచికేతం స మృత్యుపాశాన్ పురతః ప్రణోద్య, శోకాతిగో
మోదతే స్వర్గలోకే.

తా. ఏ విద్వాంసుఁడు మూఁడుసార్లు నాచికేతాగ్నిని చయనము చేసినవాఁడై ఎన్ని యిటుకలో, ఎంతటివో, యెట్లో ఈమూఁటిని తెలిసి కొని యిట్లు నాచికేతాగ్నిని చయనము చేయునో వాఁడు చనిపోక ముందుగనె మృత్యుపాశములను త్రెంచి వైచి శోకమును దాఁటి స్వర్గ లోకమున సంతోషించును.

ఏష తేఽగ్ని ర్నచికేతః స్వర్గ్యో య మవృణీథా ద్వితీయేన వరేణ
ఏత మగ్నిం తవైవ ప్రవక్ష్యంతి జనాస స్తృతీయం వరం
నచికేతో వృణీష్వ.

తా. ఓ నచికేతుఁడా! ఏ యగ్నిని రెండవ వరముచేఁ గోరితివో యట్టి స్వర్గసాధనమైన యగ్ని యిదిగో. ఈయగ్నిని నీ పేరుతోనే జనులు పిలిచెదరు. నచికేతుఁడా! మూఁడవ వరమును గోరుము.

తే. గీ. అటు మహాత్ముఁడౌ యముఁ డెంతొ యలరి పలికె
మఱి యు నిదె నీకు నింకొక్క-వరము నిడుదు
నీదు పేరనె యీయగ్ని నెగడఁ గలదు
ఈవిచిత్రిహా దండ గ్రహింపు మోయి. 16

వివ:- ఈవిచిత్రహారదండ=ధనాదిరూపమైన మాలిక లేక భోగరూప
మైన దారి.

మధు. నాచికేత సాగ్నిని చయనంబు ముమ్మారు చేసి
పితృగురుల మెచ్చి దానేష్టి వేదపాఠము లొనర్చి
జన్మమృత్యువు లనియెడు సంకెళ్ళనుండి దాఁటు
దేవు స్తవనీయు, సర్వజ్ఞుఁ దెలిసి ప్రశాంతి గాంచు॥ 17

వివ :- పితృగురులు=మాతాపితృగురులను దానేష్టి వేదపాఠములు=దాన
ములు, ఇష్టి=యాగములు, వేదాధ్యయములు.

మధు. ఎట్టి యిటుకలో యవి యెన్ని యెట్లు చేయంగవలెనొ
యెఱిఁగి నాచికేతాగ్ని ముమ్మారు చయనంబుచేయు
పండితుండు మృత్యుపాశముల్ ఖండించివైచి ముందె
యవల వగ దాఁటి, స్వర్గమునందు నానంద మొందు॥ 18

కం. ఎది రెండవవరమున నడు
గుదు వదె యీస్వర్గ్య మగ్నిఁ గొను నచికేతా!
ఇది జనముల నీ పేరను
బ్రథితం బగు; నిఁకఁ దృతీయవరము నడుగుమీ. 19

నచికేతః —

యేయం ప్రేతే విచికిత్సా మనుష్యే౽స్తీత్యేకే నాయమస్తీతి చైకే
ఏతద్విద్యామనుశిష్టస్త్వయా౽హం, వరాణామేష వరస్తృతీయః

తా. మనుష్యుఁడు చనిపోఁగా ఆత్మ యున్నదని కొందఱు, లేదని కొందఱు. ఇట్టి యీ సందేహమును నీచే నుపదేశింపఁబడి నేను తెలిసికొందును గాక, ఇది వరములలో మూఁడవ వరము.

యమః —

దేవైరత్రాపి విచికిత్సితం పురా, నహి సువిజ్ఞేయమణురేష ధర్మః
అన్యం వరం నచికేతో వృణీష్వ మా మోపరోత్సీరతి మా సృజైనం

తా. ఈ విషయములోఁ బూర్వము దేవతలచేఁ గూడ సందేహింపఁ బడినది. ఇది సులభముగాఁ దెలియఁబడునదిగాదు. ఈ ధర్మము సూక్ష్మమైనది. ఓ నచికేతుఁడా! మఱియొక వరమును గోరికొనుము, నన్ను బలవంత పెట్టకు. ఈ వరమును విడుపుము.

నచికేతాః —

దేవైరత్రాపి విచికిత్సితం కిల, త్వం చ మృత్యో యన్న సువిజ్ఞేయ
మాత్థ వక్తా చాస్య త్వాదృగన్యో న లభ్యో నాన్యో వరస్తుల్య
ఏతస్య కశ్చిత్.

తా. ఈ విషయములో దేవతలచే సందేహింపఁ బడినదిగదా! ఓ మృత్యుదేవతా, నీవును ఇది సులభముగాఁ దెలియఁబడదని యంటివి దానిని చెప్పువాఁడు నీవంటివాఁడు మఱియొకఁడు దొరకఁడు. దీనితో సమానమైన వర మేదియును లేదు.

యమః —

శతాయుషః పుత్రపౌత్రాన్ వృణీష్వ, బహూన్ పశూన్ హస్తి
హిరణ్యమశ్వాన్ భూమేర్మహదాయతనం వృణీష్వ, స్వయంచ
జీవ శరదో యావదిచ్ఛసి.

తా. నూఱేండ్లు ఆయువుగల కొడుకులను మనుమలను చాలపశువులను ఏనుగులను బంగారమును గుఱ్ఱములను గోరుము. భూమి రాజ్యమును గోరుము. కోరినన్ని యేండ్లు నీవు జీవింపుము.

నచికేతుఁడు:

తే. గీ. మనుజుఁడు గతింప నీస్థూలతనువు గాక
యాత్మ యొక టున్నదండ్రు; లేదనియు నొకరు
తెలుపుదురు; దాని నెఱిఁగింపు తెలిసికొందు
నిదియె వరములలో మూఁడవది మహాత్మ! 20

యముఁడు:

తే. గీ. దేవతలకును నిట్టి సందియమె మున్ను
గలిగె నచికేత; సులువుగాఁ దెలియఁ బడదు
నూక్ష్మ మీధర్మము; మఱొండు చూచి కోరు
మింక బలవంతపెట్టకు మిద్ది విడుము॥ 21

నచికేతుఁడు:

తే. గీ. దేవతలకును నిట్టిసందియమె మున్ను
గలిగె నంటివి సులువుగాఁ దెలియఁ బడని
దంటి; విది తెల్పువాఁడు నీవంటివాఁడు
మఱొండు దొరకఁ డిటువంటి వర మిఁకేది. 22

యముఁడు:

తే॥ భువిని నూఱేండ్లు జీవించు; పుత్రపౌత్రి
గణము గోరుము; గజవాజి గణము గోరు
పసులు భూరాజ్యమును గోరు; స్వర్ణ మడుగు
మిష్ట మున్నన్ని యేండ్లు జీవింపవోయి. 23

ఏత త్తుల్యం యది మన్యసే వరం వృణీష్వ విత్తం చిరజీవికాం చ
మహాభూమౌ నచికేత స్త్వమేధి. కామానాం త్వా కామభాజం కరోమి

తా. దీనితో సమానమైన వర మింకొకటియున్న దని తలంచితివేని దానిని గోరుము. ధనమును దీర్ఘాయువును గోరుము. ఓ నచికేతా, ఈ విశాలభూమియందు వర్ధిల్లుము. నిన్ను కోరికలలో నన్నికోరికలను బొందఁ గలిగినవానినిగఁ జేయుదును.

యే యే కామా దుర్లభా మర్త్యలోకే, సర్వాన్ కామాన్ ఛందతః
ప్రార్థయస్వ ఇమా రామాః సరథాః సతూర్యా. నహీదృశా
లంభనీయా మనుష్యైః ఆభి ర్మత్ప్రత్తాభిః పరిచారయస్వ,
నచికేతో మరణం మానుప్రాక్షీః

తా. ఏయేకోరికలు భూలోకములో దొరకవో యాకోరిక లన్నిటిని స్వేచ్ఛగా నడుగుము. రథములతో వాద్యములతోఁ గూడిన స్త్రీలు వీరిగో. ఇటువంటికోరికలు మనుష్యులచేఁ బొందఁదగినవిగావు. నేనిచ్చిన వీరిచేతఁ బరిచర్య చేయించుకొనుము. ఓ నచికేతుఁడా! మరణము గూర్చి అడుగకుము.

నచికేతాః

శ్వోభావా మర్త్యస్య యదంత కైతత్, సర్వేంద్రియాణాం
జరయంతి తేజః అపి సర్వం జీవిత మల్పమేవ,
తవైవ వాహా స్తవ నృత్యగీతే. 26

తా. ఓ యముఁడా! నీవిచ్చు భోగములు రేపు ఉండునో యుండవో అను సందేహము గలవి. మఱియు నవి మనుష్యుల సర్వేంద్రియముల తేజస్సును క్షీణింపఁజేయును. ఆజీవిత మంతయును స్వల్పమే. కనుక గుఱ్ఱములు నీకే యుండుఁగాక. నీకే నృత్తములు గీతములు ఉండుఁగాక. నాకు వలదు.

న విత్తేన తర్పణీయో మనుష్యో, లప్స్యామహే విత్త
మద్రాక్ష్మ చేత్త్వా జీవిష్యామో యావ దీశిష్యసి త్వం,
వరస్తు మే వరణీయః స ఏవ. 27

[చూ. తా. ప్రక్క

తే॥ గీ॥ దీనికి సమంబైన వరం బెదేని యున్న
దాని నైనఁ జిరాయువు, ధనము నైన
నడుగు నచికేత; భువి వృద్ధి నందఁ గలవు
సకలకామార్హుఁగా నినుఁ జలుపఁగలను 24

తే॥ గీ॥ క్షితి దొరకని కోర్కులను యథేచ్ఛ నడుగు
మవిగో రథతూర్యములు వారె యప్సరసలు
మానవుల కివ్వి దొరకవు వీనిచేత
సేవగొను; మృత్యుఁగూర్చి ప్రశ్నింప కోయి. 25

తే॥ గీ॥ రేపటికి సంశయ మగు కోరికలు నరుల
యన్ని యింద్రియముల తేజ మడఁచివైచు
అంత దీర్ఘాయువును గూడ నల్పమె సుమి
నీకె యుండుత రథగీతనృత్యవితతి. 26

తే॥ గీ॥ ధనముచే మానవుఁడు తృప్తి గనఁగ లేడు
ఇందు నినుఁ జూడ ధనములఁ బొందగలము
ఈవు శాసించుదనుక జీవింపగలము
కనుక వాంఛింతు మును గోరికొనిన వరమె. 27

తా. మనుష్యుఁడు ధనముచేఁ దృప్తి పొందువాఁడు గాఁడు. నిన్నుఁ జూచినచో మేము ధనము పొందఁగలము. నీవు పాలించువఱకు జీవింపఁ గలము. కాని నాకుఁ గోరఁదగినది యావరమే.

అజీర్యతా మమృతానా ముపేత్య జీర్యన్మర్త్యః క్వ తదాస్థః ప్రజానన్ అభిధ్యాయన్ వర్ణరతిప్రమోదాన్ అతిదీర్ఘే జీవితే కో రమేత

తా. ముసలితనములేని చావులేని మిమ్ముఁ బొంది "ముసలివాఁడ నగుదును, చనిపోవుదును" అని తెలిసినవాఁడెట్లు వానియం దాశ గలవాఁడగును. రూపమువల్ల ప్రేమవల్లఁ గలుగు సుఖములను ధ్యానించుచు మిగుల దీర్ఘమైన జీవితమందు ఎవఁడు ఆనందించును.

యస్మిన్నిదం విచికిత్సన్తి మృత్యో యత్సాంపరాయే మహతి బ్రూహి నస్తత్ యోఽయం వరో గూఢ మనుప్రవిష్టో. నాన్యం తస్మాన్నచికేతా వృణీతే

తా. ఓ మృత్యుదేవతా! ఏ పరలోకవిషయమున ఈ సంశయము పొందుచుండిరో గొప్పదైన పరలోకమున ఏది కలదో దానిని నాకుఁ జెప్పుము. ఈ వరము గూఢముగా నున్నదిగాన ఈ నచికేతుఁడు మఱియొక వరమును గోరఁడు.

ఇతి ప్రథమాధ్యాయే ప్రథమావల్లీ

అథ
ద్వితీయా వల్లీ

అన్యచ్ఛ్రేయో ఽన్యదుతైవ ప్రేయః, తే ఉభే నానార్థే పురుషం సినీతః తయోః శ్రేయ ఆదదానస్య సాధు, భవతి హీయతేఽర్థా ద్య ఉ ప్రేయో వృణీతే

తా. శ్రేయస్కరమైనది యొకవిధమైనది. ప్రియతరమైనది మఱొకవిధమైనది. ఆరెండు వేర్వేఱు ఫలములు గలవి. అవి పురుషుని బంధించి వైచును. ఆరెంటిలో శ్రేయస్కరమైన దానిని స్వీకరించువానికి శుభమగును. ఎవఁడు ప్రియతరమైనదానిని గోరునో వాఁడు పరమప్రయోజనమగు మోక్షమునుండి జాఱిపోవును.

శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్య మేత, స్తే సంపరీత్య వివినక్తి ధీరః శ్రేయో హి ధీరోఽభిప్రేయసో వృణీతే, ప్రేయో మందో యోగ క్షేమాద్వృణీతే

తే. గీ. జరయు మృతి లేని మిము బోలి జనులఁ జేరి
జరయు మృతి పొందు నెఱిఁగిన జనుఁడు వాని
నెట్లు గోరును; సుఖగీత నృత్యవితతి
నెదను ధ్యానించుచుఁ జిరాయు వెట్లు గోరు 28

తే. గీ. మృత్యుదేవ! పెద్దలు సంశయించుచుండు
చావు తరువాతి సంగతి సరిగఁ దెలుపు
ఈవరము గూఢ మైనది యిందువలన
అదియె గాకొండు నచికేతుఁ డడుగఁ డయ్యె. 29

ఇది మొదటి యధ్యాయమున మొదటివల్లి.

అంత మొదటి యధ్యాయమున రెండవవల్లి.

కం. శుభ మొకటి, ప్రియము మఱొకటి;
విభిన్నఫలము లివి; నరు నివియె బంధించున్
శుభమును గైకొన మేలగు
శుభము విడిచి ప్రియము గోరఁగ శుభగతి యడఁగున్.

వివ:—శుభము=అప్పటికి సుఖముగ నుండకపోయినను ధర్మసహితమై శాశ్వతమగు మేలును గూర్చునది. ప్రియము=అప్పటికి సుఖముగ నున్నను బిదపఁ జాల కష్టమును గూర్చునది.

తే. గీ. శుభము ప్రియమును మనుజులఁ జొచ్చుచుండు
ధీరుఁ డవ్వాని వివరించి తెలిసికొనును

తా. శ్రేయస్సును ప్రియమును మనుష్యుని జేరును. ధీరుఁడు వానిని బాగుగ ఆలోచించి వేఱువేఱుగఁ దెలిసికొనును. ధీరుఁడు ప్రియము కంటె శ్రేయస్సు మంచి దని శ్రేయస్సునే గోరును. మూర్ఖుఁడు కేవల శరీర యోగక్షేమము కొఱకైన పశుపుత్రధనాది ప్రియవస్తువులను గోరును.

యమః —

సత్వం ప్రియాన్ ప్రియరూపాంశ్చ కామా, నభిధ్యాయ
న్నచికేతో ఽత్యస్రాక్షీః నైతాం సృంకాం విత్తమయీ మవాప్తో,
యస్యాం మజ్జంతి బహవో మనుష్యాః.

తా. ఓ నచికేతుఁడా! నీవు ప్రియమైన పశుపుత్రి ధనాదులను, సుందర రూపముగల యప్సరస స్త్రీలు మొదలగు కోర్కెలను అవి యసారములని తలఁచి విసర్జించితివి. అట్టే చాలమంది మనుష్యులు మునిఁగి తేలక పడిపోయెడి యీధనరూపమైన యీ మాలను మార్గమును బుచ్చుకొనలేదు.

దూర మేతే విపరీతే విషూచీ, అవిద్యా యాచ విద్యేతి జ్ఞాతా
విద్యాఽభీప్సినం నచికేతసం మన్యే, న త్వా కామా బహవో
లోలుపంతః.

తా. అవిద్య క్రియరూపమైనది, విద్య శ్రేయస్సు రూపమైనది అని తెలుపఁబడు నీరెండిటికిఁ జాలదూరము. ఇవి భిన్న భిన్న ఫలములు గలవి. నిన్ను విద్యను గోరు నచికేతునిగాఁ దలఁచుచున్నాను. నిన్నుఁ జాల కోరికలైనను ఆశ పెట్టలేవు.

అవిద్యాయా మంతరే వర్తమానాః స్వయం ధీరాః
పండితం మన్యమానాః దంద్రమ్యమాణాః పరియంతి మూఢా,
అంధే నైవ నీయమానా యథాంధాః.

తా. అవిద్యలో నున్నవారై తాము స్వయముగ ధీరులమని పండితులమని తలఁచి, గ్రుడ్డివారిచే దారి చూపఁబడిన గ్రుడ్డివారువలె మూఢులు మిగుల వక్రగతిలోఁబడి జననమరణ చక్రములఁబడిపోవుదురు.

న సాంపరాయః ప్రతిభాతి బాలం ప్రమాద్యంతం విత్త
మోహేన మూఢం అయం లోకో నాస్తి పర ఇతిమానీ,
పునః పున ర్వశ మాపద్యతే మే. [చూ. తా. ప్రక్క—

ప్రియము విడనాడి శుభమునె విబుధుఁ డెంచు
బొందుఁ బ్రియమె యోగక్షేమ మొంద జడుఁడు. 2

యముఁడు :-

తే॥ గీ॥ ప్రియములు ప్రియరూప మగుకోరిక లనిత్య
మనుచు నచికేత! త్యజించి తయ్య వాని
కూలి బహుమనుష్యులు మున్గి తేలకుండు
ధనమయం బైన యీదండ గొన వయితివి. 3

మ॥ ధు॥ విద్య యను నవిద్య యనఁబడు వీనికిఁ జాల దూర
మివి పరస్పరము విరోధు; లివి భిన్నఫలము గలవి
పొగడ విద్య గోరు నచికేతుఁగ నిన్ను మదిఁ దలంతు
నిన్ని కోరిక లైనను నీకాశ గూర్ప లేదు. 4

తే॥ గీ॥ తా మవిద్యలోనుండియుఁ దాము ధీరు
ల మని పండితుల మని తలంచి జడులు
గ్రుడ్డివారిచేఁ గొనిపోవఁ బడ్డ గ్రుడ్డి
వారువలె భ్రమింతురు తప్పుదారిని బడి. 5

వివ:- తప్పుదారినిబడి చావుఁబుట్టుకలను బొందుచుందు రని భావము

తే॥ గీ॥ పొరపడుచు ధనవ్యామోహమున మతిచెడు
జడునకు స్ఫురింపదు మోక్షసాధనంబు
ఇహమెగాని పర మను నదెచట లేదు
అను నతఁడెపుడు నావశుఁ డగుచు నుండు. 6

తా. ధనవ్యామోహముచేఁ బొరపాటుపడుచు మూఢుడైన యవి వేకికి పరాపరబ్రహ్మప్రాప్తి సాధనము స్ఫురింపదు. ఈలోకమె గాని పరలోకము లేదని తలఁచువాడు మాఁటి మాఁటికి నాకు వశమై చావుఁ బుట్టుకలను పొందును.

శ్రవణాయాపి బహుభిర్యో నలభ్యో శృణ్వంతోఽపి బహవో యం నవిద్యుః ఆశ్చర్యో వక్తా కుశలోఽస్య లబ్ధాఽఽశ్చర్యో జ్ఞాత కుశలానుశిష్టః

తా. ఏది వినుటకును జాలమందికి లభింపదో విన్నవా రైనను జాల మంది దేనిని దెలిసికొనలేరో యట్టి యీ యాత్మనుగూర్చి చెప్పువాఁడు అద్భుత మైనవాఁడు. దీనిని బొందినవాఁడై నేర్పరి యైన గురువుచే నుపదేశింపఁబడినవాఁడై తెలిసికొన్నవాఁడు ఆశ్చర్యకర మైనవాఁడు.

న నరేణావరేణ ప్రోక్త ఏష, సువిజ్ఞేయో బహుధా చిన్త్యమానః అనన్యప్రోక్తేఽగతి రత్ర నా. స్త్యణీయాన్ హ్యతర్క్య మణుప్రమాణాత్.

తా. ఈయాత్మ హీనుఁడైన మనుష్యునిచేఁ జెప్పఁబడినదిగాదు. అనేక విధములుగ వాదులచేఁ జింతింపఁ బడినది గాన సులభముగఁ దెలియఁ దగినది గాదు. శ్రేష్ఠుఁడైన యాత్మదర్శియైన యాచార్యుఁడు చెప్పినచో దెలియకపోవుట యుండదు. ఇది యతిసూక్ష్మమైనది గదా. అణుస్వరూపము గలది గాన ఇది తర్కమున కందనిది.

నైషా తర్కేణ మతి రాపనేయా, ప్రోక్తాఽన్యే నైవ సుజ్ఞానాయ ప్రేష్ఠ! యాం త్వ మాపః సత్యధృతి ర్బతాసి, త్వాదృఙ్ నో భూయా న్నచికేతః ప్రష్టా

తా. ఓ ప్రియతముఁడా! ఏ జ్ఞానమును నీవు సత్యమగు ధైర్యము గలవాఁడవై పొందితివో అట్టి జ్ఞానము తర్కముచేఁ బొందఁదగినది గాదు. శ్రుతివిదుఁడగు గురువుచేఁ జెప్పఁబడినదై సులువుగఁ దెలియఁ బడును. ఓ నచికేతా! నీవంటి ప్రచ్ఛకుఁడు మాకుఁ గలుగుఁ గాక.

జానా మ్యహం శేవధి రిత్యనిత్యం, న హ్యధ్రువైః ప్రాప్యతే హి ధ్రువంతత్ తతో మయా నాచికేత శ్చితోఽగ్ని రనిత్యై ర్ద్రవ్యైః ప్రాప్తవా నస్మినిత్యం

[చూ. తా. ప్రక్క

మధు. వినుటకును బెక్కు-రకెది లభింప శక్యంబు గాదో
దేని వినియును బెక్కురు తెలియంగలేరో యట్టి
యాత్మఁ దెలుపువాఁ డద్భుతస్వాంతుఁడు పొందువాఁడు
జాణ, కుశలుబోధఁ దెలియు జనము లాశ్చర్యమతులు. 7

వివ :- కుశలుబోధన్=నేర్పరియైన గురువుయొక్క బోధచేత.

తే॥ గీ॥ వినుమి యిది యల్పనరులు చెప్పినది గాదు
పలుగతిఁ దలంతురి సులువుగాఁ దెలియఁబడదు
ఆత్మదర్శి తెలుపఁ దెలియనిది గాదు
అణువుకంటె నణువు, తర్కమునకుఁ జొరదు 8

వివ :- ఈ యాత్మను కర్తగను, శుద్ధముగ నశుద్ధముగఁ బలు
విధములుగ వాదులు దలంతురు గాన సులువుగఁ దెలియఁ
బడుట లేదని భావము.

తే॥ గీ॥ జ్ఞాన మెది సత్యధృతి నీవు గంటివోగద
జ్ఞాన మిది తర్కమునఁ బొందరానిది సుమి
జ్ఞాన మిది వేదవిదునిచేఁ గలుగు బ్రియుఁడ!
వెలయుత నచికేత! నినుఁబోల్ ప్రచ్ఛకుండు. 9

వివ :- తర్కము వాది ప్రాబల్యముచే అనేకవిధము లగును. కాన
దానికి నిలుకడలేదు. అనుభవించి నమ్మినవారికే జ్ఞానము
తెలియు నని భావము.

మధు. నే నెఱుంగుదును నిధు లనిత్యంబులైన వనుచు
నిత్యమది; పొందఁగా రా, దనిత్యవస్తువులచేత
నింపుచే నచికేత! యనిత్యవస్తువుల నగ్ని
చయన మొనరించి స్వల్పనిత్యయమపదమ్ము గంటి. 10

వివ :- మానవ భోగములద్వారా నిత్యముగాన యమపదవి నిత్య
మనఁబడెను.

తా. పశుపుత్రధనాదిరాసులు అనిత్యమని యెఱుఁగుదును. ధ్రువమైన యాపరమాత్మ అనిత్యవస్తువులచేఁ బొందఁబడదు. కనుక ఇట్లు తెలిసియు నేను నాచికేతాగ్ని నె చయనము చేసితిని. అందుచే ఈ యనిత్య వస్తువులచేఁ గొంతకాలమె నిత్యముగ నుండు యమపదమునే పొందితిని.

కామస్యాప్తిం జగతః ప్రతిష్ఠాం క్రతో రనంత్య మభయస్య పారం
స్తోమం మహదురుగాయం ప్రతిష్ఠాం. దృష్ట్వాధృత్యాధీరోనచికేతో
ఽత్యస్రాక్షీః

తా. ఓ నచికేతుఁడా! కోరికలకు సమాప్తి యైన జగత్తున కాధారమైన యజ్ఞముయొక్క యనంతఫల మైనట్టియు నిర్భయమునకు జివరి హద్దయి నట్టియుఁ గొనియాడఁ దగినట్టియు విస్తీర్ణగతి గలిగినట్టియు. నగు నాత్మ స్థితిని ధైర్యముగాఁ జూచి ధీమంతుఁడవై యీ సంసారములోని భోగము లన్నిటిని విడచి వైచితివి.

తం దుర్దర్శం గూఢ మనుప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణం
అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి.

తా. చూడఁగ సులభము గానిదియు, గూఢమైనదియు, ప్రచ్ఛన్నముగా నున్నదియు, హృదయగుహలో నున్నదియు, అనేకానర్థములతోఁ గూడిన దుర్గమస్థానమున నున్నదియు. సనాతన మైనదియు నగు దైవస్వరూపమైన యాత్మను భోగములనుండి మనస్సును మరలించి యాత్మయందలి ధ్యానముతోఁ దెలిసికొను ధీరుఁడు సంతోషమును దుఃఖమును విడచి అతీతించినవాఁడగును.

ఏత చ్ఛ్రుత్వా సంపరిగృహ్య మర్త్యః ప్రవృహ్య ధర్మ్య మణు మేత
మాప్య స మోదతే మోదనీయం హి లబ్ధ్వా, వివృతం సద్మ నచి
కేతసం మన్యే

తా. మనుష్యుఁడు ఈపరమాత్మను నిశ్చయముగఁ దెలిసికొని, ధర్మమునుండి తొలఁగని సూక్ష్మమైన యాత్మను శరీరాదులకంటె వేఱుగఁ దెలిసికొని దీనిని పొంది సంతోషింపఁ దగిన దీనిని బొంది సంతోషించును. నచికేతుఁడగు నిన్నుఁ గూర్చి ఆత్మభవనము తలుపు తెఱువఁబడెనని తలంచెదను.

నచికేతాః

అన్యత్ర ధర్మా దన్యత్రాఽధర్మా దన్యత్రాస్మా త్కృతాకృ
తాత్ అన్యత్ర భూతాచ్చ భవ్యాచ్చ యత్తత్పశ్యసి తద్వద 14

మధు. కామములకు సమాప్తి; లోకాధార మైన చోటు
అంతు లేని యజ్ఞఫలంబు, నభయంపుఁ జివరిహద్దు
అధిక గతి మహత్తును స్తుత్యమై యొప్పు నాత్మఁ గాంచి
ధృతిని నచికేత; కోర్కుల్ త్యజించి ధీరుండ వైతి. 11

మధు. కష్టమునఁ జూడఁ దగినది, గహనము, దాగినదియు,
హృదయగుహ నుండునది గహ్వరేష్ఠ మనాది యైన
దైవ మాత్మఁ గోర్కెలనుండి తరలించు యుక్తిచేత
ధ్యానమునఁ గాంచు ధీరుండు హర్షశోకములఁ గనఁడు.

వివ :- గహ్వరేష్ఠము=అనేకానర్థములతోఁ గూడిన దుర్గమ స్థానమున నున్నది.

తే. గీ. దీని విని చక్కఁగ గ్రహించి మానవుండు
తనువుకంటె వేఱుగ నెంచి, ధర్మ్యమణువు
మోదకర, మాత్మఁ గని మోదమొందుఁ; దలుపు
నాత్మ నచికేత; తెఱచె నీ కని తలంతు. 13

వివ :- ఆత్మను దన శరీరాదులకంటె భిన్నముగఁ దలఁచి గ్రహించిన వాఁడు ఆత్మానందము బొందునని భావము.

నచికేతుఁడు:

తే. గీ. ధర్మ కర్మకంటె నధర్మ కర్మకంటె
నఖిల కార్య కారణములకంటె, భూత

తా. ధర్మముకంటె వేఱుగను అధర్మముకంటె వేఱుగను కార్య కారణములకంటె వేఱుగను భూతవర్తమాన భవిష్యత్తులకంటె వేఱుగను దేనిఁ జూచెదవో దానిని జెప్పుము.

యమః

సర్వే వేదా యత్పద మామనంతి. తపాంసి సర్వాణి చ యద్వదంతి
యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి తత్తేపదం సంగ్రహేణ బ్రవీ
మ్యోమిత్యేతత్

తా. సర్వవేదములును దేనిని బొందఁదగినదిగఁ దెలుపుచున్నవో, సర్వతపస్సులును దేనిని జెప్పుచున్నవో, దేనిని గోరి జనము బ్రహ్మచర్యమును జేయుచున్నారో యట్టి యాత్మపదమును సంగ్రహముగఁ దెల్పెదను. అది ఓమ్ అనునదే.

ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మ ఏతదేవాక్షరం పరం
ఏతద్ధ్యేవాక్షరం జ్ఞాత్వా యో యదిచ్ఛతి తస్య తత్. 16

తా. ఈ ఓమ్ అను నక్షరమె బ్రహ్మము. ఈయక్షరమె గొప్పది. ఈ యక్షరమును దెలిసికొని ఎవఁడు దేనిని గోరునో వానికది దొరకును.

ఏతదాలంబనం శ్రేష్ఠ, మేతదాలంబనం పరం
ఏతదాలంబనం జ్ఞాత్వా, బ్రహ్మలోకే మహీయతే. 17

తా. ఈ యాధారమైన యక్షరమే శ్రేష్ఠమైనది. ఈయాధారమె గొప్పది. ఈ యాధారమును దెలిసికొని సాధకుఁడు బ్రహ్మలోకమందు గొప్పవాఁడగుచున్నాఁడు.

న జాయతే మ్రియతే వా విపశ్చి, న్నాయం కుతశ్చి న్న
బభూవ కశ్చిత్ అజో నిత్యః శాశ్వతోఽయం పురాణో,
నహన్యతే హన్యమానే శరీరే.

తా. ఈయాత్మ పుట్టదు. చావదు కూడ. జ్ఞానముగలది. ఇది దేని వల్లను బుట్టలేదు. ఈయాత్మనుండి యేదియుఁ బుట్టలేదు. పుట్టుకలేనిది, నిత్యమైనది. ఇది ప్రాచీనమైనది. శరీరము చంపఁబడినను జావఁబడదు.

వర్తమాన భావులకంటెఁ బ్రస్ఫుటముగ
భిన్నముగఁ జూతు వెది దాని విశదపఱుపు. 14

యముఁడు:

తే. గీ. ఎల్ల వేదంబు లెదిపొంద నెఱుకపఱచు
ఎల్లతపము లేపదముఁ బ్రాప్తింపఁ జేయు
అంద లెది కోరి బ్రహ్మచర్యము చరింత్రు
అది వినుతు సంగ్రహముగ ఓమ్ అనునదదియె. 15

కం. ఈ యక్షరంబె బ్రహ్మము,
ఈ యక్షరమె పరతత్త్వ మెఱుఁగుమి యిటుఁన్
ఈ యక్షరము దెలియు జనుఁ
డే యది వాంఛింప నదె లభించును జుమ్మా 16

కం. ఇదె యాధారము శ్రేష్ఠము
ఇదె యాధారము పరంబు హృదినిటు గనుమీ
ఇదె యాధారము దెలిసిన
బుధవర్యుడు బ్రహ్మలోకమున వర్ధిల్లున్. 17

తే. గీ. పుట్టదది చావదదిజ్ఞాన మొప్పెడునది
పుట్టదది యెందు మఱి యేది పుట్టదిందు
పుట్టనిది నిత్యము స్థిరము మున్నటియది
చావదది యీ శరీరంబు చంపఁబడిన. 18

వివ:- ఓంకారముచేఁ జెప్పఁబడిన బ్రహ్మస్వరూప మిందు చెప్పఁబడినది.

హంతా చే న్మన్యతే హంతుం, హత శ్చే న్మన్యతే హతం
ఉభౌ తౌ న విజానీతో. నాయం హంతి న హన్యతే 19

తా. చంపఁ దలఁచువాఁడు వీనిఁ జంపెదనని తలఁచినచో, చంపఁబడఁబోవువాఁడు తాను జంపఁబడుదు నని తలఁచినచో వీరిద్దఱు తెలియని వారె. ఇతఁడు చంపలేఁడు. వాఁడు చంపఁబడఁడు.

అణో రణీయాన్ మహతో మహీయా నాత్మాఽస్య జంతో ర్ని
హితో గుహాయాం త మక్రతుః పశ్యతి వీతశోకో. ధాతుః ప్రసాదా
న్మహిమాన మాత్మనః 20

తా. ఈయాత్మ సూక్ష్మముకంటె సూక్ష్మ మైనది. గొప్పదాని కంటె గొప్పది. ఈయాత్మ ప్రాణులయొక్క హృదయగుహయందు గూఢమై యున్నది. మనస్సు ఇంద్రియములు మొదలగు ధాతువులు ప్రసన్నముగా నుండుటవల్లఁ గోరికలు లేని దుఃఖములు వీడిన మనుష్యుఁడు ఆత్మయొక్క యా మహిమను జూచును.

ఆసీనో దూరం వ్రజతి. శయానో యాతి సర్వతః
క స్తం మదామదం దేవం మదన్యో జ్ఞాతు మర్హతి 21

తా. ఆత్మ కూర్చుండియును దూరముగఁబోవును. పరుండియుండి గూడ అన్నిచోట్లకు వెళ్ళును. సంతోషరూపము, అసంతోషరూపము ఇట్టి విలక్షణ రూపములుగల యాదేవుని నేనుగాక యింక నెవఁడు తెలిసికొనఁగలఁడు

అశరీరం శరీరే ష్వనవస్థే ష్వవస్థితం
మహాంతం విభు మాత్మానం మత్వా ధీరో న శోచతి 22

తా. శరీరము లేనట్టియు. అనిత్యములగు దేవపితృమనుష్యాది శరీరములందు వికారము లేకయున్నట్టియు. గొప్పదైనట్టియు సర్వవ్యాపకమైన యాత్మను దెలిసికొని ధీరుఁడు విచారింపఁడు.

నాఽయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన
యమేవైష వృణుతే తేన లభ్య. స్తస్యైష ఆత్మా వివృణుతే
తనూం స్వాం

తే. గీ. తాను జంప హంతకుఁ డెదన్ దలఁచునేని
హతుఁడు చంపఁబడుదు నంచు ననుకొను నెడ
వార లిరువురు తెలియనివారు సుమ్ము
వాఁడు చంపఁ డాతఁడు చంపఁబడుట లేదు. 19

వివ:-ఆత్మ నాశనములేనిది గాన దానిని నెవరు చంపలేరని భావము.

తే. గీ అణువుకంటె నణువు; మహత్తునకు మహాతు
ఆత్మ ప్రాణి హృదయగుహ నణఁగి యుండె
నవని నింద్రియశుద్ధిచే నాత్మమహిమఁ
గాంచఁ గలఁ డాశ చింతయుఁ గననివాఁడు. 20

తే. గీ. కూరుచుండి యుండియుఁ గూడ దూర మరుగు
పండియుండియు నంతటఁ బరుగువాఁడు
ఆ ప్రహర్షాప్రహర్ష స్వరూపు దేవు
నేను దక్క నెవం డింక నెఱుఁగఁగలఁడు. 21

వివ:-ఆ ప్రహర్షాఽప్రహర్షస్వరూపు=సంతోషరూపుఁడును, అసంతోష
రూపుఁడను (నిశ్చలరూపుఁడును) అయిన.

తే. గీ. తనువు లేక నిత్యము గాని తనువులందు
అవికృత మయి మహత్తయి యఖిలమందు
వ్యాపకం బయి యుండెడు నాత్మ నెపుడు
నెదను దలఁచు ధీరుండు శోకింప కుండు. 22

తే. గీ. వేదములు పఠించుటవల్ల మేధవల్ల
అధిక శాస్త్రపాఠమువల్ల నట్టి యాత్మ
పొందరానిది, యెవఁ డాత్మఁ బొందఁ గోరు
వాని కాత్మయె తనమేను ప్రకట పఱచు. 23

తా. ఈ యాత్మ కేవలము వేదములను గ్రహించుటచేతఁగాని ధారణా శక్తిచేతఁ గాని ఎక్కువ శాస్త్రములు చదువుటచేఁ గాని లభింపదు. ఏ యాత్మను సాధకుఁడు గోరునో యట్టియాత్మను గోరు సాధకునికి లభ్యమగును. అట్టి యాత్మను గోరు సాధకునికి ఆ యాత్మయె తన స్వరూపమును వివరించును.

నాఽవిరతో దుశ్చరితా, న్నాఽశాంతో నాఽసమాహితః
నాఽశాంతమనసో వాఽపి; ప్రజ్ఞానే నైన మాప్నుయాత్ 24

తా. దుశ్చరిత్రనుండి మరలనివాఁడును, శాంతి లేనివాఁడును, నిశ్చలత్వము లేనివాఁడును, చంచలమైన మనస్సు గలవాఁడును ఈ యాత్మను బొందలేరు. దుశ్చరితాదులు లేనివాఁడు బ్రహ్మజ్ఞానము చేతనె దీనిని బొందును.

యస్య బ్రహ్మ చ క్షత్రం చ, ఉభే భవత ఓదనః
మృత్యు ర్యస్యోప సేచనం క ఇత్థా వేద యత్ర సః 25

తా. ఏ యాత్మకు బ్రాహ్మణ క్షత్రియ ధర్మములు ఆహారమగునో మృత్యువు దేనికి ఊరుఁగాయ వంటి దగునో యట్టి యాత్మ యెందుఁ గలదో దానిని దుశ్చరితాదులు లేని జ్ఞాని గాక ఎవఁడు తెలియఁగలఁడు?

ఇతి ప్రథమాధ్యాయే ద్వితీయా వల్లీ

అథ

తృతీయా వల్లీ

ఋతం పిబంతౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధే
ఛాయాతపే బ్రహ్మవిదో వదంతి పంచాగ్నయో యే చ
త్రిణాచికేతాః

తా. ఈ లోకమందు సర్వోత్కృష్ట మగు బ్రహ్మమునకు స్థానమైన హృదయగుహాయందు దున్నట్టియుఁ దాము చేసికొన్న ఫలమును అనుభవించునట్టి జీవుని బ్రహ్మమును నీడ యెండలుగా బ్రహ్మవేత్తలు చెప్పుచున్నారు. మూఁడుసార్లు నచికేతాగ్నిని హోమము చేయు గృహస్థులును ఇట్లే చెప్పుచున్నారు.

వివ:_లోకములో గృహాదులను నిర్మించువాఁడు ఇతరములను అప్రధానముగఁ దలఁచి తన సర్వశక్తులు గృహాది నిర్మాణమునకై ఉపయోగించి అట్టి గృహాదులను బొందునట్లు ఆత్మను బొందఁగోరువాఁడు పశుపుత్త్రధనాదులకుఁ బ్రాధాన్యము చూపక ఆత్మదర్శనమునకే ప్రాధాన్యము చూపినచో ఆత్మదర్శనమును పొందునని భావము.

కం. చెడునడతనుండి మఱల న
తఁడు, శాంతము లేని యతఁడు తగ నేకాగ్రా
త్ముఁడు గాని యతఁడు చలహృద
యుఁ డాత్మఁ గాంచఁ; డది జ్ఞాని యొకఁడే గాంచున్.

వివ:_చెడునడతలు మొదలగునవి యున్నవాఁడు జ్ఞాని కానేకాఁడు. జ్ఞానికి చెడునడతలు మొదలగు నవగుణము లుండనే యుండవు. కేవల పుస్తక శుష్క జ్ఞానము గలవాఁడు జ్ఞాని కాఁడని భావము.

తే. గీ. బ్రాహ్మమును క్షాత్ర మన్నమై వరలు దేని;
కాగిని మృత్యువు దేనికి నూరుఁగాయ
యగునో యా యాత్మ యెటనుండె; నా విషయము
జ్ఞాని గాక యెవ్వఁ డెఱుంగఁ గలఁడు భువిని. 25

వివ:_ఆత్మకు బ్రాహ్మ క్షాత్రాదులు సాధనములు. ఆ సాధనముల కన్నిటికిని ఆత్మయే ప్రభువని భావము.

ఇది మొదటి యధ్యాయమున రెండవవల్లి.

ఇంక

మొదటి యధ్యాయమున మూఁడవవల్లి

తే. గీ. ముమ్మరు నచికేతాగ్ని హోమమ్ము చేయు
గేస్తులును బ్రహ్మవిదులు హృద్గేహమందు
నెసఁగి కర్మఫల మనుభవించు బ్రహ్మ
జీవులను నెండ జీవులుగా వచింత్రు. 1

యః సేతు రీజానానా, మక్షరం బ్రహ్మ యత్పరం
అభయం తితీర్షతాం పారం నాచికేతం శకేమహి 2

తా. యజ్ఞములు చేయు కర్మఠులకు వంతెన వంటిదగు నాచికేతాగ్నిని, నశింప నట్టియు గొప్పదైనట్టియు నిర్భయస్థానము నట్టియు దాటఁగోరువారికిఁ బారముఁ జేర్చు చున్నట్టియు, నా బ్రహ్మమును దెలిసికొన శక్తుల మగుదుముగాక.

ఆత్మానం రథినం విద్ధి శరీరం రథ మేవ తు
బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహ మేవ చ. 3

తా. ఆత్మను రథికునిగఁ దెలిసికొనుము. శరీరమును రథముగను దెలిసికొనుము. బుద్ధినైతే సారథిగఁ దెలియుము. మనస్సు పగ్గమని తెలిసికొనుము.

ఇంద్రియాణి హయా నాహు ర్విషయాం స్తేషు గోచరాన్
ఆత్మేంద్రియ మనో యుక్తం భోక్తే త్యాహు ర్మనీషిణః 4

తా. ఈ యింద్రియములు గుఱ్ఱములవంటి వనియు, నడచు విషయములు మార్గములనియు, ఇంద్రియ మనస్సులతోఁ గూడిన యాత్మ వానిని అనుభవించు భోక్త యనియు మనీషులందురు.

య స్త్వవిజ్ఞానవాన్ భవ, త్యయుక్తేన మనసా సదా
త స్యేంద్రియా ణ్యవశ్యాని దుష్టాశ్వా ఇవ సారథేః 5

తా. ఎవఁడైతే నిశ్చలముగాని మనస్సుతో అవివేకియై యుండునో వానికి ఇంద్రియములు లొంగక పొగరు గుఱ్ఱములు సారథినివలెఁ జిక్కు పెట్టును.

య స్తు విజ్ఞానవాన్ భవతి, యుక్తేన మనసా సదా
త స్యేంద్రియాణి వశ్యాని సదశ్వా ఇవ సారథేః. 6

తా. ఎవఁడు నిశ్చలమైన మనస్సుతో వివేకము గలిగి యింటిమందు యుండునో వానికి ఇంద్రియములు సారథికి మంచి గుఱ్ఱములు వలె లొంగి సుఖము గూర్చును.

తే. గీ. యాగపరులకు వంతెన యైన నాచి
కేతవహ్నిని సంసార మాతలి దరి
పొందఁ గోరువారికి శ్రేష్ఠము నభయపద
మగు న యక్షరబ్రహ్మను నరయఁ గలము. 2

తే. గీ. ప్రథిత కర్మభూమిఁ జరించు రథికుఁ డాత్మ
రథికుని వహించుకొనిపోవు రథము తనువు
రథముఁ దిన్నగ నడుపు సారథియె బుద్ధి
సారథికిఁ బగ్గములు మనస్సని గ్రహింపు. 3

తే. గీ. ఈరథము లాగు గుఱ్ఱంబు లింద్రియములు
అవి చరించు భూములు విషయంబు లండ్రు
తనువుతో నింద్రియములతో మనసుతోడ
వెలయు నాత్మను భోక్తగా విబుధు లండ్రు. 4

కం. అనయమ్ము చంచలంబగు
మనసున నెవ్వాఁడు జ్ఞానమహితుఁడుకాఁ డా
తని నింద్రియములు సరకుం
గొన వాసారథిని బొగరుగుఱ్ఱము లటులన్. 5

కం. అనయమ్ము నిశ్చలంబగు
మనసున నెవ్వాఁడు జ్ఞాన మహితుఁడెయా నా
తని నింద్రియములు సరకుం
గొను నాసారథిని మంచిగుఱ్ఱములటులన్. 6

యస్త్వ విజ్ఞానవాన్ భవ త్యమనస్కః సదాఽ శుచిః
న స తత్పద మాప్నోతి సంసారం చాధిగచ్ఛతి. 7

తా. ఎవఁడు లోఁగని మనస్సుతో వివేకము లేక యశుచియై యుండునో వాఁడు ఆ పరమపదమును బొందఁడు. చావు బుట్టుకలతోఁ గూడిన సంసారమును గూడఁ బొందును.

యస్తు విజ్ఞానవాన్ భవతి, సమనస్కః సదా శుచిః
సతుతత్పద మాప్నోతి, యస్మా ద్భూయో న జాయతే॥ 8

తా. ఎవఁడు నిశ్చలమనస్సు గలవాఁడై శుచియై యుండునో వాఁడే యా పరమపదమును పొందును. మరల నితఁడు పుట్టఁడు.

విజ్ఞానసారథి ర్యస్తు మనః ప్రగ్రహవా న్నరః
సోఽధ్వనః పర మాప్నోతి తద్విష్ణోః పరమం పదం॥ 9

తా. ఏనరుఁడు వివేకబుద్ధి యను సారథి గలవాఁడై మనస్సనెడు పగ్గములను బట్టుకొన్నవాఁడై యుండునో యతఁడు సంసార మార్గమునకుఁ జివరను బొంది యా వ్యాపనశీలమైన పరబ్రహ్మపదమును బొందును.

ఇంద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః
మనసశ్చ పరా బుద్ధి ర్బుద్ధే రాత్మా మహాన్ పరః॥ 10

తా. ఇంద్రియములకంటె నింద్రియభోగములు గొప్పవి. ఆ భోగములకంటె మనస్సు గొప్పది. మనస్సుకంటె బుద్ధి గొప్పది. బుద్ధికంటె వ్యాపకమహత్తు చాల గొప్పది. మహత్తు అనఁగా నామరూపాదులకుఁ గారణమైన హిరణ్యగర్భతత్వము, జీవతత్వము గొప్పవనగా సూక్ష్మమును శ్రేష్ఠము నని భావము.

మహతః పర మవ్యక్త మవ్యక్తా త్పురుషః పరః
పురుషాన్న పరం కించిత్సా కాష్ఠా సా పరాగతిః॥ 11

కం. అనయుం డెవండు జయింపని
మనసున నశుచియయి జ్ఞానమహితుండు కాండో
మనుజుం డాపరమపదం
బెనయక సంసారమందు నెప్పుడు మునుంగున్. 7

కం. అనయుం డెవండు జయించిన
మనసున శుద్ధుండయి జ్ఞానమహితుండెయో నా
మనుజుండు మఱి యింక జన్మం
బెనయక యాపరమపదము నెలమిన్ బొందున్. 8

కం. కని బుద్ధి యనెడు సారథి
మనసను పగ్గమును బట్టి మరలింపంగ నా
మనుజుండు సంసారపుం ద్రో
వను దాంటి గను నల విష్ణు పరమపదంబున్.

తే. గీ. ఇంద్రియములకంటె విషయా లెంతొ గొప్ప
వా విషయములకంటె గొప్పది మనస్సు;
మనసుకంటె గొప్పది బుద్ధి; మఱియు బుద్ధి
కంటె గొప్పది వ్యాపక మగు మహత్తు. 9

వివః—గొప్పవి = సూక్ష్మమును శ్రేష్ఠము నని భావము. మహత్తు = హిరణ్యగర్భతత్త్వము. జీవతత్త్వము.

తే. గీ. మహతుకంటె నవ్యక్తము మఱియు గొప్ప
దరయ నవ్యక్తమునకన్నం బరమపురుషుం

తా. మహత్తుకంటె అవ్యక్తము (= నామరూపరహితమై = సర్వ జగత్తులకు బీజరూపముగానున్న శక్తి) గొప్పది. అవ్యక్తముకంటెఁ బరమపురుషుఁడు గొప్పవాఁడు. ఆ పురుషునికంటె గొప్ప దేదియు లేదు. అదే చివరి హద్దు. అదే చివరిగతి.

ఏష సర్వేషు భూతేషు, గూఢోఽఽత్మా న ప్రకాశతే
దృశ్యతే త్వగ్ర్యయా, బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః॥ 12

తా. ఈ యాత్మ యన్నిప్రాణులలోన గూఢమై యున్నది. కానఁ బైకిఁ బ్రకాశింపదు. ఇది సూక్ష్మదర్శులైన పండితులచే ఏకాగ్రమైన సూక్ష్మమైన బుద్ధిచేఁ జూడఁబడును.

యచ్ఛే ద్వాఙ్మనసీ ప్రాజ్ఞ స్తద్యచ్ఛేత్ జ్ఞాన ఆత్మని
జ్ఞాన మాత్మని మహతి నియచ్ఛే; త్తద్యచ్ఛే చ్ఛాంత ఆత్మని॥ 13

తా. ప్రాజ్ఞుఁడు వాగాదులైన ఇంద్రియములను మనస్సునందు నియమింపవలయును. ఆ మనస్సును జ్ఞానాత్మ యగు బుద్ధియందును, ఆజ్ఞాన బుద్ధిని జీవాత్మయందును ఆ జీవాత్మను శాంతాత్మయగు పరమాత్మ యందు నిల్పవలయును.

ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్ నిబోధత
క్షురస్య ధారా నిశితా దురత్యయా దుర్గం పథ స్తత్కవయో వదంతి॥

తా. లెండు, మేల్కొనుఁడు శ్రేష్ఠులైన గురువులను జేరి పరమాత్మను తెలిసికొనుఁడు. పదును పెట్టిన కత్తియందువలె అది దాఁట రానిది. ఆ యాత్మను సులువుగాఁ బొందరానిదిగాఁ గవులు చెప్పు చున్నారు.

అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం, తథాఽరసం నిత్య
మగంధవచ్చ యత్, అనాద్యనంతం మహతః పరం ధ్రువం
నిచాయ్య తన్మృత్యుముఖాత్ ప్రముచ్యతే॥ 15

తా. ఏది శబ్దములేక, స్పర్శలేక, రూపములేక, మాఱక, రుచిలేక, నిత్యమై గంధము లేక, ఆదియంతములు లేక బుద్ధి మహత్తత్త్వము

డతిగ గొప్పవాఁడు, పురుషునికన్న గొప్ప
దెదియు లేదు; దదే తుది; మోక్షపదము నదియె. 11

వివ :- అవ్యక్తము = నామరూపరహితమై సర్వజగత్తులకు బీజ
రూపమైనశక్తి.

తే. గీ. ఆత్మ యన్ని ప్రాణులలోన నణఁగియుండుఁ
గావునఁ బరమాత్మయుఁ బైకిఁ గానఁ బడదు
ఆత్మ సూక్ష్మదృష్టి గల పండితులచేత
సూక్ష్మ మేకాగ్రమగు బుద్ధిఁ జూడఁబడును. 12

కం. మనసునను నింద్రియము, లా
మనసును దగ బుద్ధిలోన, మఱి యా బుద్ధిన్
ఘనమహాతునందు, నామహా
తును బరమాత్మంబున విబుధుఁడు నిల్పవలెన్. 13

వివ :- మూలములోని వాక్కు ఇంద్రియముల కుపలక్షణము గాన
ఇట ఇంద్రియము లని వ్రాయఁబడెను.

కం. మఱి లెండు మేల్కొనుఁడు స
ద్గురువులకడ కరిగి తెలిసికొనుఁడు నిజంబున్
మరి యది పదునిడు కత్తి చి
వరవోలె నడుగిడ రానిపథ మండ్రు కవుల్. 14

తే. గీ. వినఁబడదు తాకఁబడనిది కనఁబడ దది
మాఱును, రుచిలేనిది, నశింపనిది గంధ

కంటెను విలక్షణమై యున్నదో యట్టి నిత్యమైన యాత్మను దెలిసికొని జనుఁడు మృత్యుముఖమునుండి విముక్తుఁ డగును

నాచికేత ముపాఖ్యానం మృత్యుప్రోక్తం సనాతనం
ఉక్త్వా శ్రుత్వా చ మేధావీ బ్రహ్మలోకే మహీయతే॥ 16

తా. యముఁడు చెప్పఁగా నచికేతునిచే వినఁబడిన ప్రాచీనమైన యీ యుపాఖ్యానమును చెప్పినను, వినినను గూడ మేధావి బ్రహ్మలోకమందు ఉత్కృష్టుఁ డగును.

య ఇమం పరమం గుహ్యం శ్రావయే ద్బ్రహ్మసంసది
ప్రయతః శ్రాద్ధకాలే వా తదా నంత్యాయ కల్పతే తదానం
త్యాయ కల్పతే॥ 17

తా. ఎవఁడు శుచియై ఈ పరమ రహస్యమైన యుపాఖ్యానమును బ్రాహ్మణుల సభయందుఁ గాని, శ్రాద్ధకాలమందుగాని వినిపించునో వాఁడు అనంతఫలమునకు అర్హుం డగును. అనంతఫలమునకర్హుఁ డగును.

ఇతి ప్రథమాధ్యాయే తృతీయా వల్లీ.

అథ

ద్వితీయోఽధ్యాయః ప్రథమావల్లీ.

పరాంచి ఖాని వ్యతృణ త్స్వయంభూ స్తస్మాత్పరాఙ్ పశ్యతి నాంతరాత్మన్ కశ్చిద్ధీరః ప్రత్యగాత్మాన మైక్ష దావృత్తచక్షు రమృతత్వ మిచ్ఛన్॥

తా. స్వయంభువు ఆకాశగుణమును గ్రహించు శ్రోత్రము మొదలైన యింద్రియములను శబ్దాదులను గ్రహించుటచేఁ బైపైనె ప్రవర్తించువానినిగ శాసించెను. కాన అవి పైపై విషయములనె గాని లోనున్న యంతరాత్మను జూడలేవు. ఒకానొక ధీరుఁడు మోక్షమును గోరువాఁడై బహిర్విషయములనుండి దృష్టిని మరలించినవాఁడై ప్రత్యగాత్మను (నామరూపాదులకంటె వేఱుగా నున్న యాత్మను) ప్రత్యక్షముగాఁ జూచును.

మలరవిది, యనంత, మనాది, మహాతు గనని
దొట్టి నిత్య మాత్మ నెఱిఁగి మృతిని గనఁడు. 15

కం. యముఁ డిటు వచియింపఁ జెలం
గి మఱెప్పటివో యగు నాచికేతోపాఖ్యా
నము చెప్పిన వినినను నా
సుమతి బ్రహ్మలోక సుగతిని గాంచున్. 16

కం. ఎవఁ డీపరమరహస్యము
సువిదితముగఁ బ్రాహ్మణులకుఁ జొచ్చిన సభలో
ప్రవిమలత శ్రాద్ధమున నై
న, వినుచునో యతండు గను ననంతపదంబున్. 17

ఇది మొదటి యధ్యాయమున మూఁడవవల్లి.

ఇంక

రెండవ యధ్యాయమున మొదటివల్లి.

తే. గీ. ఎవ్వఁడు బైపైనె చరియింప నింద్రియముల
నీశ్వరుండు శాసించెను; నిందుచేత
అవ్వి పైపైనె గను; నంతరాత్మఁ గనవు
వశి యొకఁడె ముక్తికై గనున్ బ్రత్యగాత్మ. 1

పరాచః కామా ననుయంతి బాలా స్తే మృత్యో ర్యంతి
వితతస్య పాశం అథ ధీరా అమృతత్వం విదిత్వా ధ్రువ మధ్రువే
ష్విహ న ప్రార్థయంతే॥

తా. మూర్ఖులు బాహ్య విషయకమైన కోరికలనె పొందుదురు. వారు అంతట నిండిన మృత్యుదేవత యొక్క పాశమునఁ జిక్కికొందురు. మఱి జితేంద్రియులు నిత్యమైన మోక్షమును దెలిసికొని యీ లోకమున అనిత్య విషయములందుఁ గోరిక యుంచరు.

యేన రూపం రసం గంధం శబ్దాన్ స్పర్శాంశ్చ మైథునాన్
ఏతేనైవ విజానాతి, కి మత్ర పరిశిష్యతే ఏత ద్వైతత్॥ 3

తా. ఈ యాత్మచేతనే రూపమును రసమును గంధమును శబ్దమును దాంపత్య సుఖస్పర్శలను లోకులు తెలిసికొందురు. ఇక్కడ ఆత్మకుఁ దెలియని దింకేమి మిగులును? నీవు తెలియఁగోరిన యాయాత్మ యిదే.

స్వప్నాంతం జాగరితాంతం చోభౌ యే నానుపశ్యతి
మహాంతం విభు మాత్మానం మత్వా ధీరో న శోచతి. 4

తా. ఏ యాత్మచే స్వప్నములోని వస్తువులను జాగ్రదవస్థలోని వస్తువులను జూచునో యట్టి గొప్పదైన వ్యాపకమైన యాత్మను దెలిసికొని ధీరుఁడు శోకమును బొందఁడు.

య ఇమం మధ్వదం వేద ఆత్మానం జీవ మంతికాత్
ఈశానం భూతభవ్యస్య న తతో విజుగుప్సతే ఏతద్వై తత్. 5

తా. ఎవఁడు కర్మఫల మను తేనెను భక్షించుచు జీవరూపమై భూత భవిష్యత్తులకు నియామకుఁడై యున్న యీ యాత్మను దగ్గఱగాఁ దెలిసికొనునో వాఁడు ఇట్లు చూచుటవల్ల ఎటనుండియుఁ దన్ను రక్షించుకొనఁ దలఁపఁడు. ఆ యాత్మ యిదియె.

తే. గీ. జడులు బాహ్యవిషయక వాంఛలను గోరి
వితత మగు మృత్యుపాశాల వేఁగుచుంద్రు
ధీరు లమృతంబు స్థిర మాత్మఁ దెలిసికొనుచు
నిహమునం దస్థిరములఁ బ్రార్థింప కుంద్రు. 2

కం. జనములు మఱి యెద్దాని వ
లన శబ్ద స్పర్శ రూప రస గంధ రతుల్
గనుదురో యది యీ యాత్మ వ
లన నెఱు యదెఱుఁగని దేదియుఁ గలదే యది యిదొ. 3

టి:—అది=నీవడిగిన యాత్మ ఇదే యని భావము.

కం. కలలోనివి మెలఁకువయం
దలి వస్తువు దేనిచేత నారయ నగునో
యల వ్యాపకము మహత్తయి
యలరెడు నాత్మఁ గని ధీరుఁ డందఁడు చింతల్.

తే. గీ. కర్మఫలభోక్తయై ప్రాణగతులఁ బూని
భూత వర్తమాన భవిష్యములకు నెపుడు
గర్త యైన యీ యాత్మను గాంచు నెవఁడు
ఆతఁడు తనుఁ గాచుకొనఁ బూనఁ డద్ది యిదియె. 5

యః పూర్వం తపసో జాత, మద్భ్యః పూర్వ మజాయత
గుహాం ప్రవిశ్య తిష్ఠంతం, యో భూతేభి ర్వ్యపశ్యత ఏతద్వై తత్ ॥ 6

తా. ఎవ్వఁడు జ్ఞానరూప బ్రహ్మము నుండి మొదటనే పుట్టెనో నీళ్ళకంటె (=నీళ్ళు పంచభూతముల కుపలక్షణము) ముందుగఁ బుట్టెనో హృదయ గుహను బ్రవేశించి భూతములతోపాటు ఉండెనో యట్టి హిరణ్యగర్భ బ్రహ్మను ఎవఁడు చూచునో వాఁడే యీ బ్రహ్మమును జూచును. ఆ యాత్మ యిదే.

యా ప్రాణేన సంభవ త్యదితి ర్దేవతామయీ
గుహాం ప్రవిశ్య తిష్ఠంతీం యా భూతేభి ర్వ్యజాయత ఏతద్వై తత్.

తా. ఏది పరబ్రహ్మము నుండి హిరణ్య గర్భరూపమైన ప్రాణముగాఁ బుట్టెనో ఏది అన్నిటిని దినునట్టి యదితియో సర్వదేవతలరూపమైనదో ఏది పంచభూతములతోపాటు పుట్టెనో యట్టి యా దేవతను మన హృదయ గుహాయందుఁ ప్రవేశించి యున్నదానిని ఎవఁడు చూచునో వాఁడె బ్రహ్మను చూచును. ఆయాత్మ యిదే.

అరణ్యో ర్నిహితో జాతవేదా, గర్భ ఇవ సుభృతో గర్భిణీభిః
దివే దివే ఈడ్యో జాగృవద్భి, ర్హవిష్మద్భి ర్మనుష్యేభి రగ్నిః
ఏతద్వై తత్.

తా. గర్భవతులచే గర్భమందుఁ జక్కఁగాఁ దాల్పఁబడిన గర్భమువలె ఋత్విక్కులచే అరణులందు, ప్రత్తి జమ్మి మొదలగుకఱ్ఱలందు అగ్ని దాఁచఁబడి యున్నది. ప్రతిదినమందు జాగ్రత్త గలిగినట్టియు హవిస్సు (=అగ్నియందు హోమము చేయు నేయి) నొసఁగునట్టి మనుష్యులచే అగ్ని స్తుతింపఁబడునదై యున్నది. ఆ బ్రహ్మము యిదియె.

యత శ్చోదేతి సూర్యోఽస్తం యత్ర చ గచ్ఛతి
తం దేవాః సర్వే అర్పితా స్తదు నాత్యేతి కశ్చన, ఏతద్వై తత్. 9

తే. గీ. భూతపంచమునకంటె ముందుగానె
బ్రహ్మమువలన జన్మము నంది స్వాంతగుహను
నలరి భూతంబులంబులందున్న యీ హిరణ్య
గర్భు నెవఁడు గాఁచునో వాఁడె గాంచు దాని. 6

వివ :- హిరణ్యగర్భుఁడు=జీవాత్మ, బంగారమునుండి పుట్టిన కడియములోనగు నవి బంగారమే యైనట్లు బ్రహ్మమునుండి పుట్టిన హిరణ్యగర్భుఁడును బ్రహ్మమె, హిరణ్యగర్భునిఁ జూచిన వాఁడు ఆ పరబ్రహ్మమును జూచునని భావము.

తే॥ గీ॥ ఎవతె దేవతామూర్తియె యెవతె ప్రాణ
గతి గల హిరణ్యగర్భుఁ; డెవ్వతెయు భూత
తతిని గూడి పుట్టెనెది స్వాంతగుహా నుండె
నీయదితిఁ గాంచువాఁడె యయ్యాత్మఁ గనును. 7

తే॥ గీ॥ గర్భిణులు చక్కఁ దాల్చిన గర్భమట్లు
ఋత్విజులు దాల్ప నరణుల నెసఁగునగ్ని
అనుదినము జాగరూకత హవిసు నొసఁగి
ప్రజలు పూజింప వర్ధిల్లు; బ్రహ్మ మిదియె.

వివ :- ఇందు అగ్ని బ్రహ్మముగా నిర్ణయించఁబడినది, ఋత్విక్కులచే అగ్ని యాగమందు హవిరాదులచేఁ దాల్చఁబడు నట్లు యోగులచే బ్రహ్మము హృదయమందుఁ దాల్చఁబడి ధ్యానాదులచే వర్ధిల్లు నని భావము.

తే॥ గీ॥ ఎందునుండి సూర్యుం డుదయించు చుండు
ఎందు సూర్యుండు తా నస్తమించు చుండు

తా. దేనినుండి సూర్యుఁ డుదయించునో, దేనియందు సూర్యుఁ డస్తమించునో యట్టిప్రాణమును సర్వదేవతలు ఆశ్రయించి యుండిరి. దాని నెవరును అతిక్రమింపలేరు. అ బ్రహ్మమిదియె.

యదేవేహ తదముత్ర యదముత్ర తదన్విహ
మృత్యోః స మృత్యు మాప్నోతి, య ఇహ నానేవ పశ్యతి. 10

తా. ఏది నామరూపాదులతో నిక్కడ నున్నదో యదే యక్కడ నామ రూపాది రహితమై నిత్యానందమై యున్నది. ఏది యక్కడ ఆ యాత్మ యందున్నదో అదే ఈ నామరూపాది సహితమైన జీవునియందున్నది. మఱొకటి లేదు. ఇట్లె యభిన్నమైన యాత్మను భిన్నముగ నెవఁడు చూచునో వాఁడు చావునుండి చావును పొందును.

మనసై వేద మాప్తవ్యం, నేహ నానాస్తి కించన
మృత్యోః స మృత్యుం గచ్ఛతి, య ఇహ నానేవ పశ్యతి. 11

తా. గురువుచేతను శాస్త్రములచేతను సంస్కరింపఁబడిన మనస్సు చేతనె ఈ బ్రహ్మము పొందఁదగినది. ఇందు భిన్నత్వ మేమియు లేదు. ఎవఁడు ఇందు భిన్నత్వమువలెఁ జూచునో వాఁడు చావునుండి చావును బొందును.

అంగుష్ఠమాత్రః పురుషో మధ్య ఆత్మని తిష్ఠతి
ఈశానో భూతభవ్యస్య, న తతో విజుగుప్సతే ఏత ద్వైతత్. 12

తా. పరమాత్మ బొటనవ్రేలంత పరిమాణము గలవాఁడై శరీర మధ్యమందు ఉన్నాఁడు. భూతభవిష్యత్తుల కతఁడు ప్రభువు. అతఁడు తాను సర్వము ఒకటే అని అతనిఁ దెలియుటవల్ల తనకంటె నింక వేఱేమియు లేదు గాని మఱొకదానివల్ల జనుఁడు దన్నుఁ రక్షించుకొనఁ గోరఁడు. ఆబ్రహ్మమిదియె.

అంగుష్ఠమాత్రః పురుషో జ్యోతి రివాఽధూమకః
ఈశానో భూతభవ్యస్య స ఏవాద్య లస ఉశ్వః ఏత ద్వైతత్. 13

ఇట్టిదానిలో దేవత లెల్లఁ గలరు
ఎదియు దాని దాటఁగఁజాల దిదియె బ్రహ్మ. 9

వివ:_ఇట్టిదానిలో=ప్రాణరూపమైన యాత్మలో, దేవతలు=అగ్ని మొద
లగు నధిదేవతలు.

కం. ఎది యిటఁ గల దది యట ను
న్నది; యెది యిటఁ గల దది యిట నలరుచు నుండున్
అది యిట వివిధత నెవ్వఁడు
మదిఁ గనునో వాఁడు జన్మమరణము లొందున్. 10

వివ:_జీవాత్మయుఁ బరమాత్మయు నొకటే గాని భిన్నములు గావని
భావము.

కం. ఇది మనసుచేత నే పొం
దఁదగిన యది; లేదు భిన్నతత్త్వం బిచటన్
అది యిట వివిధత నెవ్వఁడు
మది గనునో వాఁడు జన్మమరణము లొందున్. 11

కం. పురుషుండు బొటనవ్రేలెడు
మఱి యాపురుషుండు శరీరమధ్య వసించున్
పురుషుఁడు త్రికాలపతి, యా
పురుషునిఁ గనువాఁడు ప్రోవఁబూనఁడు తన్నున్. 12

వివ:_ఇతనిచే సర్వము పూర్ణమై యున్నదిగానఁ బురుషుఁడు అని
వ్యుత్పత్తి. ఘటాకాశాది వ్యవహారమువలె హృదయ పరిమాణ
మును బట్టి పరమాత్మ బొటనవ్రేలెడు అని చెప్పఁబడెను.

కం. పురుషుండు బొటనవ్రేలెడు
పురుషుఁడు పొగలేని జ్యోతిపోలిక వెలుఁగున్

తా. పరమాత్మ బొటనవ్రేలంత పరిమాణము గలవాఁడు. ధూమము లేని జ్యోతివలెఁ బ్రకాశించును. అతఁడు భూతభవిష్యత్తులకుఁ బ్రభువు. అతఁడే ఇప్పుడు ప్రాణులలో నున్నవాఁడు. రేపును అతఁడే యుండును. ఆ బ్రహ్మము ఇదియే.

యథోదకం దుర్గే వృష్టం, పర్వతేషు విధావతి
ఏవం ధర్మాన్ పృథ క్పశ్యం స్తానే వానువిధావతి. 14

తా. ఎట్లు ఎక్కరాని యెత్తు ప్రదేశమునఁ గురిసిన నీరు పల్లమందున్న పర్వతములందుఁ బడి నశించునో యిట్లే యాత్మలను ప్రతిశరీరమందు వేఱు వేఱుగఁ జూచువాఁడు అనేక శరీరములను బొందును.

యథోదకం శుద్ధే శుద్ధ, మాసిక్తం తాదృగేవ భవతి
ఏవం మునే ర్విజానత, ఆత్మాభవతి గౌతమ. 15

తా. ఓ గౌతముఁడా! ఎట్లు పరిశుద్ధమైన జలమందుఁ గురిసిన శుద్ధమైన నీరు పరిశుద్ధముగనే యుండునో ఇట్లే ఏకత్వజ్ఞానము గలిగి మనన శీలుఁడైన వానికి ఆయాత్మ యేకమై యుండును.

ఇతి ద్వితీయాధ్యాయే ప్రథమా వల్లీ.

అ థ

ద్వితీయాధ్యాయే ద్వితీయావల్లీ.

పుర మేకాదశద్వార మజ స్యాఽవక్రతేజసః
అనుష్ఠాయ న శోచతి, విము క్తశ్చ విముచ్యతే, ఏతద్వైతత్. 1

తా. పుట్టుకలేని నిత్యము ప్రకాశించు తేజస్సు గల యాత్మకు పదునొకండు ద్వారములు గల శరీరమను పట్నము గలదు. అట్టి యాత్మను జక్కఁగ విజ్ఞాన పూర్వకముగ ధ్యానించినచో శోకము పొందఁడు. అజ్ఞానముచే విడువఁబడి సంసారము నుండి ముక్తిని పొందును. ఆ బ్రహ్మ మిదియె.

పురుషుఁడు త్రికాలపతి; యా
పురుషుఁడె యీనాఁడు రేపు పొలుచుచు నుండున్.

తే॥ గీ॥ ఎక్కు-రానట్టిచోట్ల వర్షించు నీరు
అడుగుకొండలఁ బడి యణఁగు నట్లు
ఆత్మలను వేఱువేఱుగా నరయు నతఁడు
ఆయయి శరీరములఁ బొంది యణఁగుచుండు. 14

తే॥ గీ॥ స్వచ్ఛ మగు నీటఁ గురిసిన స్వచ్ఛజలము
స్వచ్ఛమై ప్రసన్న మయి యొప్పారు నట్లు
గౌతమా! మననమున నేకత్వ మరయు
నతని కేకమై స్వచ్ఛమై యాత్మవఱలు. 15

ఇది రెండవ యధ్యాయమున మొదటివల్లి.

ఇంక

రెండవ యధ్యాయమున రెండవవల్లి.

తే॥ గీ॥ ఈతను వమలజ్యోతియా నీశుపురము
ద్వారములు దానికిఁ గలవు పదునొకండు
తత్పురాధీశుఁ దలఁపఁ జింతలను గనఁడు
మోహబంధములను ద్రెంచి ముక్తిఁ గాంచు. 1

వివ :- కనులు రెండు, చెవులు రెండు, నోరు ఒకటి, ముక్కులు రెండు, శిరోరంధ్రము ఒకటి, నాభి ఒకటి, మూత్రద్వారము ఒకటి, గుదద్వారము ఒకటి ఇవి మొత్తము పదునొకండు ద్వారములు.

హంసః శుచిష ద్వసు రంతరిక్షస, ద్ధోతా వేదిష దతిధి ర్దురోణసత్
నృషద్వరస దృతస ద్వ్యోమస దబ్జా, గోజా ఋతజా అద్రిజా
ఋతం బృహత్ 2

తా. ఆయాత్మ సూర్యుఁడై యాకాశమునుండి, గాలియై మధ్య భాగమున నుండి, అగ్నియై యజ్ఞవేదియం దుండి, అతిధియై యింటిలో నుండి, మనుజులం దుండి, దేవతలం దుండి, సత్యమం దుండి, ఆకాశమునం దుండి, నీటిప్రాణులం దుండి, భూమియందు ఓషధులందు నుండి, పర్వతాదులందు నద్యాదులుగనుండి యజ్ఞమై యథార్థ రూపమై మహద్రూపమై యుండును.

ఊర్ధ్వం ప్రాణ మున్నయ త్యపానం ప్రత్య గస్యతి
మధ్యే వామన మాసీనం విశ్వే దేవా ఉపాసతే. 3

తా. ఆయాత్మ పైకి, ప్రాణవాయువును నడపును, అపానవాయువును గ్రిందకు నడపును. హృదయమధ్యమం దున్నట్టియు కొలువఁదగినట్టియు నాత్మను సమస్త నేత్రాదింద్రియములు రూపాదులైన ప్రాజాద్రవ్యము లొసఁగి యుపాసించును.

అస్య విస్రంసమానస్య శరీరస్థస్య దేహినః
దేహాద్విముచ్యమానస్య, కిమత్ర పరిశిష్యతే ఏతద్వైతత్. 4

తా. శరీరమందున్నట్టియు దేహమునకుఁ బ్రభువయిన యీయాత్మ జాఱిపోఁగా శరీరములనుండి విడిచి పోఁగా నింక నీ దేహమం దేమి మిగులును. ఆబ్రహ్మ మిదే.

న ప్రాణేన నాఽపానేన మర్త్యో జీవతి కశ్చన
ఇతరేణ తు జీవంతి, యస్మి న్నేతా వుపాశ్రితౌ. 5

తా. ఏ మనుష్యుండును ప్రాణవాయువుచేతఁగాని, అపానవాయువు చేతఁగాని జీవింపఁడు. ప్రాణాపానములకంటె విలక్షణమగు నాత్మచేతనే జీవించును. దానినె ప్రాణాఽపానము లాశ్రయించి యున్నవి.

మధు. ఆత్మ యది స్వచ్ఛదివి సూర్యుఁడై మధ్య గాలియగుచు
యజ్ఞ వేది నగ్నిగ, నింట నతిథియై, నరుల సురల
సత్యమున, మింట నలరారి, స్థలజలప్రాణు లగుచు
యజ్ఞమై, నదులయి, సత్యమై మహత్తయి చెలంగు. 2

వివః_ఆత్మ సమస్తరూపములు గలది గాన ఆయా చోట్ల సూర్యాది స్వరూపముగ నుండు నని భావము.

కం. ఎదపయికిఁ బ్రాణవాయువు
నెద దిగువ కపానవాయు నెంచి నడుపుచున్
ఎదలోన నణఁగి యుండెను
చిదాత్మ నింద్రియము లెల్లఁ జేరి భజించున్. 3

కం. తనువున నుండెడి యాత్మము
చనఁగా, నీతనువు విడిచి జాఱఁగ నిఁక నీ
తనువున నెయ్యది మిగులును
దనువునకున్ భిన్న మాచుఁ దగు నాత్మ యిదే. 4

కం. ఏతఱి నెవరును బ్రాణము
చేత నపానంబుచేత జీవింపరు గా
నీ తగ వానికి నాశ్రయ
మై తగు నయ్యాత్మచేత మనియెద రిలలో. 5

హంత త ఇదం ప్రవక్ష్యామి, గుహ్యం బ్రహ్మ సనాతనం
యథా చ మరణం ప్రాప్య ఆత్మా భవతి గౌతమ.

తా. ఓ గౌతముఁడా! ఇప్పుడు నీకు మరల ఈ గూఢమైన యనాదియైన బ్రహ్మమును గూర్చి చెప్పెదను. దీనిని దెలియక పోవుటవల్ల మరణము పొందుచు ఆత్మ యెట్టుసంసారమును బొందునో గూడ చెప్పెదను వినుము.

యోని మన్యే ప్రపద్యంతే శరీరత్వాయ దేహినః
స్థాణు మన్యేఽనుసంయంతి, యథాకర్మ యథాశ్రుతం. 7

తా. జీవులు వాని వాని కర్మల ననుసరించియు, వాని వాని విజ్ఞానమును బట్టియుఁ గొన్ని శరీరములు గ్రహించుటకు యోనిద్వారమును బ్రవేశించును. గొన్ని చెట్లు మొదలగు స్థావరముల భావమును బొందుచు.

య ఏష సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః
తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవాఽమృత ముచ్యతే
తస్మిం ల్లోకాశ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన, ఏతద్వైతత్. 8

తా. ప్రాణేంద్రియములు నిద్రింపఁగా అవిద్యచే నాయా కామములను గల్పింపఁ జేయుచు నేపురుషుఁడు మేల్కొని యుండునో యతఁడే పరిశుద్ధుఁడు. అదే బ్రహ్మము. అదియె యమృత మనఁబడును. ఆయాత్మనే లోకములన్నియు నాశ్రయించి యున్నవి. దాని నేదియు నతిక్రమింపలేదు. ఆబ్రహ్మ మిదియే.

అగ్ని ర్యథైకో భువనం ప్రవిష్టో, రూపం రూపం ప్రతిరూపో బభూవ
ఏక స్తథా సర్వభూతాంతరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ.

తా. ఎట్లు అగ్ని యొక్కటైనను ఈ లోకమును బ్రవేశించినదై యాయా వస్తువుల రూపములను బట్టి యాయా వస్తు రూపములను బొందునో యట్లే పరమాత్మ యొక్కటైనను సర్వప్రాణులలోపల ఉన్నదై వాని వాని రూపములను బట్టి ఆయా ప్రాణుల యాకారమును బొందును వెలుపలఁ గూడ నట్లే యుండెను.

కం॥ ఇప్పుడు నీకిట గూఢము
నెప్పటిదో యైన బ్రహ్మ నిదె యెఱిఁగింతున్
ఎప్పగిది మృతిని గని స్మృతిఁ
గప్పఁగ నయ్యాత్మ పొందము గౌతమ! వినుమా! 6

తే॥ గీ॥ ప్రాణులవి తాము చేయు కర్మలనుబట్టి
అవి గడించిన జ్ఞానానుభవమువలన
వానిలోఁ గొన్ని యాయాయియోనిఁ బుట్టు
నవియుఁ గొన్ని యాయాయి స్థాణువులఁ బుట్టు. 7

తే॥ గీ॥ ప్రాణములు నింద్రియములు నిద్రను మునుఁగఁ
బూరుషుఁడె మేల్కొనును, గోర్కె లూరఁజేసి;
అమల మదె బ్రహ్మ మదె, దాని నమృత మండ్రు
భువనముల కాశ్రయము దాట వెవియు దాని. 8

వివ :- అన్ని యింద్రియములు నిద్రించినను బరమాత్మ సాక్షిగా నుండునని భావము, పరమాత్మ పరిశుద్ధుఁడైనను అగ్నిని బూడిద గప్పినట్లు ఉపాధిని బట్టి కలిగిన యవిద్యచే నావరింపఁ బడునని తెలియునది.

తే॥ గీ॥ ఎటుల నగ్ని యొక్కటె లోక మెల్లఁ జొచ్చి
వస్తువులఁబట్టి వానిరూపంబు నొందె
అట్లె యీయాత్మ యొక్కటె యెల్లప్రాణిలోనఁ
బ్రాణి వెలుపల వానిరూపంబు నొందె. 9

వివ :- అగ్ని యొక్కటైనను, కట్టెలు వత్తి మొదలగు వస్తువులను బొంది వానిరూపములను బొందునట్లు ఆత్మ యొక్కటైనను చీమ మొదలు మనుష్యుఁడు బ్రహ్మాండమువఱకు చీమ మొదలగువాని రూపము పొందు నని భావము.

వాయు ర్యథైకో భువనం ప్రవిష్టో, రూపం ప్రతిరూపో బభూవ
ఏక స్తథా సర్వభూతాంతరాత్మా, రూపంరూపం ప్రతిరూపో
బహిశ్చ 10

తా. ఎట్లు గాలి యొక్కటైనను ఈలోకము ప్రవేశించి ఆయా వస్తురూపములను పొందునో ఆట్లె యాత్మ ఒకటైనను సర్వప్రాణుల లోపల వెలుపల ఆప్రాణుల రూపమును బొందును.

సూర్యో యథాసర్వలోకస్య చక్షు ర్న లిప్యతే చాక్షుషై
ర్బాహ్యదోషైః ఏక స్తథా సర్వభూతాంతరాత్మా న లిప్యతే
లోకదుఃఖేన బాహ్యః 11

తా. శుద్ధాశుద్ధవస్తువులను బ్రకాశింపఁజేయుట మూలమున సమస్త లోకములకుఁ గన్నుగా నుండు సూర్యుఁ డెట్లు అశుద్ధాది వస్తువులను జూచుటచేఁ గలుగు కంటియొక్క బాహ్యదోషములచే అంటఁబడఁడో అట్లే యన్ని ప్రాణులలోని పరమాత్మ యొక్కఁడైనను లోకుల దుఃఖములచే నంటఁబడనివాఁడై వానికంటె భిన్నుఁడై యుండును.

ఏకో వశీ సర్వభూతాంతరాత్మా, ఏకం రూపం బహుధా యః
కరోతి త మాత్మస్థం యేఽనుపశ్యంతి ధీరా; స్తేషాం సుఖం శాశ్వ
తం నేతరేషాం. 12

తా. ఆ పరమాత్మ యొక్కఁడె సర్వము వశపఱచుకొనఁ గలవాఁడు. అన్ని ప్రాణులలోపల నున్నవాఁడు తానొక్క రూపముగనె యుండి యెవఁడు అనేక నామరూపాదులుగఁ జేయుచున్నాఁడో యట్టి శరీరగతుఁడైన పరమాత్మను ఏ ధీరులు చూతురో యట్టి పరమాత్మస్వరూపులైన వారికె శాశ్వతసుఖము గలుగును. ఇతరులకుఁ గలుగదు.

నిత్యోఽనిత్యానాం చేతన శ్చేతనా మేకోబహూనాం యో
విదధాతి కామాన్ త మాత్మస్థం యేఽనుపశ్యంతి ధీరా
స్తేషాం శాంతిః శాశ్వతీ నేతరేషాం. 13

తా. ఏ పరమాత్మ అనిత్యులలో నిత్యుఁడై, చేతనముగలవారిలోఁ జేతనమై యొక్కఁడై యనేకులకుఁ గోరికలను గలిగించుచున్నాఁడో యట్టి హృదయమందలి యాత్మను ఏధీరులు చూతురో వారికె శాశ్వతశాంతి గలుగును. ఇతరులకు శాంతి గలుగదు.

తే. గీ. ఎటుల గాలి యొక్కటె లోక మెల్లఁ జొచ్చి
వస్తువులఁబట్టి వానిరూపంబు నొందె
అట్లె యీయాత్మ యొక్కటె యెల్ల ప్రాణిలోన
బ్రాణి వెలుపల వానిరూపంబు నొందె. 10

నిఖిల జగతికి సూర్యుండు నేత్ర మయ్యు
నెట్లు నేత్రదోషాదుల ముట్టఁబడఁడొ
యటులె యాత్మ యొక్కటె యెల్లప్రాణిఁ దనరి
భువన దుఃఖంబు లంటక యవల నుండు. 11

వివ:-ఉన్నది త్రాడొక్కటే యైనను త్రాటిని ద్రొక్కి పాము అనుకొని మూర్ఛాదులను జనులు బొందునట్లు అవిద్యచే ఆత్మను కాంతా కనకాది ప్రపంచముగఁ దలఁచి సుఖదుఃఖ జన్మమరణాది దుఃఖములను బొందుచున్నారని భావము.

తే. గీ. ఈశుఁ డొకఁడు సర్వనియంత యెల్లఁ గలఁడు
ఒక్క రూపొంది పలురూపు లొనరఁ జేయు
నట్టి హృదయస్థుఁ బరమాత్మ నరయు బుధుల
కొక్కరికె శాశ్వతసుఖ మన్యులకు గాదు. 12

వివ:-అద్దము మొదలగు వానియందు ముఖాదులు ప్రతిబింబరూపముగ నున్నట్లు హృదయమందుఁ బరమాత్మ ప్రతిబింబరూపముగ నుండెను గానఁ బరమాత్మకు హృదయము ఆధారముగాదు.

తే. గీ. నిత్యుఁడై యనిత్యులను, జ్ఞానియయి జ్ఞాను
లందు, నొకఁడె యందఱకుఁ గామ్యంబు లిచ్చు
నట్టి హృదయస్థుఁ బరమాత్మ నరయు బుధుల
కొండె శాశ్వతశాంతి యన్యులకుఁ గాదు. 13

వివ:-పరమేశ్వరుఁడు జీవులకు వారివారి కర్మలనుబట్టియు తనకు వారిపైఁ గలిగిన యనుగ్రహమును బట్టియుఁ గోరిక లిచ్చునని భావము.

నాచికేతాః

తదేత దితి మన్యంతేఽనిర్దేశ్యం పరమం సుఖం
కథం ను తద్విజానీయాం కిము భాతి విభాతి వా. 14

తా. ఇట్టి దని సామాన్యులు తెలపలేని యా పరమానంద రూపమును గూర్చి "అది యిటువంటి" దని ధనపుత్రైషణలను విడిచిన యతులు తలఁచుచున్నారు. అది స్వయముగఁ బ్రకాశించునో లేక మన బుద్ధిగోచరమై స్పష్టముగఁ గనుఁదనో దాని నెట్లు తెలియఁగలను.

యమః :

న తత్ర సూర్యో భాతి న చంద్రతారకం; నేమా విద్యుతో భాంతి
కుతోఽయ మగ్నిః తమేవ భాంత మనుభాతి సర్వం, తస్య భాసా
సర్వ మిదం విభాతి. 15

తా. ఆ బ్రహ్మసమీపమున సూర్యుఁడు వెలుఁగఁడు. చంద్రుఁడు నక్షత్రములు వెలుఁగవు. ఈ మెఱపులు మెఱయవు. ఈ అగ్ని యెట్లు వెలుఁగును. ఆ బ్రహ్మ ప్రకాశింపఁగా దాని ననుసరించి సర్వము వెలుఁగును. దాని ప్రకాశముచే నిది యంతయుఁ బ్రకాశించుచున్నది. (ఇది పై సందేహమునకు సమాధానము).

ఇది ద్వితీయాధ్యాయే ద్వితీయావల్లీ.

అథ
ద్వితీయాధ్యాయే తృతీయావల్లీ.

ఊర్ధ్వమూలోఽవాక్శాఖః ఏషోఽశ్వత్థః సనాతనః
తదేవ శుక్రం తద్బ్రహ్మ, తదేవాఽమృత ముచ్యతే॥
తస్మింల్లోకాః శ్రితాః సర్వే, తదు నాత్యేతి కశ్చన ఏతద్వైతత్. 1

తా. పైనున్న విష్ణుపదము మూలముగఁ గలదై, క్రిందనున్న స్వర్గ నరకాది లోకములు కొమ్మలుగఁ గలదై యున్న యీ సంసార మనెడి

నాచికేతుఁడు :

తే॥ గీ॥ ఇట్టిదని యట్టిదని నిరూపింపరాని
పరమసుఖమూర్తిఁ బరమాత్మ బ్రహ్మవిదులు
"అదియె యిది" యందు; రానంద మది తనంత
మెఱయునో మఱిఁ గన్పడునో యెట్లెఱుఁగ నేర్తు. 14

యముఁడు :

మధు॥ అచట సూర్యుఁడును వెలుంగఁ డచటఁ జంద్రుఁడు వెలుఁగఁడు
ఆచట నక్షత్రములు వెల్గ; వచట నీమెఱపు మెఱయ
దచట నీయగ్ని యేపాటి; దది వెల్గ దానిఁబట్టి
యిచట నెల్ల వెల్గును; సర్వ మిది దానికాంతి వెలుఁగు.

వివ :- సూర్యచంద్రనక్షత్రాదులు ఆబ్రహ్మను బ్రకాశింపఁజేయ
లేవు. అదియె అన్నిటిని బ్రకాశింపఁ జేయును. ఆయాత్మ
స్వయముగను బ్రకాశించును. నిష్కామము నిశ్చలము నగు
బుద్ధికిని గ్రాహ్యమగు నని భావము.

ఇది రెండవ యధ్యాయమున రెండవవల్లి

---

౩ ం క

రెండవ యధ్యాయమున మూఁడవవల్లి

తే॥ గీ॥ ప్రాఁత దెప్పటిదో యిది యశ్వత్థతరువు
పయిని మొదలు, కొమ్మలు క్రిందఁ బరఁగు; దాని
కాది యాత్మ శుద్ధము బ్రహ్మ మమృతమదియె
యిదియె లోకాశ్రయము; దాఁట వెవియు దాని. 1

యశ్వత్థవృక్షము ప్రాచీనమైనది. ఈ సంసార వృక్షమునకు మూలమైన యాత్మను సర్వలోకములు ఆశ్రయించి యున్నవి. ఆ యాత్మ నేదియు అతిక్రమింపలేదు ఆ బ్రహ్మ మిదియె.

యదిదం కించ జగత్ సర్వం, ప్రాణ ఏజతి నిఃసృతం
మహద్భయం వజ్ర ముద్యతం య ఏత ద్విదు రమృతాస్తే
భవంతి. 2

తా. ప్రాణరూపముగు బ్రహ్మ మున్నప్పుడే యీ సూర్యచంద్ర గ్రహనక్షత్రాది రూపమైన జగమంతయు బయలుదేరి నియమముగాం గదలుచున్నవి. అది వజ్రధరునివలె మహాభయంకర మైనది. దానిని దెలిసినవారు మరణము లేనివారగుదురు.

భయా దస్యాఽగ్ని స్తపతి, భయా త్తపతి సూర్యః
భయా దింద్రశ్చ వాయుశ్చ, మృత్యు ర్ధావతి పంచమః

తా. ఈపరమేశ్వరునిభయమువలన అగ్ని మండును. ఇతనిభయము వలన సూర్యుండు తపించును, ఇతనిభయమువల్ల ఇంద్రుండును వాయువును అయిదవ మృత్యుదేవతయును తమతమ పనులు చేయుదురు.

ఇహ చేదశక ద్బోద్ధుం ప్రాక్శరీరస్య విస్రసః
తతః సర్గేషు లోకేషు శరీరత్వాయ కల్పతే

తా. ఈశరీరము పడిపోక మునుపె యీలోకమందు జీవించుచుని యీబ్రహ్మమును దెలిసికొనలేక పోయినచో జనులు భూలోకాదు లందు శరీరమును ధరింప వలసివచ్చును.

యథాఽఽదర్శే తథాత్మని
యథా స్వప్నే తథా పితృలోకే.

తా. లోకులు నిర్మలమైన యద్దమందు తమ ప్రతిబింబమును జూచు చున్నట్లు నిర్మలమైన బుద్ధిలో నాత్మను జూడవలయును. కలలో జాగ్ర ద్వాసనను బట్టి గనిపించు వస్తువులు నిశ్చలముగ నుండనట్లు పితృలోక మున ఆత్మదర్శనము నిశ్చలముగ నుండును.

వివ :- అశ్వత్థము=శ్వ=రేపు, స్థము=ఉన్నది. శ్వత్థము, రేపు లేనిది అశ్వత్థము. సంసారము రావిచెట్టును. ఇందు సంసారము రావిచెట్టుగాఁ బోల్చఁబడినది. దానికిఁ బయినున్న విష్ణుపదము మొదలు, క్రిందిలోకములు కొమ్మలు.

తే॥ గీ॥ అన్నిటికిఁ బ్రాణమగు బ్రహ్మ మున్నయపుడె
యీ జగం బెల్లఁ బ్రాదుర్భవించి మెదలు
వజ్రధరునిపోలిక మహాభయదుఁ డతఁడు
అమృతులై యుందు రీబ్రహ్మ నరయువారు. 2

తే॥ గీ॥ ఇతనిభయమున నాయగ్ని యెపుడు మండు
ఇతని భయమున సూర్యుండు నెపుడు వెలుఁగు
ఇతని భయమున గాలియు నింద్రుఁడుంద్రు
ఇతని భయమున మృత్యుదేవత చరించు. 3

తే॥ గీ॥ తనువు వదలక ముందె యీ తనువుతోనె
బ్రహ్మము నెఱుంగఁ గలఁడేని బంధముక్తిఁ
గాంచు; నా బ్రహ్మము నెఱుంగఁ గాంచఁడేని
ప్రాణి లోకంబుల శరీరబద్ధుఁడగును. 4

తే॥ గీ॥ స్వచ్ఛమగు నద్దమున మోము నరయునట్లు
స్వచ్ఛమగు బుద్ధిలో నాత్మ నరయ నగును
కలను వస్తువులు స్ఫుటముగఁ గనఁబడ నటు
కనఁబడ దలయాత్మ పితృలోకమున స్ఫుటత. 5

యథాఽప్సు పరీవ దదృశే తథా గంధర్వలోకే
ఛాయాఽఽతపయో రివ బ్రహ్మలోకే 6

తా. ఎట్లు నీటియందు మోము మొదలగునవి వాని అవయవములు విడిగాఁ గాక కలిసి యస్పష్టముగఁ గనిపించునో యట్లె గంధర్వలోకమున ఆత్మ యస్పష్టముగఁ గనిపించును. నీడయెండలవలెనె బ్రహ్మలోకమందు ఆత్మ స్పష్టముగఁ గన్పడును.

ఇంద్రియాణాం పృథగ్భావ, ముదయాస్తమయౌ చ యత్
పృథగుత్పద్యమానానాం, మత్వా ధీరో న శోచతి 7

తా. ఆత్మకంటె వేఱుగఁ దమతమకారణములైన యాకాశాదుల నుండి విడివిడిగఁ బుట్టిన శ్రోత్రాదీంద్రియములు ఆత్మకంటె వేఱుగా నుండుటను అవి మేల్కొనుట గాంచి యుదయించుటను, నిద్రపొంది యస్తమించుటను తలంచి ఆత్మకు ఉదయాస్తమయములు లేవనియుఁ దలఁచి ధీరుఁడు విచారమును పొందఁడు.

ఇంద్రియేభ్యః పరం మనో మనసః సత్త్వ ముత్తమం
సత్త్వా దధి మహానాత్మా, మహతోఽవ్యక్త ముత్తమం 8

తా. ఇంద్రియములకంటె మనస్సు గొప్పది. మనస్సుకంటె బుద్ధి గొప్పది. బుద్ధికంటె మహత్తు గొప్పది. మహత్తుకంటె అవ్యక్తము గొప్పది.

అవ్యక్తాత్తు పరః పురుషో, వ్యాపకోఽలింగ ఏవ చ
యం జ్ఞాత్వా ముచ్యతే జంతు రమృతత్వం చ గచ్ఛతి 9

తా. అవ్యక్తముకంటెను బరమపురుషుఁడైన పరమాత్మ గొప్పవాఁడు. ఎవనిని దెలిసికొని జీవుఁడు అవిద్యనుండి ముక్తుఁడై మోక్షమును బొందునో యాపరమాత్మ యాకాశముకంటెను వ్యాపకుఁడు. సర్వసంసార ధర్మములు లేనివాఁడు.

న సందృశే తిష్ఠతి రూప మస్య న చక్షుషా పశ్యతి కశ్చ నైనం
హృదా మనీషా మనసాఽభిక్లృప్తో, య ఏతద్విదు రమృతా
స్తే భవంతి.

తే. గీ. నీటఁ గదలుచు మోము గన్పించునట్లు
గానిపించు గంధర్వలోకమున నాత్మ;
నీడ నెండ వస్తువులు గన్పించునట్లు
బ్రహ్మలోకాన నాత్మ కన్పడును స్ఫుటత. 6

తే. గీ. పంచభూతాల వేర్వేఱు ప్రభవ మంది
యింద్రియము లాత్మనుండి భేదించుటయును
అవి జనించుటయును నాశ మొందుటయును
నెఱచి మదిని ధీరుండు శోకింపఁ డెప్పుడు. 7

తే. గీ. ఇంద్రియములకంటె మన స్సెంతో ఘనము
మనస్సుకంటె బుద్ధియె యుత్తమంబు, బుద్ధి
కంటెను మహాత్తె యుత్తమ, మామహత్తు
కంటె నవ్యక్త ముత్తమ మయి యెసంగు. 8

తే. గీ. మఱియు నవ్యక్తమునకన్నఁ బరమపురుషుఁ
డుత్తముఁడు వ్యాపకుఁడును సర్వోత్తముండు
అతని కెట్టిధర్మములు లే వతనిఁ దెలియు
ప్రాణి బంధముక్తిని గాంచు నమృతుఁ డగును. 9

తే. గీ. మఱి యితని రూపు దృష్టిగోచరము గాదు
ఎవఁడు నీయాత్మఁ గంట నీక్షింప లేఁడు

తా. ఈ యాత్మ యొక్క రూపము దృష్టిగోచరము గాదు. ఎవఁడును దీనిని గంటితోఁ జూడలేఁడు. సంకల్పరూప మగు మనస్సును నియమించు హృదయము చేతను మననరూపమైన సమ్యగ్దృష్టితోడఁ జూడఁ బడఁగాఁ బ్రకటమగును. దీనిని దెలిసినవారు అమృతులగుదురు.

యదా పంచావతిష్ఠంతే జ్ఞానాని మనసా సహ
బుద్ధిశ్చ న విచేష్టతి, తా మాహుః పరమాం గతిం. 11

తా. ఎప్పుడు జ్ఞానేంద్రియము లైదును దమతమ విషయములనుండి మరలినవై యంతఃకరణముతోఁ గూడి యుండునో బుద్ధియును దన వ్యాపారములందుఁ బనిచేయదో యట్టిస్థితిని పరమగతిగాఁ జెప్పుదురు.

తాం యోగ మితి మన్యంతే, స్థిరా మింద్రియధారణాం
అప్రమత్త స్తదా భవతి, యోగో హి ప్రభవాప్యయౌ. 12

తా. బాహ్యేంద్రియములను లక్ష్యమగు బ్రహ్మమందు స్థిరముగ నిల్పుటను యోగ మని యోగులు తలఁచుచున్నారు. ఆ ధ్యానకాలమందు యోగి యప్రమత్తుఁ డగును. ఆ యోగము పుట్టుచును అపాయ మొందుచును ఉండుట యను ధర్మము గలదిగదా.

నైవ వాచా న మనసా ప్రాప్తుం శక్యో న చక్షుషా
అస్తీతి బ్రువతోఽన్యత్ర కథం త దుపలభ్యతే. 13

తా. ఆ యాత్మ వాక్కుచేఁ బొందరానిది. మనస్సుచేఁ దలఁపరానిది. కంటిచేఁ జూడరానిది. ఆత్మ యున్నదని నమ్మి నిశ్చలహృదయమున భావించెడి యాస్తికునకె గాని యది లేదని నమ్మి నిశ్చలహృదయమున భావింపని నాస్తికుని కెట్లు పొందఁదగి యుండును.

అస్తీత్యే వోపలబ్ధవ్య స్తత్త్వభావేన చోభయోః
అస్తీత్యే వోపలబ్ధస్య తత్త్వభావః ప్రసీదతి. 14

తా. బుద్ధి మొదలగు నుపాధులుగల యాత్మ యున్నదని యొగ్రహింప వలయును. బుద్ధి మొదలగు నుపాధులు గల సోపాధి రూపముగను ఉపాధులు లేని నిరుపాధి రూపముగను తత్త్వమును భావించి గూడ ఆత్మను

ధ్యానమున వికల్పము లేని యమలబుద్ధి
నది స్ఫుట మగు; దీనిఁ గనువా రమృతులుగద. 10

తే. గీ. యెపుడు విషయాళివైపు జ్ఞానేంద్రియములు
నడవక మరలి హృదిని లీనంబు లగునొ
బుద్ధి పని మాని యాత్మలో మునుక లిడునొ
యదియె యుత్తమగతి యని యంద్రు బుధులు. 11

తే గీ. ఇంద్రియముల స్థిరముగ ధరించి యుంట
యోగ మనియందు రాయోగ మొదవు నప్డు
యోగి యప్రమత్తుఁ డగు నాయోగ మెప్డుఁ
బుట్టుచు నపాయ మొందుచుఁ బోదలఁ గాదె. 12

వివ:- యోగ మొకపుడు పుట్టుచుఁ బుట్టక చెడిపోవుచు నుండును గాన
యోగి యప్రమత్తుఁడై యుండవలయు నని భావము.

ఆ. వె. మాటచేతఁ గాని మనసుచేతను గాని
కనులచేతఁ గాని కనఁగరాదు
ఆత్మ యున్న దనెడి యాస్తికులకె గాని
నాస్తికులకు నెట్టు లది లభించు. 13

వివ:- ఆత్మ నామరూప రహితముగాన హృదయ గ్రాహ్యమె గాని
బాహ్యేంద్రియ గ్రాహ్యముగాదు. అందుచే అది యితరులకుఁ
జూపరానిదని భావము.

తే. గీ. తాను సోపాధి నిరుపాధి తత్త్వచింత
ఉన్న దని నమ్మియే యత్న మూన వలయు

గ్రహించవలయును. నామరూపరహిత మగు ఆత్మ బాహ్యేంద్రియ గ్రాహ్యముగాదు, అంతరింద్రియ గ్రాహ్యమగును. కాన ఆత్మదర్శులు చెప్పిన దానిని బట్టి ఆత్మ యున్న దనియె గ్రహించు వానికి ఆత్మతత్త్వ స్వరూపము అభిముఖ మగునని తెలియునది.

యదా సర్వే ప్రముచ్యంతే కామా యస్య హృది స్థితాః
అథ మర్త్యోఽమృతో భవ త్యత్ర బ్రహ్మ సమశ్నుతే. 15

తా. ఎవని మనస్సునం దున్నకోరిక లన్నియు ఎప్పుడు విడిపోవునో అప్పుడు మరణ స్వభావముగల మనుష్యుడు అమృతుడై యిక్కడనే బ్రహ్మమును పొందును.

యదా సర్వే ప్రముచ్యంతే, హృదయ స్యేహ గ్రంథయః
అథ మర్త్యోఽ మృతో భవ త్యేతావ ద్ధ్యనుశాసనం. 16

తా. ఎప్పుడు ఈ జన్మమందే హృదయమందలి యవిద్యావలని ముడులు ఊడిపోవునో యప్పుడు మర్త్యుడు అమృతు డగును. ఇదే సర్వ వేదాంతముల యుపదేశము.

శతం చైకా చ హృదయస్య నాడ్య
స్తాసాం మూర్ధాన మభినిఃసృతైకా
తయోర్ధ్వ మాయ న్నమృతత్వ మేతి
విష్వఙ్ఙన్యా ఉత్క్రమణే భవంతి. 17

తా. హృదయము నుండి వెడలిన నాడులు నూటయొక టున్నవి. అందులో సుషుమ్న అను నాడి యొకటి తలను జీల్చుకొని పైకి వెడలి వచ్చినది. ఆనాడితోడ పైకి సూర్యద్వారముగుండ వెళ్లువాడు బ్రహ్మలోకము పొంది అమృతత్వమును బొందును. మిగిలిన వైపుగా వెడలిన తక్కిన నాడులు చావు బుట్టుకలకె యగును.

ఉన్నదని నమ్మియే యత్న మూనువాని
కాత్మతత్త్వ మది యనుగ్రహంబు చూపు 14

వివ :- అగ్నిని బైకిఁ గనిపింపఁజేయు కట్టెలు మొదలగు వానిని ఉపాధు లందురు. ఇట్లె ఆత్మను గనిపింపఁజేయు శరీరములు ఉపాధులు. అవి గలది సోపాధి, అవి లేనిది నిరుపాధి.

తే. గీ. హృదయమునఁ బాదుకొని యున్న యిచ్ఛ లెల్ల
మఱఁగునో యెప్డు, డానాఁడె మర్త్యు లెల్ల
మరణ మొందక యమృతులై వఱలుచుంద్రు
వార లిచటనె బ్రహ్మంబుఁ బడయఁ గలరు. 15

తే. గీ. హృదయమును దృఢముగను బంధించియున్న
యెల్ల ముడులును జీవించు నెడనె యెపుడు
ఊడునో నాఁడె యమృతత్వ మొందు నరుఁడు
తెలియు సర్వవేదాంతోపదేశ మిదియె. 16

తే. గీ. నూఱు నొకటి నాడులు హృదినుండి వెడలె
నందుఁ దలఁ జీల్చి చను సుషుమ్నాఖ్యనాడి
దానిగుండఁ బైఁ జన నమృతత్వ మొందు
నన్యనాడులు సంసార మందె ముంచు. 17

వివ :- ప్రాణాయామాది యోగసాధనలద్వారా ఆ సుషుమ్నా నాడిని మేల్కొల్పి చివరి కాలమున హృదయమందు ఆత్మను వశపఱచు కొని యానాడితోఁ గలుపవలయును. అట్లు కలిపి దానిగుండఁబోయి సూర్యమండలముద్వారా బ్రహ్మలోకము పొంది యమృతుఁ డగు నని భావము.

అంగుష్ఠమాత్రః పురుషోఽన్తరాత్మా
సదా జనానాం హృదయే సంనివిష్టః
తం స్వాచ్ఛరీరాత్ప్రవృహే న్ముంజా దివేషీకాం ధైర్యేణ
తం విద్యాచ్ఛుక్ర మమృతం తం విద్యాచ్ఛుక్ర మమృత మితి.

తా. బొటనవ్రేలంత పరిమాణముగల పురుషు డంతరాత్ముండై యెల్లప్పుడు జనుల హృదయమందు నిలిచి యుండును. దర్భనుండి పోచను వలెం బ్రమాదము లేకుండం దన శరీరమునుండి యాత్మను వేఱుచేయ వలెను. ఆ యాత్మను శుద్ధమైన దానినిగను, అమృతమైన దానినిగను దెలియవలెను. ఆ యాత్మను శుద్ధమైన దానినిగను, అమృతమైన దానిని గను దెలియవలయును.

మృత్యుప్రోక్తాం నచికేతోఽథ లబ్ధ్వా
విద్యామేతాం యోగవిధిం చ కృత్స్నం
బ్రహ్మప్రాప్తో విరజోఽభూ ద్విమృత్యు
రన్యోఽప్యేవం యో విదధ్యాత్మ మేవ. 19

తా. మఱి యిట్లు మృత్యుదేవతచేం జెప్పంబడిన యీ విద్యను సమస్తమైన యోగవిధిని పొంది నాచికేతుండు బ్రహ్మమును బొందిన వాండై రాగద్వేషాది దోషములు లేనివాండై మరణము లేనివాం డయ్యెను. ఇట్లే యధ్యాత్మ తత్త్వమును దెలిసికొన్న యితరుండుగూడ బ్రహ్మమును బొంది మరణము లేనివాడగును.

ఓమ్ శాంతి మంత్రః

సహ నా వవతు సహనౌ భునక్తు సహ వీర్యం కరవావహై.....

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః

ఇతి ద్వితీయాధ్యాయే తృతీయావల్లీ.

కఠోపనిషత్ సమాప్తా.

మధు. బొటనవ్రేలంత యంతరాత్ముఁడు పురుషుండు జనుల
హృదయమున నెప్పుడు వసించు; నీక మేనుండి యతని
దర్భనుండి పోచను బోలెఁ దరలింపవలయు ధృతిని
తెలియు స్వచ్ఛ మమృతమది తెలియు స్వచ్ఛ మమృతమది.

వివ :- నామరూప శరీరాదులు లేకయు శరీరములోపల విహితుఁడై యున్న యాత్మను శరీరాదులకంటె వేఱుగ భావించి పూర్ణ శుద్ధ, బుద్ధ, చిదానంద స్వరూపముగల యాత్మను దర్శించి మోక్షము పొందవలయునని భావము.

తే. గీ. యముఁడు వచింప నీవిద్య నఖిల యోగ
విధిని నాచికేతుఁడు యథావిధి గ్రహించి
మోహమును వీడి బ్రహ్మమై ముక్తిఁ గాంచె
నెవ్వఁ డధ్యాత్ముఁ డగును, వాఁడు నిటులె గాంచు. 19

వివ :- ధనధాన్య రాజ్యాది భూలోక భోగములు, అప్సరస్ స్త్రీ భోగాది సర్వ భోగములును స్వప్నకాలమె యుండు ననియు అప్పటికి మాత్రమే సుఖకరములనియు దలఁచి, నచికేతుఁడు శాశ్వతమును అత్యంతానందకరము నగు నాత్మను బొందినట్లు జనులు స్వప్నము లగు నైహికాముష్మిక భోగములను బరిత్యజించి శాశ్వతానంద కరమగు నధ్యాత్మతత్త్వమును బొందవలయునని తెలియునది.

ఓమ్ శాంతి మంత్రము

మమ్మాత్మశుఁ డేలుతన్ మముఁ బెంచుఁ గావుతన్......

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః

ఇది శ్రీ చర్ల నారాయణశాస్త్రి జనకగురువర, కరుణాలబ్ధ
విద్యుఁడును వెంకమాంబా పుత్రుఁడును నగు గణపతిశాస్త్రిచేఁ
దెనిఁగింపఁబడిన కఠోపనిషత్తునందు ద్వితీయాధ్యాయమున మూఁడవవల్లి

సమాప్తము.

ఉపనిషత్సుధా

ప్రశ్నోపనిషత్

(అథర్వ వేదాంతర్గతా)

ప్రథమః ప్రశ్నః

శాంతిమంత్రః

ఓమ్.

భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః భద్రం పశ్యే మాఽక్షభి ర్యజత్రాః,
స్థిరై రంగై స్తుష్టువాంస స్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః.

దేవతలమగుచు మేము చెవులచే శుభము విందుముగాక. యజ్ఞశీలురమైన మేము కన్నులచే శుభమును జూతుముగాక. స్థిరమైన యంగములతో శరీరము లనెడి మంత్రములతో మిమ్ము స్తుతించుచు దేవులు ప్రసాదించిన దీర్ఘాయువును బొందుదుము గాక.

స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః, స్వస్తి నః పూషా విశ్వవేదాః
స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః, స్వస్తి నో బృహస్పతి ర్దధాతు॥

బృహస్పతి మొదలగు పెద్దల యొద్ద వినెడి యింద్రుఁడు మాకు శుభము గలుగఁ జేయుఁగాక. సర్వమును దెలిసిన సూర్యుఁడు మాకు శుభ మిచ్చుఁగాక. అహింసా పాలకుఁడైన గరుత్మంతుఁడు మాకు శుభ మిచ్చుఁగాక.

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః.

ఉపనిషత్సుధ

ప్రశ్నోపనిషత్తు

(అథర్వ వేదములోనిది)

మొదటి ప్రశ్నము.

శాంతిమంత్రము, దండకము.

ఓమ్

చెవులచే భద్రముల్ విందు మాదైవభావంబులన్ బొందుచున్
కండ్లతో భద్రముల్ చూతు మాయజ్ఞశీలంబులతో, నిశ్చలం
బైన యంగంబులన్ దేహమంత్రాలతో స్తోత్రముల్ చేతు;
మెల్లప్పు, దేవుల్ ప్రసాదించు దీర్ఘాయువుల్ గల్గుతన్ మా కిలన్

మాకున్ శుభం బిచ్చుతన్ పెద్దలన్ భక్తి నాలించు
నింద్రుండు; మాకున్ శుభం బిచ్చుతన్ సర్వవేదుంపు
సూర్యుండు; మాకు న్నహింసాపక్షుండో గరు
త్మంతుఁ డిచ్చున్ శుభంబుల్; సురాచార్యుఁ
డిచ్చున్ శుభంబుల్ సదా.

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓమ్

సుకేశా చ భరద్వాజః, శైబ్యశ్చ సత్యకామః
సౌర్యాయణీ చ గార్గ్యః, కౌసల్యశ్చాశ్వలాయనో, భార్గవో వైదర్భిః
కబంధీ కాత్యాయన స్తేహైతే బ్రహ్మపరాః ౧

భరద్వాజ కులమునందుఁ బుట్టిన సుకేశుఁడును, శిబికులమునందుఁ బుట్టిన సత్యకాముఁడును, సూర్యవంశమందలి గార్గ్యుండును, అశ్వల కులస్థుండగు కౌసల్యుఁడును, భృగువంశస్థుఁడగు వైదర్భియు, కాత్య వంశస్థుఁడగు కబంధియును బ్రహ్మమందు ఆసక్తులై

బ్రహ్మనిష్ఠాః పరం బ్రహ్మాఽన్వేషమాణా ఏషహవై తత్సర్వం
వక్ష్యతీతి తేహ సమిత్పాణయో భగవంతం పిప్పలాదముపసన్నాః ౨

బ్రహ్మమందు శ్రద్ధ గలవారై పరబ్రహ్మమును వెదుకఁగోరి యీ పిప్పలాదుఁడే అది యంతయుఁ జెప్పునని వారు దర్భలు చేతఁ బూని భగవంతుఁడైన పిప్పలాద మహర్షి దగ్గఱకు వచ్చిరి.

తాన్స ఋషి రువాచ భూయ ఏవ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా
సంవత్సరం సంవత్స్యథ యథాకామం ప్రశ్నాన్ పృచ్ఛత
యది విజ్ఞాస్యామః సర్వం హవో వక్ష్యామ ఇతి॥ ౩

అపుడు వచ్చిన వారితో ఆముని యిట్లనియె. "తిరిగి తపస్సుతో బ్రహ్మచర్యముతో శ్రద్ధతో ఒక యేడు ఉండుఁడు. తిరిగి వచ్చి మీ యిష్టము వచ్చినట్లు ప్రశ్న లడుఁగుడు. మాకుఁ దెలిసినచో అంతయు మీకుఁ జెప్పెదము" అని.

అథ కబంధీ కాత్యాయన ఉపేత్య పప్రచ్ఛ
భగవన్ కుతో హవా ఇమాః ప్రజాః ప్రజాయంత ఇతి. ౪

సంవత్సరమైన పిదప కాత్యవంశస్థుఁడగు కబంధి వచ్చి యడిగెను.
"ఓ భగవంతుఁడా! ఈ ప్రాణులన్నీ దేనినుండి పుట్టుచున్నవి" అని

ఓమ్

మధు. క్షితి భరద్వాజకులుఁడు సుకేశుఁడు, శిబికులుఁడు
సత్యకాముఁడు, సూర్యవంశజుఁడు గార్గ్యుఁడు, నశ్వ
లజుఁడు కౌసల్యుఁడు, భృగుకులజుఁడు వైదర్భి, కాత్య
వంశ్యుఁడు కబంధి యను వీరు బ్రహ్మపరాయణు లయి 1

ఈ యుపనిషత్తులో సుకేశుఁడు మొదలగువారు పిప్పలాదుని నడిగిన ప్రశ్నలు, వానికి సమాధానములు గలవు. ప్రశ్నలను బట్టి ప్రశ్నోపనిషత్తు అని దీనికిఁ బేరు గలిగినది.

తే. గీ. బ్రహ్మనిష్ఠులై మఱి పరబ్రహ్మ వెదుకఁ
దలఁచువారలై యిదెల్ల నీతండు ప్రకట
పఱచు నంచు దర్భపవిత్రపాణు లయి వె
డలిరి భగవానుఁడౌ పిప్పలాదుకడకు. 2

తే. గీ. వారి కా ముని యనె "యింక మీరు తపము
సలుపుచున్ బ్రహ్మచారులై శ్రద్ధతోడ
వత్సరం బుండుఁడు; యథేచ్ఛఁ బ్రశ్న లడుగఁ
డెఱుఁగుదుమయేని మీ కెఱిఁగింతు మెల్ల॥ 3

"మాకుఁ దెలిసినచోఁ జెప్పెదము" అని పిప్పలాదుఁడు వినయమునకై చెప్పె నని తెలియ వలయును.

కం. ఆయేడాది పిదపఁ గా
త్యాయనుఁడు కబంధి వచ్చి తగ నిట్లనియెన్
ఓయి మహాత్మ! యయిన మఱి
యీయీప్రజ లెందు జన్మ మందెద రనఁగన్॥ 4

తస్మై స హోవాచ ప్రజాకామో వై ప్రజాపతిః స తపోఽతప్యత
స తప స్తప్త్వాస మిథున ముత్పాదయతే రయిం చ ప్రాణం
చే"త్యేతౌ మే బహుధా ప్రజాః కరిష్యత" ఇతి. 4

ఆ పిప్పలాదుఁ డాకబంధి కిట్లనియె "ప్రాణులను సృజింపఁదలఁచిన యా ప్రజాపతి సంకల్పించెను. అతఁడు సంకల్పించి ఇవి నాకు అనేక విధ ప్రాణులను సృజించునని తలఁచి అన్నము ప్రాణము అను జంటను సృజించెను.

ఆదిత్యో హ వై ప్రాణో రయి రేవ చంద్రమా రయిర్వా ఏత
త్సర్వం యన్మూర్తం చాఽమూర్తంచ, తస్మా న్మూర్తి రేవ రయిః 5

సూర్యుఁడే ప్రాణము. చంద్రుఁడే యన్నము. స్థూల సూక్ష్మ రూపమైన మూర్తామూర్తము లన్నియు అన్నమే. అమూర్తమైన ప్రాణములచేఁ దినఁబడుటవలన మూర్తి గలదె యన్న మగు నని తెలియవలెను.

అథాఽఽదిత్య ఉదయన్ యత్ప్రాచీం దిశం ప్రవిశతి తేన
ప్రాచ్యాన్ ప్రాణాన్ రశ్మిషు సంనిధత్తే। య ద్దక్షిణాం యత్ప్రతీచీం
య దధో యదూర్ధ్వం యదంతరా దిశో యత్సర్వం ప్రకాశయతి
తేన సర్వాన్ ప్రాణాన్ రశ్మిషు సంనిధత్తే॥ 6

మఱి సూర్యుం డెప్పుడు తూర్పుదిక్కును బ్రవేశించునో యపుడు తన దీప్తిచే, తూర్పున నున్న ప్రాణములను తన కిరణములందుఁ జేర్చును. ఎప్పుడు దక్షిణముగాను పడమరగను క్రిందుగను పైని మధ్యను మూలలను అంతట ప్రకాశించునో యపుడు సర్వ ప్రాణములను తన కిరణములందుఁ జేర్చును.

స ఏష వైశ్వానరో విశ్వరూపః ప్రాణోఽగ్ని
రుదయతే, త దేత దృచా అభ్యుక్తం॥ 7

ఆ యీ ప్రాణమె సర్వప్రాణి స్వరూపుఁడైన సర్వ రూపములు గల యగ్ని, అదె అన్నభక్షకుఁడై యుదయించును. ఈ సంగతి వేద మంత్రము చేతను జెప్పఁబడెను.

తే. గీ. అంతటఁ గబంధితోఁ బిప్పలాదుఁ డనియె
"ఆప్రజాపతి ప్రజఁ గోరి ధ్యానముండె
ఇటుల నుండి నానాప్రజ నివి సృజించు
ననుచుఁ బ్రాణ మన్న మను జంటను సృజించె. 4

అన్ని ప్రాణులకు ముఖ్యముగ నున్నవి ప్రాణము అన్నమె గనుక ఆ రెండింటిని మొదటఁ బరమేశ్వరుఁడు సృజించె నని భావము.

తే. గీ. అర్కుఁ డా ప్రాణ మగుఁ; జంద్రుఁ డన్న మగును
సకలమగు నమూర్తము మూర్త మన్న మగును
అయినను నమూర్త మగు ప్రాణ మన్ని తినెడి
దగుట మూర్తి గలదె యన్న మనఁగ బడును. 5

తేజస్సు ద్వార సకలపోషకుఁ డగుటచే సూర్యుడు ప్రాణ మనఁ బడెను. అదే సర్వభక్షకుఁడైన యగ్నియును, సూర్యుని ద్వారా తేజస్సును బొంది యోషధీపతి యైన చంద్రుఁ డన్న మనఁబడెను.

తే. గీ. సూర్యుఁ డుదయించి మఱి తూర్పు చొచ్చి యచటి
ప్రాణములు కిరణములందుఁ బఱపు; మఱియు
నలుదిశలఁ గ్రిందఁ బయి మధ్య వెలుఁగఁ జేసి
యచటి ప్రాణముల్ కిరణంబులందుఁ గూర్చు. 6

ప్రాణము సూర్యుఁడుగఁ జెప్పఁబడెను గాన ప్రాణము సర్వాత్మక మైనట్లు, సూర్యుండును సర్వాత్మకుఁడై యుండెనని తెలుపుట కిందు సూర్యుఁడు సర్వదిక్కులం దున్నవానిగఁ జెప్పి యక్కడి ప్రాణములను సూర్యుఁడు తన కిరణములందుఁ జేర్చుకొనెనని చెప్పఁబడెను.

కం. అఖిలాత్మకంబు తా నయి
యఖిలాకారములఁ దనరు నాయీప్రాణం
బఖిలదిశ నగ్నియై స
మ్ముఖ మగు; నిది ఋక్కుచేతఁ బ్రోక్తం బయ్యెన్. 7

విశ్వరూపం హరిణం జాతవేదసం పరాయణం జ్యోతి
రేకం తపంతం సహస్రరశ్మిః శతధా
వర్తమానః ప్రాణః ప్రజానా ముదయ త్యేష సూర్యః 8

అన్ని రూపములు గలిగి, జ్ఞానము కలదై, అన్నిటి కాధారమై వెలిగెడి యొక జ్యోతిని బ్రహ్మవేత్తలు చూచిరి. ఆజ్యోతి వేయి కిరణములు కలదై అనేక ప్రాణులుగ నుండి ప్రజలకు ప్రాణమై వెలుఁగుచున్నది. ఇదే సూర్యుఁడు.

సంవత్సరో వై ప్రజాపతి స్తస్యాఽయనే దక్షిణం
చోత్తరం చ, తద్యే హ వై తదిష్టా పూర్తే కృత
మిత్యుపాసతే తే చాంద్రమస మేవ లోక మభిజయంతే॥ 9

సంవత్సరము గూడఁ ప్రజాపతియే. ఆ ప్రజాపతికి దక్షిణము ఉత్తరము అనునవి రెండును మార్గములు ఎవరు అనిత్యమైన ఇష్టమును (= యాగాదికము) పూర్తమును (నూయి మొదలగు వానిని) ఉపాసింతురో వారు చంద్రలోకమును బొందుదురు.

త ఏవ పునరావర్తంతే తస్మా దేత ఋషయః ప్రజాకామా
దక్షిణం ప్రతిపద్యంతే. ఏష హ వై రయి ర్యః పితృయాణః 10

వారె తిరిగి భూమికి దిగి వచ్చెదరు. కనుక సంతానకాములైన యీ ఋషులు గృహస్థులై దక్షిణాయన రూపమైన చంద్రునినె పొందుదురు. ఈయన్నమైన చంద్రుఁడే పితృయాణమార్గము.

అథోత్తరేణ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా
విద్యయాఽఽత్మాన మన్విష్యాఽఽదిత్య మభిజయంతే. 11

మఱికొందఱు తపస్సుచేత బ్రహ్మచర్యముచేతను శ్రద్ధచేతను విద్యచేతను ఆత్మను గనుఁగొని యుత్తరాయణ మార్గముద్వారా సూర్యలోకమును బొందుదురు.

మధు. విశ్వరూపమై దీప్తమై విజ్ఞానవంత మగుచు
విశ్వమూలమై వెలిఁగెడి వెలుఁగొండె బుధులు గనిరి
అదియె వేలరశ్ములు గల్గి ప్రాణిభేదమునఁ బ్రజలఁ
గలుగు ప్రాణ, మీ సూర్యుఁడుగా నుదయించుచుండె. 8

తే. గీ. వత్సరమె ప్రజాపతి, రెండె వానిగతులు
అవ్వి దక్షిణాయన ముత్తరాయణములు
చలము లైన యిష్టాపూర్తముల భజింపఁ
గల రెవరు, వారె చంద్రలోకంబు గాంత్రు॥ 9

అగ్నిహోత్రము, తపస్సు, సత్యము, వేదపాఠము, అతిథిపూజ, వైశ్వదేవము ఇవి యిష్టము లనఁబడును. నూయి, చెఱువు, గుడి, అన్నదానము తోట ఇవి పూర్తము లనఁబడును.

తే. గీ. పుణ్యము నశింప మఱి వారె పుడమి జన్మ
మృత్యువులఁ బొందెద రిఁక నీ ఋషులు పుత్త్ర
కాములై దక్షిణాయనగతినె గాంత్రు
అట్టి చంద్రాన్నమే పితృయాణ మగును. 10

తే. గీ. శ్రద్ధచేఁ దపస్సున బ్రహ్మచర్యమునను
విద్యచేఁ గొంద ఱాత్మను వెదకి యిఁక
నుత్తరాయణ మార్గము నొగి గ్రహించి
దరియుదురు సూర్యలోకంబు దానిద్వార. 11

ఏతద్వై ప్రాణానా మాయతన మేత దమృత మభయ
మేత త్పరాయణ మేతస్మా న్న పునరావర్తంత
ఇత్యేష నిరోధ స్తదేష శ్లోకః 12

ఈ సూర్యలోకంబు ప్రాణముల కాధారము. ఇది యమృతము. ఇది భయములేంది. ఇది ముఖ్యమార్గము. దీని నుండి తిరిగిరారు గాన ఇది అజ్ఞానుల కందనిది. ఇది ఈ యర్థమును జెప్పు శ్లోకము.

పంచపాదం పితరం ద్వాదశాకృతిం, దివ ఆహుః పరే అర్ధే పురీషిణం
అథేమే అన్య ఉ పరే విచక్షణం సప్తచక్రే షడర ఆహు రర్పితమితి.

కాలవేత్తలు సంవత్సరరూపమైన సూర్యుని ఋతువు లనెడి యయిదు పాదములు గలవానిగను (హేమంతశిశిర ఋతువులను ఒకటిగా గ్రహించి యయిదు అనంబడెను) అన్నిటిని గలిగించు తండ్రిగను నెలలు అనెడి పండ్రెండు ఆకారములు గలవానిగను ద్యులోకముయొక్క పైభాగము నుండి వర్షించు వానినిగను అందురు. మఱి కొందఱు సూర్యుని సర్వజ్ఞానిగను ఏడు రంగు లనెడి ఏడు గుఱ్ఱము లను కాలచక్రములు గలిగి అయిదు ఋతువు లను బండియాకులు గల చక్రమందు ఉన్నవానిగను అందురు.

మాసో వై ప్రజాపతి స్తస్య కృష్ణపక్ష ఏవ రయిః శుక్లః ప్రాణ
స్తస్మా దేవ ఋషయః శుక్ల ఇష్టం కుర్వంతీతర ఇతరస్మిన్. 14

నెలకూడం బ్రజాపతియె, దానికిం గృష్ణపక్షము అన్నము, శుక్లపక్షము ప్రాణము. కనుక ఈ ఋషులు శుక్లపక్షమందె యజ్ఞమును చేయుదురు. ఇతరులు కృష్ణపక్షమందుం జేయుదురు.

అహో రాత్రో వై ప్రజాపతి స్తస్యాఽహ రేవ ప్రాణో రాత్రి
రేవరయిః ప్రాణం వా ఏతే ప్రస్కందంతి యే దివా రత్యా
సంయుజ్యంతే బ్రహ్మచర్య మేవ తత్ యద్రాత్రౌ రత్యా
సంయుజ్యంతే 15

రేయింబవళ్ళు గూడం బ్రజాపతియె. ఆ ప్రజాపతికిం బవలె ప్రాణము, రాత్రియె యన్నము. ఎవరు పగలు స్త్రీ సంగమము చేయుదురో వారు ప్రాణము నశింపం జేసికొందురు. ఎవరు రాత్రియందు స్త్రీ సంగమము చేయుదురో వారిది బ్రహ్మచర్యమె.

తే. గీ. ప్రాణముల కాశ్రయం బిది యమృత మిద్ది
యభయ మిది పరాయణ మిది యందువలన
జనన మరణంబు లొంద; రజ్ఞానుల కిది
యందనిది పద్య మిది యేత దగ్ధకంబు. 12

మఘ. ఋతు లయిదు కాళ్ళు, నెలలు పండ్రెండ్రు రూపముగ జనకుఁ
డగుచు దివి నీరిడుచు సూర్యుఁ డను వత్సరేశుఁ డెసఁగు
నందు; రావత్సరబ్రహ్మ యూటాకు ఋతుల నలరి
సప్తకాల చక్రము లొప్ప జ్ఞానిగా నందు రొకరు. 13

హేమంతశిశిరము లొకటిగా గ్రహించి ఋతువు లయిదు అనఁబడెను. సప్త కాలచక్రములు = సూర్యరథమున కేడుగుఱ్ఱముల కాలచక్రములు. సూర్య కిరణములందలి సప్తవర్ణములు గుఱ్ఱములుగాఁ బూర్వులు కల్పించి యుండవచ్చును. కాలచక్రము వేగముగఁ బరుగెత్తునపుడు ఆ యేడు రంగులొక తెల్పురంగుగా గనిపించును. కాలము అన్నిటికి కారణము గాన బ్రహ్మత్వ కల్పనము.

తే. గీ. ఇఁక నెలయె ప్రజాపతి యగుఁ గృష్ణపక్ష
మన్న మగు; శుక్లపక్షంబు ప్రాణమగును
కావున యజింత్రు శుక్లపక్షమున ఋషులు;
పరులు యజియింత్రు మఱి కృష్ణపక్షమందు. 14

నెలయుఁ గాలరూపమైనదె గానఁ బ్రజాపతిగాఁ జెప్పఁబడినది.

తే. గీ. పగలు రేయుఁ బ్రజాపతి; పగలె ప్రాణ;
మన్న మగును రాత్రి; పగటియందు రతిని
నెసఁగువారు ప్రాణంబు క్షీణింపఁజేతు;
రగును బ్రహ్మచర్యమె రేల రతిని జెంద. 15

రేయింబగళ్ళును గాలములోనివే గానఁ బ్రజాపతి యని చెప్పఁబడెను.

అన్నం వై ప్రజాపతి స్తతో హ వై తద్రేత
స్తస్మాదిమాః ప్రజాః ప్రజాయంత ఇతి॥ 16

అన్నము కూడఁ బ్రజాపతియె అన్నమువల్లనే యీ రేతస్సు గలుగుచున్నది. దానివలననె ఈ ప్రజలు పుట్టుచున్నారు.

తద్యే హ వై తత్ప్రజాపతివ్రతం చరంతి తే మిథున
ముత్పాదయంతే తేషా మేవైష బ్రహ్మలోకో యేషాం తపో
బ్రహ్మచర్యం యేషు సత్యం ప్రతిష్ఠితం॥ 17

కాన ఎవరు "స్త్రీ ఋతుమతియైనప్పుడు గలియుట" యను ప్రజాపతివ్రతమును చేయుదురో వారె కొడుకులను కుమార్తెలను గనుదురు. ఎవరికి తపస్సు బ్రహ్మచర్యము గలదో ఎవరియందు సత్యమున్నదో వారికే పితృలోకరూపమైన బ్రహ్మలోకము గలుగును.

తేషా మసౌ విరజో బ్రహ్మలోకో
న యేషు జిహ్మ మనృతం న మాయా చేతి. 18

ఎవరియందుఁ గపటము, అసత్యము, మాయయు లేవో వారికిఁ బరిశుద్ధమైన దేవయానరూపమైన సూర్యలోకము గలుగును.

ఇది ప్రథమః ప్రశ్నః

అథ ద్వితీయః ప్రశ్నః

అథ హైనం భార్గవో వైదర్భిః పప్రచ్ఛ. భగవన్ కత్యేవ దేవాః ప్రజాం విధారయంతే, కతర ఏత త్ప్రకాశయంతే కః పున రేషాం వరిష్ఠ ఇతి.

పిదప భృగువంశస్థుఁడగు వైదర్భి యీ పిప్పలాదుని నడిగెను. "ఓ భగవానుఁడా! ఎంత మంది దేవత (ఇంద్రియ శక్తులు) లీశరీరమును దాల్తురు. ఎంతమంది దీనిని వెలిగింతురు. వీరిలో ఎవరు శ్రేష్ఠులు" అని.

కం॥ అన్నమును బ్రజాపతియే
యన్నంబువలవనె గాదె యావీర్యం బు
త్పన్న మగు; దానిచే ను
త్పన్నము లయిరి యీసమస్త ప్రజలు ధరిత్రిన్. 16

తే. గీ. ఋతుగమన మన్ ప్రజాపతి వ్రతము పూను
నరులె పుత్రికా పుత్రులన్ గనుచు నుంద్రు
తపము బ్రహ్మచర్యంబు సత్యంబు నెవరి
కడ నిలుచు వారె బ్రహ్మలోకంబు గాంత్రు. 17

స్త్రీలు ఋతుమతులైనపిదపఁ బదునాఱుదినములె ఋతుకాలము. ఆ కాలమునఁ గలిసినచో సంతానము గలుగును. ఆ ఋతుగమనమె ప్రజాతంతువిచ్ఛేదము కాకుండఁ జేయునది గాన అది ప్రజాపతి వ్రత మనఁబడెను. ఇట బ్రహ్మలోక మనఁగా పితృలోకము.

కం॥ అనృతము, కపటముఁ మాయయు
మనుజులలో నెవనియందు మసలవొ యతఁడే
యఃయంబు నిర్మలం బయి
పొనరెడు నీ బ్రహ్మలోకమున వర్ధిల్లున్. 18

ఇది మొదటి ప్రశ్నము

ఇంక రెండవ ప్రశ్నము.

తే. గీ. పిదప భృగుజుండు వైదర్భి పిప్పలాదు
దెసకుఁ జని యడిగె "మహాత్మ! దేవు లెంద
ఱీతనువుఁ దాల్తు; రెవరు భాసింపఁజేతు
రెవరు వీరిలో శ్రేష్ఠులై యెసంగుచుంద్రు"॥ 1

మొదటి ప్రశ్నలో ప్రాణము భక్షకుఁడని ప్రజాపతియని చెప్పఁబడెను. ఇందు ఆ భక్షకత్వాదులు ఈ శరీరమందు నిర్ధారణ చేయఁబడు చున్నవి.

తస్మై స హోవాచాఽఽకాశో హ వా ఏష దేవో వాయురగ్ని
రాపః పృథివీ వాఙ్మనశ్చక్షుః శ్రోత్రంచ తే ప్రకా
శ్యాభివదంతి వయమేతద్బాణ మవష్టభ్య విధారయామః". 2

అతనికిఁ బిప్పలాదుఁ డిట్లనెను. "ఆకాశము, గాలి, అగ్ని, నీరు, నేల, వాక్కు, మనస్సు, కన్ను, చెవి యను దేవులు తమ శక్తిఁ జూపి యెవరికివారు "మేమే యీ శరీరమును దాల్చుచుంటిమి" అనిరి.

తాన్ వరిష్ఠః ప్రాణ ఉవాచ, మా మోహ మాపద్య థాఽహ
మే వైత త్పంచధాఽఽత్మానం ప్రవిభ జ్యైత ద్బాణ
మవష్టభ్య విధారయా మీతి తేఽశ్రద్దధానా బభూవుః. 3

అపుడు వానితో శ్రేష్ఠమైన ప్రాణ మిట్లనెను. "మీరు మోహము పొందకుఁడు. నేనె నన్ను ఐదువిధములుగ విభజించుకొని యీ శరీరమును పట్టుకొని దాల్చుచున్నాను" అని. అవి యీ మాటలను లెక్కపెట్ట వయ్యెను.

సోఽభిమానా దూర్ధ్వ ముత్క్రామత ఇవ తస్మి న్నుత్క్రామ
త్యథేత రే సర్వ ఏవోత్క్రామంతే తస్మింశ్చ ప్రతిష్ఠమానే
సర్వే ఏవ ప్రాతిష్ఠంతే, తద్యథా మక్షికా మధుకరరాజాన
ముత్క్రామంతం సర్వా ఏవో త్క్రామంతే తస్మింశ్చ ప్రతిష్ఠ
మానే సర్వా ఏవ ప్రాతిష్ఠంత ఏవం వాఙ్మన శ్చక్షుః
శ్రోత్రంచ తే ప్రీతాః ప్రాణం స్తున్వంతి॥ 4

ఆ ప్రాణ మభిమానముచేఁ బైకి లేచిపోవుచున్నదానివలెఁ గాఁగా అది లేచుచుండ నన్నియు లేవఁదొడఁగినవి. అది నిలవఁగా అన్నియు నిలవఁదొడఁగినవి. తేనెటీఁగలు తమరాణి లేచిపోఁగా లేచిపోవుచు నిలవఁగా నిలుచుచు ఉన్నట్లు వాక్కు మనస్సు కన్ను చెవి యుండెను. పిదప అవి సంతోషముతో ప్రాణమును ఇట్లు పొగడెను.

ఏషోఽగ్ని స్తప త్యేష సూర్య ఏష పర్జన్యో మఘవా నేష
వాయు రేష పృథివీ రయి ర్దేవః సదస చ్చామృతం చ యత్. 5

తే. గీ. అనఁగఁ బిప్పలాదుఁడు చెప్పె "నాకసంబు
వాయు, వగ్ని, నీరును, నేల వాక్కు మనను
కనులు చెవు లను దేవుల్ స్వకాంతి చూపి
యెవరికిని వారె నిల్పితి మియ్య"దనిరి. 2

ద్యోతన స్వభావము గలవి గాన దేవులు అని వ్యుత్పత్తిని బట్టి దేవులనఁగా నింద్రియములు. ఆ యా ఇంద్రియాధిదేవత లనియుఁ జెప్పనగును.

తే. గీ. వాటితో నిట్లు శ్రేష్ఠమౌ ప్రాణమనియె
భ్రాంతి వీడుఁడు నను నేనె పంచగతుల
నమరి యీ మేను నిల్పుదు నని వచింపఁ
బిదప నా మాట లవి లక్ష్య పెట్టవయ్యె. 3

ప్రాణము ఒకటియె కన్నులు చెవులు ముక్కులు నాలుక చర్మము అను నింద్రియములకు శక్తి నిచ్చి యా యా పనులను జేయించుచున్న దని భావము.

మధు. ప్రాణ మభిమానపడి పైకి నరిగి నట్లేగ నవియు
నెల్లఁ బైకేగు, నదె నిల్చునెడ నిల్చుఁ దేనెటీఁగ
లెట్లు తమ రాణి యెగురంగ నెగురు నిల్వ నిలుచు నటు
వాక్కు మనసు కన్నులు చెవుల్ వఱలి ప్రాణమును బొగడె. 4

అన్ని యింద్రియముల శక్తి ప్రాణశక్తివలననె గలిగినది గాన ఆ ప్రాణము లేచిపోవుటకుఁ బ్రయత్నింపగా వాక్కు పలుకలేనిదై, మనస్సు సంకల్పింపలేనిదై కన్ను చూడలేనిదై చెవి వినలేనిదై యీ మనస్సు సంకల్పింపలేనిదై కన్ను చూడలేనిదై చెవి వినలేనిదై యీ శక్తి ఆ ప్రాణమును బట్టి కలిగినదని తలఁచి తా మన్నిటికిఁ బ్రాణమె ఆధారమని గుర్తించి తనకు మూలాధారమైన ప్రాణమును వాగాదులు పొగడఁదొడఁగెనని భావము.

గీ. "అగ్నియై మండు నిది, సూర్యుఁడయి వెలుఁగు
మబ్బయి కురియు, నింద్రుఁడై మనుచు; గాలి

ఈ ప్రాణ మగ్నియై మండును. సూర్యుఁడై వెలుఁగును. మేఘమై కురియును. ఇంద్రుఁడై పాలించును. వాయువై వీచును. భూమియై నిలుపును. ఇతఁడు దేవుఁడైన చంద్రుఁడు సత్తు అసత్తు అమృతమును ఈ ప్రాణమే.

అరా ఇవ రథనాభౌ ప్రాణే సర్వం ప్రతిష్ఠితం
ఋచో యజూంషి సామాని యజ్ఞః క్షత్రం బ్రహ్మచ. 6

బండినాభియందు ఆకులువలె ప్రాణమందు ఋక్కులు యజుస్సులు సామములు యజ్ఞము క్షత్రధర్మము బ్రహ్మధర్మము అన్నియు నిలిచి యున్నవి.

ప్రజాపతి శ్చరసి గర్భే త్వమేవ జాయసే, తుభ్యం ప్రాణ
ప్రజా స్త్విమా బలిం హరంతి యః ప్రాణైః ప్రతితిష్ఠసి॥ 7

ఓ ప్రాణమా, నీవే ప్రజలకుఁ బ్రభువై తల్లిదండ్రుల గర్భమందుఁ జరించుచున్నావు. నీవే సంతానమవై పుట్టుచున్నావు. కన్ను మొదలగు వానిద్వారా ఈ ప్రజలు రూపము మొదలగు పూజాద్రవ్యముల నిచ్చుచున్నారు. నీవు శరీరమున కన్ను మొదలగువానిచే నిలిచి యున్నావు.

దేవానా మసి వహ్నితమః పితౄణాం ప్రథమా స్వధా
ఋషీణాం చరితం సత్య మథర్వాంగిరసా మసి॥ 8

నీవు దేవతలకు హవిస్సును దీసికొని పోవువారిలో శ్రేష్ఠుఁడవు. పితరుల కిచ్చెడు మొదటి స్వధ (అన్నము) నీవే. అథర్వుఁడు అంగిరసుఁడు మొదలగు ఋషుల యొక్కయు లేక అంగములు గల శరీరమునకు సారమైన ప్రాణము కన్ను మొదలగు ఇంద్రియముల యొక్కయు సత్య చరిత్రము నీవే యయి యున్నావు.

ఇంద్ర స్త్వం ప్రాణ తేజసా రుద్రోఽపి పరిరక్షితా
త్వ మంతరిక్షే చరసి సూర్య స్త్వం జ్యోతిషాం పతిః 9

ఓ ప్రాణమా! నీవే యింద్రుఁడవు (= పరమేశ్వరుఁడవు). తేజస్సుచే రుద్రుఁడవు పాలకుఁడవు. నీవు సూర్యుఁడవై యాకాశమునఁ జరింతువు. నీవు నక్షత్రాది జ్యోతిస్సులకు ప్రభుడవు.

యదా త్వ మభివర్షస్యథేమాః ప్రాణ తే ప్రజాః
ఆనందరూపా స్తిష్ఠంతి కామా యాన్నం భవిష్య తీతి. 10

నీవు మేఘుఁడవై వాన కురిసినపుడు ఈ ప్రజలు బ్రతుకు చున్నారు. అపుడు వారు ఆనందరూపులై యుందురు. వారి కోరికను బట్టి యన్నము గలుగుచున్నది.

వ్రాత్య స్త్వం ప్రాణైకఋషి రత్తా విశ్వస్య సత్పతిః
వయ మాద్యస్య దాతారః పితా త్వం మాతరిశ్వనః 11

ఓ ప్రాణమ! సంస్కారము లేకయె శుద్ధుఁడవై యున్నావు. ఏక ఋషి యని పేరుగల యగ్నివి, హవిర్భక్షకుఁడవు. సర్వమునకుఁ బతివి. మేము నీకు హవిస్సు నిచ్చెదము. వాయువా, నీవు మాకుఁ దండ్రివి.

యా తే తనూ ర్వాచి ప్రతిష్ఠితా యా శ్రోత్రే యాచ చక్షుషి
యా చ మనసి సంతతా శివాం తాం కురు మోత్క్రమీః 12

ఏ శరీరము నీది వాక్కునందు నిలిచియుండెనో ఏది చెవియందు ఏది కంటియందు ఏది మనస్సునందు వ్యాపించి యున్నదో యా శరీరము శుభమైన దానినిగఁ జేయుము. విడిచిపెట్టి పోవకు.

ప్రాణ స్యేదం వశే సర్వం త్రిదివే యత్ప్రతిష్ఠితం
మాతేవ పుత్రాన్ రక్షస్వ శ్రీశ్చ ప్రజ్ఞాం చ విధేహి న ఇతి. 12

ఇది యంతయుఁ బ్రాణము యొక్క వశమం దున్నది. దివమం దున్న దంతయును బ్రాణవశమందె యున్నది. పుత్రులను దల్లివలె మమ్ము నీవు రక్షింపుము. లక్ష్మిని ప్రజ్ఞను మా కిమ్ము.

ఇది ద్వితీయః ప్రశ్నః

కం. జలదుఁడవై యెప్పుడు జల
ములఁ గురియుదువో యపుడు జనములకున్ బ్రతుకౌ
ఇల జనులు చిదానందమ
యు లయ్యెదరు, వారి యిచ్ఛ కొలఁగి నన్న మగున్. 10

కం. ఏవి నిన్న సంస్కరింపఁగ
ల, వేకఋషి వఖిలలోకరక్షకుఁడవు భో
క్తవు, ప్రాణమ! మాకును దం
డ్రివి గద యప్పంతు మివిగో నీకు హవిస్సుల్. 11

కం. ఏది వాక్కున నిలచెనో యె
య్యది చెవులఁ గనుల మనమున వ్యాపించెనో య
య్యది నీతనువున నిట శుభ
ప్రదముగ నొనరింపు మింక వదలక దీనిన్. 12

కం. ఇందును నెందును ద్రిదివము
నం దఖిలము ప్రాణము వశమందె తనర్చున్
నందనులఁ దల్లివలెఁ బ్రో
వం దగుదువు; మాకు శ్రీలు ప్రజ్ఞయు నిడుమీ. 13

ఇది
రెండవ ప్రశ్నము.

అథ
తృతీయః ప్రశ్నః

అథ హైనం కౌసల్య శ్చాశ్వలాయనః పప్రచ్ఛ; భగవన్ కుత
ఏషప్రాణో జాయతే, కథ మాయా త్యస్మిన్ శరీర. ఆత్మానం వా
ప్రవిభజ్య కథం ప్రాతిష్ఠతే కేనో త్క్రమతే కథం బాహ్య
మభిధత్తే కథ మధ్యాత్మ మితి. 1

పిదప అశ్వల వంశస్థుఁడైన కౌసల్యుఁడు వచ్చి పిప్పలాదుని నడిగెను. "(1) భగవానుఁడా! దేనినుండి యీ ప్రాణము పుట్టుచున్నది. (2) పుట్టి యే విధముగా ఈ శరీరమునందుఁ బ్రవేశించుచున్నది. (3) ఈ ప్రాణము తన్ను వేఱు వేఱుగా విభజించుకొని యెట్లు నిలిచియున్నది. (4) ఏ వ్యాపారముచే ఈ శరీరము నుండి వెడలి పోవుచున్నది. (5) ఎట్లు పైనున్న భూతములను (6) లోని యాత్మను ధరించుచున్నది" అని.

తస్మై స హోవాచాతి ప్రశ్నాన్ పృచ్ఛసి
బ్రహ్మిష్ఠోఽసీతి, తస్మా త్తేఽహం బ్రవీమి. 2

అపుడు కౌసల్యునికిఁ బిప్పలాదుఁడనియె. "నీవు విషమప్రశ్నలడుగుచున్నావు. నీవు మిక్కిలిగ బ్రహ్మమును దెలిసినవాఁడ వని నీకు నేను జెప్పుచున్నాను."

ఆత్మన ఏష ప్రాణో జాయతే, యథైషా పురుషే ఛాయైతస్మిన్,
ఏత దాతతం మనః కృతే నాఽఽయా త్యస్మిన్ శరీరే. 3

(1) పరమాత్మ నుండి యీప్రాణము పుట్టుచున్నది. ఎట్లు లోకమందు కర చరణాదులు గల పురుషుని నుండి నీడ బయలుదేఱుచున్నదో యట్లే యీ పరమాత్మ నుండి ప్రాణము వ్యాపించినది. (2) ఇది మనస్సంకల్పముచే శరీరములోనికి వచ్చుచున్నది.

యథా సమ్రా డేవాధికృతాన్ వినియుంక్తే, ఏతాన్ గ్రామా
నేతాన్ గ్రామా నధితిష్ఠ స్వేత్యేవ మేవైష ప్రాణ ఇతరాన్
ప్రాణాన్ పృథక్ పృథ గేవ సంనిధత్తే. 4

(౩) ఈ గ్రామములందు నివ్రుండుము అని చక్రవర్తి ఉద్యోగస్థుల కాజ్ఞ యిచ్చినట్లు ఈ ప్రాణము కన్ను మొదలైన ఇతర ప్రాణములను వాని చోటుల వేఱు వేఱుగా నియోగించును.

పాయూపస్థేఽపానం, చక్షుః శ్రోత్రే ముఖ నాసికాభ్యాం ప్రాణః
స్వయం ప్రాతిష్ఠతే, మధ్యే తు సమానః ఏష హ్యేతత్ హుత
మన్నం సమం నయతి తస్మా దేతాః సప్తార్చిషో భవంతి. 5

మలమూత్ర ద్వారములందు అపానమై, కన్ను చెవి నోరు ముక్కుల దగ్గర స్వయముగఁ దానే ప్రాణమై యుండును. మధ్య మగు నాభి ప్రదేశమున నున్నది సమాన మను పేరుతో నుండును. ఇది శరీరమున హోమము చేయఁబడిన అన్నమును సమానముగ నడపును. అందువల్ల మధ్య నున్న జఠరాగ్నినుండి చెవులు ౨ కన్నులు ౨ ముక్కులు ౨ ముఖము లను ఏడు జ్వాలలు గలుగు చున్నవి.

హృది హ్యేష ఆత్మా, అత్రైత దేకశతం నాడీనాం; తాసాం
శతం శత మేకైకస్యాం, ద్వాసప్తతి ర్ద్వాసప్తతిః ప్రతిశాఖా నాడీ
సహస్రాణి భవంత్యాసు వ్యాన శ్చరతి. 6

హృదయమందు యీ యాత్మ యున్నది. ఈ హృదయమందు నూటయొక నాడు లున్నవి. వాటిలో ఒక్కొక్క నాడియందు నూఱు నూఱేసి చిన్న నాడు లున్నవి. ప్రతి నాడియందు డెబ్బది రెండువేల చిన్న నాడు లున్నవి. వీనియందు వ్యాన వాయువు సంచరించును.

కం. ఈయూళ్ళు నీవు చూడుమి
యాయూళ్ళను నీవు చూడు మని భూపతి యా
యాయుద్యోగి నడపు న
ట్లే యది నేత్రాది ప్రాణబృందము నడుపున్. 4

ఇది మూఁడవ ప్రశ్నకు సమాధానము.

మఘ. మలము మూత్రంబు స్రోయుచోటుల నపాన మన నొప్పి
కన్ను చెవి ముక్కు మోములకడఁ దానె ప్రాణముండు
మధ్యనొ సమాన, మిది హుత మన్నంబు సమత నడపు
అందుఁ జెవి ముక్కు కను మోము లనెడి సప్తార్చు లమరు. 5

ప్రాణవాయు వొకటి స్థానభేదమును బట్టి అపానాది నామభేదములను బొందును. శరీర మధ్య నున్న సమాన వాయువె యాహారమును సరిగా నడుపును. అక్కడి జఠరాగ్ని నుండి చెవులు ౨ ముక్కులు ౨ కన్నులు ౨ ముఖము ౧ అను దీప్తులు వెలుగుచున్నవి. జఠరాగ్ని వలనఁ బక్వమైన యన్న రసబలముచే వినుట మొదలగు క్రియలు జరుగుచున్నవి గాన చెవులు మొదలగునవి జ్వాలలుగా ఆరోపింపఁ బడెను.

మధు. హృదయగుహ నుండు జీవాత్మ యిది, యందె నూట యొకటి
నాడు లుండు; నొక్కొక్క నాడి నమరు నూటేసి, మరియు
నాడినాడి డెబ్బదిరెండువేల నాడులు చెలంగు
వీని యన్నిటి యందును వ్యాన మన్ గాలి తిరుగు. 6

మొత్తము శరీరమునఁ జిన్నవి పెద్దవి కలిపిన డెబ్బది రెండు కోట్ల డెబ్బది రెండు లక్షల పదివేల రెండు వందల యొకటి నాడు లున్నవని భావము. వ్యాపించుటచే వ్యానమని పేరు గలిగెను.

అథైకయోర్ధ్వ ఉదానః పుణ్యేన పుణ్యం లోకం నయతి
పాపేన పాప ముభాభ్యా మేవ మనుష్యలోకం.

(4) మఱి సుషుమ్న యను నాడిచేఁ బైకిఁ బోయి కంఠమందలి యుదానవాయువు కేవల పుణ్యకర్మచేఁ బుణ్యలోక మయిన దేవలోకమును గేవల పాపకర్మలచేఁ బాపలోక మగు తిర్యగ్యోన్యాదులను సమప్రధానమైన పాప పుణ్యకర్మలచే మనుష్య లోకమును జీవులను బొందించును.

ఆదిత్యో హ వై బాహ్యః ప్రాణ, ఉదయత్యేష హ్యేనం చాక్షుషం ప్రాణ మనుగృహ్ణానః, పృథివ్యాం యా దేవతా సైషా పురుష స్యాపాన మవష్టభ్యాంతరా యదాకాశః స సమానో, వాయు ర్వ్యానః.

(5) సూర్యుఁడె వెలుపలి ప్రాణము. ఇదే కన్నులయం దున్న ప్రాణమును అనుగ్రహించుచు నుదయించుచుండెను. భూమి యందలి దేవత (భూదేవత) పురుషుని యపాన వ్యాపారమును వశపఱచుకొని యనుగ్రహము చూపుచున్నది. భూమ్యాకాశముల మధ్య నున్న యాకాశమునం దున్న వాయువు సమానము ననుగ్రహించుచున్నది. బాహ్యవాయువు వ్యానవాయువు ననుగ్రహించుచున్నది.

తేజో హ వా ఉదాన స్తస్మా దుపశాంత తేజాః
పునర్భవ మింద్రియై ర్మనసి సంపద్యమానైః.

బాహ్యతేజస్సే యుదానవాయువు ననుగ్రహించును. జీవనమును నిల్పు కర్మలు ముగియఁగా ఆ వాయువు యొక్క యనుగ్రహము పోఁగా జీవుఁడు శాంతించిన తేజస్సు గలవాఁడై అవఁగాఁ జనిపోయి మనస్సునందు లీనమై పోయిన యింద్రియములతోఁ గూడ మఱి యొక శరీరమును బొందును.

తే. గీ. మఱి సుషుమ్నాఖ్య నాడితో శిరసుపైకిఁ
గని యుదానవాయువు పుణ్యకర్మచేతఁ
బుణ్యలోకమున్ మఱి పాపములను బాప
లోక, ముభయకర్మల మర్త్యలోక మొసఁగు. 7

కంఠమం దున్న వాయువు ఉదాన మనఁబడును. శరీరము నుండి పోవు విధ మిందు చెప్పఁబడినది. ఇది 4వ ప్రశ్నకు సమాధానము.

తే. గీ. అక్కడే బాహ్య మగు ప్రాణ, మతఁడు కనుల
నెరఁగు ప్రాణశక్తి ననుగ్రహించి వెలుఁగు
ప్రజ యపానమున్ భూదేవి పట్టి నిలుపు
పయిని గాలి వ్యాన సమాన వాయువు లూను. 8

ఇదె 5వ ప్రశ్నకు జవాబు. భూదేవి ప్రజల యపాన వాయువును వశముఁ జేసి నిలుపుచున్నది. లేనిచో శరీరము బరువుగా నుండుటచేఁ బడిపోయి యుండెడిది. అవకాశమందు ఎగిరెడిదే యని భావము. దీనినే భూమ్యాకరణశక్తి యని నవీన విజ్ఞానులు.

తే. గీ. బాహ్య మగు తేజమె యుదానవాయువు న
నుగ్రహించుఁ; దేజోమయుండుగ నరుండు
వెలయుకతన నా తేజు శాంతిలఁగ మదిని
నణఁగు నింద్రియముల నన్యతనువు లొందు. 9

జీవుఁడు చనిపోవు సమయము వచ్చినపుడు వాని దేహమందలి యుదాన వాయువుపైని గల బాహ్యతేజము యొక్క యనుగ్రహము పోవును. అనుగ్రహము పోఁగా ఆ జీవుఁడు చనిపోయి శరీరాంతరముఁ బ్రవేశించు నని భావము. ఇది 6వ ప్రశ్నకు జవాబు.

యచ్చిత్త స్తేనైష ప్రాణ మాయాతి ప్రాణ స్తేజసా యుక్తః
స హాఽఽత్మనా యథా సంకల్పితం లోకం నయతి. 10

మరణకాలమున జీవుఁ డెట్టి మనస్సు గలవాఁడై యుండునో యట్టి మనస్సుతోనే ఇంద్రియవ్యాపారములు క్షీణింపఁగా ముఖ్య ప్రాణ వ్యాపారమును బొందును. అప్పుడా ప్రాణము ఉదాన వాయురూప మైన తేజస్సుతోఁ గూడినదై యాత్మతోఁ గూడఁ దాను సంకల్పించు కొన్న లోకమునకు జీవుఁ బొందించును.

య ఏవం విద్వాన్ ప్రాణం వేద, న హాఽస్య ప్రజా
హీయ తేఽమృతో భవతి తదేష శ్లోకః 11

ఈ విధముగా ఏవిద్వాంసుఁడు ప్రాణమును గూర్చి తెలిసి కొనునో వాని సంతానమునకు హాని గలుగదు. అతఁడు అమృతుఁ డగును. ఇది యీ యర్థమును జెప్పు శ్లోకము.

ఉత్పత్తి, మాయతిం, స్థానం విభుత్వం చైవపంచధా.
అధ్యాత్మం చైవ ప్రాణస్య విజ్ఞాయాఽమృత మశ్నుతే
విజ్ఞాయాఽమృత మశ్నుత ఇతి. 12

ప్రాణము యొక్క పుట్టుకను, రాకను, సాకల్యమును బట్టి శరీర మున ఉండుటను, అయిదు విధములుగా ఉండి చక్రవర్తివలెఁ ప్రభు త్వమును బొందుటను బాహ్యమున సూర్యుఁడుగను లోక చక్షురాదులు గను నుండుటను దెలిసికొని మనుజుఁడు అమృతుఁ డగును, అమృతుఁ డగును.

ఇతి

తృతీయః ప్రశ్నః

తే. గీ. మరణకాలమునం దెట్టి మనసుతోడఁ
ప్రాణి యుండు నామనసుతోఁ బ్రాణ మొందు,
తేజుగల ప్రాణ మాత్మతో దీప్తినొంది
గనును దాను సంకల్పించు కొనిన జన్మ. 10

మరణ సమయమున ఇంద్రియ వ్యాపారము లన్నియు ముఖ్య ప్రాణము నాశ్రయింపఁగా ఆ ప్రాణము తాను సంకల్పించుకొన్న చోటికిఁ బోవునని భావము.

కం. ఏ విద్వాంసుఁడు ప్రాణము
నీవిధముగఁ దెలిసికొనునో యతని కులంబుల్
ఏవిధిని నశింపవు మఱి
యావిద్వాంసుఁ డమృతుఁ డగు నిది పద్య మగున్. 11

ఆ. వె. ఆత్మనుండి ప్రాణ మావిర్భవించుట
మెయిని జొచ్చుట యది యయిదు నగుట
బైని సూర్యుఁ డగుట లో నింద్రియము లౌట
నరసి యమృతుఁ డగును నమృతుఁ డగును. 12

ప్రాణ తత్త్వము నీవిధముగఁ దెలిసినవాఁడు మరణభయము దాటినవాఁ డగును. ప్రాణతత్త్వమును దెలిసినవాఁడు మరణ మనఁగా శరీరాంతర ప్రాప్తియే యని తెలిసినవాఁడు గాన విచారింపఁడని భావము.

ఇది

మూఁడవ ప్రశ్నము.

అథ చతుర్థః ప్రశ్నః

అథ హైనం సౌర్యాయణీ గార్గ్యః ప్రపచ్ఛ "భగవ న్నేతస్మిన్
పురుషే కాని స్వపంతి, కాన్యస్మిన్ జాగ్రతి, కతర ఏష దేవః
స్వప్నాన్ పశ్యతి కస్యైతత్ సుఖం భవతి, కస్మిన్ ను సర్వే
సంప్రతిష్ఠితా భవం" తీతి. 1

పిదప సూర్యవంశస్థుఁడైన గార్గ్యుఁడు పిప్పలాదుని నడిగెను. "భగవానుఁడా! ఈ జీవునియందు ఏవి నిద్రించుచున్నవి? వీనియం దేవి మేల్కొనుచున్నవి? ఏ దేవుఁడు స్వప్నములను జూచును? ఈ యనుభవించెడి సుఖము ఎవనికిఁ గలుగుచున్నది? జాగ్రత్స్వప్న వ్యాపారముల నుండి మరలిన యింద్రియములు ఎందు లీనమగుచున్నవి?" అని

తస్మై స హోవాచ, యథా గార్గ్య మరీచయోఽర్కస్యాఽస్తం
గచ్ఛతః సర్వా ఏతస్మిం స్తేజోమండల ఏకీభవంతి, తాః పునః పున 2
రుదయతః ప్రచరం త్యేవం హ వై తత్సర్వం పరే దేవే మనస్యేకీభవతి.

గార్గ్యునికిఁ బిప్పలాదుఁ డిట్లనెను. "ఓ గార్గ్య! సూర్యుఁడు అస్తమించుచుండఁగా కిరణము లన్నియు ఆ సూర్యుని తేజోమండలమం దెట్లు లీనమగునో ఉదయించుచుండ మరల మరల నెట్లు ఉదయించుచున్నవో యట్లే స్వప్నమందు ఇంద్రియము లన్నియు మిక్కిలి ప్రకాశించు మనస్సునందు లీన మగుచున్నవి. మెలకువయందు ఆ మనస్సు నుండి తిరుగ బయలుదేఱుచున్నవి.

తేన తర్హ్యేష పురుషో న శృణోతి న పశ్యతి న జిఘ్రతి
న రసయతే న స్పృశతే నాభివదతే నాఽఽదత్తే నానంద
యతే న విసృజతే నేయాయతే స్వపి తీత్యాచక్షతే. 3

అందుచే నపుడు ఈ జీవరూపుఁడైన పురుషుఁడు వినఁడు చూడఁడు వాసన చూడఁడు రుచిచూడఁడు తాకఁడు పలుకఁడు పుచ్చుకొనఁడు సంతసింపఁడు ఏడువఁడు కదలఁడు అప్పుడు వానిని నిద్రించుచున్నాఁడని యందురు.

ఇంక

నాల్గవ ప్రశ్నము

మధు॥ అంత సూర్యవంశ్యుఁడు గార్గ్యుఁ డడిగెను బిప్పలాదు,
ఓమహాత్మ! యెయ్యవి నిద్ర నొందు నీపురుషునందు
ఏవి మేల్కొనుఁ, గలల నేదేవుండు చూచు, నెవని
కీసుఖము గల్గు, నెవనిలో నివి యన్ని నిలచియుండు. 1

ఇదివఱకటి ప్రశ్నములలో ఇంద్రియగోచర మయి యుండు అపర బ్రహ్మమగు ప్రాణమును గురించి చెప్పఁబడినది. ఇపు డిందు అతీంద్రియ గోచర మగు పరబ్రహ్మ తత్త్వము గూర్చి చెప్పఁబడుచున్నది.

తే. గీ. అతఁడిటులనె గార్గ్యుఁడ; సూర్యుఁ డస్తమింప
రశ్ము లెట్లు తేజోమండలమున నేక
మయి తిరుగ సూర్యుఁ డుదయింప మరల వెడలు
నిట్లె యివి మదిన్ నిద్రలో నేక మగును॥ 2

ఇంద్రియములు మనస్సులో ఏకమగుట యనఁగా ఇంద్రియములు తమ తమ వ్యాపారములు మాని మనస్సున కధీనములయి యుండుటయె. అంతేకాని ఇంద్రియములు తమతమ దర్శనాది స్వభావ కర్మలను విడుట కా దని తెలియునది.

తే. గీ. ఇంద్రియము లెల్ల మనసులో నేకమయిన
నరుఁడు వినఁడు చూడఁడు వాసనగొనఁడు రుచి
గనఁడు, తాకఁడు, పల్కఁడు కొనఁడు సుఖము
గనఁడు, విడఁడు తిర్గఁడు నిద్రగొనె నటంద్రు. 3

ఇంద్రియములు తమతమ వ్యాపారములు మనస్సున కధీనములగుటచే నరుఁ డేమియుఁ జేయఁడని భావము.

ప్రాణాగ్నయ ఏవైతస్మిన్ పురే జాగ్రతి, గార్హపత్యో
హ వా ఏషోఽపానో, వ్యానోఽన్వాహార్య పచనో,
యద్గార్హపత్యా త్ప్రణీయతే, ప్రణయనా దాహవనీయః ప్రాణః 4

చెవులు మొదలైనవి నిద్రింపఁగా ఈ శరీర మను పట్టణమందు ప్రాణాది పంచాగ్నులె మేల్కొని యుండును. ఈ యపానము గార్హపత్యాగ్నివంటిది. వ్యానవాయువు దక్షిణాగ్నివంటిది. గార్హపత్యాగ్ని నుండి గ్రహింపఁబడుట వలనఁ బ్రాణము ఆహవనీయ మనఁబడును.

యదుచ్ఛ్వాసనిఃశ్వాసా వేతా వాహుతీ సమం నయతీతి సమానః
మనో హ వావ యజమాన ఇష్టఫల మే వోదానః
స ఏనం యజమాన మహ రహ ర్బ్రహ్మ గమయతి. 5

ఉచ్ఛ్వాస నిశ్వాసము లనెడి యాహుతులను సమముగా నడుపుటవలన సమాన మనఁబడెను. మనస్సె యజమానుఁడు. యాగ ఫలమె యుదానవాయువు. ఆ యుదానవాయువె మనస్సనెడి యీ యజమానుని బ్రహ్మ మనెడి స్వర్గమును బ్రతిదినముఁ బొందించును.

అత్రైష దేవం స్వప్నే మహిమాన మనుభవతి
యద్దృష్టం దృష్ట మనుపశ్యతి, శ్రుతం శ్రుత మేవార్థ మనుశృణోతి
దేశదిగంతరై శ్చ ప్రత్యనుభూతం పునః పునః ప్రత్యనుభవతి. 6

(చెవులు మొదలగునవి తమతమ పనులు మానఁగాఁ బ్రాణాది వాయువులు శరీరమును రక్షించుచుండఁగా) ఈ మధ్యకాలమున ఈ మనో దేవుఁడు స్వప్నమందు అనేకవిషయ వైచిత్రిరూప మగు మహిమను అనుభవించును. ఇదివఱకుఁ జూచినదె తిరిగి చూచును. వినిన విషయమునె వినును. దేశాంతరముచేతను ఇతర దిక్కుచేతను అనుభవించినదానినె తిరుగ అనుభవించును.

మధు॥ అప్పుడు ప్రాణాగ్నులె శరీర మను పురిన్ మేలుకొనును.
ఆయపానమె గార్హపత్యాగ్నియౌ, వ్యానమింక,
దక్షిణాగ్నియౌ; గార్హపత్యాగ్నినుండి గ్రహింపఁ
బడుట నాహవనీయమై ప్రాణంబు పిలువఁబడును॥ 4

ఇందు శరీరము యజ్ఞభూమిగను ప్రాణములు యజ్ఞవహ్నులుగను ఆరోపింపఁబడెను. వ్యానవాయువు దక్షిణ రంధ్రముద్వారా హృదయము నుండి వెడలును గనుక దక్షిణాగ్నిగాఁ బోల్చఁబడినది. గార్హపత్యాగ్ని నుండి ఆహవనీయము గ్రహింపఁబడు నట్లు ప్రాణము నిద్రలో అపానము నుండి గ్రహింపఁబడును గాన రెంటికి సామ్యము.

తే. గీ. శ్వాసనిశ్వాస లాహుతుల్ సమత నడపు
న దగుట సమానము, హృదయము యజమానుఁ
డింక యాగఫలము దాన మగును; నదియె
బ్రహ్మఁ బొందించు యజమానుఁ బ్రతిదినంబు. 5

యజ్ఞాగ్నియందు హోమము చేయఁబడిన ఆహుతులు యజమానునికి యజ్ఞఫలము నిచ్చుచు స్వర్గము పొందించునట్లు సమానవాయువు ఉదానవాయువును గలిగించుచు బ్రహ్మను బొందించు నని భావము.

తే. గీ. మన సనెడు దేవుఁడు కలలో మహిమ గనును
మును గనినది గన్నదె కనున్, వినినది వినిన
దె విను, నన్యభూముల నన్యదిక్కులందు
అనుభవించినదే మరల ననుభవించు. 6

ఇంద్రియములు స్వప్నసమయమునందు మనస్సునందు లీనమైనపుడు అవిద్యకుఁ దాము అనుభవించిన విషయములనే తిరిగి కలలో జూచినట్లు వినినట్లు అనుభవించినట్లును అవిద్యచేఁ దోఁచు నని భావము.

దృష్టం చాదృష్టం చ శ్రుతం చాశ్రుతం చానుభూతం
చాననుభూతం చ సచ్చాసచ్చ సర్వం పశ్యతి సర్వః పశ్యతి. 7

ఈజన్మలోఁ జూచినదానిని చూడనిదానిని వినినదానిని వినని దానిని అనుభవించినదానిని అనుభవింపనిదానిని నీరు వలెఁ దోచు ఎండమావులు మొదలగు అసత్యమైన వానిని అన్నిటిని మనోదేవుఁ డందఱు చూచును.

స యదా తేజసాఽభిభూతో భవతి అత్రైష దేవః స్వప్నాన్
నపశ్యత్యథ తదైతస్మిన్ శరీర ఏతత్సుఖం భవతి. 8

ఆ మనోరూపదేవుఁడు నాడియందున్న పిత్తమను తేజస్సుచే వాసనాద్వారములను గూర్చి తిరస్కరింపఁ బడినపుడు స్వప్నములను చూడఁడు. నిద్రించును. అపుడు శరీరమందు బాధలేని నిద్రా సుఖమును బొందును.

పృథివీ పృథివీ మాత్రా చ, అపశ్చ ఆపోమాత్రా చ, తేజశ్చ
తేజోమాత్రా చ, వాయుశ్చ వాయుమాత్రా చ ఆకాశశ్చ ఆకాశ
మాత్రా చ, చక్షుశ్చ ద్రష్టవ్యం చ, శ్రోత్రం చ శ్రోత్రవ్యం చ,
ఘ్రాణం చ ఘ్రాతవ్యం చ
రసశ్చ రసయితవ్యం చ, త్వక్చ స్పర్శయితవ్యం చ,
వాక్చ వక్తవ్యంచ,
హస్తౌ చాఽఽదాతవ్యం చ, ఉపస్థశ్చాఽఽనందయితవ్యం చ,
పాయుశ్చ విసర్జయితవ్యం చ, పాదౌ గంతవ్యం చ, మనశ్చ
మంతవ్యం చ
బుద్ధిశ్చ బోద్ధవ్యం, చాహంకారశ్చాహంకర్తవ్యం చ,
చిత్తంచ చేతయితవ్యంచ,
తేజశ్చ విద్యోతయితవ్యం చ, ప్రాణశ్చ విధారయితవ్యంచ,

కం. కనినది కననిది, వినినది
విననిదనుభవించిన యది వెనుక ననుభవిం
పనిది సదసత్తు, లదియిది
యన నేటికి నన్ని సర్వ మాత్మనసె గనున్. 7

కననిది విననిది యనుభవింపనిది అనఁగా ఈ జన్మములోపల నని భావము. కాన జన్మాంతరమందుఁ గనినవానిని జూచును. జన్మాంతరమందుఁ గనుకున్నచో దానికి సంబంధించిన వాసనయే పుట్టదు. సత్తు= నీరు. మొ. అసత్తు నీరువలె దోచు ఎండమావులు. మొ.

తే. గీ. వాసనాద్వారములు, నాడిఁ బరఁగుతేజ
మునఁ దిరస్కృతము లగుట మనసుదేవుఁ
డపుడుఁ గలలఁ గాంచఁడు మఱి యీశరీర
మవుడు బాధలేని సుఖంబు ననుభవించు. 8

పూర్వమం దనుభవించిన వానిని ఇప్పుడు జ్ఞప్తికిఁ దెచ్చు వాసనా ద్వారములు మూయఁబడుటచేఁ గలలురాక నిద్ర వచ్చునని భావము.

సీ. భూమి భూమికి గుణమై మించు గంధంబు
నీరు నీటికి గుణమా రసంబు
ఆ తేజ తేజోగుణాఢ్యమా రూపంబు
వాయువు తద్గుణం బైన స్పర్శ
ఆకాశ మాకాశమం దున్న శబ్దమున్
నయనంబు కన్గొనం దగినయదియు
చెవి వినఁ చునది నాసిక మూర్కొనఁదగిన
యది, నాల్క రుచిచూడఁగఁ దగినదియు

భూమియు భూగుణమైన వాసన, నీరు నీటి గుణమగా రసమును తేజస్సు తేజోగుణమగా రూపము గాలి గాలి గుణమగా స్పర్శయు, ఆకాశము ఆకాశగుణమగా శబ్దమును, కన్నును జూడందగినదియు, చెవి వినఁదగినదియు, ముక్కును వాసన చూడఁదగినదియు, నాల్కయు రుచి చూడఁదగినదియు, చర్మము స్పృశింపఁదగినదియు, వాక్కు పల్కఁదగినదియు, చేతులు స్వీకరింపఁ దగినదియు, మర్మేంద్రియము ఆనందింపఁదగినదియు, గుదము విడువఁదగినదియు, కాళ్ళు నడవఁదగినదియు, మనస్సు తలఁపదగినదియు, బుద్ధి బోధింపఁదగినదియు, అహంకారము నేను అనునదియు, చిత్తము తెలియఁదగినదియు, తేజస్సు ప్రకాశింపఁదగినదియు, ప్రాణము ధరింపఁదగినదియు ఇవి యన్నియు నాత్మయం దుండును.

ఏష హి ద్రష్టా స్ప్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మంతా బోద్ధా
కర్తా విజ్ఞానాత్మా పురుషః। సపరేఽక్షర ఆత్మని సంప్రతిష్ఠతే. 10

ఇతఁడె చూచువాఁడు తాకువాఁడు వినువాఁడు వాసన చూచువాఁడు రుచిచూచువాఁడు మననము చేయువాఁడు బోధించువాఁడు చేయువాఁడు తెలిసికొను పురుషుఁడు. అతఁడు అక్షర మగు పరమాత్మయందుఁడెను.

పరమే వాక్షరం ప్రతిపద్యతే స యో హ వైత దచ్ఛాయ
మశరీర మలోహితం శుభ్ర మక్షరం వేదయతే యస్తు సోమ్య।
స సర్వజ్ఞః సర్వో భవతి తదేష శ్లోకః. 11

ఓయి సౌమ్యా! అక్షరుఁడైన పరమాత్మను బొందువాఁడును, తమస్సు లేని నామరూపాది శరీరములు లేని ఎఱుపులేని స్వచ్ఛమైన యక్షరాత్మను

త్వక్కును స్పృశియింపఁ దగినది, వాక్కు వ
చింపఁదగినది, చేయియుఁ గొనఁ దగి
నదియు నుపస్థ మానందింపఁ దగినది
పాయువు మఱి విడువఁ దగినయది
పదములు నడవఁదగ్గది, మనస్సు మననం
బొనరింపఁ దగినది బుద్ధి తెలియఁ
గఁదగినదియు నహంకార మహంకరిం
పఁదగినదియుఁ జిత్త మట్టి
చైతన్యమును, మేనిచర్మ తేజము రూపు
ప్రాణంబును ధరియింపఁ దగినదియు

తే. గీ. అనఁగ నొప్పెడి యియ్యవి యన్నిగూడ
నెవుడుఁ బరమాత్మయం దాశ్రయించి యుండు
సౌమ్య! తమకు వాసమగు వృక్షంబు పయిని
పక్షులవి యాశ్రయించియు వదల నట్లు. 9

మధు. ఇతఁడె దర్శించువాఁడు స్పృశించువాఁడు వినువాఁడు
వాసనను జూచువాఁడు నాస్వాదించువాఁడు మనన
మొనరిచెడువాఁడు బోధన మొనరించువాఁడు చేయు
వాఁడు, విజ్ఞాని, పురుషుండు వీఁడక్షరాత్మ నుండు. 10

జలములోపలి సూర్యునినీడ సూర్యునియం దున్నట్లు ఈ పురుషుఁడు పరమాత్మయం దుండె ననె భావము.

తే. గీ. ఎవ్వఁ డక్షరుఁ బరమాత్ము నెఱుఁగు సౌమ్య!
ఎవఁడు తమములేని శరీర మేని లేని
రంగులేని నిర్మల మక్షరంబు కాని
యాత్మ గనునొ వాఁడఖిలజ్ఞుఁ డఖిలుఁడగును.

తెలియువాఁడును సర్వమును తెలిసినవాఁడగును. సర్వ మగును ఇది దీనిని జెప్పు శ్లోకము.

విజ్ఞానాత్మా స హ దేవై శ్చ సర్వైః ప్రాణా భూతాని
సంప్రతిష్ఠంతి యత్ర। త దక్షరం వేదయతే యస్తు
సోమ్య స సర్వజ్ఞః సర్వ మేవాఽఽవివే శేతి. 12

సౌమ్యా! విజ్ఞానరూపమైన యాత్మయు అగ్ని మొదలగు సర్వ దేవతలతోఁ గూడిన నేత్రాది ప్రాణములును పంచభూతములును ఏ యక్షరునం దున్నవో యట్టి యక్షరుని దెలియువాఁడు సర్వజ్ఞుఁడై సర్వమును బ్రవేశించును.

ఇతి
చతుర్థః ప్రశ్నః

అథ
పంచమః ప్రశ్నః

అథ హైనం శైబ్యః సత్యకామః ప్రప్రచ్ఛ, స యో హ వై
తద్భగవన్ మనుష్యేషు ప్రాయణాంత మోంకార మభిధ్యాయీత
కతమం వావ స తేన లోకం జయతీతి. 1

పిదప శిబివంశస్థుఁడైన సత్యకాముఁడు పిప్పలాదుని నిట్లడిగెను. "భగవానుఁడా! మనుష్యులలో నెవఁడు చనిపోవునంతు ఓంకారమును ధ్యానించునో వాఁడా యోంకారముచే ఏలోకమును గెలుచును?

తస్మై సహోవాచ ఏత ద్వై సత్యకామ పరం చాపరంచ
బ్రహ్మ యదోంకారః ఏతస్మా ద్విద్వా నేతే నై వాఽఽయతే
నై కతర మన్వేతి॥ 2

మొదట అవిద్యచే సర్వజ్ఞుఁడు గాక యుండు జీవుఁడు తాను విద్యచేత సర్వజ్ఞుఁడై సర్వస్వరూపుఁ డగు నని భావము.

ఆ. వె. జ్ఞానమైన యాత్మ జ్వలనాది దేవతల్
పాణములును భూత పంచకమును
నెందుఁ గలవొ యట్టి యక్షరుఁ గనువాఁడు
సౌమ్య! సర్వ మెఱుఁగు సర్వమొందు. 12

జ్వలనాది దేవతలు=అగ్ని మొదలగు నధిదేవతలు.
పాణములు=చక్షురాది పాణములు.

ఇది నాల్గవ ప్రశ్నము

ఇంక
అయిదవ ప్రశ్నము

తే. గీ. శిబికులుఁడు సత్యకాముండు చేరి యతని
నడిగె నోమహాత్ముఁడ! జీవితాంత మవని
నరులలోన "ఓమ్" అనుచు ధ్యానంబు సేయు
నాతఁ డే లోకమును దానిచేత గెలుచు. 1

ఈ ఐదవ ప్రశ్నములో అపర బ్రహ్మమును పరబ్రహ్మమును బొందించుటలో సాధనమైన యోంకారోపాసన చెప్పఁబడుచున్నది.

తే. గీ. అనఁగ సత్యకాముని బిప్పలాదుఁ డనియె
"ఓయి సత్యకామ! మఱి యీ ఓమనఁ బర

అపుడు ఆసత్యకామునికిఁ బిప్పలాదుఁ డనియె. "ఓ సత్యకామా! ఈ యపరబ్రహ్మ మగు ప్రాణమును పరబ్రహ్మ మగు పరమాత్మయును ఓంకారమె. కాన విద్వాంసుఁ డీయాధారమైన యోంకారము చేతనే పరాపర బ్రహ్మలలో నేదో యొకదానిని బొందును.

స యద్యేకమాత్ర మభిధ్యాయీత స తే నైవ సంవేదిత స్తూర్ణ మేవ జగత్యా మభిసంపద్యతే, తమృచో మనుష్యలోక ముపనయంతే స తత్ర తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా సంపన్నో మహిమాన మనుభవతి. 3

అట్టి మనుష్యుఁడు ఓంకారములో అ ఉ మ్ అను విభాగ పూర్వకముగఁ గాక ఓం అని ఒకటే రూపమున ధ్యానించినచో దాని చేతనే బోధింపఁబడి వెంటనే జగతియందుఁ బుట్టును. వానిని ఋక్కులు మనుష్యలోకమును బొందించును. వాఁడు అక్కడ తపస్సుచేతను బ్రహ్మచర్యము చేతను శ్రద్ధతోడను గూడినవాఁడై గొప్ప మహిమను బొందును.

అథ యది ద్విమాత్రేణ మనసి సంపద్యతే సోఽంతరిక్షం యజుర్భి రున్నీయతే సోమలోకం స సోమలోకే విభూతి మను భూయ పునరావర్తతే. 4

మఱి రెండు మాత్రలు గలిగినట్టుల ఓంకారమును మనస్సున ధ్యానించినచో ఆ మనుష్యుఁడు చనిపోయిన పిదప అంతరిక్షమును బొంది యజుస్సులచే చంద్రలోకము పొందింపఁబడి యిట నైశ్వర్య మనుభవించి తిరిగి భూలోకమునకు వచ్చును.

యః పున రేతం త్రిమాత్రే ణోమిత్యే తే నైవాక్షరేణ పరంపురుష మభిధ్యాయీత, స తేజసి సూర్యే సంపన్నః. 5

మపర మగు బ్రహ్మమె; ప్రణవధ్యానమునసె
పరమొ యపరంబొ యేదొ విద్వాంసుఁ డొందు. 2

ప్రణవము = ఓంకారము. అపరబ్రహ్మ = ప్రాణము. పర బ్రహ్మ = పరమాత్ముఁడు.

తే. గీ. మనుజుఁ డోంకారమును నేకమాత్రముగానె
ధ్యానమొనరింప భువి నరుండై జనించు,
ఋక్కు లతనికి నరలోక మిచ్చుఁ; దపము
చేత బ్రహ్మచర్యను శ్రద్ధఁ జెందు మహిమ. 3

జీవుఁడు ఓంకారములోని అ ఉ మ్ అను విభాగము దెలియక పోయినను ఏకమాత్రగా ధ్యానించినను మనుష్యుఁడై పుట్టి బ్రహ్మ చర్యాదుల వలనఁ దిరిగి సరిగాఁ దెలిసికొని యన్నిటిఁ బొందు నని భావము. "పృథివ్యకార స ఋగ్వేదః" అను శ్రుతిని బట్టి ఋక్కులే మనుష్య లోకమును బొందించునని భావము.

తే. గీ. ఇల ద్విమాత్రగ ఓము జపించు నరుఁడు
అంతరిక్షము పొందియు యజుసు చేత
చంద్రలోకము గని యట సౌఖ్య మొంది
మనుజ లోకమునకు వచ్చి మరల బుట్టు. 4

ద్విమాత్రగ అనుచోట రెండవ మాత్రయైన ఉకారముగ అనియు అ ఉ అను రెండు మాత్రలుగ అనియు కొందరు వ్యాఖ్యానించిరి.

మధు. మఱి త్రిమాత్రగ నోంకారమను నక్షరమున నీశుఁ
దలఁచువాఁడు సూర్యజ్యోతిఁ గలిసి కూసమును బాము

యథా పాదోదర స్త్వచా వినిర్ముచ్యత ఏవం హ వై
స పాప్మనా వినిర్ముక్తః స సామభి రున్నీయతే
బ్రహ్మలోకం స ఏతస్మా జ్జీవఘనా త్పరాత్పరం పురిశయం
పురుష మీక్షతే త తదేతౌ శ్లోకౌ భవతః. 6

ఎవఁడైతే దీనిని అ ఉ మ్ అను మూఁడు మాత్రల విజ్ఞాన యుక్తముగ ఓమ్ అను నక్షరముచే సూర్యమండల మధ్యవర్తి యగు పరమ పురుషుని ధ్యానించునో వాఁడు తేజోరూపుఁడై సూర్యునియందుఁ గలియును. పిదప పాము కుబుసముచే విడువఁబడినట్లు పాపముచే విముక్తుఁడై సామములచేఁ బైకి బ్రహ్మలోకమునకుఁ దీసికొని పెళ్ళఁబడును. అతఁడు ఈజీవుని కంటెఁ బరుఁడై శరీరమందు నివసించు పరమ పురుషుని జూచును. ఈ రెండును ఈ యర్థమును జెప్పు శ్లోకములు.

తిస్రో మాత్రా మృత్యుమయ్యః ప్రయుక్తా, అన్యోన్య సక్తాః
అనవిప్రయుక్తాః, క్రియాసు బాహ్యాభ్యంతర మధ్యమాసు.
సమ్యక్ ప్రయుక్తాసు నకంపతేజ్ఞః. 7

బ్రహ్మదృష్టి లేకుండ అ ఉ మ్ అను మూఁడు మాత్రలు పలికినచో నవి మృత్యువును గూర్చును. అట్లుగాక చక్కఁగా ధ్యానమునఁ బ్రయోగింపఁబడిన జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలందు అ ఉ మ్ అను మాత్రలను ఒక దానితో నొకటి గలిపి ఏక బ్రహ్మ విషయమందె ప్రయోగింపఁ బడినచో విద్వాంసుఁడు చలనము పొందఁడు.

ఋగ్భి రేతం యజుర్భి రంతరిక్షం సామభిర్య త్త త్కవయో
వేదయంతే తమోంకారేణై వాఽఽయతనే నాఽన్వేతి విద్వా
న్యత్తచ్ఛాంత మజర మమృత మభయం పరం చేతి. 8

వలెను బాపంబు విడుచు; సామలచేత బ్రహ్మలోక
మొంది, జీవికందని మేన నుండు పూరుషుని గనును.

అ ఉ మ్ అను మాత్రలను విజ్ఞానయుక్తముగా ఓంకారముచే ధ్యానించువాఁడు సూర్యునిఁ బొంది పాము కుబుసమును విడిచి క్రొత్త శరీరములోఁ బ్రవేశించునట్లు పాపముచే విడువఁ బడినవాఁడై పరిశుద్ధుఁడై సత్యస్వరూప మగు బ్రహ్మలోకమును బొందును. అపుడు సర్వ జీవులకు ఆత్మస్వరూపుఁడైన హిరణ్యగర్భుఁడు తనకంటెఁ బరుఁడై సర్వ శరీరములందుఁ బ్రవేశించి యేకమై యున్న పరమపురుషుని దర్శించి ముక్తుఁడగు నని భావము.

తే. గీ. ఇఁకఁ ద్రిమాత్రల్ విడిగఁ బల్క మృత్యువౌనఁగు
అవి యొకటిగఁ గూడి ప్రయుక్తమైన యెడల
జాగ్రత, సుషుప్తి, స్వప్నదశలను యోగి
సరిగఁ జేయు ధ్యానమునఁ జంచలతఁ గనఁడు. 6

జాగ్రత్పురుషుఁడు వైశ్వానరరూపుఁడైన విశ్వుఁడు, వాని స్థానము స్థూలశరీరము జాగ్రత్తయు, స్వప్నపురుషుఁడు హిరణ్యగర్భరూపుఁడైన తైజసుఁడు వాని స్థానము లింగశరీరము స్వప్నమును, సుషుప్తిపురుషుఁడు ఈశ్వరరూపుడైన ప్రాజ్ఞుఁడు. వాని స్థానము అవ్యాకృతము. సుషుప్తియును వీనిలో అకారాదిరూపముగ ధ్యానించినచో జీవుఁడు చలింపఁడని భావము.

తే. గీ. ఋక్కు లిహమున్, యజుసు లంత రిక్షగతిని
సామలు కవులెఱుఁగు బ్రహ్మ జగముఁ గూర్చు
జ్ఞాని యోగముచే నివి యెల్లఁ గాంచి, మఱియు
శాంత మజరామృతాభయ స్థాన మొందు. 7

మనుష్యుఁడు ఋక్కులచేత ఈ లోకమును యజుస్సులచేత అంతరిక్షమును సామలచేతఁ గవులచేఁ దెలిసిన బ్రహ్మలోకమును బొందును. విద్వాంసుఁడు ఓంకారసాధనముచేత ఆ మూఁడు విధములైన లోకములను బొందును. మఱియు ఆ యోంకారముచేతనే శాంతమును జరామరణ రహితమును భయరహితమును నగు నిరతిశయ బ్రహ్మమును గూడఁ బొందును.

ఇతి

పంచమః ప్రశ్నః

అథ

షష్ఠః ప్రశ్నః

అథ హైనం సుకేశా భారద్వాజః పప్రచ్ఛ, భగవన్ హిరణ్యనాభః కౌసల్యో రాజపుత్రో మా ముపేత్యైతం ప్రశ్న మపృచ్ఛత షోడశకలం భారద్వాజ పురుషం వేత్థ. 1

పిదప భరద్వాజవంశ్యుఁ డగు సుకేశుఁడు వచ్చి పిప్పలాదు నడిగెను. భగవానుఁడా! కోసలరాజపుత్రుఁ డగు హిరణ్యనాభుడు నా దగ్గఱకు వచ్చి "భరద్వాజ! నీవు షోడశకళలు గల పురుషుని నెఱుఁగుదువు చెప్పుము" అని యడిగెను.

త మహం కుమార మబ్రువం నాహ మిమం వేద, యద్యహ మిమ మవేదిషం కథం తే నావక్ష్య మితి, స మూలో వా

అజరము = ముసలితనములేనిది, అమృతము = మరణములేనిది, అభయము = సర్వ భయశూన్యము. జ్ఞాని ఆ యోంకారముచేతనే సర్వలోకములను జరామరణాది రహితమైన శాంతపదవిని గాంచి ముక్తుఁడగునని భావము.

ఇది

ఐదవ ప్రశ్నము.

ఇంక

ఆఱవ ప్రశ్నము.

మధు॥ క్షితి భరద్వాజకులుఁడు సుకేశుఁ డిట్లడిగెఁ బిప్ప
లాదునిః మహాత్మ! కోసలరాజపుత్రుఁడు హిరణ్య
నాభుఁడే తెంచి ప్రశ్నించె నను "భరద్వాజపుత్ర!
షోడశకళలు గల పురుషుని నెఱుఁగుదువు చెప్పుమ" 1

షోడశకళలు = ప్రాణములు మొదలగు పదునాఱు కళలు. ఈ కళలు తరువాత పద్యములోఁ జెప్పఁబడును.

(చూ. ఈ ప్రశ్న ౬ పద్య)

మధు॥ అంత రాజపుత్రునితోడనంటి "నా పురుషు నెఱుఁగ"
నెఱుఁగుదునే యేని యేల వచింపను, ననృత మాడు

ఏష పరిశుష్యతి యో౽నృత మభివదతి తస్మా న్నార్హా
మ్యనృతంవక్తుం, స తూష్ణీగ్ం రథమారుహ్య ప్రవవ్రాజ
తం త్వా పృచ్ఛామి క్వాసౌ పురుష ఇతి. 2

అపు డారాజకుమారునితో నిట్లంటిని. "దీనిని నే నెఱుఁగను. నాకుఁ దెలిసినచో నీకెందుకుఁ జెప్పకుందును. అనృత మాడువాఁడు సమూలము నశించును. కనుక నేను అనృత మాడువాఁడను గాను" అని. అంతట ఆరాజు ఊరకుండి తన రథ మెక్కి వెడలిపోయెను. ఆ ప్రశ్నను నిన్ను నడుగుచున్నాను. "ఈ పురుషు డెక్కడున్నాఁడో చెప్పుము."

తస్మై స హోవాచ, ఇహైవాంతశ్శరీరే సోమ్య స పురుషో
యస్మి న్నేతాః షోడశకలాః ప్రభవం తీతి. 3

అను కేశునికిఁ బిప్పలాదుఁ డిట్లనియె. ఓ సౌమ్యుఁడా! ఏహృదయ మందు ఈ ముందు చెప్పఁబోవు పదునాఱు కళలు పుట్టుచున్నవో యట్టి యీ హృదయ పద్మాకాశమందె ఆ పురుషుఁడు తెలియఁదగినవాఁడై యున్నాఁడు.

స ఈక్షాంచక్రే, కస్మి న్నహ ముత్క్రాంత ఉత్క్రాంతో
భవిష్యామి కస్మి న్వా ప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యా మీతి॥ 4

ఏది శరీరము నుండి వెడలిపోఁగా నేను శరీరము నుండి వెడలి పోవుదును. ఏది యుండఁగా నేను నిలచియుందు నని యాపరమాత్మ యాలోచించెను.

స ప్రాణ మసృజత ప్రాణా చ్ఛ్రద్ధాం ఖం వాయుర్జ్యోతి రాపః
పృథివీంద్రియం మనో౽న్న మన్నా ద్వీర్యం తపో మంత్రాః
కర్మ లోకా లోకేషు నామ చ॥ 5

మనుజుఁడు సమూలము నశించు, నన్నుత మాఁడ, నన రథము
నెక్కి యూరకచనెఁ "జెప్పు మీ పురుషుఁ డెటఁగలఁడో"॥ 2

సమస్త కార్యకారణ రూపమైన యీ జగత్తంతయు జీవాత్మనితో పాటు సుషుప్తి కాలమందుఁ బరమాత్మయందు లీనమై యున్నదని చెప్పఁబడినది దీనిని బట్టియె ప్రళయకాలమందును సమస్తజగత్తు ఆ పరమాత్మయందె యుండి ఆ పరమాత్మ నుండి పుట్టు చున్నదని సిద్ధించుచున్నది. కారణము లేకుండఁ గార్యము సిద్ధింపదుగదా. ఇంక ఇపుడా పరమాత్మను ఎక్కడ దెలిసికొనవలెనో చెప్పవలసి యున్నది కాన అందుకై ఈ ప్రశ్న మారంభింపఁబడుచున్నది.

కం. పిదప ననెఁ బిప్పలాదుఁడు
పదు నాఱుకళలు గలిగిన పరమపురుషుఁ డీ
హృదయాంతరాళమందునె
సదా నివాసంబుచేయు సౌమ్యా కనుమీ. 3

పురుషుఁడు = హృదయపురమందు శయనించువాఁడు.

కం. తనువం దుండి యెది లే
చిన లేచిన వాఁడ నౌదు స్థిరముగ నెది ని
ల్చిన నిల్చిన వాఁడ నగుదు
నని యాపరమపురుషుండె యాలోచించెన్. 4

మధు॥ అంత నతఁడు ప్రాణము గూర్చెఁ బ్రాణాన శ్రద్ధ, శ్రద్ధ
నాకసము, గాలి, జ్యోతి, నీ, రవని, నింద్రియములు మనసు
నన్న, మన్నంబు నుండి వీర్యమును, దపస్సు, మంత్ర
కర్మములు, లోకములును లోకమున నామములు గూర్చె॥ 5

అతడు ఇట్లు ఆలోచించి ప్రాణమును సృజించెను. ప్రాణము నుండి శ్రద్ధను సృజించెను. ఆ శ్రద్ధ నుండి ఆకాశము, గాలి, జ్యోతిస్సు, నీరు, భూమి, ఇంద్రియములు మనస్సు అన్నము కలిగెను. ఆ యన్నము నుండి వీర్యము తపస్సు మంత్రములు కర్మ లోకములు కలిగెను. లోకములందు పేర్లును కలిగెను.

స యథేమా నద్యః స్యందమానాః సముద్రాయణాః సముద్రం ప్రాప్యాస్తం గచ్ఛంతి భిద్యేతే తాసాం నామరూపే సముద్ర ఇత్యేవ ప్రోచ్యతే ఏవ మేవాస్య పరిద్రష్టు రిమాః షోడశకళాః పురుషాయణాః పురుషం ప్రాప్యాస్తం గచ్ఛంతి భిద్యేతే తాసాం నామరూపే పురుష ఇత్యేవం ప్రోచ్యతే స ఏషోఽకలోఽమృతో భవతి తదేష శ్లోకః॥ 6

అదెట్లనగా ఈ నదులు ప్రవహించుచు సముద్రమువైపు పోయి సముద్రమును బొంది యణఁగిపోవుచున్నవి. అవి సముద్రమనియె చెప్పఁబడును. ఇట్లే యీ ద్రష్టయైన జీవుని ఆ పదునారు కళలును పురుషుని వైపు పోవుచుఁ బురుషుని జేరి యస్తమించుచున్నవి. వాని నామరూపములు పోవుచున్నవి. వాఁడు పురుషుఁడనియె చెప్పఁబడును. ఈపురుషుఁడు కళలు లేనివాఁడు మరణము లేనివాఁడు నగుచున్నాఁడు. ఇది యీ యర్థమును జెప్పు శ్లోకము.

అరా ఇవ రథనాభౌ కలా యస్మిన్ ప్రతిష్ఠితాః
తం వేద్యం పురుషం వేద యథా మా వో మృత్యుః పరివ్యథా ఇతి. 7

బండి నాభియందు ఆకులువలె ఎవనియందు ఈ పదునారు కళలు ఉన్నవో యట్టి తెలియఁదగిన పురుషుని దెలిసికొనవలెను. మిమ్ము మృత్యువు బాధింపక పోవుఁగాక.

తాన్ హోవా చైతావ దేహ మే తత్ పరం
బ్రహ్మ వేద నాతః పర మస్తీతి॥ 8

అట్లని మరల "ఇంతే నేను బ్రహ్మను గూర్చి తెలిసికొన్నది. ఇంతకంటె గొప్పగా తెలియఁదగినది లేదు" అని వారిని గూర్చి పిప్పలాదుఁ డనెను.

శరీరము నుండి ప్రాణము లేచినచో జీవుఁడు లేచును నిల్చిన నిల్చును అని యాలోచించి ప్రాణమును సృజించి దాని నుండి శ్రద్ధ మొదలగు వానిఁ పరమాత్మ సృజించె నని భావము. ప్రాణము మొదలగు నామము వఱకు గల పదునాఱిటిని కళలందురు.

సీ॥ నదులెల్లఁ బాఱుచున్ సంద్రమువైపేగి
యాసంద్రమును జేరి యందె యణఁగు
అంతట నవ్వాని యాకారములు పేర్లు
నశియించి సంద్ర మనంగఁ బడును
అటులె యీద్రష్టయే ప్రాణి షోడశకళ
లా పురుషుని జేరి యందె యణఁగు
అంతట నవ్వాని యాకారములు పేర్లు
నశియించి పురుషుఁ డనంగఁ బడును

తే. గీ. మఱి యవిద్యాది కామకర్మల జనించు
సకల ప్రాణాది కళలును సక్రమముగ
విద్యచే నాశ మొందఁగ విమలరీతి
వీఁడు నిష్కలుఁ డమృతుఁడై వెలయుచుండు. 6

తే. గీ. బండినాభి నాకులు వరలు నట్లు
ఎవనిలోన నీకళ లెల్ల నెపుడు నుండు
నట్టి తెలియఁ దగు పురుషు నరయవలెను
మిమ్ము బాధింపకుండుత మృత్యు వెపుడు. 7

తే తమర్చయన్త స్త్వం హి నః పితా యోఽస్మాక మవిద్యాయాః
పరం పారం తారయ సీతి నమః పరమ ఋషిభ్యో
నమః పరమ ఋషిభ్యః 9

పిదప ఆ శిష్యులు ఆ పిప్పలాదుని బూజించి యిట్లనిరి. "నీవే మాకుఁ దండ్రివి, నీవే మమ్ము అవిద్య నుండి యవతలి యొడ్డుకు దాటించితివి పరమ ఋషులకు నమస్కారము, పరమ పురుషులకు నమస్కారము.

శాన్తి మంత్రః

ఓమ్. భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యే
మాక్షభి ర్యజత్రాః, స్థిరై రఙ్గై స్తుష్టువాంస
స్తనూభిః వ్యశేమ దేవ హితం యదాయుః

దేవతలమగుచు మేము చెవులచే శుభము విందుము గాక. యజ్ఞశీలురమైన మేము కన్నులచే శుభమును జూతుముగాక, స్థిరమైన యంగములతో శరీరము లనెడి మంత్రములతో మిమ్ము స్తుతించుచు దేవులు ప్రసాదించిన దీర్ఘాయువును బొందుదుము గాక.

స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః
స్వస్తి నః పూషా విశ్వవేదాః
స్వస్తి నః తార్క్ష్యో అరిష్టనేమిః
స్వస్తి నో బృహస్పతి ర్దధాతుః.

బృహస్పతి మొదలగు పెద్దలయొద్ద వినెడి యింద్రుఁడు మాకు శుభము గలుగఁజేయుఁగాక, సర్వమును దెలిసిన సూర్యుఁడు మాకు శుభ మిచ్చుఁగాక, అహింసాపాలకుఁడైన గరుత్మంతుఁడు మాకు శుభ మిచ్చుఁగాక.

ఓమ్

శాంతిః శ్శాంతిః శ్శాంతిః

ఇతి అథర్వ వేదాంతర్గతాయాం
ప్రశ్నోపనిషది షష్ఠః ప్రశ్నః
ప్రశ్నోపనిషత్ సమాప్తా.

కం. అని చెప్పి పిప్పలాదుం
డను వారలతోడ నింతియ పరబ్రహ్మం
బును గూర్చి నే నెఱిఁగినది
యనుకొందు నింకఁ దెలియఁదగు నది లేదనియున్. 8

(దీనికి మూలము 147 పుట మొదట చూడవలెను)

తే. గీ. అంతఁ బిప్పలాదు భజించి యనిరి వారు
తండ్రి వీవు మాకు; నవిద్యనుండి కరుణ
మముఁ దరింపఁ జేసితివి; బ్రహ్మర్షులకును
వందనము, బ్రహ్మఋషులకు వందనంబు. 9

శాంతి మంత్రము, దండకము.

చెవులచే భద్రముల్ విందు మాదైవ భావంబునన్ బొందుచున్
గన్నులతో భద్రముల్ చూతు మాయజ్ఞ శీలంబుతో నిశ్చ
లంబైన యంగంబులన్ దేహమంత్రాలతో స్తోత్రముల్ చేతు మెల్లప్పు
డేవుల్ ప్రసాదించు దీర్ఘాయువుల్ గల్గుతన్ మాకిలన్॥

మాకున్ శుభం బిచ్చుతన్ బెద్దన్ భక్తి నాలించు నింద్రుండు
మాకున్ శుభం బిచ్చుతన్ సర్వవేదుండు సూర్యుండు
మాకు న్నహింసా పథుం డౌ గరుత్మంతుఁ డిచ్చున్
శుభంబుల్ సురాచార్యుఁ డిచ్చున్ శుభంబుల్ సదా॥

ఇది శ్రీ చర్ల నారాయణశాస్త్రి జనక గురువర కరుణాలబ్ధ
విద్యుఁడును వెంకమాంబా పుత్రుఁడు నగు గణపతి
శాస్త్రిచేఁ దెనిఁగింపఁ బడిన యుపనిషత్సుధ
యందు ఆఱవ ప్రశ్నము.

ప్రశ్నోపనిషత్తు.

సమాప్తము.

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.


ఓమ్

నమో బ్రహ్మణే

ఉపనిషత్సుధ

రెండవ భాగము

(ముండ మాండూక్య తైత్తిరీయైతరేయోపనిషత్తులు)



చర్ల గణపతిశాస్త్రి

ఉపనిషత్సుధా

ముండకోపనిషత్

(అథర్వ వేదాంతర్గతా)

ప్రథమ ముండకే

ప్రథమః ఖండః

శాంతిమంత్రః

ఓమ్

భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః భద్రం పశ్యే మాక్షభి ర్యజత్రాః
స్థిరైరంగై స్తుష్టువాంస స్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః.

దేవతలమగుచు చెవులచే శుభము విందుముగాక. యజ్ఞశీలురమైన మేము కన్నులచే శుభమును జూచెదముగాక. స్థిరములైన యంగములతో మిమ్ము శరీరము లను మంత్రములతో స్తుతించుచు దేవులు ప్రసాదించిన దీర్ఘాయువును బొందుదుముగాక.

స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతి ర్దధాతు.

బృహస్పతి మొదలగు పెద్దలయొద్ద వినెడి యింద్రుఁడు మాకు శుభము గలుగఁ జేయుఁగాక, సర్వమును దెలిసిన సూర్యుఁడు మాకు శుభమిచ్చుఁగాక. అహింసా పాలకుఁడైన గరుత్మంతుఁడు మాకు శుభమిచ్చుఁగాక. బృహస్పతి మాకు శుభమిచ్చుగాక.

ఓం

శాంతి శ్శాంతి శ్శాంతిః

ఉపనిషత్సుధ

ముండకోపనిషత్తు

అథర్వ వేదములోనిది.

మొదటి ముండకమున

మొదటి ఖండము

శాంతిమంత్రము దండకము

ఓమ్

చెవులచే భద్రముల్ విందు మాదైవభావంబులన్ బొందుచున్ గండ్లతో భద్రముల్ చూతు మాయజ్ఞశీలంబుతో నిశ్చలంబైన యంగంబులన్ దేహ మంత్రాలతో స్తోత్రముల్ చేతు మెల్లప్పుడున్ దేవుల్ ప్రసాదించు దీర్ఘాయువుల్ గల్గుతన్ మాకిలన్

మాకున్ శుభంబిచ్చుతన్ బెద్దలన్ భక్తినాలించు నింద్రుండు
మాకున్ శుభంబిచ్చుతన్ సర్వవేదుండు సూర్యుండు
మాకు (కున్ + అ) న్న హింసాపథుండౌ గరుత్మంతుఁడిచ్చున్ శుభంబుల్
సురాచార్యుఁడిచ్చున్ శుభంబుల్ సదా॥

ఓమ్

శాంతి శ్శాంతిశ్శాంతిః

బ్రహ్మ దేవానాం ప్రథమః సంబభూవ విశ్వస్య కర్తా భువనస్య గోప్తా
స బ్రహ్మ విద్యాయాం సర్వవిద్యాప్రతిష్ఠా మథర్వాయ జ్యేష్ఠపుత్రాయ ప్రాహ.

ప్రపంచ సృష్టికర్తయుఁ బ్రపంచపాలకుఁడు నగు బ్రహ్మ దేవతలలో మొదటివాఁ డయి యుండెను. అతఁడు అన్నివిద్యలకు నాధార మైన బ్రహ్మ విద్యను పెద్దకుమారుఁడైన యథర్వునికిఁ జెప్పెను.

అథర్వణే యాం ప్రవదేత బ్రహ్మాఽథర్వా తాం పురోవా చాంగిరే బ్రహ్మవిద్యాం
స భారద్వాజాయ సత్యవాహాయ ప్రాహ, భారద్వాజోఽంగిరసే పరావరాం

బ్రహ్మ యేబ్రహ్మవిద్యను అథర్వునికిఁ జెప్పెనో యా విద్యను అథర్వుఁడు అంగిరునికి జెప్పెను. అతఁడు భరద్వాజ వంశస్థుఁడైన సత్యవహునికి అతఁడు పరా పరరూప సర్వవిద్యను అంగీరసునికిఁ జెప్పెను.

శౌనకో హ వై మహాశాలోఽ గిరసం విధివ దుపసన్నః పప్రచ్ఛ
కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వ మిదం విజ్ఞాతం భవతీతి॥

మహా గృహస్థుఁడైన శౌనకుఁడు అంగిరసుని యథావిధిగఁ జేరి యడిగెను. "భగవానుఁడా! ఏది తెలుసుకొన్నచో నిదియంతయుఁ దెలియును" అని

తస్మై స హోవాచ ద్వే విద్యే వేదితవ్యే ఇతి హ స్మ
యద్బ్రహ్మ విదో వదంతి పరా చైవాఽపరా చేతి॥

శౌనకునకు అంగిరసుఁ డిట్లు చెప్పెను. "పర అపర అను రెండువిద్యలు తెలుసుకొనఁదగిన వని బ్రహ్మవేత్తలు చెప్పుచున్నారు"

తత్రాపరా ఋగ్వేదో యజుర్వేదః సామవేదో ఽథర్వవేదః
శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం ఛందో జ్యోతిష మితి
అథ పరా యయా తదక్షర మధిగమ్యతే॥

అందు ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము శిక్ష కల్పము వ్యాకరణము, నిరుక్తము. ఛందస్సు, జ్యోతిషము అనునవి. అపర విద్య యనఁబడు మఱి క్షరముకాని బ్రహ్మమును తెల్పునది పర యనఁబడును.

యత్తదద్రేశ్య మగ్రాహ్య మగోత్ర మవర్ణ మచక్షుః శ్రోత్రం తదపాణిపాదం నిత్య
విభుంసర్వగతంసు సూక్ష్మంతదవ్యయం,యద్భూతయోనిం పరిపశ్యంతిధీరాః॥

భువనముల సృజించియు వానిఁ బ్రోచుబ్రహ్మ
దేవతలలోనఁ బ్రథముఁడై దీప్తిచెందె
విద్యలకు మూల మౌబ్రహ్మవిద్య నతఁడు
జ్యేష్ఠసుతుఁ డథర్వునికి వచించె నంత॥

అవిద్యను అజ్ఞానమును ముండనము (=ఖండనము) చేయునది గాన ముండకోపనిషత్తు అని వ్యుత్పత్తి.

బ్రహ్మయు నథర్వుని కిడిన బ్రహ్మవిద్య
నాయథర్వుఁడు మును చెప్పె నంగిరునకు
అంగిరుఁడును భారద్వాజుఁ డైన సత్య
వహుని కతఁడాంగిరసునకుఁ బ్రకటపఱచె॥

ఒక పెద్దగృహస్థుఁడు శౌ
నకుఁ డాంగిరసుఁ దగఁ జేరి నయమున నడిగెన్
ఇఁక నెది తెలిసిన సకల మె
ఱుక పడునొ యది యెఱిఁగించి బ్రోవు మహాత్మా॥

తరువాత శౌనకున కాం
గిరసుఁడు వివరించి చెప్పెఁ గృపతో నిటులన్
"పర యపర యనెడు విద్యల్
ధరఁ దెలియఁదగిన వండ్రు బ్రహ్మజ్ఞానుల్॥

వినుము ఋగ్వేదమును యజుర్వేదంబు సామవేద
మాయథర్వవేదము శిక్ష వ్యాకరణము నిరుక్త
ఛందసులు కల్పమును జ్యోతిష మపరవిద్య యండ్రు
అక్షర బ్రహ్మమును జేర్చునది పరవిద్య యండ్రు॥

శిక్ష=ఉచ్చారణాది బోధకవేదాంగము కల్పము=వైదిక క్రియాకలాప బోధకము. నిరుక్తము=వేదవాక్యార్థ ప్రకారబోధకము. ఛందస్సు=వైదిక ఛందస్సు

అది యరయరానిది, యగ్రాహ్యమైనది. కులము జాతి
లే నిది కనులు చెవులు కాళ్సేతులు లేక నిత్య

అది దర్శింపరానిది. గ్రహింపరానిది. గోత్రము, వర్ణము, కన్నులు చెవులు లేనిది. కాలుచేతులు లేనిది. నిత్యమైనది, అంతటను నున్నది. సూక్ష్మమైనది. మార్పులేనిది. ప్రాణులకు కారణమైనది, దానిని ధీరులు సర్వప్రాణులకు కారణమునుగా చూచుచున్నారు.

యథోర్ణనాభిః సృజతే గృహ్ణతే చ యథా పృథివ్యా మోషధయః
సంభవంతి, యథా సతః పురుషాత్ కేశలోమాని, తథా క్షరాత్ సంభవతీహ విశ్వం

సాలెపురుగు కావలసినపుడు నూలును వెలికి వదలుచు మ్రింగి లోనికిఁ గొనుచుండునట్లు, భూమియందు ఓషధులు బయలుదేఱుచున్నట్లు జీవించియున్న పురుషునుండి జుట్టువెంట్రుకలు పుట్టునట్లు అక్షరబ్రహ్మము నుండి ఈ విశ్వమంతయు బయలుదేఱుచున్నది.

తపసా చీయతే బ్రహ్మ తతోఽన్న మభిజాయతే
అన్నాత్ ప్రాణో మనః సత్యం లోకాః కర్మసు చామృతం॥

ఉత్పత్తి విధిని దెలిసినజ్ఞానముచే జగత్తును సృష్టింపఁ దలఁచు బ్రహ్మము ప్రకటమగుచున్నది. ఆ బ్రహ్మమునుండి యన్నము పుట్టుచున్నది. అన్నము నుండి ప్రాణము ప్రాణమునుండి మనస్సు మనస్సునుండి సత్యము, లోకములు, లోకములనుండి కర్మలు, కర్మలనుండి అమృతము బయలుదేఱుచున్నవి.

యః సర్వజ్ఞః సర్వవిద్ యస్య జ్ఞాన మయం తపః
తస్మా దేత ద్బ్రహ్మ నామరూప మన్నం చ జాయతే॥

ఎవఁడు సామాన్యముగా సర్వము దెలిసినవాఁడో విశేషముగను సత్యము తెలిసినవాఁడో ఎవని తపస్సు జ్ఞానరూపమైనదో యట్టివానినుండి కార్యరూపమైన యీ బ్రహ్మమును బ్రహ్మమునుండి పేర్లు రూపము అన్నమును బుట్టుచున్నవి.

ఇతి

ప్రథమః ఖండః

మై, వివిధమై సకల, జగద్వ్యాపకమై సుసూక్ష్మ
మవ్యయ మయి భూతాశ్రయ మగు ధీరులద్దాని గాంత్రు.

ఇది పరా విద్యావివరణము. ఇందు క్షరముగాని బ్రహ్మస్వరూపము చెప్పఁబడెను.

ఎటుల సాలెపురుగు నూల్ సృజించు గ్రింగు
భూమి నెట్టుల నోషధుల్ పుట్టు వొందు
మనుజు లందెటు కేశరోమములు వొడము
నటులె యక్షరును డి యీయఖిల మొదవు॥

సాలెపురుగు భూమియుఁ దమకంటె భిన్నముగాని దారములను చెట్లుచేమలను ఎట్టికారణము లేకుండనె సృజించు నట్లును, పురుషునుండి విలక్షణ మైన కేశ రోమములు పుట్టినట్లును నిమిత్తములేకుండ సలక్షణ విలక్షణ వస్తువులు అక్షరు నుండి బయలుదేఱునని భావము.

తపసుచే బ్రహ్మము స్ఫురించె, దానియం దన్న మొదవె
అన్నమునఁ బ్రాణ మాప్రాణమందు మనస్సు, మదిని
సత్తులగు పంచభూతముల్ జగములువానియందు.
జగములను గర్మ, లాకర్మలఁ గలుగు నమృతఫలము॥

కల్పకోటి శతములవఱకును గర్మలు నశింపకుండ నుండును గాన ఆకర్మఫలమును నశింపదు గాన అమృత మని చెప్పఁబడెను.

ఎవ్వఁడు సమష్టిగను వ్యష్టి నెల్లఁ దెలియు
వేనితపము జ్ఞానమయంబొ వానినుండి
యీ హిరణ్యగర్భబ్రహ్మ, మిందునుండి
పేర్లు రూప మన్నంబు లావిర్భవించె॥

నామరూపాదులు లేని బ్రహ్మమునుండి నామరూపాదులు గలహిరణ్య గర్భ బ్రహ్మమును ఆ బ్రహ్మమునుండి నామాదులు పుట్టుచున్న వని భావము.

ఇది

మొదటి ఖండము

అథ

ప్రథమముండకే ద్వితీయః ఖండః

తదేత్ సత్యం—మంత్రేషు కర్మాణి కవయో యా న్యపశ్యం
స్తాని త్రేతాయాం బహుధా సంతతాని, తా న్యాచరథ నిత్యం
సత్యకామా, ఏష వః పంథాః సుకృతస్య లోకే॥

వేదమంత్రములందుఁ గవు లేకర్మలను దర్శించిరో యవి హోత అధ్వర్యుడు ఉద్గాత యను ముగ్గురు ఋత్విక్కులచేఁ జేయఁబడు యజ్ఞసంహితయందు అనేక విధములుగా వ్యాపించియున్నవి మీరు సత్యకాము లయి వానిని దప్పక యాచరింపుఁడు. మీరుచేయు సత్కర్మయొక్క ఫలము పొందుటకు ఇదియే మార్గము. ఇది సత్యము.

యదా లేలాయతే హ్యర్చిః సమిద్ధే హవ్యవాహనే
తదాజ్యభాగా వంతరే ణాఽఽహుతీః ప్రతిపాదయేత్॥

సమిధలచేత అగ్ని మండఁగా జ్వాలలెపుడు కదలునో యప్పుడు దక్షిణోత్తర దిక్కులమధ్య వెల్బు నేతులకు మధ్య ఆహుతుల నర్పించవలెను.

యస్యాగ్నిహోత్ర మదర్శ మపౌర్ణమాస చాతుర్మాస్య మనాగ్రయణ మతిథి వర్జితంచ, అహుత మవైశ్వదేవ మవిధినాహుత మాసప్తమాం స్తస్యలోకాన్ హినస్తి॥

దర్శ పౌర్ణమాసములు చాతుర్మాస్యలు ఆగ్రయణము అతిథులు లేనిదై కాలమున హోమము చేయఁబడనిదై వైశ్వదేవము లేనిదై యథాశాస్త్రముగా హోమము చేయబడనిదై యెవనియింట అగ్నిహోత్రము ఉండునో అట్టి యగ్నిహోత్రము వానియొక్క ఏడులోకములను నశింపజేయును.

కాళీ కరాళీ చ మనోజవా చ, సులోహితా యాచసుధూమ్రవర్ణా
స్ఫులింగినీ విశ్వరుచీ చ దేవీ, లేలాయమానా ఇతి సప్తజిహ్వాః

ఇంక

మొదటి ముండకమున రెంతవ ఖండము

కర్మ లెవి వేదమంత్రాలఁ గవులు గన్గొనిరొ యవ్వి
త్రేత సంహితఁ జాలవ్యాప్తిని జెందె మీరు సత్య
కాములై యవశ్యము వీనిఁ గావింపుఁ డివియె మీరొ
నర్చు కర్మల ఫలమొంద నగుమార్గ; మిది నిజంబు

ఇపుడు అపరవిద్యోపాసకుల విషయము చెప్పఁబడుచున్నది.

త్రేత సంహిత = హోత, అధ్వర్యుఁడు, ఉద్గాత యనుముగ్గురు ఋత్విక్కులు చేయు యజ్ఞక్రియ. ఋగ్వేదమంత్రములచేఁ గర్మలను జేయించువాఁడు హోత యజుర్వేద మంత్రములచేఁ గర్మలను జేయించువాఁడు అధ్వర్యుఁడు. సామ వేదమంత్రములచేఁ గర్మలను జేయించువాఁడు ఉద్గాత.

మజి హుతవహుండు బాగుగ నుండుచుండ
నెపుడు వీతిహోత్రుని జ్వాల లె.యుఁ బైకి
నపుడె దక్షిణోత్తర దిక్కులందు వ్రేల్చు
నేతులకు మధ్య నాహుతుల్ నింపవలయు॥

వహ్నియెవనింట దర్శ పౌర్ణమాసములు లేక
ఆగ్రయణము చాతుర్మాస్య లతిథులులేక వైశ్వ
దేవహోమముల్ లేక శాస్త్రీయ హుతము గాదొ
యిది యతని పుణ్యలోకంబు లేడింటివరకుఁ గూల్చు॥

దర్శ పౌర్ణమాసములు = ఆమావాస్య పౌర్ణములలోఁ జేయుకర్మలు. ఆగ్రయణము = శరదాదులందు నూతనాన్నముతోఁ జేయు కర్మ. చాతుర్మాస్యలు = వర్షాఋతువున నాలుగు మాసములొకచోటనే యుండి చేయుకర్మ. అతిథి = తిథికంటెనుండక వేళకు భోజనమునకువచ్చువాఁడు. వైశ్వదేవము = సమస్తదేవతలకై బలియర్పించు కర్మ. హోమము = ఆజ్యాహుతు లర్పించి చేయుకర్మ. ధర హవిసును గొనఁ గాళియుఁ
గరాళియు, మనోజవయు, నిఁక సులోహిత, వి

౧) కాళి, ౨) కరాళి, ౩) మనోజవ, ౪) సులోహిత, ౫) ధూమ్రవర్ణ. ౬) స్ఫులింగిని, ౭) ప్రకాశించెడు విశ్వరుచి అని యీ యేడును ఇటునటు కదలెడి యగ్నియొక్క జ్వాలలు.

ఏతేషు యశ్చరతే భ్రాజమానేషు, యథా కాలం చాహుతయో హ్యాదదాయన్
త న్నయత్యేతాః సూర్యస్య రశ్మయో, యత్రదేవానాం పతిరేకోఽ ధివాసః॥

ఈ యగ్నిజ్వాలలు ప్రకాశించుచుండఁగా నెవఁడు కర్మలు చేయునో వానిని తగిన కాలములో ఆయాహుతులు పైకిఁదీసికొని పోవుచున్నవై సూర్యరశ్మల ద్వారా దేవపతి నివసించుచోటికిఁ దీసుకొని పోవును.

ఏహ్యేహీతి తమాహుతయః సువర్చసః సూర్యస్యరశ్మిభి ర్యజమానంవహంతి
ప్రియాంవాచ మభివందత్యోఽర్చయంత్యః
ఏషవః పుణ్యః సుకృతో బ్రహ్మలోకః ॥

ప్రకాశించెడి యాహుతులు రమ్ము రమ్మని ప్రియవాక్యము లాడుచుఁ బూజించుచు "ఇదిగో మీకు మీకర్మవల్లవచ్చిన పుణ్యమైన బ్రహ్మలోకము" అని సూర్యరశ్మలద్వారా అయజమానుని దీసుకొనిపోవును.

ప్లవా హ్యేతే అదృఢా యజ్ఞరూపా అష్టాదశోక్త మవరం
యేషుకర్మ, ఏతచ్ఛ్రేయో యేఽభినందంతి మూఢా
జరామృత్యుంతే పునరేవాపి యంతి॥

పదాఱుగురు ఋత్విక్కులు, యజమానుఁడు, భార్యయనెడి యీ పదునెనమండుగురు యజ్ఞరూపమైన నావలు. అస్థిరమైనవి వీరినాశ్రయించి చెప్పఁబడినజ్ఞానహీనమైన కర్మ తక్కువది. దీనినిశ్రేష్ఠముగా నేమూఢులు కొనియాడుదురో వారు మరలఁ జావుపుట్టుకలను బొందురురు.

అవిద్యా మంతరే వర్తమానాః స్వయంధీరాః పండితం మన్యమానాః
జంఘన్య మానాః పరియంతిమూఢా అంధే నైవనీయమానా యథాంధాః

అవిద్యలో నున్న వారై తాము స్వయముగ ధీరులమని పండితుల మనితలఁచి, గ్రుడ్డివానిచే దారిచూపఁ బడిన గ్రుడ్డివారువలె మూఢులు మిగుల వక్రగతిలోఁ బడి జననమరణ చక్రములఁ బడిపోవుదురు.

శ్వరుచియు, సుధూమ్ర వర్ణయు
స్ఫులింగిని యన శిఖి కేడు చొప్పడు జిహ్వల్ ॥

వివ:- ఇందుజ్వాలలు నాలుకలుగాఁ బోల్పఁబడెను.

ఇవి వెలుంగు చుండఁగఁగర్మ. లెవఁడు చేయు
వానినాహుతుల్ తగువేళఁ బైకిఁ గొనుచు
సూర్య రశ్ములై శ్రేష్ఠమౌ చోట నుండు
దేవపతియున్న జగముఁ బొందించు చుండు ।

రమ్ము రమ్మిదె పుణ్యలో కమ్మటంచు
వెలుఁగుమీఱెడి యాహుతుల్ ప్రియములాడి
నతులుచేయుచు రవి కిరణముల ద్వార
పైకి యజమానుఁజేర్చును బ్రహ్మపదము॥

వివ:- ప్రకరణమునుబట్టి యిక్కడ బ్రహ్మపదమనఁగా స్వర్గము

ఋత్విజులు బదార్వురు, పత్నియీ యజమానుఁడనెడి
యిప్పదెనమండ్రు యజ్ఞమనతెప్ప లస్థిరము, వీరి
కర్మ హీనంబు; మేలంచుఁగర్మల మెచ్చుజడులు
ధరణి మరలమరల జరామరణముల్ గాంచుచుంద్రు॥

వివ:- ఋతిక్కులు యజమానుఁడు పత్ని వీరిని ఆశ్రయించిన యజ్ఞములు కామ్యకర్మలుగానఁ గొంతకాలము వానిఫలమగు స్వర్గమనుభవించి పిదప ఆ పుణ్యము క్షీణింపఁగా భూమియందుఁబుట్టి చావుఁ పుట్టుకలు పొందుచుందురని భావము.

తామవిద్యలో నుండియుఁదాము ధీరు
లమని పండితులమని తలంచి జడులు
గ్రుడ్డివారిచేఁ గొనిపోవఁబడ్డగ్రుడ్డి
వారువలె భ్రమింతురు తప్పుదారినిబడి॥

వివ:- తప్పుదారినిబడి చావుఁబుట్టుకలను బొందుచుందురని భావము.

అవిద్యాయాం బహుధావర్తమానా వయంకృతార్థా ఇత్యభిమన్యంతి బాలాః
యత్కర్మిణోన ప్రవేదయంతి రాగాత్తేనాఽఽతురాః క్షీణలోకాశ్చ్యవంతే॥

అజ్ఞానమందు అనేకవిధములుగా నున్న మూఢులు "మేము కృతార్థులము" అనితలంతురు. ఎందువలనఁ గర్మపరులు రాగమువల్లఁ దత్త్వమును దెలిసికొనలేరో యందుచేత క్షీణమైన కర్మఫలముగలవారై దుఃఖార్తులై స్వర్గమునుఁడి పడిపోవుదురు.

ఇష్టాపూర్తం మన్యమానావరిష్ఠం. నాన్యచ్ఛ్రేయో వేదయంతే ప్రమూఢాః
నాకస్య పృష్ఠేతేసుకృతే ఽనుభూత్వేమం లోకం హీనతరంవా విశంతి ॥

ఇష్టాపూర్తములనె (యాగాదులు వాపీకూపాదులనె) శ్రేష్ఠమైన వానినిగఁ దలఁచి యితరమైన యాత్మజ్ఞానమును శ్రేష్ఠముగ మూఢులు తలఁపరు. వారు స్వర్గముపైని పుణ్యముననుభవించి పిదప ఈ మర్త్య లోకమునుగాని పశు పక్షి కీట నరకాది హీనలోకమునుగాని బొందుదురు.

తపఃశ్శ్రద్ధే యే హ్యుప వసం త్యరణ్యే శాంతా విద్వాంసో
భైక్ష్య చర్యాం చరంతః, సూర్య ద్వారేణతే విరజాః
ప్రయాంతి యత్రామృతః స పురుషో హ్యవ్యయాత్మా ॥

ఎవరైతే శాంతులై విద్వాంసులై భైక్ష్య చర్యను జరించుచు అరణ్యమందుండి తపస్సును శ్రద్ధను సేవింతురో వారు దోషములను వీడి సూర్యునిద్వారా అమృతుఁడును అవ్యయుఁడునగు పురుషుడున్నచోటికిఁ బోయెదరు.

పరీక్ష్యలోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో, నిర్వేదమాయన్నా స్త్యకృతఃకృతేన
తద్విజ్ఞానార్థం సగురు మే వాభిగచ్ఛేత్, సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం॥
కర్మలచేఁగలుగు లోకములను పరీక్షించి బ్రాహ్మణుఁడు ఇందు నిత్యమైనది లేదు శుకర్మచేనేమి లాభమని వైరాగ్యముపొందినవాఁడై దానిని దెలియుటకై దర్భలు చేత ధరించి శ్రుతిసారమెఱిఁగిన, బ్రహ్మనిష్ఠగల గురువునే సమీపింపవలయును.

తస్మై స విద్వా నుపసన్నాయ సమ్యక్, ప్రశాంత చిత్తాయ శమాన్వితాయ
యేనాక్షరం పురుషం వేద సత్యం, ప్రోవాచతాం తత్త్వతో బ్రహ్మవిద్యాం॥

పలువిధముల నవిద్యలో మెలఁగుచుండి
యేమిలఁగృతార్థులమని గర్వింత్రు జడులు
కర్మపరులు రాగమున నిక్కమును గనక
స్వర్గపతితులౌదురు కర్మఫలముపోవ॥

వివ:- కానఁగేవల కర్మలందు మునుఁగక కర్మలను జ్ఞానమునకు సోపానములుగ గ్రహింపవలెనని భావము.

ముఖ్యములుగ నిష్టాపూర్తములఁ దలంచి
మందు లాత్మజ్ఞానంబు మదిని గనరు
భోగభూములౌ స్వర్గభూముల భుజించి
మనుజ జన్మమొ హీనజన్మమునొ గాంత్రు॥

వివ:- ఇష్టాపూర్తములు యాగాదులు, వాపీకూపతటాకాదులు.

శాంతులై భిక్షఁ జరియించు జ్ఞానులెపుడు
నడవినుండి శ్రద్ధయుఁదపంబాచరించి
పాపముల వీడి సూర్యునిద్వారఁ బోయి
పొందుదురు స్థిరుండమృతుఁడౌ పురుషపదము॥

వివ:- జ్ఞానులు సర్వపరిగ్రహములను విడిచినవారుగాన భిక్షచే జీవించుచునడవి నుందురని భావము.

కర్మలఁగలుగు జగముల మర్మమరసి
నిత్యమెవ కర్మలెందు కనియువిరక్తి
బ్రాహ్మణుఁడు బ్రహ్మఁగన సమిత్పాణియగుచు
బ్రహ్మపరుశ్రోత్రియు గురునె వడయవలయు॥

వివ:- కర్మపరుఁడు బ్రహ్మనిష్ఠుఁడై యుండుట సంభవింపదుగాన బ్రహ్మనిష్ఠునెపొందవలెనని భావము.

చక్కఁగ బ్రశాంతుఁడై శమముదాల్చి
దరికి వచ్చినవానికిఁ దత్త్వవేత్త

చక్కఁగాసమీపించిన, ప్రశాంతమైన మనస్సుగల, శమముతోఁ గూడిన యాశిష్యునికి ఆజ్ఞానియైన గురువు ఏ విద్యచే సత్యస్వరూపుఁడును అక్షరుఁడు నైన పురుషుఁడు తెలియఁబడునో యట్టి బ్రహ్మవిద్యను సరిగాఁ జెప్పవలెను.

ఇతి

ప్రథమ ముండకే ద్వితీయః ఖండః

1. ముం. 2. ఖం. ముండకోపనిషత్తు

క్షరముగాని సత్యాత్ముని(బురుషు(దెల్పు
బ్రహ్మవిద్య సరిగబోధ పఱుపవలయు॥

వివ:- అర్హు(డై వచ్చిన శిష్యునికి విద్యచెప్పుట గురువు కర్తవ్యమని భావము.

ఇది

మొదటి ముండకమున రెండవఖండము.

ద్వితీయ ముండకే ప్రథమః ఖండః

తదేతత్సత్యం— యథా సుదీప్తా త్పావకాద్విస్ఫులింగాః
సహస్రశః ప్రభవంతే సరూపాః, తథా ఽక్షరాద్వివిధాః
సోమ్య! భావాః ప్రజాయంతే తత్ర చైవాఽపి యంతి ॥

సౌమ్యుఁడా ! బాగుగామండు నిప్పునుండి వేలకొలఁది సమానరూపము లైన నెఱసులెట్లు పుట్టుచున్నవో యట్లే యక్షరునుండి వివిధములైన భావములు పుట్టుచున్నవి, మఱి యందే విలీనమగుచున్నవి, ఇది నిజము.

దివ్యోహ్య మూర్తః పురుషః, సబాహ్యా భ్యంతరో హ్యజః
అప్రాణో హ్యమనాః శుభ్రో, హ్యాక్షరాత్పరతః పరః

అతఁడు దివ్యుఁడు, స్వరూపములేని వాఁడు హృదయపురమునన్నున్న వాఁడు. వెలుపల లోపలనున్నవాఁడు. పుట్టుకలేనివాఁడు. ప్రాణములేనివాఁడు. మనస్సులేనివాఁడు పరిశుద్ధుఁడు అక్షరుకంటెను పరునికంటెను బరుఁడైన వాఁడు.

ఏతస్మా జ్జాయతే ప్రాణోమనః సర్వేంద్రి యాణిచ
ఖంవాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్య ధారిణీ

ఇతనినుండి ప్రాణము మనస్సు అన్ని యింద్రియములు, ఆకాశము, గాలి జ్యోతిస్సు, నీరు, విశ్వమును ధరించుభూమియుఁ బుట్టుచున్నవి.

అగ్నిర్మూర్ధా, చక్షుషీచంద్రసూర్యౌ, దిశఃశ్రోత్రే, వాగ్వివృతాశ్చవేదాః
వాయుఃప్రాణో, హృదయం విశ్వ మస్యపద్భ్యాం
పృథివీహ్యేష సర్వభూతాంతరాత్మా

ఇతని తల అగ్ని (=ద్యులోకము. అసౌవావలోకో గౌతమాగ్నిః అను శ్రుతులబట్టి) కన్నులు సూర్యచంద్రులు, చెవులు దిక్కులు, వాక్కు ప్రసిద్ధ మైన వేదములు, ప్రాణముగాలి హృదయము ప్రపంచము. ఇతనికాళ్లనుండి భూమిపుట్టెను, ఇతఁడన్ని ప్రాణులలోన నున్నవాఁడు.

రెండవముండకమున మొదటిఖండము.

కరము మండు నిప్పున నుండి నెఱసులెట్లు
వేనవేలొక్క రూపముపూని పొడము
అటులెసౌమ్య! యక్షరునుండి యంతులేని
ప్రాణులొదవి యందడఁగు నియ్యదినిజంబు॥

వివ:- ఇంతవరకు అపరవిద్యయొక్క కార్యములన్నియుఁ జెప్పఁబడెను. ఇంక పరవిద్య విషయము చెప్పఁబడుచున్నది.

పూరుషుండమూర్తుండు దివ్యుఁడు నజుండు
అన్నిటికి వెలుపలలోన నున్నవాఁడు
ప్రాణచిత్త శూన్యుఁడు, శుభ్రమైనవాఁడు
అక్షర ప్రకృతికిఁ బరుకన్నఁ బరుఁడు॥

వివ:- అక్షరప్రకృతికి నామరూప బీజోపాధిలక్షిత స్వరూపముకంటె.. పరుకన్న=నామరూపరహిత స్వరూపముకంటె.

ఇతనివలన ప్రాణ మఖిలేంద్రియంబులు
మనసు నాకసంబు ననిలమగ్ని
జలము మఱియు నెపుడు జగమెల్ల ధరియించు
భూతలంబుగూడఁ, బుట్టుచుండు॥

ఇతని తలద్యులోకము, కన్నులిందురవులు
ఇతనిచెవులు దిక్కులు, వాక్కులుశ్రుతిగణంబు
ఇతని ప్రాణమువాయువు, హృదిజగంబు
అవనియితనికాళ్లితఁడు సర్వాంతరాత్మ॥

వివ:- ఇందుఁ బరమేశ్వరుని బ్రహ్మమైన విశ్వరూపము చూపఁబడిది.

తస్మా దగ్నిః సమిధో యస్య సూర్యః, సోమాత్పర్జన్య ఓషధయః పృథివ్యాం
పుమాన్ రేతః సించతి యోషితాయాం, బహ్వీః ప్రజాః పురుషాత్సంప్రసూతాః

అతనినుండి యగ్ని (ద్యులోకము) పుట్టెను. దానికి సూర్యుఁడు సమిధ వంటివాఁడు. ఆద్యులోకమందలి సోమునినుండి మేఘమును మేఘమునుండి ఓషధులు భూమియందుఁబుట్టెను. ఆయోషధులనుబట్టి పురుషుఁడు స్త్రీయందు వీర్యము నిలుపుచున్నాఁడు, ఇట్లు పురుషునివల్లఁ జాల ప్రజలుపుట్టిరి.

తస్మాదృచః సామ యజూంషి దీక్షా యజ్ఞాశ్చ సర్వేక్రతవో దక్షిణాశ్చ
సంవత్సరశ్చ యజమానశ్చ లోకాః సోమోపవతే యత్రసూర్యః

అతనినుండి ఋక్కులు, సామలు, యజుస్సులు, దీక్షలు, యజ్ఞములు, యూపస్తంభములతోడి క్రతువులు, దక్షిణలు, సంవత్సరము, యజమానుఁడు, లోకములును పుట్టెను. ఆలోకములను సోముఁడు సూర్యుఁడు పవిత్రము చేయుచున్నారు.

తస్మాచ్చదేవా బహుధా సంప్రసూతాః, సాధ్యా మనుష్యాః పశవోవయాంసి
ప్రాణాపానౌ వ్రీహియవౌ తపశ్చ, శ్రద్ధాసత్యం బ్రహ్మచర్యం విధిశ్చ

అతనినుండి దేవతలు, సాధ్యులు, మనుష్యులు పశువులు పక్షులు ప్రాణాపానములు వ్రీహులు యవలు తపస్సు శ్రద్ధసత్యము బ్రహ్మచర్యము విధియు అనేకవిధములుగఁ బుట్టినవి.

సప్తప్రాణాః ప్రభవంతి తస్మాత్, సప్తార్చిషః సమిధః సప్తహోమాః
సప్త ఇమే లోకాః యేషు చరంతి, ప్రాణాగుహాశయా నిహితాః సప్తసప్త

అతనినుండి కన్ను మొదలగు ప్రాణలేడును, వానిదీప్తులేడును, ఈయింద్రియ విషయములనెడి సమిధలేడును, వీని విషయ విజ్ఞానములనెడి హోమములేడును ఈ యింద్రియ విషయములనెడి లోకములేడును పుట్టుచున్నవి. వీనియందు హృదయ గుహయందున్న ప్రాణములు ఏడు ఏడుగా సంచరించుచున్నవి.

అతః సముద్రా గిరయశ్చ సర్వేఽస్మాత్స్యందంతే సింధవః సర్వరూపాః
అతశ్చ సర్వాఓషధయో రసశ్చయే నైష భూతైస్తిష్ఠతేహ్యంతరాత్మా ॥

ఇతనినుండి లవణాది సముద్రములు, హిమాలయాది సర్వపర్వతములు, బయలుదేఱుచున్నవి. గంగాదినదులనేక రూపములై ప్రవహించుచున్నవి. ఇతనినుండి వడ్లు యవలు మొదలయిన యోషధులు, మధురాది రసములు పుట్టుచున్నవి. ఇతఁడీరసముచే భూతములచేఁ జుట్టుకొనఁబడి యంతరాత్మయై యున్నాఁడు.

అతనినుండి యగ్ని పొడమె నగ్నికి సమిధ సూర్యుఁ
డతనిచేవెల్గు దివిఁజంద్రుఁ, డాచంద్రునుండి మబ్బు,
మబ్బునుండి యోషధులు, తన్మహిమచేఁ బురుషుఁడింతి
యందునిడె వీర్య, మిటుప్రజలయిరి యాపురుషునుండి॥

ద్యులోకము, మేఘమ్ము, భూమి, పురుషుఁడు, స్త్రీ అను పంచాగ్నులద్వారా ఆపరమ పురుషునుండి ప్రాణులుద్భవించెనని భావము.

అతనినుండి ఋక్కులు సామతపసు, దీక్ష
క్షతుపులు సమస్త యజ్ఞముల్ దక్షిణలును
కాలము యజమానుఁడును లోకములుఁబుట్టె
సూర్యచంద్రు లా లోకముల శుద్ధపరచు॥

ఆ పురుషునుండియు ననేకమైనగతుల
సురలు, సాధ్యులు, నరులు, పక్షులును బసులు
ప్రాణము నపానమును, వడ్లుయవలు తపము
శ్రద్ధ విధిబ్రహ్మచర్యము సత్యమొదవె॥

అతనినుండి ప్రాణములేడు, నర్చులేడు
సమిధలేడు, హోమములేడు జగములేడు
వఱలు; హృదయంపు గుహలోనఁ బాణములును
నమరి యేడేడుగా విహారములు సల్పు॥

రెండుకన్నులు, రెండుముక్కులు, రెండుచెవులు నోరుఒకటియీ యేడును ప్రాణములు. వీనిదీప్తులు అర్చులుగను విషయములు సమిధలుగను విజ్ఞానములు హోమములుగను స్థానములుగను బోల్చబడెను.

పురుషునుండి సంద్రము, లెన్నొగిరులు పొడమెః
బలురసము లోషధులు నదుల్ బయలువెడలె
రసమునిండార భూతఃబులావరింప
నఖిలమున కంతరాత్మమై యతఁడువెలిఁగె ॥

వివ:- అతఁడు సర్వశరీరములందు లింగశరీరమై యంతరాళమున శరీరమునకు ఆత్మకును ఆత్మవలెనుండునని భావము.

పురుష ఏ వేదం విశ్వంకర్మ తపో బ్రహ్మ పరామృతం, ఏతద్యోవేద
నిహితం గుహాయాం సోఽవిద్యా గ్రంథింవికిర తీహసోమ్య ॥

సౌమ్యుఁడా ! కర్మ, తపస్సు, బ్రహ్మము పరమమోక్షము ఇది యంతయుఁ బురుషుఁడె. హృదయ గుహయందున్న యీపురుషుని దెలిసినవాఁడు ఇహలోకమందె యవిద్యాపాశమును ద్రెంచివైచును.

ఇతి

ద్వితీయముండకే ప్రథమః ఖండః

తపము, కర్మ, బ్రహమును నుత్తమమునైన
మోక్షమీసమస్తముగూడఁ బూరుషుండె
హృదయగుహనుండు నాతని నెఱుఁగువాఁడు
సౌమ్య! యిందె యవిద్యాపాశములఁ ద్రెంచు ॥

వివ:- పురుషుని నెఱిఁగినవాఁడు అవిద్యనశింపఁ జేసికొనును. అవిద్య నశింప జేసికొన్నవాఁడె పురుషుని దెలిసినవానిగ గ్రహింపవలెనని భావము.

ఇది

రెండవ ముండకమున మొదటిఖండము

అథ

ద్వితీయ ముండకే ద్వితీయః ఖండః

ఆవిః సన్నిహితం గుహాచరంనామ, మహత్పద మత్రైతత్సమర్పితం
ఏజత్ప్రాణ న్నిమిషచ్చయ దేవతజ్జానథ, సదసద్వరేణ్యం ప రం
విజ్ఞానాద్య ద్వరిష్ఠం ప్రజా నాం.

ఆ బ్రహ్మము ప్రకాశించునది, దగ్గఅనున్నది, హృదయగుహను జరించునదియను పేరుగలది. మహాపదముగలది, దీనియందే యన్నియున్నవి. ఇది బ్రతుకుగలది, ఱెప్పపాటుగలది. దీనిని సత్తుగాను అసత్తుగాను పూజింపఁ దగినదానినిగను ప్రజల విజ్ఞానముకంటె వేఱై అన్నిటికంటె శ్రేష్ఠమైన దానినిగాఁ తెలిసికొనుఁడు.

యదర్చిమద్య దణుభ్యోఽణుచ యస్మింల్లోకా నిహితా లోకినశ్చ
తదేత దక్షరం బ్రహ్మ స ప్రాణ స్తదు వాఙ్మనః తతేత్సత్యం
తదమృతం తద్వే ద్ధవ్యం సోమ్య విద్ధి॥

ఏది దీప్తిగలదో, అణువులకంటె నణువుగాఁ గూడనున్నదో, దేని యందు లోకములు లోకులు నుండిరో ఆ యీ యక్షరమె బ్రహ్మము. అదే ప్రాణము, అదె వాక్కు మనస్సును, ఇదే సత్యము, అదే యమృతము సౌమ్యుఁడా ! అది మనసుచేఁ గొట్టఁదగినది. దానిని మనసుచేఁ గొట్టుము.

ధనుర్గృహీత్వౌ పనిషదం మహాస్త్రం శరంహ్యుపాసనిశితం సంధయీత
ఆయమ్య తద్భావ గతేన చేతసా, లక్ష్యంత దేవాక్షరం సోమ్యవిద్ధి॥

ఉపనిషత్తులందుఁ బ్రసిద్ధమైన, గొప్పయస్త్రములుగల ధనుస్సును గ్రహించి యుపాసనచేత వాడియైన బాణము నెక్కుపెట్టుఁడు. ఆబాణమును లాగి యాబ్రహ్మభావన యందలి మనస్సుచేత ఓసౌమ్యుఁడా లక్ష్యమైన యక్షర బ్రహ్మమునుగొట్టుము.

ఇంక

రెండవముండకమున రెండవఖండము

మెఱయునది, దగ్గఱది, హృదిన్ జరింపఁ బేర్వడినది
గొప్పది, కదలిక బ్రతుకు ఱెప్పపాటొప్పు ప్రాణు
లన్నిగలది. సత్తునసత్తునైనది; కోరఁదగిన
దైహిక జ్ఞానమును దాటునదియైన; యాత్మఁగనుఁడు ॥

వివ:- ఇందునామరూపాలులేక క్షరముగాని యాపరమాత్మ యెట్లుచూడఁబడునో చెప్పఁబడుచున్నది. అలంకారముల బాహ్యరూపము లనేకముగనున్నను లోపలిబంగారమొక టేయైనట్లు సర్వ ప్రాణులలోపలనున్నది యాత్మయేయని భావము.

ఆది మెఱయునది యణువున కన్నను నణువుగూడ
అందెలోకముల్ ప్రజలుందు, రక్షబ్రహ్మమదియె
ప్రాణమదె, వాఙ్మనసులదె, యమృతంబు సత్యమదియె
మనసుచేత గొట్టఁదగినది మఱికొట్టుమిపుడె సౌమ్య ! ॥

వివ:- అణువుకన్నను అణువుగూడ, అనికూడ అనుటచే గొప్పదానికంటె గొప్పదియనికూడఁ దెలిసికొనవలెను. మనసుచేఁగొట్టుము అనఁగా అట్టియక్షర బ్రహ్మమందు మనస్సును నిశ్చలముగా నుంచుమని భావము.

అనుపమాస్త్ర మౌపనిషద ధనువుదాల్చి
సంతతధ్యాన నిశితమౌ శరముఁగూర్చి
బ్రహ్మ భావించుమనసుచే లాగికొట్టు
మట్టిలక్ష్యమౌ నక్షరాత్మమును సౌమ్య ! ॥

వివ:- ఔపనిషదము=ఉపనిషత్తులందుఁ బ్రసిద్ధమైనది. లాగికొట్టు= తమ విషయములనుండి యింద్రియములను లాగిధ్యానింపుమని భావము.

ప్రణవో ధనుః శరో హ్యాత్మా, బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్॥

ఓంకారము ధనుస్సు, ఆత్మ బాణము, దానికి లక్ష్యము బ్రహ్మము అని చెప్పఁబడుచున్నది. ప్రమాదములేనివానిచేఁ గొట్టఁదగును. బాణము లక్ష్య రూపముపొందినట్లు ఆసాధకుఁడు బ్రహ్మతాదాత్మ్య మొందును.

యస్మిన్ ద్యౌః పృథివీ చాంతరిక్ష మోతం మనః సహప్రాణైశ్చసర్వైః,
తమే వైకం జానథ ఆత్మాన, మన్యావాచో విఽముంచథా మృతస్యైష సేతుః

ఏయక్షరబ్రహ్మ మందు దివము, భూమి, అంతరిక్షము సర్వప్రాణ ములతోఁ గూడ మనస్సును నిలిచియున్నదో ఆయాత్మ నొకదానినే తెలిసి కొనుఁడు. ఇతర వాక్కులను వదలుఁడు. ఇదేమోక్షమునకు వంతెన.

అరా ఇవరథ నాభౌ సంహతా యత్ర నాడ్యః స ఏషోఽంత
శ్చరతే బహుధా జాయమానః, ఓమిత్యేవం ధ్యాయథ
ఆత్మానం స్వస్తి వః పరాయ తమసః పరస్తాత్ ॥

బండి నాభియందు ఆకులవలె ఎచ్చట నాడులు గలిసియున్నవో యా హృదయాంతరాళమందె యీ పురుషుఁడు పలువిధములుగాఁ బుట్టి చరించును. ఓం అని యిట్లు ఆత్మను ధ్యానింపుఁడు తమస్సునుదాటి యవతల నొడ్డును బొందుటకు మీకు శుభముగుఁగాక.

యః సర్వజ్ఞః సర్వ వి ద్యస్యైష మహిమా భువి, దివ్యేబ్రహ్మపురే
హ్యేష వ్యోమ్న్యాత్మా పతిష్ఠితః । మనో మయః ప్రాణశరీర నేతా
ప్రతిష్ఠితోఽన్నే హృదయం సన్నిధాయ తద్విజ్ఞానేన పరిపశ్యంతి
ధీరా ఆనంద రూప మమృతం యద్విభాతి॥

ఎవఁడు సామాన్యముగ సర్వమును దెలిసినవాఁడో యెవండు విశేషము గను సర్వము దెలిసినవాఁడో భూమి యందలి యీ మహిమ ఎవనిదో యట్టి యీయాత్మఁడు దివ్యమైన బ్రహ్మపురమైన యీ హృదయాకాశమందున్నాఁడు ప్రాణ శరీరములను నడుపువాఁడయి యన్నమందు బుద్ధిని నిలిపియుండెను. ఆనందరూపమై యమృతమై ప్రకాశించుదానిని విజ్ఞానముచే ధీరులు చూచు చున్నారు.

ప్రణవమైన యోంకారంబు ధనువుసుమ్మీ
ఆత్మశరము, కొట్టఁదగులక్ష్యంబు బ్రహ్మ
ఎట్టి భ్రమలేని వాఁడయి కొట్టవలయు
నతఁడు శరమట్టు బ్రహ్మతాదాత్మ్యి మొందు ॥

వివ:- ఆత్మయందు దేహాదిభ్రాంతిపోఁగా బ్రహ్మరూపమొందునని భావము.

అక్షరబ్రహ్మమున భూమియాకాసంబు
అంతరిక్షము, మనసెల్ల ప్రాణములును
నిలుచు నాయాత్మనొక్కఁటే తెలిసికొనుఁడు
ముక్తికిదె వంతెన, విడుఁడన్యోక్తులెల్ల ॥

వివ:- అక్షరబ్రహ్మము లక్షింపరానిదిగాన సులభముగాఁ దెలియుటకు మాటి మాటికిట్లు చెప్పఁబడుచున్నది.

బండినాభి నాకులువోలె వఱలినాడు
లుండు హృదినాత్మ పల్గతి నొదవి తిరుగు,
ఆత్మ ధ్యానింపుఁడిటులఓ మని, తమస్సు
గడచి యాదరిఁజేర మీకగునుశుభము ॥

వివ:- ఆయాత్మ హృదయమందుండి చూచుచు, వినుచు, తలఁచుచు తెలిసి కొనుచు అన్నికర్మలు చేయుచు కామక్రోధాది ప్రత్యయములవల్ల బుట్టుచున్నది వలె లోకులచే జూతబడుచున్నదని భావము.

అన్ని తెలియు నాత్మమహిమ యవనివ్యాపించె, బ్రహ్మ
నగరమౌ దివ్యహృద్గుహనదియుండె; హృదినినన్న
మందునిల్చి చిత్తమయమై ప్రాణదేహముల నడపు,
జ్ఞాను లిదితెల్సి దివ్యమానందామృతాత్మఁ గాంత్రు ॥

వివ:- భూమ్యాకాశములు సూర్యచంద్రులు నదులుసముద్రములు స్థావర జంగములు ఋతువులు అయనములు సంవత్సరములు అన్నియునతని శాసనమును బట్టినడచును. ఇట్లేకర్తలు కర్మలు ఫలము తను తమ కాలమును అతిక్రమింపక యతని, శాసనమున నడచును. ఇది యంతయు అత్మమహిమయే.

భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వ సంశయాః.
క్షీయంతే చాస్య కర్మాణి, తస్మిన్ దృష్టే పరావరే ॥

కారణ రూపమునఁ బరమై కార్యరూపమున అవరమైయున్న యాత్మ చూడఁ బడఁగా హృదయమందలి ముడివిడిపోవును. సంశయములన్ని తెగి పోవును ఇతని కర్మలన్నియు క్షీణించును.

హిరణ్మయే పరేకోశే విరజంబ్రహ్మ నిష్కలం
తచ్ఛుభ్రం జ్యోతిషాం జ్యోతి స్తద్య దాత్మవిదోవిదుః

బంగారమువంటి శ్రేష్ఠమైన యాత్మకోశమందు అవిద్యాది దోషములు లేని యవయవములులేని బ్రహ్మమున్నది. అది శుద్ధమైనది జ్యోతిస్సులకును జ్యోతిస్సు దానిని ఆత్మవేత్తలు తెలిసికొందురు.

నతత్ర సూర్యోభాతి నచంద్రతారకం నే మా విద్యుతో భాంతి
కుతోఽయమగ్నిః, తమేవ భాంత మను భాతి సర్వం
తస్యభాసా సర్వ మిదం విభాతి॥

ఆ బ్రహ్మ సమీపమున సూర్యుఁడు వెలుఁగఁడు, చంద్రుఁడు నక్షత్రములు వెలుఁగవు. ఈ మెఱపు మెఱయదు. అగ్ని యెట్లు వెలుఁగును. ఆ బ్రహ్మ ప్రకాశింపఁగా దానిననుసరించి సర్వము వెలుఁగును. దాని ప్రకాశముచే నిది యంతయుఁ బ్రకాశించుచున్నది.

బ్రహ్మైవేద మమృతం, పురస్తాద్బ్రహ్మ పశ్చాద్బ్రహ్మ దక్షిణత శ్చోత్తరేణ
అధశ్చోర్ధ్వంచ ప్రసృతం బ్రహ్మై వేదం విశ్వమిదం వరిష్ఠం ॥

ఈ యమృతము బ్రహ్మమే, ముందున్నది బ్రహ్మమే, వెనుకను దక్షిణము గాను ఉత్తరముగాను నున్నది బ్రహ్మమే. క్రిందఁబైని వ్యాపించినది బ్రహ్మమే. ఈ శ్రేష్ఠమగు విశ్వమంతయు బ్రహ్మమే

ఇతి

ద్వితీయ ముండకే ద్వితీయః ఖండః

పరము నవరముసగునాత్మ నరసినంత
ఎడఁడఁగలుగు నజ్ఞానంబు ముడులు విడును
సర్వమగు సంశయములు నాశంబుచెందు
కర్మలెల్లను వీనివి క్షయమునొందు.

వివ :- ఫలము = కారణాత్మకమైనది. అవరము = కార్యాత్మకమైనది. ఇందుఁ బరమాత్మదర్శనమునకు ఫలము చెప్పంబడెను.

మెఱయు బంగరుఁబలుమంచియొరను వఱలి
మలినములు లేక యవయవకళలు లేక
శుభ్రమై జ్యోతులకునెల్ల జ్యోతియగుచు
నలరుబ్రహంబు ఁదెలియుదు రాత్మవిదులు.

అచటసూర్యుఁడును వెలుంగఁ డచటఁ జంద్రుఁడు వెలుంగఁడు
అచట నక్షత్రములు వెల్గ, వచట నీ మెఱపు మెఱయ
దచట నీయగ్నియేపాటి, దదివెల్గ దానిబట్టి
యిచటనెల్ల వెల్గును, సర్వమిది దానికాంతివెలుగు ॥

వివ:- సూర్యచంద్రాదులు ఆబ్రహ్మమును బ్రకాశింపజేయలేవు. అదియె యన్నిటిని ప్రకాశింపఁజేయును. ఆయాత్మ స్వయముగను బ్రకాశించును నిష్కలము నిశ్చలమునగు బుద్ధికిని గ్రాహ్యమగునని భావము.

ఇందు నమృతంబు బ్రహ్మమె, ముందుఁగలది
వెనుకఁగలది బ్రహమె, దక్షిణమునందు
నుత్తరముఁ గ్రిందను బైనినుండి నిండి
తగునదియు బ్రహ్మ; మీశ్రేష్ఠజగము బ్రహ్మ ॥

ఇది

రెండవ ముండకమున రెండవ ఖండము

అథ

తృతీయ ముండకే ప్రథమః ఖండః

ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే
తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యో అభిచాకశీతి॥

మంచిఱెక్కలు గలిగినట్టియుఁ గలిసి యున్నట్టియు సఖులైనట్టియు రెండు పక్షులు ఒక చెట్టును ఆశ్రయించియున్నవి. అందులోనొకటి (జీవుఁడు) యిష్టమైన ఫలము ననుభవించుచున్నది. రెండవది (ఈశ్వరుఁడు) అనుభవింపకయె కేవలము చూచుచున్నది.

సమానే వృక్షే పురుషో నిమగ్నో ఽనీశయా శోచతి ముహ్యమానః
జుష్టం యదా పశ్యత్యన్య మీశమస్య మహిమాన మితి వీతశోకః॥

జీవుఁడా శరీరమను చెట్టు నొక్కఁదానియందె నిమగ్నుఁడై మోహము పొంది దీనత్వముతో దుఃఖించును. ఎప్పుడైతే సాధకులచే సేవింబడునట్టి యితరుఁడైన యీశ్వరుని అతనిమహిమను జూచునో యపుడు శోకమును వీడును.

యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం, కర్తార మీశం పురుషం బ్రహ్మయోనిం
తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ, నిరంజనః పరమం సామ్యముపైతి॥

బంగారు రంగుగల, కర్తయైన హిరణ్య గర్భ బ్రహ్మకుఁ గారణమైన యీశ్వరుఁడైన పురుషుని సాధకుఁడెప్పుడు చూచునో యపుడు విద్వాంసుఁడు పాప పుణ్యములను దగులఁబెట్టి నిర్లిప్తుఁడై గొప్పదైన యద్వైతమును బొందును.

ప్రాణో హ్యేష యఃసర్వభూతైర్విభాతి, విజానన్ విద్వాన్ భవతే నాతివాదీ
ఆత్మక్రీడ ఆత్మరతిః క్రియావా నేష బ్రహ్మవిదాం వరిష్ఠః

సర్వభూతములతోపాటు ప్రకాశించు ప్రాణమితఁడె. దీనిని దెలిసిన విద్వాంసుఁడు బ్రహ్మమును అతీతించి వేఱుగా నింకొక పదార్థమున్నదని

ఖం క

మూఁడవ ముండకమున మొదటి ఖండము

కిలసి మిత్రులై మంచి తెక్కలను గలిగి
పక్షులవిరెండు నొకచెట్టు పట్టియుండు
అందొకటి రుచ్యమగు ఫలమనుభవించు
రెండవది సాక్షిగా మాత్రముండుఁ దినక ॥

వివ:- జీవుఁడు ఈశ్వరుఁడు రెండుపక్షులు, చెట్టు శరీరము, సుఖదుఃఖాదులు ఫలము, జీవుండు కర్మఫలమనుభవించును. ఈశ్వరుఁడు ఫలముదినక సాక్షిగా నుండునని భావము.

జీవుఁడా చెట్టువదలక చిక్కియుండి
మోహమునుబొంది దీనుఁడై పొగులుచుండు
యోగులరయు నన్యునీశునొంది, మహిమ
యిది యతనిదంచుగనువాఁడు వ్యథలఁగనఁడు ॥

వివ:- ఇట్లు చూచువాఁడు శోకమునుదాటి కృతకృత్యుఁడగునని భావము.

స్వప్రకాశుఁడీశుఁడు కర్త బ్రహ్మయోని
యయిన పురుషుని సాధకుండరయు నెపుడు
అపుడె ప్రాజ్ఞుండు పాపపుణ్యముల వీడి
యంటఁబడక యుత్కృష్ట సామ్యమును బొందు ॥

వివ:- బ్రహ్మయోని=హిరణ్యబ్రహ్మ బ్రహ్మకు మూలకారణము.

ప్రాణులన్నింటఁ గలప్రాణమతంఁడు వానిఁ
గనెడు బుధుఁడు బ్రహ్మకు వేఱుగనఁడు దేని
ఆత్మ విహరించి యానంద మాత్మఁబొంది

పలుకఁడు. అతఁడాత్మయందె విహరించుచు ఆత్మయందె యానందము పొందుచు జ్ఞానాదిక్రియలు గలవాఁడై యుండును. ఇతఁడు బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుఁడు.

సత్యేన లభ్య స్తపసా హ్యేష ఆత్మా, సమ్యగ్-జ్ఞానేన బ్రహ్మచర్యేణ నిత్యం
అంతః శరీరే జోతిర్మయోహి శుభ్రో, యంపశ్యంతి యతయః క్షీణదోషాః.

ఈ యాత్మ సత్యముచేతఁ దపస్సుచేత, మంచిజ్ఞానముచేత నిత్యము బ్రహ్మచర్యముచేతఁ బొందఁదగినది. దోషములుపోయిన యతులు దేనిని జూతురో యా యాత్మ శరీరములోపల జోతిర్మయమై శుభ్రమైయున్నది.

సత్యమేవ జయతే నానృతం, సత్యేన పంథావితతో దేవయానః
యేనాక్రమంత్యృషయో హ్యాప్తకామా యత్రతత్సత్యస్య పరమం నిధానం

సత్యమే జయించును అనృతము జయింపదు. పూర్ణకాములైన ఋషులు ఏ మార్గముగాఁ బోవుదురో, సత్యముయొక్క యా పరమ నిధానమెక్కడ నున్నదో యట్టి దేవయాన మార్గము సత్యముచే విస్తరింపఁబడి యున్నది.

బృహచ్చ తద్దివ్య మచింత్యరూపం, సూక్ష్మాచ్చతత్ సూక్ష్మతరం విభాతి
దూరాత్సుదూరే తదిహాంతికే చ, పశ్యత్స్విహైవ నిహితం గుహాయాం॥

అది గొప్పది దివ్యమైనది యూహింపరాని రూపముగలది సూక్ష్మముకంటె సూక్ష్మముగాఁ బ్రకాశించుచున్నది. దూరముకంటె దూరముగను ఇక్కడనే దగ్గఱగనున్నది. దానినిజూచు వారియందు ఈ హృదయ గృహయందె యున్నది.

నచక్షుషా గృహ్యతే నాపివాచా నాన్యైర్దేవై స్తపసా కర్మణావా
జ్ఞాన ప్రసాదేన విశుద్ధ సత్త్వ స్తతస్తుతం పశ్యతే నిష్కలంధ్యాయమానః॥

కంటిచే నది గ్రహింపఁబడదు వాక్కుచేఁగాని యితరేంద్రియములచేఁగాని తపసుచేఁగాని కర్మచేఁగాని గ్రహింపఁబడదు. నిర్మలజ్ఞానముచేఁ బరిశుద్ధమైన మనస్సుగలవాఁడై పిదప ధ్యానించుచున్నవాఁడై యవయవహీనుఁడైన పరమాత్మను జూచును.

ఏషో ఽణు రాత్మా చేతసా వేదితవ్యో యస్మిన్ ప్రాణః పంచధా సంవివేశ
ప్రాణైశ్చిత్తం సర్వమోతం ప్రజానా యస్మిన్ విశుద్ధే విభవత్యేష ఆత్మా॥

జ్ఞానియగు; బ్రహ్మవిదులలో ఘనుఁడితండు

వివ:- సర్వప్రపంచము ఆత్మస్వరూపమైనదేగాని ఆత్మకంటె వేఱై నదిలేదు కనుక అజ్ఞాని బ్రాహ్మకంటె భిన్నముగ నున్నదని దేనిని బలుకఁడని భావము.

నిత్యమును సాధుబుద్ధిచే సత్యమునను
బ్రహ్మచర్యముచేఁ దపసుచేఁ బడయునాత్మ
క్షీణదోషులు యతులు దర్శించు నాత్మ
స్వచ్ఛమై, జ్యోతియై, హృదబ్జమున వెలుఁగు ॥

వివ:- తపస్సు=ఇంద్రియ మనస్సుల యేకాగ్రత.

సత్యమెఱయించు నన్నృతంబు జయముగనదు
పూర్ణకాములు ఋషులెట్టి పొంతఁజనిరొ
సత్య పరమనిధాన మెచ్చటగలదొ
యట్టిదేవయానగతి సత్యమున వఱలు ॥

వివ:- సత్యవంతులు దేవయాన మార్గముద్వారా బ్రహ్మమును బొందుదురని భావము.

గొప్పదది దివ్యమూహించుకొనఁ బడనిది
సూక్ష్మమునకంటె సూక్ష్మమై శోభచెందు
దవ్వునకు దవ్వునగు, నిఁదెదరిని నుండు
హృదయగుహఁజూచువారిలో నిటనెగలదు ॥

వివ:- అదిదగ్గఱనున్నను అవిద్యచేఁ గప్పఁబడిన జడులకది మిగుల దూరముగ నుండునని భావము.

అక్షిచే వాక్కుచే నింద్రియములచేత
తపసుచేఁ గర్మచేనాత్మ దరియఁబడదు
జ్ఞానము ప్రసాదమున శుద్ధసత్త్వుఁడగుట
నంగశూన్యు ధ్యానించువాఁడాత్మఁగాంచు ॥

వివ:- శుద్ధసత్త్వుఁడు=పరిశుద్ధ మనస్సుగలవాఁడు. అంగశూన్యుఁడు= అద్వైతుఁడుగానె ఎట్టియవయవ విభాగము లేనివాఁడు.

ప్రాణమైమగానయి చొచ్చుస్వాంతగుహను
సూక్ష్మమౌనాత్మ మనసుచేఁ జూడఁదగును
ప్రజలహృదినెల్లఁ బ్రాణముల్ వ్యాప్తమయ్యె
స్వచ్ఛమగుహృదయందె యీయాత్మ మెఱయు ॥

ఈ యాత్మ యణువైనది మనస్సుచేఁ దెలిసికొనఁ దగినది. దానియందె ప్రాణము అయిదు విధములుగాఁ బ్రవేశించెను. ప్రాణములచేతఁ బ్రజల చిత్త మంతయు వ్యాపించియుండెను. ఆ చిత్తము పరిశుద్ధముకాఁగా నీ యాత్మ ప్రకాశించును.

యంయంలోకం మనసా సంవిభాతి విశుద్ధ సత్త్వః కామయతే
యాంశ్చ కామాన్ఁ తతం లోకం జయతే తాంశ్చ కామాం
స్తస్మా దాత్మజ్ఞం హ్యర్చయే ద్భూతికామః ॥

ప్రసన్న మనస్సుగల యాత్మవేత్త మనసుచే నేయేలోకమును సంకల్పించునో యే కోరికలను గోరునో యాయాలోకమును ఆకోరికలను జయించును. కావున నైశ్వర్యమును గోరువాఁడు ఆత్మవేత్తను బూజింపవలయును.

ఇతి

తృతీయ ముండకే ప్రథమః ఖండః

వివి:- ప్రాణాపాన సమానవ్యానోదానములని ప్రాణములయిదు. కన్ను చెవి ముక్కు మొదలగు నింద్రియములును ప్రాణములె.

ఎడఁదచేత నేయేలోకములఁదలంచి
కోర్కెలెవి శుద్ధచిత్తుండుకోరు, నట్టి
భువనములుఁ గోర్కెలనతఁడు పొందుఁగానఁ
గొలువవలె నాత్మవిదు భూతిగోరువాఁడు ॥

వివ:- భూతి=ఐశ్వర్యము. ఇట్టిజ్ఞాని సర్వాత్మను ఆత్మగాఁబొందినవాఁడు గాన సర్వఫలమును బొందునని భావము.

ఇది

మూఁడవ ముండకమున మొదటిభాగము.

అథ

తృతీయ ముండకే ద్వితీయః ఖండః

సవేదైతత్ పరమం బ్రహ్మధామ, యత్రవిశ్వం నిహితం భాతి శుభ్రం
ఉపాసతే పురుషం యేహ్యకామా, స్తే శుక్ర మేత దతివర్తంతి ధీరాః

ఏ బ్రహ్మమందు ఈ విశ్వము ఉంచఁబడినదై తనతేజస్సుచే శుద్ధముగాఁ బ్రకాశించుచున్నదో యట్టి యుత్తమమైన బ్రహ్మధామమును ఆత్మవేత్తయే తెలిసికొనును. ఎవరు నిష్కాములై పురుషునుపాసింతురో యట్టిధీరులు సంసార బీజమగు శుక్రమును దాటుదురు.

కామాన్యః కామయతే మన్యమానః సకామభిర్జాయతే తత్ర తత్ర
పర్యాప్తకామస్య కృతాత్మన స్త్విహైవ సర్వే ప్రవిలీయంతి కామాః

ఎవఁడు రూపాదులను దలఁచుకొనుచుఁ గామములను గోరునో వాఁడు కోరికలచే ఆకోరికలను బొందఁదగిన యాయా చోటులందుఁ బుట్టును. కోరికలు లేటి యాత్మరూపముపొందినవానికిందే సర్వకామములు అణఁగును.

నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన
యమే వైషవృణుతే తేన లభ్య స్తస్యైష ఆత్మా వివృణుతే తనూంస్వాం॥

ఈ యాత్మ వేదములను గ్రహించుటచేతఁ గాని ధారణా శక్తిచేతఁ గాని ఎక్కువశాస్త్రములు చదువుటచేతఁ గాని లభింపదు, ఏ యాత్మను సాధకుఁడు గోరునో యట్టియాత్మ ఆయాత్మను గోరుసాధకునికి లభ్యమగును. అట్టి యాత్మను గోరు సాధకునికి ఆయాత్మయే తన స్వరూపమును వివరించును.

నాఽయ మాత్మా బలహీనేన లభ్యో, నచప్రమాదా త్త పసోవాఽప్యలింగాత్

మూడవ ముండకమున రెండవఖండము

విశ్వమటనిల్చి శుద్ధమై వెలుఁగు, నట్టి
విశ్రుతబ్రహ్మ పదమాత్మవిదుఁడె యెఱిఁగి;
తృప్తులై పూరుషునిగొల్చు ధీరవరులె
పుట్టుకకు బీజమగు శుక్రమును జయింత్రు ॥

వివ:- సంతానోత్పత్తి కారణమగు శుక్రమును అనఁగా జన్మను జయించి జరామరణరహితులై ముక్తులగుదురని భావము.

కోర్కెగలవాఁడు తానెట్టి కోర్కెగోరు
నట్టికోర్కెకై యందందుఁ బుట్టుచుండు,
పూర్ణకాములై యాత్మరూపునఁ జెలంగు.
వారికిందె యణంగులెల్ల కోరికలును ॥

వివ:- సుఖదుఃఖాది ద్వంద్వములకుఁ గారణము కామముగాన నిష్కామునకవి పోవునుగాన ముక్తి యగునని భావము.

వేదముల పఠించుటవల్ల మేధవల్ల
అధికశాస్త్ర పాఠమువల్ల నట్టియాత్మ
పొందరానిది, యెవఁడాత్మ పొందఁగోరు
వానికాత్మయె తనమేను ప్రకటపఱచు ॥

వివ:- లోకములో గృహాదులను నిర్మించువారు ఇతరములను అప్రధానముగఁ దలఁచి తమసర్వశక్తులు గృహాదినిర్మాణములో నుపయోగించి యట్టి గృహాదులను బొందునట్లు ఆత్మనుగోరువాడు పశుపుత్రధనాదులకుఁ బ్రాధాన్యము చూపక యాత్మదర్శనమునకే ప్రాధాన్యము చూపినచో ఆత్మదర్శనము బొందునని భావము.

నిరతము ప్రమాదపడువాఁడు నిఁకవిరక్తి-
హీనుడు నశక్తుఁడీయాత్మఁ గానలేరు

ఏతై రుపా యైర్యత తేయస్తు విద్వాంస స్త్యైష ఆత్మా విశతే బ్రహ్మధామ॥

ఈ యాత్మను బలహీనుఁడు పొందలేఁడు, లౌకిక పశుపుత్రాది విషయ సంగనిమిత్తమైన ప్రమాదమువల్లను విరక్తిలేని తపస్సువల్లను ఈ యాత్మ దొరకదు. బలము అప్రమాదము విరక్తిమొదలగునుపాయములచేఁ బ్రయత్నించు విద్వాంసుని యాత్మయె బ్రహ్మపదమును బ్రవేశించును.

సంప్రాప్యైన మృషయో జ్ఞాన తృప్తాః కృతాత్మానో వీతరాగాః ప్రశాంతాః
తే సర్వగం సర్వతః ప్రాప్యధీరా యుక్తాత్మానః సర్వమేవాఽఽవిశంతి॥

ఈ యాత్మను బొంది ఋషులు జ్ఞానముచే తృప్తులై పరమాత్మ స్వరూపమును బొందినవారై వీతరాగులై నిర్మలాత్ములై ధీరులై స్థిరాత్ములై విశ్వమును బొందిన యాత్మను అంతటఁబొంది చివర విశ్వమునే ప్రవేశింతురు.

వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థాః, సంన్యాసయోగాద్యతయః శుద్ధసత్త్వాః
తే బ్రహ్మలోకేషు పరాంతకాలే, పరామృతాః పరిముచ్యంతి సర్వే ॥

వేదాంత విజ్ఞానమునకుఁ బ్రయోజనమైన పరమాత్మనుగూర్చి నిశ్చయముగాఁ దెలిసికొన్నట్టియు సంన్యాసయోగమువల్ల శుద్ధమైన స్వభావము గల్గినట్టియు నగు నాయతులందఱు జీవించియుండఁగనె బ్రహ్మస్వరూపులై దేహత్యాగ కాలమందు బ్రహ్మలోకములందు ముక్తులై యుందురు.

గతాః కలాః పంచదశ ప్రతిష్ఠా, దేవాశ్చ సర్వే ప్రతిదేవతాసు
కర్మాణి విజ్ఞాన మయశ్చ ఆత్మా పరేఽవ్యయే సర్వ ఏకీభవంతి ॥

ప్రాణాదులైన పదునైదు కళలు తమ మూలకారణములను బొందును. సర్వేంద్రియములు తమ యధిదేవతలైన సూర్యాదులందుఁ జేరును. కర్మలు విజ్ఞానమయమైన జీవాత్మయును అన్నియు అవ్యయమైన పరబ్రహ్మమందేకీభవించును. (కన్నులు సూర్యునియందు, చెవులు దిక్కులను, ముక్కులు అశ్వినీ దేవతలను వాక్కు అగ్నిని, త్వక్కు వాయువును జేరును).

యథానద్యః స్యందమానాః సముద్రేఽస్తంగచ్ఛంతి నామరూపే విహాయ
తథా విద్వాన్నామరూపాద్విముక్తః, పరాత్పరం పురుష ముపైతిదివ్యం

నదులు ప్రవహించుచు సముద్రమందెట్లు నామరూపములను విడిచి గలిసిపోవుచున్నవో యట్లే విద్వాసుఁడు నామరూపములను విడిచి పరాత్పరుఁడైన పురుషుని గలియును.

సయోహవై తత్పరమం బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి

అప్రమాదా ద్యుపాయంబు లలరుబుధుని
యాత్మయే ప్రవేశించు బ్రహ్మలయంబు ॥

వివ:– అప్రమాదాద్యుపాయములు= ప్రమాదపడకుండుట, విరక్తి, శక్తి మొదలగు నుపాయములు.

దీనిఁబొంది ఋషులు జ్ఞానతృప్తులగుచు
స్వస్థులై వీతరాగులై శాంతులగుచు
విహిత ధృతులై స్థిరాత్ములై విశ్వమొందు
నాత్మనంతటఁగని విశ్వమై చరింత్రు ॥

వివ:– కుండపగిలిపోఁగా కుండలోని యాకాశము సమస్తాకాశమున గలిసిపోయినట్లు విశ్వమునఁ గలిసిపోదురని భావము.

పూర్ణవేదాంత విజ్ఞానమున లభించు
నాత్మయెడ నిశ్చితులయి సంన్యాసయుక్తి
యతులు శుద్ధసత్త్వులయి బ్రహ్మస్వరూపు
లగుచు ముక్తులయ్యెదరు దేహాంతవేళ॥

అపుడు పదునేన్కళలు స్వాశ్రయములఁ జెందు
స్వాధి దేవతలను నింద్రియములు చేరు
అంత విజ్ఞానరూప జీవాత్మ దాని
కర్మలును బరబ్రహ్మనైక్యంబు చెందు॥

వివ:- జలము మొదలైన యాధారములు తీసివేయఁగా సూర్యాది ప్రతిబింబములు సూర్యునందు ఏకీభవించునట్లు పరబ్రహ్మలో జీవాత్మ ఏకత్వము చెందునని భావము.

నదులు ప్రవహించుచు స్వరూపనామములను
విడిచియెటు సముద్రంబులోఁ గలిసిపోవు
అటులె బుధుఁడు స్వనామరూపాది విడిచి
పూర్ణదివ్యఁబరాత్పరుఁ బురుషుఁగలియు॥

బ్రహ్మము నెఱుంగువాఁడు బ్రహ్మంబెయెగును
వానికులముఁబుట్టఁ డబ్రహ్మవేత్త

నాఽస్యాఽబ్రహ్మవిత్కులే భవతి, తరతిశోకం తరతి
పాప్మానం గుహాగ్రంథిభ్యో విముక్తోఽమృతో భవతి॥

ఎవఁడా పరబ్రహ్మను దెలిసికొనునో వాఁడు బ్రహ్మమె యగును. ఇతని కులమందు బ్రహ్మవేత్తకానివాఁడు పుట్టఁడు. వాఁడు శోకమును దాటును పాపమును దాటును. హృదయ గృహయందలి ముడులనుండి విముక్తుఁడై యమృతుఁడగును.

తదే తదృచాఽభ్యుక్తం క్రియావంతః శ్రోత్రియాబ్రహ్మనిష్ఠాః
స్వయం జుహ్వత ఏకర్షిం శ్రద్ధయంతః తేషామేవైతాం
బ్రహ్మవిద్యాం వదేత శిరోవ్రతం విధివ ద్యైస్తుచీర్ణం॥

ఎవరు పూర్వమందుఁ జెప్పఁబడిన క్రియల నాచరింతురో ఎవరు వేదజ్ఞులో బ్రహ్మనిష్ఠులో ఎవరు శ్రద్ధగలవారై ఏకర్షియను పేరుగల యగ్నిని స్వయముగా హోమముచేయుదురో ఎవరు యథావిధిగా అగ్నిని శిరస్సునఁ దాల్చువ్రతమును జేయుదురో వారికే యీ బ్రహ్మవిద్యను జెప్పవలయును. ఇది ఋక్కుచేఁ జెప్పఁబడినది.

తదేతత్ సత్యమృషి రంగిరాః పురోవాచ, నైతదచీర్ణ
వ్రతోఽధీతే, నమః పరమ ఋషిభ్యోనమః పరమ ఋషిభ్యః

ఈ సత్యస్వరూపుఁడైన పురుషునిగూర్చి యంగిరుఁడను ఋషి శౌనకునకుఁజెప్పెను. దీనిని వ్రతము చేయనివాఁడు చదువఁడు. బ్రహ్మ మొదలుగా ఈవిద్యచెప్పిన పరమ ఋషులకు నమస్కారము పరమఋషులకు నమసారము.

శాంతి మంత్రః
(చూ. ఉపనిషత్తు మొదట)

ఇతి

ద్వితీయ ముండకే ద్వితీయః ఖండః
ముండకోపనిషత్ సమాప్తా

వాఁడుశోకముదాటుఁ బాపమును దాటు
స్వాంత బంధంబులన్ దెంచియమృతుఁడగును॥

వివ:- బ్రహ్మవేత్త బ్రహ్మయగునని చెప్పుటచే సర్వజగములు బ్రహ్మమెగాన బ్రహ్మముకంటె వేఱువస్తువులు లేనవుడి కఁదనకు దేనివల్ల నుభయము గలుగదని భావము.

ఆచరణగల్గి, శ్రోత్రియులయి బ్రహ్మనిష్ఠులగుచు
ఏకఋషి నామకాగ్నిని నెదశ్రద్ధఁ దామెదాల్చి
శాస్త్రగతి నగ్నిఁదలఁదాల్పఁ జనుశిరోవ్రతమొనర్చు
వారికే బ్రహ్మవిద్య చెప్పవలె వేదోక్తమిద్ది॥

వివ:- అనర్హులయిన వారికిఁ జెప్పినను ఉపయోగము లేదుగాన అర్హులయిన వారికే యీవిద్య చెప్పవలయునని భావము.

సత్యమక్షరమగు, దీని శౌనకునకు
అంగిరుఁడు చెప్పెమును; వ్రతమాచరింప
సతఁడుదీనిఁ జదువఁడు, మహర్షులకిదె
వందనము మహర్షులకిదె వందనంబు॥

వివ:- బ్రహ్మమొదలుకొని వరుసగా ఈవిద్యను బోధించిన మహర్షులకు నమస్కారము అని భావము.

శాంతి మంత్రము
(చూ. ఉపనిషత్తు మొదట

ఇది

శ్రీ చర్ల నారాయణ శాస్త్రి జనకగురు కరుణాలబ్ధ విద్యుఁడును వెంకమాంబా పుత్రుఁడునగు గణపతిశాస్త్రిచేఁ దెనిఁగింపఁబడిన మూఁడవముండకమున రెండవఖండము.

ముండకోపనిషత్తు సమాప్తము

ఉపనిషత్సుధా

మాండూక్యోపనిషత్

(అథర్వవేదాతర్గతా)

శాంతిమంత్రః

ఓమ్

భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః, భద్రం పశ్యేమాక్షభి
ర్యజత్రాః స్థిరై రంగై స్తుష్టువాంసస నూభిః వ్యశేమదేవహితం యదాయుః॥

దేవతలమగుచు మేము చెవులచే శుభము విందుముగాక, యజ్ఞశీలురమైన మేము కన్నులచే శుభమును జూతుముగాక, స్థిరమైన యంగంబులతో శరీరములనెడి మంత్రములతో మిమ్మ స్తుతించుచు దేవులు ప్రసాదించిన దీర్ఘాయువును బొందుదుముగాక.

స్వస్తిన ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తినః పూషా విశ్వవేదాః
స్వస్తిన స్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తినో బృహస్పతిర్దధాతు॥

బృహస్పతి మొదలగు పెద్దలయొద్ద వినెడి యింద్రుఁడు మాకు శుభములు గలుగఁ జేయుఁగాక, సర్వమును దెలిసిన సూర్యుఁడు మాకు శుభమిచ్చుఁగాక, అహింసాపాలకుఁడైన గరుత్మంతుఁడు మాకు శుభమిచ్చుఁగాక, బృహస్పతి మాకు శుభమిచ్చుగాక.

ఓమ్

శాంతిః శాంతిః శాంతిః

ఉపనిషత్సుధ

మాండూక్యోపనిషత్తు

(అథర్వ వేదములోనిది)

శాంతిమంత్రము. దండకము

ఓమ్

చెవులచే భద్రముల్ విందు మాదైవభావంబుఁ బొందుచున్
గండ్లతో భద్రముల్ చూతు మాయజ్ఞశీలంబుతో
నిశ్చలంబైన యంగంబులన్ దేహమంత్రాలతో
స్తోత్రముల్ చేతు మెల్లప్డు
దేవుల్ ప్రసాదించు దీర్ఘాయువుల్
గల్గుతన్ మాకిలన్॥

మాకున్ శుభంబిచ్చుతన్ బెద్దలన్ భక్తినాలించు
నింద్రుండు మాకున్ శుభంబిచ్చుతన్ సర్వవేదుండు
సూర్యుండు, మాకున్ అహింసాపథుండౌ గరుత్మంతుఁ
డిచ్చున్ శుభంబుల్ సురాచార్యుఁ
డిచ్చున్ శుభంబుల్ సదా.

ఓమ్

శ్శాంతి శాంతి శ్శాంతిః

ఓమిత్యే తదక్షర, మిదం సర్వం తస్యోపవ్యాఖ్యానం, భూతంభవద్భవిష్యదితి సర్వమోంకార ఏవ, యచ్చాన్యత్త్రి కాలాతీతం తదప్యోంకార ఏవ॥

ఓం అనునది యక్షరబ్రహ్మము. ఇదియంతయు దానికి వ్యాఖ్యానము, భూత వర్తమాన భవిష్యత్కాలములు అంతయు ఓంకారమె, త్రికాలములకు అతీంచియున్నది కూడ ఓంకారమె.

సర్వం హ్యేతద్బ్రహ్మ అయమాత్మా బ్రహ్మ
సోఽయమాత్మా చతుష్పాత్॥

ఇదియంతయు బృహత్స్వరూపమైన బ్రహ్మమె, ఇదియంతయు సర్వత్ర వ్యాపించిన యాత్మయె, ఈ యాత్మనాలుగు పాదములుగలది.

జాగరితస్థానో. బహిః ప్రజ్ఞః, సప్తాంగ, ఏకోనవింశతి
ముఖః, స్థూలభుగ్, వైశ్వానరః ప్రథమః పాదః

జాగ్రదవస్థయె (మెల్కువయె) స్థానముగాఁ గలిగినట్టియు, బాహ్య ప్రపంచవిషయకమైన ప్రజ్ఞ కలిగినట్టియు, (1) ద్యులోకమనెడి శిరసు, (2) సూర్యుఁడనెడికన్ను (3) వాయువనెడి ప్రాణము (4) ఆకాశమనెడి మధ్య భాగము (5) నీరనెడిమూత్రము (6) భూమియనెడికాళ్లు (7) ఆహవనీయాగ్ని యనెడి ముఖము అనునేడు అంగములు గలిగినట్టియు, చర్మము, కన్ను, చెవి, నాలుక, ముక్కు, వాక్కు, చేతులు, కాళ్లు, మలద్వారము, మర్మేంద్రియము, ప్రాణము, అపానము, వ్యానము ఉదానము, సమానము, మనసు, బుద్ధి, చిత్తము అహంకారము, అను నీ పందొమ్మిది ముఖములుగల, స్థూలమగు శబ్దాది విషయముల ననుభవించునట్టి వైశ్వానరుఁడు మొదటిపాదము.

స్వప్నస్థానోఽన్తః ప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతిముఖః
ప్రవివిక్తభుక్ తైజసో ద్వితీయః పాదః ॥

స్వప్నమె స్థానముగాఁ గలిగినట్టియు బహిరింద్రియాపేక్ష లేకుండఁ గేవల మానసికమగు ప్రజ్ఞకలిగినట్టియు, ఏడు అవయములు గలిగి పందొమ్మిది ముఖములు గలిగినట్టియు లోని సూక్ష్మవిషయములను అనుభవించు తైజసుఁడు రెండవపాదము.

ఓ మనునదక్షర బ్రహ్మ, ఓమనియెడి
దాని కీవిశ్వమెల్ల వ్యాఖ్యాన మగును
భూతవర్తమాన భవిష్యము లును ఓమె
ఇతరమగు త్రికాలా తీత మెల్లఓ మె॥

వివ:- మండూక మహర్షిచే నీయుపనిషత్తు దర్శింపఁబడినదిగాన మాండూక్యోపనిషత్తు అని పేరుగలిగినది.

ఈయవి యంతయు బ్రహ్మమె
ఈయాత్మయుఁగూడ బ్రహ్మమే యయివలఱున్
ఈయాత్మ రూపబ్రహ్మకు
నేయెడఁ బాదములు నాలుగెసంగుచు నుండున్॥

జాగ్రతయె స్థానమై బాహ్యజగతిఁ బ్రజ్ఞ
కలిగి, యవయవములు నేడుకలిగి, పదియుఁ
దొమ్మిది ముఖంబులలరారు స్థూలవిషయ
భోక్త వైశ్వానరుఁడు దానిమొదటి పదము॥

వివ:- బ్రహ్మమును బొందించునదిగాన పాదములు అనివ్యుత్పత్తి. బ్రహ్మము మెల్కొనయందు ఆయాయవయవములను ధరించి విషయము ననుభవించుట ఇందు వర్ణించి చెప్పఁబడెను. ద్యులోకాదులు ఏడును శీర్షాదులుగను జ్ఞానకర్మేంద్రియ మనోబుద్ధి చిత్తాహంకారములు పందొమ్మిది ముఖంబులుగ ఇందు ఆరోపింప బడెను. విశ్వనరులను వివిధముగ నడుపువాఁడు అనిగాని విశ్వస్వరూపము గల నరుఁడు అనిగాని వైశ్వానరపదమునకు వ్యుత్పత్తి.

స్వాప్నిక స్థాన మాంతర ప్రజ్ఞకలిగి
యవయవములేడు పందొమ్మిదగు ముఖంబు
లలరిసూక్ష్మ వాసనలను ననుభవించు
తైజసుఁడిల ద్వితీయ పాదముగ వఱలు॥

వివ:- స్వప్నము లోని సూక్ష్మ విషయముల ననుభవించునీశ్వరుని తేజస్స్వరూపము తైజసుఁడను పేరుతో రెండవపాదముగఁ గల్పింపఁ బడెనని తెలియునది.

యత్రసుప్తో నకంచన కామంకామయతే నకంచన స్వప్నం
పశ్యతి తత్సుషుప్తం। సషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞాన ఘన
ఏవాఽఽనందమ యోహ్యానదభుక్ చేతో ముఖఃప్రాజ్ఞస్తృతీయః పాదః॥

ఏ యవస్థలో నిద్రించినవాఁడై ఏకోంకను గోరఁడో ఏస్వప్నమును జూడఁడో అది సుషుప్తావస్థయనఁబడును. అట్టి సుషుప్తావస్థ కలిగినవాఁడై జాగ్రత్స్వప్నావస్థలందు అనుభవించిన సర్వప్రపంచమును ఏకరూపముగ బొందినవాఁడై వివిధ విషయ విజ్ఞానములు ఘనీభావము పొందినవాఁడై మనస్సే ద్వారముగల ప్రాజ్ఞుఁడు మూఁడవపాదము.

ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽంతర్యా మ్యేష
యోని స్సర్వస్య ప్రభవాప్యయౌ హి భూతానాం॥

తనస్వరూపమగు చైతన్యమందున్న యితఁడు అన్నింటికిఁ ప్రభువు. ఇతఁడు అన్నిదెలిసినవాఁడు, ఇతఁడు అన్నిటిలోపల నున్నవాఁడు, ఇతఁడన్నిటికి మూలకారణము ఇతఁడు సమస్తప్రాణులకు ఉత్పత్తి ప్రళయములైన వాఁడు.

నాంతః ప్రజ్ఞంన బహిష్ప్రజ్ఞంనో భయతః ప్రజ్ఞంన ప్రజ్ఞానఘనం
న ప్రజ్ఞంనాఽప్రజ్ఞం। అదృష్ట మవ్యవహార్య మగ్రాహ్యమలక్షణ
మచింత్య మవ్యపదేశ్యమే కాత్మ్యప్రత్యయసారం ప్రపంచోపశమం
శాంతం శివ మద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మాస విజ్ఞేయః॥

ఆంతర ప్రజ్ఞకలది గానిదియు బాహ్యవిషయక ప్రజ్ఞకలది గానిదియు జాగత్స్వప్నములమధ్య యవస్థగలదిగానిదియు, ప్రజ్ఞానముచే ఘనీభావము చెందినది గానిదియు, విభిన్న సమస్త జ్ఞానములు గలది గానిదియు, అచేతనముగానిది, కంటిచేఁజూడరానిదియు, వ్యవహారమున కతీతించినదియు ఇంద్రియములచే గ్రంపరానిదియు, ఇట్టిదని లక్షణము చెప్పరానిదియు, ఊహింపరానిదియు జాగ్రదాద్యవస్థలందు ఈ యాత్మయొకటే యున్నదను ప్రత్యయమే తురీయమును దెలిసికొనుటలోఁ ప్రమాణముగాఁ గలదియు, జాగ్రదాది ప్రపంచము లేనిదియు. శాంతమైనదియు, శుభమైనదియు, అద్వైతమైనదియునగు దానిని నాల్గవపాదమునుగా దలఁచుచున్నారు, అదేయాత్మ. అదే విశేషముగాఁ దెలిసికొనఁదగినది.

ఎందునిదురించి యెదిగోరకెట్టి స్వప్నంబుగనని
యాస్థితి సుషుప్త; మందైక్య మంది ప్రజ్ఞానములును
అటుపనీ భావమెగన, నానందమయ మయిమోద
మనుభవింప చిత్తముఖమౌ ప్రాజ్ఞుఁడు మూఁడవదగు

కోకలు స్వప్నములు లేకజ్ఞానములు ఘనీభావరూపమొంది యానంద మయమై యింకనే యవయవములులేక కేవల చిత్తద్వారమున నిద్రలో ఆనంద మగనుంటినని తృప్తి ననుభవించు నీశ్వరుని రూపము ప్రాజ్ఞుఁడు అనుపేరుతో విశేష ప్రజ్ఞగలవాఁడని వ్యుత్పత్తి నిబట్టి మూడవపాదముగాఁ గల్పింపఁబడెను.

ఈతఁడే సర్వేశుఁడు
నీతఁడె యంతర్నియంత నిఖిలజ్ఞుండున్
ఈతండె సర్వయోనియు
నీతఁడె ప్రాణులకు జన్మమృత్యులు గూర్చున్॥

వివ:- సర్వహృదయ నియంతయైన యా నందరూపమె ఈశ్వరుఁడని భావము.

అంతః ప్రజ్ఞమును బాహ్యప్రజ్ఞమును గాక
స్వప్నజాగ్రన్మధ్య పదముగాక
ప్రజ్ఞాన ఘనమును ప్రజ్ఞము నప్రజ్ఞ
మనుగాక, కంటిచేఁ గనఁగరాక
వ్యవహరింపఁగరాక బుద్ధి గ్రహింపఁగరాక
యిట్టిదియని నిర్వచింపరాక
భావవీధిని నెట్లు భావింపఁగారాక
యెవ్విధిని వ్యపదేశింపరాక
సర్వమై కాత్మ్యమౌ జ్ఞాన సారమగుచు
తగఁ బ్రపంచో పశమము నద్వైత మగుచు
శాంతము శివమౌ నాల్గవ చరణ మంత్రు
ఆత్మయదె, బాగుగ నెఱుంగ నగునదదియె॥

వివ:- ఇందు సర్వస్థితులను అతీతించిన నామరూపాదులులేని పరమేశ్వరుని సమష్టిరూపమైన పరమార్థ స్వరూపము నిరూపింపఁబడెను.

సో౽యమాత్మా౽ధ్యక్షర మోంకారో౽ధి మాత్రం
పాదామాత్రా మాత్రాశ్చపాదా అకార ఉకారో మకార ఇతి॥

ఆయాయాత్మ "ఓమ్" అను నక్షరమునుబట్టి వర్ణింపఁబడుచున్నది. ఆ యోకారము మాత్రలనుబట్టి వర్ణింపఁబడుచున్నది ఇదివఱకోఁ జెప్పిన పాదములే మాత్రలు. అ ఉ మ్ అను మాత్రలే పాదములు.

జాగరితస్థానో వైశ్వానరో౽కారః ప్రథమా మాత్రా
ఆప్తేరాది మత్త్వాద్వా౽౽ప్నోతి హవై సర్వాన్‌కామా నాదిశ్చ
భవతి య ఏవం వేద ॥

జాగ్రదవస్థయె స్థానముగాఁ గల వైశ్వానరుఁడె ఓంకారములోని మొదటి మాత్రయైన అకారము. అది అన్నిటియందు వ్యాపించి యుండుటవల్లఁ గాని అక్షరములలో మొదటి దగుటవలనఁగాని వైశ్వానరుని వంటిది. ఎవఁడిట్లు తెలిసికొనునో వాఁడు సర్వకాలములను బొందును. గొప్పవారిలో మొదటి వాఁడును నగును. ఆప్నోతీతి అఅనివుత్పత్తి.

స్వప్నస్థానస్తైజస ఉకారో ద్వితీయామాత్రా
ఉత్కర్షత్వా దుభత్వాద్వోత్కర్షతి హవై జ్ఞానసంతతిం
సమానశ్చ భవతి నాస్యా౽బ్రహ్మవిత్కులే భవతియ ఏవం వేద॥

స్వప్నమె స్థానముగాఁ గల తైజసుఁడె "ఓం" లోని రెండవమాత్ర యైన ఉపకారము అది అన్నింటికిఁబైని ఉండుటవల్లగాని అ మ్ లకు మధ్యగ నుండుటవల్లను గాని, వైశ్వానర ప్రాజ్ఞులకు మధ్యగానున్న తైజసుని వంటిది. దీనినిఁ దెలిసినవాఁడు విజ్ఞాన సంతతిని వర్ధిల్లఁ జేయును. శత్రుమిత్రులందు సమానుఁడగును. ఇతనికులమున బ్రహ్మవేత్తగానివాఁడు పుట్టఁడు. ఉత్కర్ష తీతి ఉ అని వ్యుత్పత్తి.

సుషుప్తస్థానః ప్రాజ్ఞోమ కార స్తృతీయా మాత్రా మితే రపీతేర్వా
మినోతిహ వా ఇదం సర్వమపీతిశ్చ భవతి య ఏవం వేద॥

సుషుప్త్యవస్థ స్థానముగాఁ గల ప్రాజ్ఞుండే ఓంలోని మూఁడవమాత్రయైన మకారము. అది అకార ఉకారములను గొలత కొలుచుటవల్లనుగాను అకార ఉకారనాదములను తనలో లయింపఁ జేయుటవల్లగాని ప్రాజ్ఞునివంటిదగును. దానిని దెలిసినవాఁడు దానినంతను కొలుచును తెలిసినవాడు జగత్కారణాత్మ యు నగును.

అట్టి యాత్మ ఓమనియెడి యక్షరమున
వర్ణ్యమగు; నదిమాత్రలcబరగు, మాత్ర
లాత్మపాదcబులె, అకారమును ఉకార
మను మకార మన్నవె పాదములగ నొప్పు॥

వివ:- ఇదివఱలో ఆత్మకుcజెప్పcబడిన పాదములే ఓములోని మాత్రలుగc బడెను.

అల్ల ఓమ్‌లోని తొలిమాత్రయగు అకారము సమస్త
వాక్కులన్ వ్యాప్తమైయుంట, వర్ణాలకాదియగుట
జాగ్రతయె స్థానమైన వైశ్వానరుండగును; నిట్లు
గనెడువాcడు కోర్కెల నెల్లcగని యగ్రగణ్యుcడగును॥

ఓమ్‌లో అఉమ్ అను మూcడు మాత్రలు జాగ్రత్స్వప్న సుషుప్తులుమూcడిటిగను ఆరోపింపcబడుచున్నవి. అకారము పుట్టుకకు స్థానమైన కంఠము అన్ని వాక్కులకు ఆధారముగాన కంఠమునc బుట్టిన అఅన్నివాక్కుల వ్యాపించినదని తెలియవలెను. 'అకారోవై సర్వావాక్' అన్నివాక్కులు అకారమె అనిశ్రుతి అ అవస్థలలోవలె మాత్రలలో ఆ మొదటిది.

ఓములోని రెండవమాత్ర ఉ ఇది యుత్తమమువోలె
నుంట మూcడుమాత్రల మధ్యనుంట స్వప్నంపుcదైజ
సమగు. దీనినెఱుcగువాcడు జ్ఞానప్రదుcడగు; నెల్ల
యెడ సముcడగుc, బుట్టcడితనియింట నబ్రహ్మవేత్త॥

అఉమ్ లలో అకారముకంటె ఉత్తమముగా నున్నదియు ఆ అఉమ్ లలో మధ్యనున్నది ఉ. తైజసుcడు వైశ్వానర ప్రాజ్ఞులలో వైశ్వానరుని కంటెc బైనున్నవాcడు మధ్యవాcడును. కాన ఉకారమునకు తైజసునితో సామ్యము.

ఓమ్‌లోని మూcడవ మాత్రయౌ మకారంబు విశ్వ
తైజస ల కొలcతవల్లcదనలో అకారమును ఉ
కారములయింపc జేయుటన్‌గాని ప్రాజ్ఞుంబె యగును
దానిcగను మర్త్యుcడిది యెల్లcదెలిసిలోకైక్యమొందు॥

అఉలతో మొదలుపెట్టcబడి మ్‌తో ఓమ్ ముగియుచున్నది. కాన అది అఉలను గొలుచుచున్నది. జాగ్రదవస్థ స్వప్నావస్థలుని ద్రావస్థలో లీనమగుచున్నట్లు అఉలు ధ్వనులు మ్‌లోనేకమగుచున్నవిగాన ప్రాజ్ఞునితో పోలిక అభిప్రాయము.

అమాత్రశ్చతుర్థోఽవ్యవహార్యః ప్రపంచో పశమః శివోఽద్వైతః
ఏవ మోంకార ఆత్మైవ సంవిశత్యాత్మనాఽఽత్మానం య ఏవం వేద ॥

ఇంక నాల్గవదియైన ఓంకారము మాత్రలులేనిది నామరూపాది రూప వాఙ్మనస్సులుక్షీణించుటచే ఇట్టిదని వ్యవహరింపరానిది, బాహ్యప్రపంచ భేదము శాంతిపొందినది, శుభమైనది యద్వైతమైనది. ఇది యాత్మయే. దానినిదెలిసిన వాఁడు ఆత్మతో ఆత్మను బ్రవేశించును.

శాంతి మంత్రః
(చూ. ఉపనిషత్తు మొదట)
ఇతి
మాండుక్యోపనిషత్ సమాప్తా

నాల్గవది యెట్టి మాత్రల నరయరాక
వ్యవహరింపఁగరాక ప్రపంచ శాంత
మైశివమయి యద్వైతమే యయినటమె
ఆత్మ; తద్విదుఁడాత్మతో నాత్మఁజొచ్చు॥

భ్రాంతిపోయి యిదిపాముకాదు త్రాడుఅని తెలిసినవాఁడు దుఃఖమును వలె ఇది ప్రపంచముగాదు ఆత్మయే అని తెలిసినవాఁడు జరామరణములను దాటి ఆనందబ్రహ్మను బ్రవేశించును.

శాంతిమంత్రము
(చూ. మొదట)
ఇది

శ్రీ చర్ల నారాయణ శాస్త్రి జనకగురు ప్రాప్త విద్యుఁడును వెకమాంబాపుత్రుఁడునగు గణపతి శాస్త్రిచే ననువదింపబడిన
మాండూక్యోపనిషత్తు
సమాప్తము.

ఉపనిషత్సుధా

తైత్తిరీయోపనిషత్

(కృష్ణ యజుర్వేదాంతర్గతా)

శిక్షావల్లీ. ప్రథమోనువాకః

శాంతి మంత్రః

ఓం శం నో మిత్రః, శం వరుణః, శంనో భవత్వర్యమా
శం న ఇంద్రో బృహస్పతిః, శంనో విష్ణు రురుక్రమః॥

సూర్యుఁడు మాకు శుభమిచ్చుగాక వరుణుడు శుభమిచ్చుఁగాక మాకు అర్యముఁడు శుభమిచ్చుఁగాక, ఇంద్రుఁడు బృహస్పతి మాకు శుభమిత్తురుగాక. విశాలమైన పదములుగల విష్ణువు మాకు శుభమిచ్చుగాక.

నమోబ్రహ్మణే, నమస్తేవాయో, త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి
త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మవదిష్యామి, ఋతం వదిష్యామి
సత్యంవదిష్యామి, తన్మామవతు,
తద్వక్తారమవతు, అవతుమాం అవతువక్తారం

బ్రహ్మమునకు నమస్కారము. వాయువా నీకునమస్కారము. నీవే ప్రత్యక్షమైన బ్రహ్మవు, నిన్నే ప్రత్యక్ష బ్రహ్మముగాఁ జెప్పెదను శాస్త్రవిహితమైన దానిని పలికెదను, త్రికరణశుద్ధమైన సత్యమును పలికెదను అది నన్ను రక్షించుఁగాక, చెప్పువానిని రక్షించుగాక నన్ను రక్షించుఁగాక చెప్పువానిని రక్షించుఁగాక.

ఓం శాంతిః శాంతి శ్శాంతిః

ఉపనిషత్సుధ

తైత్తిరీ యోపనిషత్తు

(కృష్ణయజుర్వేదములోనిది)

శిక్షావల్లి మొదటి యనువాకము.

శాంతి మంత్రము విజయభద్రవృత్తము

శుభమిడుత రవిమాకు శుభమిడుత వరుణుండు
శుభమిడుత అర్యముఁడు శుభమిడుత ఇంద్రుండు
శుభమిడుత బృహస్పతి శుభమిడుత మాకెపుడు
విభువై విశాలముగ విహరించు విష్ణువును॥

సూర్యుఁడు ప్రాణవృత్తికిని పగటికిన్ని, వరుణుఁడు అపానవృత్తికి రాత్రికిని అర్యముఁడు కంటికి, ఇంద్రుఁడు బలమునకు, బహస్పతివాక్కునకు బుద్ధికి, విష్ణువు పాదములకు అధిదేవతలు, వీరి ప్రార్థనలవల్లన సర్వశక్తులు గలుగునని భావము.

బ్రహ్మమునకు నమస్సులు; వాయువా నీకునమసు
నీవె ప్రత్యక్ష బ్రహ్మవు, నిన్నెప్రత్యక్ష బ్రహ్మ
మనెదను; యథావిధి వచించెదను సత్యమునె వచింతు
అదియెనను గురున్ బ్రోచుతమదెనన్ను గురునిబ్రోచు॥

ఓమ్

శాంతి శాంతి శాంతి.

ఇది

మొదటియనువాకము.

ద్వితీయో ఽనువాకః

శీక్షాం వ్యాఖ్యాస్యామః । వర్ణః స్వరః, మాత్రాబలం సామసంతానః, ఇత్యుక్తః శీక్షాధ్యాయః॥

ఇందు వర్ణాదుల శిక్షణమును వ్యాఖ్యానింతుము, అకారాదులు వర్ణములు ఉదాత్తానుదాత్త స్వరితములు, హ్రస్వాదులు మాత్రలు వర్ణాద్యుచ్చారణ ప్రయత్నము బలము. మధ్యమముగా సమముగవర్ణముల నుచ్చరించుట సామము కలిపి యుచ్చరించుట సంతతి అనఁగా సంహిత ఈ విధముగా శిక్షాధ్యాయము చెప్పఁబడినది.

ఇతి
ద్వితీయో ఽనువాకః

రెండవయనువాకము

అక్షరాదుల శిక్ష వ్యాఖ్యానింతుమిఁక; అకార ప్రభృతులక్షరము; లుదాత్త ప్రభృతుల్ స్వరములు, హ్రస్వ మాదిగలవి మాత్రలు; తత్ప్రయత్నంబు బలము; నాద సమతసామ; కల్పవచింపసంహిత, యిదియె శిక్ష॥

ఇది
రెండవయనువాకము.

అథ

తృతీయో ఽనువాకః

సహనౌ యశః సహనౌ బ్రహ్మవర్చసం, అథాతః
సంహితాయా ఉపనిషదం వ్యాఖ్యాస్యామః, పంచస్వధికరణేషు
అధిలోక మధిజ్యౌతిష మధివిద్య మధిప్రజ
మధ్యాత్మమ్. తా మహాసంహితా ఇత్యాచక్షతే,

మాకిద్దఱకు కీర్తికలుగుఁగాక మాకిద్దఱకు బ్రహ్మవర్చస్సు కలుగుఁగాక, ఇంకసంహితో పనిషత్తును అధికలోకము అధిజ్యౌతిషము అధి విద్యయు అధిప్రజము అను అయిదు అధికరణములలో వ్యాఖ్యానింతుము అవి మహాసంహితలని యందురు.

అథాధిలోకమ్ । పృథివీ పూర్వరూపమ్,
ద్యౌరుత్తరరూపమ్ ఆకాశః సంధిః, వాయుః సంధానమ్ ఇత్యధిలోకమ్॥

ఇంక అధి లోకమునుగూర్చి చెప్పఁబడుచున్నది, లోకములకు భూమి మొదటిరూపము దినము పైరూపము అంతరిక్షము వానిని గలుపుసంధి, గాలి వానిని కలుపునది. ఇది యధిలోకమునుగూర్చిన దర్శనము.

అథాధిజ్యౌతిషమ్, అగ్నిః పూర్వరూపమ్. ఆదిత్య
ఉత్తరరూపమ్. ఆపః సంధిః వైద్యుతః సంధానమ్. ఇత్యధిజ్యౌతిషమ్॥

ఇంక అది జ్యోతులను గూర్చిచెప్పఁబడు చున్నది జ్యోతులకు అగ్ని మొదటిరూపము సూర్యుఁడు పైరూపము, నీళ్లు వానిని గలుపుసంధి. మెఱపులె వానిని సంధాన పఱచునది. ఇది అధిజ్యౌతిషమును గూర్చిన దర్శనము.

అథాధివిద్యమ్, ఆచార్యః పూర్వరూపమ్, అంతేవా
స్యుత్తరరూపమ్, విద్యాసంధిః, ప్రవచనమ్ సంధానమ్. ఇత్యధివిద్యమ్॥

ఇంక అధి విద్యనుగూర్చి చెప్పఁబడుచున్నది. గురువు మొదటి రూపము శిష్యుఁడు తరువాతిరూపము, ఇద్దఱను గలుపుసంధి విద్య, విద్యను ప్రవచించుట సంధానము. ఇది విద్యనుగూర్చిన దర్శనము.

అథాధిప్రజమ్ మాతా పూర్వరూపమ్ పితోత్తరరూపమ్
ప్రజాసంధిః ప్రజననం సంధానమ్, ఇత్యధిప్రజమ్।

ఇంక సంతానముగూర్చి చెప్పఁబడుచున్నది, దానికి తల్లి మొదటి రూపము తండ్రి పైరూపము, సంతానము ఆయిద్దఱను గలుపు సంధి సంతానము కలుగుట సంధానము. ఇది యధి ప్రజనుగూర్చిన దర్శనము.

మూఁడవయనువాకము,

స్వచ్ఛయశము కల్గుతమాకు బ్రహ్మవర్చసము కలుఁగు
త; మధిలోక మధిజ్యోతిష మధివిద్యమధి ప్రజము
నవల నధ్యాత్మ మనునైదు నధికరణముల సంహి
తోపనిషదము వ్యాఖ్యచేతుము మహాసంహితలివె॥

సంహితోపనిషదము = సంహితలను గూర్చి దర్శనము. లోకములను జ్యోతిస్సులను గూర్చి విద్యనుగూర్చి సంతానమునుగూర్చి అధ్యాత్మమునుగూర్చి దర్శనము చెప్పఁబడును. ఇవి గొప్పదర్శనములుగాన మహాసంహితలనఁబడెను.

లోకదృష్టిఁగన్నడు నధిలోకంబు తెలుపఁబడును
భువనముదానికిఁ దొలిరూపు దినముపై రూపమగును
అంత - క్షము సంధి రెం డదిమిసంధానపఱచు
నదియె వాయువు, మఱియిదే యధిలోక వివరణంబు॥

ఇఁకనధి జ్యోతిషము వివరింపఁగాఁబడును. నగ్ని
దానితొలిరూపు; సూర్యుండు దానిపై రూపమగును
జలముసంధి; యవ్వానిని సంధాన పఱచుచుండు
నది మెఱపుఁ గాంతియిద యధిజ్యోతిష వివరణంబు॥

ఇంక నధి విద్యమిదె వివరింపఁగాఁ బడును గురువు
దాని తొలిరూపు; శిష్యుండు దాని పైరూపమగును
విద్యసంధి; యవ్వారెని విధిగసంధాన పఱచు
నదియె ప్రవచన మీయదియధి విద్య వివరణంబు॥

ఇఁక నధిప్రజమిదె వివరింపఁగాఁబడును; తల్లి
దానితొలిరూపు; తండ్రియెదానిపై రూపమగును
వారిసంధి సంతానము; వారిసంధాన పఱచు
నదియె ప్రజనన మీయది యధిప్రజావివరణంబు॥

అథాధ్యాత్మమ్. అధరాహనుః పూర్వరూపమ్. ఉత్తరా
హనురుత్తరరూపమ్ వాక్సంధిః, జిహ్వాసంధానమ్॥

ఇంక అధ్యాత్మముగూర్చి తెలుపఁబడుచున్నది. క్రిందిదవడదాని మొదటి రూపము పైదవడపైరూపము. వాక్కే రెంటికిసంధి. నాలుక సంధానపఱచు నది, ఇది యధ్యాత్మనుగూర్చిన దర్శనము.

ఇతీమా మహాసంహితాః, య ఏవ మేతా మహా
సంహితా వేద సంధీయతే ప్రజయా పశుభిః బ్రహ్మ
వర్చసే నాన్నాద్యేన సువర్గేణ లోకేన॥

ఇవి మహాసంహితలు, ఈ మహాసంహితలను ఇట్లు ఎవఁడు తెలిసి కొనునో (=ఉపాసించును) వాఁడు సంతానముతోను పశువులతోను అన్నాదుల తోను స్వర్గలోకముతోను తులతూగుచుండును.

ఇతి
తృతీయో ఽనువాకః

ఇంక నధ్యాత్మమిదె వివరింపఁగాఁబడును; క్రింది
దవడ తొలిరూపుమగును; పైదవడ పైరూపమగును
వాక్కువానికి సంధియౌ; వానిసంధాన పఱచు
నదియెనాలుక; యీయదే యధ్యాత్మ వివరణంబు॥

ఇవి మహాసంహితల టందు; రిట్టిరీతి
నీ మహాసంహితల నుపాసింతురెవరు
వారు పుత్రులఁబశువుల బ్రహ్మవర్చ
సమును నన్నాదికమును స్వర్గమును గాంత్రు॥

ఇది
మూఁడవయనువాకము.

అథ

చతుర్థో ఽనువాకః

యశ్ఛందసా మృషభో విశ్వరూపః, ఛందోభ్యోఽధ్యమృతాత్సంబభూవ
సమేంద్రో మేధయాస్పృణోతు, అమృతస్య దేవ ధారణో భూయాసం॥

ఏది వేదములలో వృషభమువలె శ్రేష్ఠమై వేదములనుండి అమృతము నుండి (=ప్రజాపతినుండి) వ్యక్తమయ్యెనో అట్టియోంకారము సత్యకామములకు ఇంద్రుడైనన్నుఁ బ్రజ్ఞచే సంతోషపెట్టుఁగాక, ఓదేవా! నేను అమృతమైన బ్రహ్మ జ్ఞానమును ధరించువాఁడనగుదునుగాక.

శరీరం మే విచర్షణం, జిహ్వామే మధుమత్తమా,
కర్ణాభ్యాం భూరి విశ్రువం, బ్రహ్మణః కోశోఽసి మేధయాపిహితః
శ్రుతంమే గోపాయ

నా శరీరము సర్వకార్య సమర్థమగుఁగాక, నానాలుక మిగుల మధుర భాషిణియగుఁగాక, చెవులచే నెక్కువగ విందునుగాక, నీవు మేధచేఁగప్పఁబడిన బ్రహ్మకోశమవు నేను వినినయాత్మ జ్ఞానము రక్షింపుము.

ఆవహంతీతన్వానా కుర్వాణా ఽ చీరమాత్మనః వాసాంసిమమ
గావశ్చ అన్నపానేచ సర్వదా, తతోమేశ్రియమావహ
లోమశాం+పశుభిః సహస్వాహా

త్వరగా నాకు వస్త్రములను గోవులను అన్నపానములను ఎల్లపుడు రప్పించుచు వర్ధిల్లఁజేయుచుఁ బిదప నాకు మేకలు గొఱ్ఱెలు ఇతరపశులతోఁ గూడిన సిరినిగూర్చుము. నీకు హవ్యము అర్పింతుముగాక (ఇక్కడస్వాహా అన్నది హోమములు హోమముచేయు మంత్రము చివరను సూచించును)

ఆ మా యంతు బ్రహ్మచారిణః స్వాహా, వి మాయంతు బ్రహ్మచారిణః స్వాహా
ప్ర మా యంతు బ్రహ్మచారిణః స్వాహా, దమాయంతు బ్రహ్మచారిణః స్వాహా
శమాయంతు బ్రహ్మచారిణః స్వాహా॥

ఇం క

నాల్గవయనువాకము

శ్రుతులలో శ్రేష్ఠమై విశ్వరూపమై యుండెనేది
వేదములనుండి యజుసులో నేదిందు వ్యక్తమయ్యె
నాప్రణవ మీశుఁడై మేధ నాకిచ్చి ప్రీతియిడుత
నేనుదేవ! మోక్షముఁగూర్చు జ్ఞానమొందెదనుగాక॥

నాతనువు కార్యకరణ చణమగుత; నాదునాల్క-
కడుమధురముగఁబల్కుతఁ; గడుఁజెవుల్ వినెడుఁగాక
ప్రణవమా! మేధచేఁగప్పఁబడు బ్రహ్మకోశమీవు
నేను వినిపొందు జ్ఞానమున్ నిలిపి ప్రోచెదవుగాక॥

నాదుమేనికి వలువలు నన్నపానములుగోవు
లెపుడుఁగూర్చి వర్థిలఁజేసి యెంతొ శీఘ్రింబగూర్చి
పశుల గొఱ్ఱెల మేఁకలవర్ధిల్లు సిరినినిడుము
ప్రణవమా: నీకుహవ్యముల్ స్వాహాయొనర్తు మెపుడు॥

"బ్రహ్మచారులు ననుఁజేర వత్తురిగాక" స్వాహా
"బ్రహ్మచారులు వివిధేచ్ఛ వత్తురిగాక" స్వాహా
"బ్రహ్మచారు వెక్కువమంది వత్తురిగాక" స్వాహా
"బ్రహ్మచారుల్ శమదముల్లై వత్తురిగాక" స్వాహా

బ్రహ్మచారులు నన్నుఁగూర్చి వత్తురుగాక బ్రహ్మచారులు పశుస్వర్గ బ్రహ్మలోకాదివివిధ కాములై వత్తురుగాక బ్రహ్మచారులెక్కువగా వత్తురుగాక బ్రహ్మచారులు బాహ్యేంద్రియ నిగ్రహముగలవారై వత్తురుగాక బ్రహ్మచారులు అంతరింద్రియ నిగ్రహము గలవారై వత్తురుగాక. (స్వాహా అనుయున్న చోటనెల్ల ఆమంత్రములు పలికి స్వాహా అని హోమముచేయవలయును).

యశోజనేఽసాని స్వాహా, శ్రేయాన్ వస్యసోఽసానిస్వాహా
తంత్వాభగ ప్రవిశానిస్వాహా, సమా భగప్రవిశస్వాహా తస్మిన్ సహస్రశాఖే,
నివిభగాహం త్వయి మృజేస్వాహా.

యశస్సుగల జనములో యశోవంతుఁడనై యుందునుగాక ధనవంతుల కంటె శ్రేష్ఠుఁడనై యుందునుగాక భగవంతుఁడా! అట్టినిన్నుఁ జేరుదునుగాక, భగవంతుఁడా! నీవు నన్నుఁజేరుము భగవంతుఁడా! అనేక శాఖలుగల నీయెడ నాపాపమును నన్నుశోధింతును.

యథాపః ప్రవతాయంతి, యథామాసా అహర్జరం
ఏవం మాం బ్రహ్మచారిణః, ధాతరాయంతు సర్వతః స్వాహా॥

నీళ్లు పల్లముగానెట్లు వెళ్లుచున్నవో ఎట్లుమాసములు సంవత్సరమును బొందుచున్నవో యట్లు నన్నుఁగూర్చి బ్రహ్మచారులు ఓధాతా ' అన్నివైపుల నుండి వత్తురుగాక సాహా,

ప్రతివేశోఽసి

ప్ర మా భాహి ప్ర మా, పద్యస్వ

ఓధాతా, నీవు మా యిరుగుపొరుగువాఁడవు, నన్నుగూర్చి నాయాత్మను ప్రకాశింపఁజేయుము అందుకై వీడి నన్ను అనుగ్రహింపుము.

ఇతి

చతుర్థానువాకః

ఇవిగురు వాక్యములు. స్వాహాఅనియున్న చోటులనెల్ల ఆ మంత్రములు పలికి "స్వాహా" అనుచు హోమముచే యవలయునని భావము.

"యశసు గలవారిలో యశమందుదుఁగాక" స్వాహ
"అతిధనులకంటె శ్రేష్ఠుఁడ నయియుందుఁగాక" స్వాహ
"అనఘ! నేనిన్నుఁజేరుదు, ననునీవుచేరు" స్వాహ
"నీదువేలశాఖల నను శోధించుకొందు" స్వాహ॥

"నీరుపల్లంబునకు వేగఁజేరునట్లు
నెలలుసంవత్సరంబును గలియునట్లు
బ్రహ్మచారులు సర్వపార్శ్వములనుండి
నాకడకుధాత! వత్తురుగాక "స్వాహ"

ఈ నాల్గవయనువాకమందు మేధసిద్ధించుట కనువైన మంత్రములు చెప్పబడెను.

మాయిరుగు పొరుగిల్లు మసలుదీపు
మాకు నాయాత్మ ప్రకటింపుమమ్మఁగనుము
బ్రహ్మచారులు శాంతినెల్ల దరినుండి
నా కడకుధాత! వత్తురుగాక "స్వాహ"

ఇది

నాల్గవయనువాకము.

అథ

పంచమః అనువాకః

భూర్భువస్సువరితి వా ఏతా స్తిస్రో వ్యాహృతయః
తాసా ముహస్మైతాం చతుర్థీం మహాచమస్యః
ప్రవేదయతే మహ ఇతి । తద్బ్రహ్మ, స ఆత్మా
అంగా న్యన్యా దేవతాః॥

భూః భువః సువః అను నీమూఁడును వ్యాహృతులు, ఆవ్యాహృతులలో మహః అను నీ నాల్గవ వ్యాహృతిని మహాచమస్యుఁడను ఋషి దర్శించెను. మహః అను వ్యాహృతియె బ్రహ్మము, అదియె ఆత్మ, మహః అనువ్యాహృతికి సూర్యచంద్రాదిదేవతలు లోకములు అంగములు.

భూరితి వా అయంలోకః, భువ ఇతి అంతరిక్షం, సువరిత్యసౌలోకః
మహ ఇత్యాదిత్యః, ఆదిత్యేన వావ సర్వేలోకా మహీయంతే ఇతి।

భూవు అనఁగా ఈలోకము, భువము అనఁగా అంతరిక్షము సువము అనఁగా ఆలోకము, మహమనఁగా సూర్యుఁడు, సూర్యునిచేతనే సర్వలోకములు వర్ధిల్లుచున్నవి.

భూరితివా అగ్నిః, భువ ఇతివాయుః, సువరిత్యాదిత్యః
మహ ఇతి చంద్రమాః, చంద్రమసావావ సర్వాణి జ్యోతీంషి మహీయంతే॥

భూవు అనగా అగ్ని, భువము అనఁగా గాలి, సువము అనగా సూర్యుఁడు మహమనఁగా చంద్రుఁడు, చంద్రునిచేతనే చంద్రమండలమందున్న జ్యోతులు వర్ధిల్లుచున్నవి.

భూరితితా ఋచః, భువ ఇతి సామాని సువరితి యజూంషి
మహ ఇతి బ్రహ్మ బ్రహ్మణావావ సర్వేవేదా మహీయంతే॥

భూవు అనఁగా ఋక్కులు, భువము అనఁగా సామములు సువమనఁగ యజుస్సులు మహమనఁగా బ్రహ్మము (ఓంకారము) ఈ బ్రహ్మముచేతనే సర్వ వేదములు వర్ధిల్లుచున్నవి.

అయిదవయనువాకము.

భూవు, భువము, సువంబను మూఁడువ్యాహృతులు వరలు
వానిలో నాల్గవది మహంబనునది; మహమునకును
ద్రష్ట మాహాచమస్యుండు; బ్రహ్మంబునదియె, యాత్మ
యదియె; యీవ్యాహృతికి దేవతాదిక మవయవములు॥

వివిధ కర్మలందు వ్యాహరింపఁబడును పలుకఁబడునుగాన వ్యాహృతి, లోకాదులను మహత్త్వమును బొందునుగాన మహము, అంతట వ్యాపించునుగాన ఆత్మ అని వ్యుత్పత్తులు.

భూవనంగ నీలోకము, భువమనంగ
నంతరిక్షము, సువమన నాజగంబు
మహమనఁగ సూర్యుఁ, డాసూర్యమహిమచేత
నెల్లలోకముల్ మిగుల వర్ధిల్లుచుండు॥

భూవనఁగ నగ్నిహోత్రము, భువమనంగ
మారుతము, సువమర్కుండు, మహమనంగ
చంద్రుఁ, డాచంద్రుచేతనె చంద్రులోని
యెల్లజ్యోతులు మిగుల వర్ధిల్లుచుండు॥

భూవనగ ఋక్కులు మఱియా భువమనంగ
సామములు, సువంబన యజుస్సమరుచుండు
మహమనఁగ నోంకారమట్టి యోమె
యెల్ల వేదంబులఁగడు వర్ధిల్లఁజేయు॥

భూరితివై ప్రాణః భువ ఇత్యపానః సువరితివ్యానః
మహ ఇత్యన్నం, అన్నేన వావసర్వేప్రాణా మహీయంతే॥

భువమనఁగా ప్రాణము, భువనమనఁగా అపానవాయువు, సువమనఁగా వ్యానవాయువు. మమనగా అన్నము అన్నముచేతనే సర్వప్రాణములు వర్ధిల్లు చున్నవి.

తావా ఏతాశ్చతస్రశ్చతుర్ధా, చతుస్రశ్చతుస్రో
వ్యాహృతయః, తాయో వేద, సవేదబ్రహ్మ
సర్వేఽస్మైదేవతా బలిమావహంతి॥

ఆ యీనాల్గు వ్యాహృతులును లోకదృష్టి, దేవదృష్టి, వేదదృష్టి ప్రాణ దృష్టులనుబట్టి నాల్గు, నాల్గు విధములుగ నుండును. వానినెవఁడు తెలిసికొనునో వాఁడు బ్రహ్మమును దెలియును. వీనికి సర్వదేవతలు పూజలు సల్పు చుందురు.

ఇతి
పంచమోఽనువాకః

అథ
షష్టో ఽనువాకః

సయ ఏషోంఽతర్హృదయ ఆకాశః, తస్మిన్నయం పురుషో
మనోమయః, అమృతో హిరణ్మయ। అంతరేణ తాలుకే
య ఏష స్తన ఇవావలంబతే సేంద్రయోనిః, యత్రాసౌ
కేశాంతో వివర్తతే, వ్యపోహ్య శీర్షకపాలే॥

హృదయములోపలనెట్టి యాకాశమున్నదో దానియందు జ్ఞానమయుఁడు శాశ్వతుఁడు జ్యోతిర్మయుండునగు నీపురుషుఁడు గలఁడు. తాలువులమధ్యా స్తనమువలె వ్రేలాడు మాంసఖండము (అంగుడు) గలదు అక్కడ సుషమ్న అనునాడిగలదు అదే ఇంద్రునికి (బ్రహ్మకు) మార్గము పాపిడియున్నచోట అది తలనుబుఱ్ఱను జీల్చుకొని పైకివెడలినది.

భూవనఁగఁ బ్రాణము, మఱియాభువమన న
పానము, మఱిసువంబన వ్యానమగును
మహమనఁగనన్న; మాయన్న మహిమచేత
నెల్ల ప్రాణముల్ మిగుల వర్ధిల్లుచుండు॥
భూవు భువము సువము మహముననిని వ్యాకృతుల్ నాల్గు
నాల్గు విధములౌ; నవినాల్గుగా నమరుచునుండు
వానిఁ దెలిసికొనినవాఁడు బ్రహ్మంబు దెలిసికొనును
పూని దేవులెల్లరు వీనిఁ బూజించు చుందురెవుడు॥

ఈ లోకము, అగ్ని ఋగ్వేదము ప్రాణము అనునవి భూఃఅను మొదటి వ్యాహృతి. అంతరిక్షము గాలిసామములు భువఃఅని రెండవ వాహృతి. ఆలోకము సూర్యుండయ జుస్సులు వ్యానము అనునవి సువఃఅను మూడవ వ్యాహృతి. సూర్యుఁడు చంద్రుఁడు బ్రహ్మము అన్నము అనునవి మహః అను నాల్గవ వ్యాహృతి. ఇట్లు నాల్గు విధములుగా నుండునని భావము.

ఇది
యయిదవ యనువాకము.

ఇంక
ఆఱవయనువాకము.

ఈ హృదయ కమలములోన నెసఁగు నాకాశమందు
జ్ఞానమయుఁ డమృతమయుఁడు హిరణ్మయుఁడు నొపురుషుఁడుండు
తాలుమధ్య, నంగిటి మధ్యతలఁ బుణ్ణెఁజీల్చుకొని సు
షుమ్ననాడి పాపటను జొచ్చును నదెబ్రహ్మ వీధి॥

మనుష్యుఁడు ధ్యానాదులద్వారా ఆసుషుమ్నానాడిని మేల్కొనిపి గాంచి నచో బ్రహ్మస్వరూపమును గాంచుననియు ఆనాడియె బ్రహ్మను బొందించు మార్గమనియు యోగశాస్త్రమందుఁ జెప్పఁబడెను.

భూరిత్యగ్నౌ ప్రతి తిష్ఠతి, భువ ఇతి వాయౌ
సువరిత్యాదిత్యే, మహ ఇతి బ్రహ్మణి, ఆప్నోతి
స్వారాజ్యం, ఆప్నోతి మనసస్పతిం

ఆనాడిద్వారా మనోమయాత్మను దర్శించినవాఁడు భూవను నగ్నియందు ఉండును, భువమను వాయువునందు సువమను సూర్యునందు మహమమను బ్రహ్మమందు ఉండును. అతఁడు స్వారాజ్యమును బొందును. మనస్సునకుఁ బ్రభువైన బ్రహ్మమను బొందును.

వాక్పతి శ్చక్షుష్పతిః, శ్రోత్రపతి ర్విజ్ఞానపతిః
ఏత త్తతో భవతి, ఆకాశ శరీరం బ్రహ్మ, సత్యాత్మ
ప్రాణారామం మన ఆనందం శాంతిసమృద్ధ మమృతం
ఇతి ప్రాచీనయోగ్య ఉపాస్స్వ॥

అట్లు స్వారాజ్యమును బ్రహమును బొందినవాఁడు వాక్కులకుఁ బతియై నేత్రపతియై శ్రోతములకు బతియై విజ్ఞానపతియై యగును. పిదప ముందు చెప్పఁబోవు నట్లులగును. ఆకాశముతో సమానశరీరములు గలిగి బ్రహ్మమై సత్యస్వరూపమై ప్రాణములందు విహరించుచు మనస్సున నానందమొందుచు శాంతిచే సమృద్ధమై అమృత స్వరూపమైయుండును. ఇట్లు ఓ ప్రాచీనయోగ్య ! దీనిని ఉపాసింపుము.

ఇతి

షష్ఠోఽనువాకః

అథ

సప్తమోఽనువాకః

పృథివ్యంతరిక్షం ద్యౌర్దిశోఽవాంతరదిశః, అగ్నిర్వాయు
రాదిత్యశ్చంద్రమా నక్షత్రాణి, ఆప ఓషధయో వన
స్పతయ ఆకాశ ఆత్మా, ఇత్యధిభూతం అథాధ్యాత్మం

అది గనినవాఁడు భూవను నగ్నియందు
భువమనెడు గాలి, సువమను రవి, మహమను
బ్రహ్మఁగలిసి యగ్న్యాదిరూపముల నిందు
వఱలి స్వారాజ్యమొందును బ్రహ్మమొందు॥

మహమనెడు బ్రహ్మమునకు అంగములకు అగ్ని వాయు సూర్యుల రూపములను యజమానుఁడు మహమను బ్రహ్మస్వరూపమును బొంది వారి యైశ్వర్యములను గాంచునని భావము.

అతఁడు విజ్ఞానపతి, నేత్రపతి, శ్రోత్రవాక్పతియగు
అవల నాకాశ నిభదేహమలరఁగ సత్యరూప
మగుచుఁ బ్రాణవిహారియై, యానంద శాంతమగుచు
నమృతమై బ్రహ్మమగు; దీనిఁ బ్రాచీన యోగ్య! కొలువు॥

ఇది

ఆఱవయనువాకము

ఔంక

ఏడవయనువాకము

ృథివియంతరిక్షము దివిదిశల్ విదిశలు, పరగునవి లోకపంచకంబు
గ్ని వాయువు చంద్రుఁడర్కుఁడు నక్షత్రమను నివిదేవతాపంచకంబు
ఓషధులు వనస్పతులు నాకాశంబు స్వచ్ఛాత్మ యివిభూతపంచకంబు

ప్రాణో వ్యానోఽపాన ఉదానః సమానః। చక్షుః శ్రోత్రం
మనోవాక్త్వక్। చర్మ మాసం స్నావాస్థి మజ్జా,
ఏతదధి విధాయ ఋషిరవోచత్, పాంక్తం
వా ఇదంసర్వం। పాంక్తేనైవ పాంక్తంస్పృణోతీతి॥

భూమి అంతరిక్షము, దివము దిక్కులు అవాంతరదిక్కులు ఇదిలోక పంచకము వానియుపాసన అధిలోకమందురు. నిప్పుగాలి సూర్యుడు చంద్రుడు నక్షత్రములు ఇవి దేవతాపంచకము వీని యుపాసన అధిదైవమందురు. నీళ్లు ఓషధులువనస్పతులు ఆకాశము ఆత్మ ఇవిభూతపంచకమువీని యుపాసన అధి భూతమందురు, ఇంక ఆధ్యాత్మోపాపన గూర్చి చెప్పఁబడుచున్నది, ప్రాణము వ్యానము ఆపానము ఉదానము సమానము ఇవి వాయుపంచకము, కన్ను చెవి మనస్సు వాక్కుత్వక్కు ఇవి ఇంద్రియ పంచకము చర్మము మాంసము వస ఎముకలు మజ్జ ఇవి ధాతు పంచకము, వీనిని ఉపాసింపఁదగినవిగా విధించి ఋషితెలిపెను, ఈ జగమంతయు పంచసంఖ్యలతోఁ గూడినది. పంచసంఖ్యలతో గూడిన యుపాసనతోనే పంచసంఖ్యాత్మకమైన విరాడ్రూపయజ్ఞమును సంతోషపెట్టి పొందును.

ఇతి
సప్తమోఽనువాకః

అథ
అష్టమోఽనువాకః

ఓమితిబ్రహ్మ, ఓమితీదం సర్వం। ఓమిత్యే తదనుకృతి
ర్హస్మవా అప్యోశ్రావ యేత్యాశ్రవయంతి, ఓమితి
సామానిగాయంతి॥ ఓంశోమితి శస్త్రాణి శంసంతి
ఓమిత్యధ్వర్యుః ప్రతిగరం ప్రతిగుణాతి, ఓమితి
బ్రహ్మప్రస్తౌతి। ఓమిత్యగ్ని హోత్ర మనుజానాతి

ఇది యధిలోకము నధిదైవ మధిభూత; మింకనధ్యాత్మవచింపఁబడును
ప్రాణ మపాన ముదానసమానముల్ వ్యానమునివి వాయుపంచకంబు
కనులును జెవులును మనసును వాక్కును త్వక్కును నింద్రియ పంచకమివి

చర్మ, మాంస మస్థులు మజ్జస్నాయులివ్వి
ధాతుపంచక; మిటుఋషి తగవిధించె
అయిదుగా నున్నయజ్ఞమే యఖిలమిద్ది
పంచకముచేత నిండును బంచకమ్ము॥

యజ్ఞమునకు ౧ పత్ని ౨ యజమానుఁడు ౩ దైవము ౪ మనుష్యులు ౫ ధనము అనునైదవయములున్నట్లే లోకములకు భూమ్యాదులైన యైదవయములు గలవు. ప్రాణాదులైన యధ్యాత్మక పంచకముచే భూమ్యాదులైన బాహ్య పంచకము నిండును. ఇట్లునిండి యజ్ఞరూపమగును. దీనిని దెలిసినవాఁడు బ్రహ్మమగునని భావము.

ఇది

ఏడవయనువాకము

ఇం క

ఎనిమిదవయనువాకము

"ఓమ్" అనునదేబ్రహ్మ ఓమెసర్వంబు "ఓం" అనుకరించెదరు, ఓమనివినుతురు
ఓమని గావింత్రు సామగానంబులు, ఓంశోమనుచు శస్త్రమొగిస్తుతింత్రు
ఓమని యధ్వర్యు వుత్సాహమునఁబల్కు, నోమనిబ్రహ్మయనుజ్ఞయిచ్చు
హోమంబు చేయుదు మోమని ఓమని యగ్నిహోత్రమునకు ననుమతించు

వైదిక ప్రవచనముల బ్రాహ్మణుండు
చెప్పుకొనుచు నాత్మనెఱుంగఁ జెప్పుకొనుచు

ఓమితిబ్రాహ్మణః ప్రవక్ష్యన్నాహ। బ్రహ్మో పా
ప్న వాసీతి। బ్రహ్మై వో పా ప్నోతి॥

ఓం అనునది బ్రహ్మము. ఇదంతయు ఓంకారమె, మంత్రోచ్చారణ మందు ఓం అని అనుకరణము చేయుదురు, ప్రైషపూర్వకముగా పలుకునపుడు ఓం అని వినిపింతురు, ఓం అని సామలు గానముచేయుదురు. ఓం శోం అని శస్త్రములను ప్రశంసింతురు. ఓం అని అధ్వర్యుడు ప్రోత్సాహముతో పలుకును. ఓం అని బ్రహ్మ ఋత్విక్కు అనుమతించును, హోమముచేయుటకై అగ్నిహోత్రమును గూర్చి ఓం అని యనుజ్ఞయిచ్చును, బ్రాహ్మణుఁడు వేదములను ఆత్మనుగూర్చి చెప్పఁదలఁపఁబోవుచు బ్రహ్మమును బొందుదునని తలఁచుచు ఓం అనును. దీనిచే బ్రహ్మమును బొందును.

ఇతి

అష్టమోఽనువాకః

అథ

నవమోఽనువాకః

ఋతంచ స్వాధ్యాయ ప్రవచనేచ, సత్యంచస్వాధ్యాయ ప్రవచనేచ
తపశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ, దమశ్చస్వాధ్యాయ ప్రవచనేచ
శమశ్చస్వాధ్యాయ ప్రవచనేచ, అగ్నయశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ
అగ్నిహోత్రంచ స్వాధ్యాయ ప్రవచనేచ, అతిథయశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ
మానుషం చస్వాధ్యాయ ప్రవచనేచ, ప్రజాచ స్వాధ్యాయ ప్రవచనేచ
ప్రజనశ్చ స్వాధ్యాయ వచనేచ, ప్రజాతిశ్చ స్వాధ్యాయ ప్రవచనేచ

స్వకర్తవ్యము వేద పఠన పాఠనములు అచరింపఁదగినవి, సత్యము వేదపఠన పాఠనము లాచరింపఁదగినవి. తపస్సు వేదపఠన పాఠనములాచరింప దగినవి. బాహ్యేంద్రియ నిగ్రహము వేదపఠన పాఠనములాచరింపఁ దగినవి.

వేదమును బ్రహ్మమునుగాంతు వేగనను చు
ఓమనును; దీనిచే బ్రహమొంది తీరు॥

ఇదివరకు వ్యాహృతిరూపమైన బ్రహ్మోపాసనలు చెప్పి మరల పంచ సంఖ్యలతోఁ గూడిన బ్రహ్మోపాసనమే చెప్పఁబడెను. ఇప్పుడు సర్వోపాసనలకు అంగమైన ఓంకారోపాసమును దానివల్లఁగలుగు ఫలితమును చెప్పఁబడెను.

ఇది
ఎనిమిదవయనువాకము.

ఇంక
తొమ్మిదవయనువాకము.

చేయవలె స్వధర్మమును స్వాధ్యాయమున్ బ్రవచనమును
చేయవలయు సత్యమును స్వాధ్యాయమున్ బ్రవచనమును
చేయవలయుఁ దపమును స్వాధ్యాయమున్ బ్రవచనమును
చేయవలయు దమమును స్వాధ్యాయమున్ బ్రవచనమును
చేయవలయు శమమును స్వాధ్యామున్ బ్రవచనమును
చేయవలె నగ్నికర్మ స్వాధ్యాయమున్ బ్రవచనమును
చేయవలయు హోమమును స్వాధ్యాయమున్ బ్రవచనమును
చేయుమి యతిథిపూజ స్వాధ్యాయమున్ బ్రవచనమును
చేయవలె లోకహితము స్వాధ్యాయమున్ బ్రవచనమును

అంతరింద్రియ నిగ్రహము వేదపాఠనములు ఆచరింపఁదగినవి. అగ్నిని ఆధానముచేయుట వేదపఠన పాఠనములు ఆచరింపదగినవి. హోమముచేయుట వేద పఠన పాఠములు ఆచరింపదగినవి. అతిథిపూజ వేదపఠన పాఠములు ఆచరింపఁదగినవి. మనుజ కార్యములు వేద పఠనపాఠములు ఆచరింపదగినవి' సంతానము గనుట వేదపఠన పాఠములు ఆచరింపదగినవి, ఋతుకాలమున భార్యను గలియుట వేదపఠన పాఠములు ఆచరింపదగినవి. పౌత్రదర్శనము వేద పఠన పాఠములు ఆచరింపదగినవి.

సత్యమితి సత్యవచా రాథీతరః। తప ఇతి
తపోనిత్యః పౌరుశిష్టిః, స్వాధ్యాయ ప్రవచనే ఏవేతినాకో మౌద్గల్యః
తద్ధి తపః తద్ధి తపః ॥

సత్యమె ఆచరింపఁ దగినదని సత్యవచనుఁడగు రాథీతరుఁడు పల్కెను. తపస్సె ఆచరింపఁదగినదని తపోనిష్ఠుఁడగు పౌరుశిష్టియనెను. స్వాధ్యాయ ప్రవచనములే యాచరింపఁ దగినవని ముద్గలునికుమారుఁడగు నాకుఁడనియె. అదే తపస్సు అదేతపస్సు.

ఇతి

నవమోఽనువాకః

అథ

దశమోఽనువాకః

అహం వృక్షస్యరేరివా, (ప్రేరకః) కీర్తిః పృష్ఠంగిరే రివ
ఊర్ధ్వ పవిత్రో వాజినీవ, స్వమృతమస్మి॥

నేను సంసారమనెడి వృక్షమునకుఁ బ్రేరకుఁడను. నాకీర్తి పర్వత శిఖరమువలె నున్నతమైనది. నాకు ఉత్తమమైన బ్రహ్మము పవిత్రకారణము. సూర్యునందలి తేజస్సువలె శుభమైన యమృతస్వరూపుఁడను.

అందవలెను సంతతిని స్వాధ్యాయమున్ బ్రవచనమును
చేయుమిఋతు గమనము స్వాధ్యాయమున్ బ్రవచనమును
చేయవలెఁ బౌత్రదృష్టి స్వాధ్యాయమున్ బ్రవచవమును

స్వాధ్యాయము=వేదాధ్యయనము లేక మోక్షశాస్త్రాధ్యయనము. ప్రవచనము=స్వాధ్యాయమును జెప్పుట. అన్నిటితోఁగలిపి స్వాధ్యాయప్రవచనములను గలిపి జెప్పుట. వానిని అవశ్యము ఆచరింపవలయునని తెలుపుటకని తెలియునది. స్వాధ్యాయము వల్లఁబురుషార్థ జ్ఞానముగలుగునని భావము.

సత్యమెవచింప సత్యవచసుఁడు రాథీతరుఁడనె
తపమె చరియింపుమనె నిత్యతపసుఁడు పౌరుశిష్టి
సలుపవలయుఁ గేవలమొక్క స్వాధ్యాయ ప్రవచనములె
యనియె మౌద్గల్యుఁడగు నాకుఁ; డదెతపంబదియె తపము

ఇది

తొమ్మిదవయనువాకము

ఇంక

పదవయనువాకము.

నేను సంసారవృక్షంపుఁ బ్రేరకుఁడను
గిరిశిఖరమట్లు నాకీర్తి శిరముఋెత్తు
విశ్వరూపమౌ బ్రహ్మ పవిత్రకారి
యమృతమూర్తిని సూర్యాంతరాత్మవోలె॥

ద్రవిణం సువర్చసం, సుమేధా అమృతోక్షితః
ఇతి త్రిశంకోర్వేదాను వచనం॥

ధనము వర్చస్సునగు నాత్మతత్త్వమను, మంచి మేధగలవాఁడను అమృతముచేఁ దడుపఁబడినవాఁడను అనునిది త్రిశంకుని వేదవాక్యము.

ఇతి

దశమోఽనువాకః

అథ

ఏకాదశోఽనువాకః

వేదమనూచ్య ఆచార్యోఽంతేవాసిన మనుశాస్తి
సత్యంవద, ధర్మంచర, స్వాధ్యాయా న్మాప్రమదః
ఆచార్యాయ ప్రియంధన మాహృత్య ప్రజాతంతుం మావ్యవచ్ఛేత్సీః
సత్యాన్నప్రమదితవ్యం ధర్మాన్న ప్రమదితవ్యం
కుశలాన్న ప్రమదితవ్యం భూత్యైనప్రమదితవ్యం
స్వాధ్యాయ ప్రవచనాభ్యాం నప్రమదితవ్యం
దేవపితృ కార్యాభ్యాం నప్రమదితవ్యం॥

ఉపనయనము (తనదగ్గరకుఁదీసికొనుట) అయిన పిదప ఆచార్యుఁడు వేదము చెప్పి శిష్యునికి ఈ క్రింది విధముగాఁ దప్పకచేయుమని అనుశాసనము చేయును. సత్యముపలుకుము ధర్మము ఆచరింపుము వేదాధ్యయనములోఁ బ్రమాదపడకు, ఆచార్యునకిష్టమైన ధనమును దక్షిణముగానిచ్చి సంతానమనెడి తీగను ద్రెంపకుము. సత్యమునుండి ప్రమాదపడకు. ధర్మమునుండి ప్రమాద పడకు. నీక్షేమము నుండి ప్రమాదపడకు. శుభకర్మమునుండి ప్రమాదపడకు వేదాధ్యయనము అధ్యాపనములలోఁ బ్రమాదపడకు దేవతలకుఁ బితరులకు సంబంధించిన కార్యములలోఁ బ్రమాదపడకుము.

ధనము వర్చస్సు నగునాత్మ తత్త్వంబునేను
తత్త్వమెఱిఁగిన మేధస్సుదనరువాఁడ
ఒడల నమృత ధారలఁ జల్లఁబడెడువాఁడ"
వర త్రిశంకుని వేదానువచన మిద్ది

ఇది

పదవయనువాకము

ఇంక

పదునొకండవయనువాకము.

వేదమును యథోక్త విధిఁ జెప్పియాచార్యుఁ
డిఁకశిష్యుని ననుశాసించు నిట్లు
"సత్యంబు పలుకుము, సలుపు ధర్మంబు, స్వా
ధ్యాయమునెడఁ బ్రమాదంబు పడకు
ఆచార్యునికిఁ బ్రియంబైన ధనంబిమ్ము
సంతానలతికఁ ద్రెంచకుము సుమ్ము
ధరణి సత్యమునుండి పొరపాటుచెందకు
ధర్మంబునెడఁ బ్రమాదంబు పడకు

స్వకుశలంబునుండి ప్రమాదపడఁగరాదు
ఎడఁద శుభమునుండి ప్రమాదపడఁగరాదు
పడకుపొరపాటు స్వాధ్యాయ ప్రవచనముల
దేవపితృకార్యములఁ బ్రమాదింపరాదు॥

మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ
అతిథిదేవో భవ, యా న్యనవద్యాని కర్మాణి
తాని సేవితవ్యాని. నో ఇతరాణి, యాన్యస్మాకం
సుచరితాని తానిత్వయోపాస్యాని నో ఇతరాణి॥

తల్లి దైవముగాఁ గలవాఁడవగుము, తండ్రిదైవముగాఁ గలవాఁడవగుము గురువు దైవముగాఁ గలవాఁడవగుము అతిథిదైవముగాఁ గలవాఁడవగుము నిర్దుష్టములైన కర్మలె సేవింపఁదగినవి. ఇతరములు సేవింపఁ దగినవిగావు, మా యొక్క సత్కర్మలే నీచే నుపాసింపఁదగినవి. ఇతరకర్మలు ఉపాసింపఁ దగినవికావు.

యేకే చాస్మచ్ఛ్రేయాంసో బ్రాహ్మణాః తేషాం
త్వయాఽఽసనేన ప్రశ్వసితవ్యం। శ్రద్ధ యా దేయం
అశ్రద్ధయాఽదేయం। శ్రియాదేయం। హ్రియాదేయం భియాదేయం
సంవిదాదేయం। అథయదితే కర్మ విచిత్సా వా వృత్త
విచికిత్సా వాస్యాత్। యేతత్ర బ్రాహ్మణాః సంమర్శినః
యుక్తా ఆయుక్తా అలూ (రూ) క్షాధర్మకామాః స్యుః
యథాతే తత్ర వర్తేరన్ తథా తత్ర వర్తేథాః॥

ఎవరైతే మనలో శ్రేష్ఠులైన బ్రాహ్మణులుగలరో వారికి ఆసనముచే నీవు శ్రమపోగొట్టవలయు. శ్రద్ధతో వారికి ఇయ్యవలయు. అశ్రద్ధతో ఈయవలదు అశ్రద్ధతోనైనను ఈయవగు అనియుఁ జెప్పవచ్చును.) శుభదృష్టితో ఈయ వలయు. శాస్త్రాది భయముతో నీయవలయు, దేశకాల పాత్రాది జ్ఞానముతో ఈయవలయు. కర్మలలో సందేహముగాని నడతలో సందేహముగాని నీకుఁ

ఎనిమిదవయేట వేదాధ్యయనమునకై గురువుదగ్గఱకుఁ బంపుసంస్కారమును ఉపనయనమందురు. ఆ యుపనయన సంస్కారమైన పిదప వేదములను జెప్పి విద్యచెప్పుట పూర్తియయినపిదప శిష్యుఁడు గృహస్థాశ్రమము స్వీకరింపఁ బోవునపుడిట్లు గురువు చెప్పును. విద్యాగ్రహణమైన పిదప ఇంటికివచ్చుటను సమావర్తన మందురు.

దేవతగఁ దల్లి నెంచుము దేవుఁగా దండ్రినెంచు
దేవుఁగానెంచు మాచార్యు; దేవుఁగానతిథి నెంచు
నెఱపుమి యనింద్యకర్మల; నింద్యముల్ చేయఁదగదు
మేముచేయు మంచియె చేయుమితరంబు చేయఁదగదు॥

"పరశురాముఁడు తండ్రియాజ్ఞచేఁ దనతల్లిని జంపుట మొదలగువానిలో పిత్రాజ్ఞారూపమైన యనింద్య కర్మయే యాదరింపఁదగును గాని తల్లిని జంపుట మొదలగు నింద్యకర్మ చేయరాదని భావము.

మనలోన శ్రేష్ఠులైమనెడు బ్రాహ్మణుల కా
　　సనమిడ శ్రమపోవఁ దనుపవలయు
ఇడునది శ్రద్ధతో నీయఁగావలె; మఱి
　　* యశ్రద్ధతోడ నీయంగవలదు
సిరితోడ నీయుము సిగ్గుతో నీయుము
　　భీతితోఁ బ్రీతితో నీయవలయు
మఱియందు నీకుఁగర్మలలోనఁగాని శి
　　ష్టాచార మందేని సంశయ ము
కలుగుచో నపుడా దేశకాలములను
శిష్టులై వివర్శకులై సుశిక్షితులయి
బహుమృదువులై యకాములౌ బ్రాహ్మణులిటు
నెటు ప్రవర్తింతు రటె ప్రవర్తింతుమోయి॥

మూలములో "అశ్రద్ధయాదేయం" అనుచోట 'అశ్రద్ధయాఅదేయం' అని పదవిభాగము చేసినపుడు "అశ్రద్ధతోడ నీయంగవలదు" అనియర్థము. "అశ్రద్ధ

* అశ్రద్ధనైన నీయంగవలయు" అని దీనికి అర్థాంతరము చెప్పుదురు. అపుడు "అశ్రద్ధనైన నీయంగవలయు" అని చదువుకొనవలయును.

గలిగినచో వానివిషయములో విమర్శకులు యోగ్యులు అభియుక్తులు మొత్తని హృదయము గలవారు ధర్మ కాములునైన బ్రాహ్మణులెట్లు ప్రవర్తింతురో యట్లేనీవును ప్రవర్తింపుము.

అథా భ్యాఖ్యాతేషు। యే తత్ర బ్రాహ్మణాః
సంమర్శినః యుక్తా ఆ యుక్తాః అలూ (రూ) క్షా
ధర్మాకామాః స్యుః యథాతే తేషువర్తేరన్
తథా తేషు వర్తేథాః

ఏదో యొక దోషముగల యభియుక్తుల విషయములోను విమర్శకులు యోగ్యులు అభియుక్తులు మెత్తనిహృదయము గలవారు ధర్మకాములనైన బ్రాహ్మణులెట్లు ప్రవర్తింతురో యట్లే నీవును ప్రవర్తింపుము.

ఏష ఆదేశః ఏష ఉపదేశః ఏషావేదోపనిషత్
ఏత దనుశాసనం। ఏవముపాసితవ్యం। ఏవముచైత దుపాస్యం॥

ఇది ఆజ్ఞ, ఇదియుపదేశము, ఇది వేదరహస్యము ఇదియెవేదానుశాసనము, ఇట్లు ఉపాసింపవలయు. ఇట్లు ఉపాసింపవలెను.

ఇతి

ఏకాదశోఽనువాకః

అథ

ద్వాదశో ఽనువాకః

ఓంశంనో మిత్రః శంవరుణః। శంనో భవత్వర్యమా,
శంన ఇంద్రో బృహస్పతిః శంనో విష్ణురుక్రమః

యాదేయం అని పదవిభాగము చేసినపుడు అశ్రద్ధతోనైనను దానము చేయవలసి నదేయని యర్థము చేసికొన్నపుడు "అశ్రద్ధతోను నీయంగవచ్చు" అనుపాఠము చదువుకొనవలయును.

మఱి ప్రసిద్ధులలోను బ్రమాదమొదవ
శిష్టులై విమర్శకులై సుశిక్షితులయి
బహుమృదువులై యకాములౌ బ్రాహ్మణులిట
నెట్లుప్రవర్తింతు రటెప్రవర్తించుపు మోయి॥
ఇదియే యాదేశము మఱి
ఇదియే యుపదేశము మఱి మిదివేదార్థం
బిదెయీశ్వరానుశాసన
మదియె యుపాసింపఁదగు నుపాసింపఁదగున్॥

ఇది
పదునొకండవయనువాకము.

ఇంక
పండ్రెండవ యనువాకము.

శుభమిడుత రవిమాకు శుభమిడుత వరుణుండు
శుభమిడుత అర్యముఁడు శుభమిడుత ఇంద్రుండు
శుభమిడుత బృహస్పతి శుభమిడుత మాకెపుడు
విభువయి విశాలముగ విహరించు విష్ణువును,॥

సూర్యుఁడు మాకుశుభమిచ్చుఁగాక. వరుణుఁడు మాకు శుభమిచ్చుఁగాక మాకు అర్యముఁడు శుభమిచ్చుఁగాక. ఇంద్రుండు బృహస్పతి మాకు శుభ మిత్తురుగాక. విశాలమైన పదములుగల విష్ణువుమాకు శుభమిచ్చుఁగాక.

నమోబ్రహ్మణో, నమస్తేవాయో, త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి
త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మవాదిషం॥ ఋతమవాదిషం
సత్యమవాదిషం, తన్మామావీత్, తద్వక్తారమావీత్
ఆవీన్మాం ఆవీద్వక్తారం॥

బ్రహ్మమునకు నమస్కారము, ఓ వాయువానీకు నమస్కారము, నీవే ప్రత్యక్ష మైన బ్రహ్మమవు, నిన్నే ప్రత్యక్షమైన బ్రహ్మమునుగాఁ బలికితిని. శాస్త్రవిహిత మైన దానిని బలికితిని త్రికరణ శుద్ధిగా సత్యమును బలికితిని, అది నన్ను రక్షించెను, అది వక్తను రక్షించెను. ననురక్షించెను వక్తను రక్షించెను.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఇతి
ద్వాదశో ఽనువాకః
శిక్షావల్లీ సమాప్తా

ఓమ్

అథ బ్రహ్మానందవల్లీ
ప్రథమో ఽనువాకః
శాంతిమంత్రః

ఓమ్. స హ నావవతు, సహ నౌ భునక్తు సహవీర్యంకరవావహై
తేజస్వి నా వధీత మస్తు, మావిద్విషావహై

సూర్యుడు ప్రాణవృత్తికి పగటికి, వరుణుఁడు అపానవృత్తికి రాత్రికి అర్యముఁడు కంటికి, ఇంద్రుఁడు బలమునకు బృహస్పతి వాక్కునకు బుద్ధికి విష్ణువు పాదములకు అధిదేవతలు. వీరి ప్రార్థనచే సర్వశక్తులు గలుగునని భావము.

బ్రహ్మమునకు నమస్సులు; వాయువా నీకునమసు
నీవె ప్రత్యక్ష బ్రహ్మవు; నిన్నెప్రత్యక్ష బ్రహ్మ
మనితిని; యథావిధిగ వచించితిని; సత్యమాడినాను
అదియెనను వక్తఁబ్రోచుత మదెనన్ను వక్తఁబ్రోచు॥

ఓం శాంతి శాంతి శాంతి

ఇది

పండ్రెండవయను వాకము,

శిక్షావల్లి సమాప్తము.

ఓం

ఇంక బ్రహ్మానందవల్లి

మొదటియను వాకము

శాంతిమంత్రము

మమ్మీశుఁడేలుతన్ మముఁబెంచుఁగావుతన్
మేముతగు సామర్థ్య మెపుడొందుఁ గావుతన్
మేము చదివినదెల్ల మిగులఁదేజిల్లుతన్
మేమెపుడు నేద్వేష మెఱుఁగకయె యుండుతన్॥

(గురు శిష్యులమగు) మమ్మిద్దఱను (దేవుఁడు) రక్షించుఁగాక। మమ్మిద్దఱను గూడఁ బాలించుఁగాక. కలిసి మేమిద్దఱము (విద్యనుగూర్చిన) శక్తిని జేయుదుముగాక, మేము చదివినది తేజోవంతమగుఁగాక. మేము పరస్పరము ద్వేషించు కొనకుందుముగాక.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓం బ్రహ్మవిదాప్నోతిపరమ్। తదేషా అభ్యుక్తా।
సత్యం జ్ఞానమనంతంబ్రహ్మ। యోవేదనిహితం గుహాయాం
పరమే వ్యోమన్ సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ
బ్రహ్మణా విపశ్చితా ఇతి।

బ్రహ్మమును తెలిసినవాడు సర్వోత్తమమైన బ్రహ్మమును పొందును. ఈ యర్థమందు ఋక్కు చెప్పబడినది. బ్రహ్మము సత్యస్వరూపమైనది. జ్ఞానరూపమైనది. అంతులేనిది. ఎవడు హృదయగుహాయందు పరమాకాశమందును ఉన్న బ్రహ్మమును తెలిసికొనునో వాడు సర్వకామములను ఒక్కమాటుగా సర్వజ్ఞుడైన బ్రహ్మముతోపాటు పొందును.

తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః
ఆకాశాద్వాయుః వాయోరగ్నిః అగ్నేరాపః
అద్భ్యః పృథివీ పృథివ్యా ఓషధయః
ఓషధీభ్యోఽన్నం అన్నాత్పురుషః సవా ఏషపురుషోఽన్న
రసమయః తస్యేదమేవ శిరః, అయం దక్షిణః పక్షః
అయం ఉత్తరః పక్షః అయమాత్మా ఇదంపుచ్ఛం ప్రతిష్ఠా
తదప్యేష శ్లోకో భవతి॥

ఈ శాంతిమంత్రములో పరమేశ్వర ప్రార్థన, తాముచదివినవిద్య సార్థకముగా వలయునని కోరిక, విద్యచదువుటలోను విద్య చెప్పుటలోను పరస్పరము సౌహృదము కలిగియుండుటయుఁ గర్తవ్యములుగా బోధింపఁబడెను.

ఓం శాంతి శాంతి శాంతి

బ్రహ్మవేత్త బ్రహ్మముపొందు, వాక్కిది ఋక్కుచెప్పె
సత్యమైయనంతాత్మమై జ్ఞానమై బ్రహ్మమొప్పు
మహితమౌ నాకసమున హృద్గుహ బ్రహ్మఁదెలియుబుధుఁడు
జ్ఞాని బ్రహ్మతో నొకమారె సర్వకామంబులొందు

బ్రహ్మమును తెలిసినవాడు సర్వోత్కృష్ట బ్రహ్మమే అయిపోవునని భావము. బ్రహ్మమనగా బృహద్రూపమై చైతన్యరూపమైనది.

అటువంటి యంతటి యాత్మస్వరూపంబు
గల బ్రహ్మనుండి ఆకాశమొదవె
ఆకాశముననుండి అనిలంబు జనియించె
ననిలంబు నందుండి యగ్నిపొడమె
అగ్నినుండి జలంబులావిర్భవంబులయ్యె
జలమునుండి పృథివి జననమొందె
ప్రథివియందుండి యోషధులు పుట్టెనునోష
ధులనుండి ఆహారములు జనియించె

అట్టి యాత్మనుండి ఆకాశము పుట్టెను. ఆకాశమునుండి గాలియు, గాలి నుండి నిప్పు నిప్పునుండి నీళ్లు నీళ్లనుండి నేల నేలనుండి ఓషధులు ఓషధుల నుండి ఆహారముదానినుండి పురుషుడు పుట్టెను. ఆ ఈ పురుషుడు అన్నరసముల స్వరూపమైనవాడు, ఆ పురుషుడనెడి పక్షికి శిరస్సు ఇదే. (మనకు కనుపించు శిరస్సే) ఈ కుడి భాగము కుడిరెక్క ఎడమభాగము ఎడమరెక్క. ఈమధ్య భాగము ఆత్మ ఆధారమైన ఈ నడుము క్రిందిభాగముతోక. ఇది ఈ అర్థమును చెప్పు శ్లోకము.

ఇతి

ప్రథమోఽనువాకః

అథ

ద్వితీయోఽనువాకః

అన్నాద్వై ప్రజాః ప్రజాయన్తే। యాః కాశ్చ పృథివీం శ్రితాః
అథో అన్నేనైవ జీవంతి, అథైనదపి యంత్యంతతః
అన్నంహి భూతానాం జ్యేష్ఠం తస్మాత్ సర్వౌషధ ముచ్యతే.
సర్వంవై తేఽన్నమాప్నువంతి అన్నం బ్రహ్మోపాసతే
అన్నంహి భూతానాం జ్యేష్ఠం తస్మాత్ సర్వౌషధ ముచ్యతే॥

అన్నమునుండియే భూమినాశ్రయించిన స్థావర జంగమరూపమైన జీవులు పుట్టుచున్నవి. మరి అన్నముచేతనే జీవించుచున్నవి. మఱి చివర అన్నమునే పొందుచున్నవి. అన్నమే భూతములలో మొదటిది. అందువలన అది సర్వౌషధ మని చెప్పబడుచున్నది. ఎవరు అన్నమును బ్రహ్మముగా ఉపాసింతురో వారు సమస్తములైన అన్నములను పొందుదురు. అన్నమే ప్రాణులలో మొదటిది. అందువలన అది సర్వౌషధమని చెప్పబడుచున్నది.

అన్నాద్భూతానిజాయంతే, జాతాన్యన్నేన వర్ధంతే
అద్యతేఽత్తి చ భూతాని, తస్మాదన్నంతదుచ్యతే, ఇతి

పురుష డాయన్నములఁ బుట్టెఁ, బురుషుడన్న
రసమయుం, డాపురుషపక్షికి శిరసిడియె
కుడిచెయ్యి కుడిరెక్క; ఎడమది ఎడమరెక్క;
మధ్యమాత్మ" క్రిందిదితోక మంత్రమిద్ది.

ఈమంత్రములో పురుషుడు పక్షిగాపోల్చి వర్ణించబడెను.

ఇది
మొదటియను వాకము

ఇంక
రెండవఅనువాకము.

క్షితినాశ్రయించి జీవంబు లెల్లయు
నన్నంబునుండి యుత్పన్నమగును
అన్నంబుచేత నీయవియెల్ల జీవించు
నిపియన్నమందె లయించుఁగడకు
అన్నమే మొదటిది యన్ని ప్రాణులయందు
అందుచే నదియె సర్వోషధంబు
అన్నానఁ బుట్టితి నన్నరూపుండను
నన్నమునలయింతు" ననుచుమదిని॥
అన్నముఁ బరబ్రహ్మముగ నుపాసనంబు
చేయువారెల్ల యన్నముల్ చెందుచుండ్రు
అన్నమే మొదటిది యన్నిప్రాణులందు
అందుచేత సర్వోషధ మనఁగబడును॥॥
అన్నంబుచేతనె ప్రాణులుపుట్టును
పుట్టి యన్నముచేతఁ బుష్టిచెందు

తస్మాద్వా ఏతస్మా దన్నరసమయాత్ అన్యోఽంతర
ఆత్మా ప్రాణమయః, తేనైష పూర్ణః, సవా ఏష పురుషవిధఏవ
తస్య పురుష విధతాం అన్వయం పురుషవిధః॥

అన్నమువల్ల ప్రాణులు పుట్టుచున్నవి. పుట్టిన ప్రాణులు అన్నముచే వర్ధిల్లుచున్నవి. తినఁబడును, ప్రాణులను తినునుగాన అది అన్నమని చెప్పఁబడును. అ యీయన్నరసమయమైన తిత్తికంటె ప్రాణమయమైన యాత్మ యితరమైనది. ప్రాణమయమైన తిత్తిచే ఈ యన్నమయపుఁదిత్తి నిండియున్నది. ఆ యీ ప్రాణమయకోశము పురుషాకృతిగలది. అన్నమయకోశముయొక్క పురుషాకారమును అనుసరించి ప్రాణమయకోశము గూడ పురుషాకారముగలదియగును.

తస్య ప్రాణఏవ శిరః వ్యానోదక్షిణః పక్షః అపాన ఉత్తరః పక్షః
ఆకాశ ఆత్మా పృథివీ పుచ్ఛం ప్రతిష్ఠా తదప్యేష శ్లోకోభవతి॥

ఆ ప్రాణమయ పక్షికి ప్రాణమేశిరస్సు, వ్యానవాయువు కుడిఱెక్క, అపానవాయువు, ఎడమఱెక్క, ఆకాశమందున సమానవాయువు ఆత్మ పృథివీదేవత రూపమైన యుదానవాయువు ప్రాణమయ పక్షికి ఆధారమైన తోక ఇది యీ యర్థమును జెప్పుశ్లోకముగా నున్నది.

ఇతి
ద్వితీయో ఽనువాకః

అథ

తృతీయోఽనువాకః

ప్రాణందేవా అనుప్రాణంతి మనుష్యాః పశవశ్చయే
ప్రాణోహి భూతానామాయుః॥ తస్మాత్సర్వాయుష ముచ్యతే

ప్రాణిచేఁ దినఁబడుఁ బ్రాణులనుదినును
　　నందుచేనది యన్నమనఁగఁబడును
అన్నమయపుఁదిత్తి కంటెలోపలనున్న
　　ప్రాణమయంబైన యాత్మవేఱు
ప్రాణమయపుఁదిత్తి యన్నమయవుఁదిత్తి
　　నెల్లయెడలఁజుట్టి నిండియుండు
ప్రాణమయ కోశమది పురుషాకృతియగు
అన్నమయ కోశరూపంబు ననుసరించి
ప్రాణమయ కోశమునుగూడ నవ్విధముగ
పురుషునాకృతి గలదియై పొలుచుచుండు॥

అద్యతే=తినఁబడును, అత్తి=తినునుగాన అన్నమని వ్యుత్పత్తి.

ప్రాణమయ కోశపక్షికిఁ బ్రాణమెతల
వ్యానము కుడిఱెక్క; యపానమగు నెడమది
ఆకోశముననున్న సమానమగును మధ్య
మహిమను నుదానమిదితోఁక మంత్రమిద్ది॥

ఇందు ప్రాణమయ పక్షికి ప్రాణాదులు తలమొదలగు నవయవములుగా వర్ణింపఁబడెను.

ఇది

రెండవ యనువాకము.

ఇంక

మూఁడవ యనువాకము.

ప్రాణమున్బట్టి దేవతలు మనుష్యులు
　　పశువులు సర్వంబు బ్రదుకుచుండు

సర్వమేవ త ఆయుర్యంతి, యేప్రాణం బ్రహ్మోపాసతే
ప్రాణోహి భూతానామాయుః తస్మాత్సర్వాయుష ముచ్యతే ఇతి
తస్యైష ఏవ శారీర ఆత్మాయః పూర్వస్య; తస్మాద్వా
ఏతస్మాత్ప్రాణ మయాత్, అన్యోఽంతర ఆత్మా
మనోమయః తేనైష పూర్ణః॥

ప్రాణమును అనుసరించి అగ్న్యాదిదేవతలు ఇంద్రియములు మనుష్యులు పశువులు జీవించుచున్నవి. ప్రాణమె ప్రాణులకు జీవనము కనుక అది సర్వాయుషమని చెప్పఁబడుచున్నది. ఎవరు ప్రాణమును బ్రహ్మముగా ఉపాసింతురో వారు పూర్ణాయువును పొందెదరు. ప్రాణమె ప్రాణులకు జీవనము, కనుక అది సర్వాయుషమని చెప్పఁబడుచున్నది. ఆ యన్నమయమగు శరీరమునకు ఈ శరీరమందలి ప్రాణమెయాత్మ. ఆ ప్రాణమయమైన యాత్మకంటె మనోమయమగు నీయాత్మ యితరమైనది. ఈ మనోమయమైన యాత్మ ఈ ప్రాణమయమైన యాత్మచేత నిండియున్నది.

సవా ఏష పురుషవిధఏవ, తస్యపురుషవిధతాం
అన్వయం పురుషవిధః॥

ఆ మనోమయము పురుషాకారము గలది. అన్నమయకోశము ననుసరించి ఆ మనోమయ కోశమును పురుషాకారముగలదె.

తస్యయజురేవశిరః ఋగ్దక్షిణః పక్షః, సామోత్తరః పక్షః
ఆదేశ ఆత్మా. అథర్వాంగిరసః పుచ్ఛం ప్రతిష్ఠా, తదప్యేష శ్లోకోభవతి॥

ఆమనోమయ పక్షికి (మనస్సునందు స్థాన ప్రయత్నాలద్వారా వ్యక్తమగు నాదరూపమైన) యజుస్సె శిరస్సు, సామవేదము కుడిఱెక్క, ఆదేశరూప బ్రాహ్మణ గ్రంథము ఆత్మయగుమధ్యము అథర్వునిచే అంగిరసునిచే దృష్టమగు అథర్వవేదము ఆధారమైనతోక, ఇది యీ యర్థమును జెప్పుశ్లోకము.

ఇతి

తృతీయోఽనువాకః

ప్రాణంబె ప్రాణుల కాయువుగావున
నదియె సర్వాయుష మనఁగఁబడియె
"ఆ ప్రాణమను నేను ప్రాణులకాయువ"
నని ప్రాణమును బ్రహ్మమనుచు మదిని
నెపుడుపాసించు వారిలశతాయువుఁగాంత్రు
ప్రాణంబె ప్రాణుల కాయువగును॥

అందుచేత సర్వాయుష మనఁగఁబడియె
అన్నమయ కోశమ నకాత్మ ప్రాణమయమె
ప్రాణమయ కోశమున వేఱెయగు మనోమ
యంబు; దీనిచే మనోమయంబు నిండె॥

ఆమనోమయమది పురుషాకృతియగు
నన్నమయ కోశరూపంబు ననుసరించి
అమనోమయ కోశంబు నవ్విధమునఁ
బురుషునాకృతి గలదియై పొలుచుచుండు॥

"ఆమనోమయ పక్షికి యజుసె శిరసు
ఋక్కె కుడిఱెక్క, సామంబె యెడమఱెక్క
బ్రాహ్మణమె మధ్య మాయధర్వాఖ్యవేద
మాశ్రయమగుతోక నిదియుమంత్ర సూక్తి॥

మనస్సునందు బాహ్యప్రయత్న స్థానములందు నాదాక్షర రూపముగ వ్యక్తమైన యజుర్వేదాదులు దానికి పక్షాదులని భావము.

ఇది

మూఁడవ యనువాకము

అథ

చతుర్థోఽనువాకః

యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ
ఆనందం బ్రాహ్మణో విద్వాన్ నబిభేతి కదాచన॥

ఎందుండి వాక్కులు మనస్సుతోఁ గూడ దానిని జేరలేక వెనుకకు మరలిపోవుచున్నవో యట్టి యానందరూప బ్రహ్మమును దెలిసినబ్రాహ్మణుఁడు ఎప్పుడును భయము పొందఁడు.

తస్యైష ఏవ శరీర ఆత్మా, యః పూర్వస్య; తస్మాద్వా
ఏతస్మాన్మనోమయాత్ అన్యోఽనంతర ఆత్మావిజ్ఞానమయః తేనైష పూర్ణః॥

పూర్వమైన యాప్రాణమయ కోశమునకు శరీరమందలి యీ మనోమయ కోశమె ఆత్మ ఆ యీ మనోమయకోశముకంటె అందులోపలనున్న విజ్ఞానమయ కోశము ఇతరమైనది, అవిజ్ఞానమయకోశము ఇతరమైనది. ఆవిజ్ఞానమయకోశముచేత మనోమయకోశము నిండి యుండెను.

సవా ఏష పురుషవిథఏవ తస్యపురుష విధతాం
అన్వయం పురుష విధః

ఆవిజ్ఞానమయకోశము పురుషాకారముగలది, అన్నమయకోశము ననుసరించి యావిజ్ఞానమయ కోశమును పురుషాకారముగలదే.

తస్య శ్రద్ధైవశిరః, ఋతం దక్షిణః పక్షః, సత్యముత్తరః పక్షః
యోగ ఆత్మా, మహః పుచ్ఛం ప్రతిష్ఠా, తదప్యేష శ్లోకో భవతి॥

ఆ విజ్ఞానమయకోశ మనెడు పక్షికి శ్రద్ధయె శిరస్సు, ఆచరణము కుడిరెక్క, సత్యము ఎడమరెక్క, నిశ్చలసమాధి మధ్యము మహత్తత్వము ఆధారమైనతోక, ఇది యీ యర్థమునుజెప్పు శ్లోకము.

ఇతి

చతుర్థోఽనువాకః

ఇంక

నాల్గవ యనువాకము.

వాక్కులు మనస్సుతోడనే బ్రహ్మపదము
దరియఁజాలక వెనుకకు మరలిపోవు
నట్టి యవ్యయంబైన యానందమెఱుఁగు
బ్రాహ్మణుఁడెపుడు నెచ్చోట భయముగనఁడు॥

ప్రాణమయ కోశమునకాత్మ ఆమనోమ
యమ్ము; మనోమయ కోశంబునందు వేఱె
యలరు విజ్ఞానమయ కోశమనెడు పేర;
నట్టి దానిచేత మనోమయంబు నిండె॥

వఱలు విజ్ఞానమయ కోశంబు పురుషునట్లు
అన్నమయ కోశరూపంబు ననుసరించి
అల్ల విజ్ఞానమయ కోశమవ్విధమున
పురుష నాకృతిగలదియై పొలుచుచుండు॥

ప్రకటు విజ్ఞాన పక్షికి శ్రద్ధశిరసు
ఆచరణ కుడిఱెక్క సత్య మెడమదగు
నిశ్చలసమాధి మధ్యము నెఱయు; మొదటి
మహాతు తత్త్వముతోఁకయౌ, మంత్రమిద్ది॥

ఇది

నాల్గవ యనువాకము

అథ

పంచమో౽నువాకః

విజ్ఞానం యజ్ఞంతనుతే, కర్మాణితనుతే౽పిచ
విజ్ఞానందేవాః సర్వే, బ్రహ్మజ్యేష్ఠముపాసతే, విజ్ఞానం బ్రహ్మచేద్వేద
తస్మాచ్చేన్న ప్రమాద్యతి శరీరేపాప్మనోహిత్వా సర్వాన్‌కామాన్ సమశ్నుతఇతి

విజ్ఞానవంతుడు యజ్ఞములను కర్మలనుగూడజేయును, సర్వదేవతలు మొదటిదైన విజ్ఞానరూపమైన బ్రహ్మమును ఉపాసింతురు. విజ్ఞానరూపమైన బ్రహ్మమును దెలిసికొన్నచో ఆ బ్రహ్మోపాసననుండి ప్రమాదపడనిచో ఈ శరీరమున పాపములనువీడి సర్వకామములను బొందును.

తస్యైష ఏవ శారీర ఆత్మా, యః పూర్వస్య; తస్మాద్వా
ఏతస్మాద్విజ్ఞానమయాత్ అన్యో౽ంతర ఆత్మానందమయః తేనైషపూర్ణః

ఆమనోమయ కోశమునకు ఈ శరీరమందలి విజ్ఞానయకోశమే ఆత్మ. ఆ యీ విజ్ఞానమయ కోశముకంటె దానిలోని ఆనందమయకోశము వేఱైనది. ఆనందమయకోశముచే విజ్ఞానమయ కోశము నిండియున్నది.

సవాఏష పురుషవిధ ఏవ తస్య పురుషవిధతాం
అన్వయం పురుషవిధః

ఆయానందమయకోశము పురుషాకారముగలది. అన్నమయకోశము ననుసరించి యానందమయకోశమును పురుషాకారముగలదే.

తస్యప్రియమేవ శిరః, మోదోదక్షిణః పక్షః, ప్రమోద ఉత్తరః పక్షః
ఆనంద ఆత్మా బ్రహ్మ పుచ్ఛంప్రతిష్ఠా, తదప్యేష శ్లోకోభవతి॥

ఆనందమయపక్షికి ప్రియమె శిరస్సు, మోదము కుడిఱెక్క ప్రకృష్ట మోదము ఎడమఱెక్క, ఆనందమె మధ్యభాగము ఆధారమైనదితోక. ఇది యీ యర్థమునుజెప్పుశ్లోకము.

ఇతి

పంచమో౽నువాకః

ఇంక

అయిదవయనువాకము.

యజ్ఞములఁజేసి విజ్ఞానియలరుఁ గర్మలనుజేయు;
ప్రథమ విజ్ఞాన బ్రహ్మనుపాసింత్రు దేవులెల్ల
బ్రహ్మముగను విజ్ఞానముపాసించుచో నటఁబొర
పడనిచో మేనఁ బాపముల్ విడికోర్కెలెల్లఁ బొందు॥

దేవులనఁగా నింద్రియములు ఇంద్రాది దేవతలును అని గ్రహింపవలయును.

కన మనోమయమునకు విజ్ఞానమయమె
యాత్మ; విజ్ఞానమయ కోశమందు వేఱె
యలరు నానందమయ కోశమనెడు పేర;
మఱియుదానిచే విజ్ఞానమయము నిండె॥

వఱలు నానందమయ కోశంబు పురుషునట్లు
అన్నమయ కోశరూపంబు ననుసరించి
యట్లయానందమయ కోశమవ్విధమున
పురుషునాకృతి గలదియై పొలుచుచుండు॥

వెలయు నానందపక్షికిఁ బ్రియమెశిరసు
మోదము కుడిఱెక్క ప్రమోదమొప్పు నెడమ
దింక నానందమే మధ్య దేహమగును
మఱియు బ్రహ్మంబుతోకయౌ మంత్రమిద్ది॥

ఇది

అయిదవ యనువాకము

అథ

షష్ఠో ఒనువాకః

అసన్నేవ స భవతి అసద్బ్రహ్మేతి వేదచేత్
అస్తి బ్రహ్మేతి చేద్వేద సంతమేనం తతో విదురితి
తస్యైష ఏవ శారీర ఆత్మా యః పూర్వస్య॥

బ్రహ్మములేదని తెలిసినచో వాఁడు అసన్మార్గుఁడే యగును, బ్రహ్మము గలదని తెలిసినచో వీనిని సన్మారుఁడని యందురు, ఆ విజ్ఞానమయ కోశమునకుఁ బూర్వము చెప్పినదానికే యానందమయ మెఆత్మ.

అథాతోఒనుప్రశ్నాః, ఉతావిద్వానముం లోకంప్రేత్య
కశ్చన గచ్ఛతీ ౩; ఆహో విద్వానముం లోకంపేత్య, కశ్చిత్సమశ్నుతా ౩ ఉ॥

మఱి యింక గురువును గుఱించి శిష్యుఁడడిగిన ప్రశ్నలు చెప్పఁబడును ఆ విద్వాంసుఁడుగూడ ఈ లోకమును విడిచి బ్రహ్మమును బొందునా? పొందఁడా! లేక విద్వాసుఁడె ఈ లోకమునువిడిచి బ్రహ్మమును పొందునా లేక విద్వాంసుఁడు గూడఁ బొందఁడా!

సోఒకామయత బహుస్యాం, ప్రజా యే యేతి
సతపో ఒతప్యత, సతప స్తప్త్వా, ఇదం సర్వమసృజత
యదిదం కించ, తత్సృష్ట్వా తదేవాను ప్రావిశత్
తదనుప్ర విశ్య సచ్చత్యచ్చాఒభవాత్, నిరు క్తంచ
నిలయనం చానిలయంచ విజ్ఞానం చావిజ్ఞానంచ
సత్యం చానృతంచ, సత్యా మభవత్, యదిదంకించ
తత్సత్య మిత్యాచక్షతే, తదప్యేషశ్లోకో భవతి॥

"బహురూపములుగల వాఁడనగుదును ప్రజలనుసృజింతు" అని యతఁడు కోరెను. అతఁడు ధ్యానముచేసెను అతఁడు ధ్యానముచేసి ఈ ప్రపంచములో ఏదైతే ఉన్నదో దీనినంతను సృజించెను, దానినిసృజించి దానినే ప్రవేశించెను. దానిని ప్రవేశించి రూపముగల వస్తువును రూపములేని వస్తువు అయ్యెను. ఇట్టిదని చెప్పఁదగినది ఇట్టిదని చెప్పరానిదియు ఆశ్రయమైనది ఆశ్రయము

౩౦౬

ఆఱవ యనువాకము.

బ్రహ్మమది లేదని తెలియువాఁ డసత్పురుషుఁడగును
బ్రహ్మము గలదని తెలియుహాని సత్పురుషుఁడంద్రు
భువిని విజ్ఞానమయ కోశమునకెల్ల యపుడుగూడ
నమలమానందమయకోశ మాత్మయై పొలుచుచుండు॥

బ్రహ్మము బాహ్య వ్యవహారమునకు అతీతమై యుండుటవల్ల నాస్తికులైన మూర్ఖులకదిలేదను బుద్ధిగలుగునని భావము.

శిష్యుఁడడిగిన ప్రశ్నలు చెప్పఁగాబడును నింక
అవనివిడి మూఢుఁడును బ్రహ్మమరయునె లేకగనఁడ
ఇలనువీడి బ్రహ్మమును దర్శించునె జ్ఞానియొకఁడె
లేకయట్టి బ్రహ్మమును దర్శింపఁడో జ్ఞానికూడ॥

బ్రహ్మమునకు పక్షపాతము ఉండదుగాన అజ్ఞాని జ్ఞానియను భేదము లేకుండ అందఱకు అది దొరకునా అనిప్రశ్న యభిప్రాయము.

"బహురూపములఁగాంతుఁ బ్రజసృజింతు" ననిబ్ర
హ్మముకోరెఁగోరి ధ్యానంబుచేసె
అట్లుధ్యానముచేసి యందిందు నున్నట్టి
యీ సమస్తంబును సృష్టిచేసె
అట్లు సృష్టినిజేసి యందెబ్రహ్మము ప్రవే
శించె; నట్లులు ప్రవేశించియందు
మూర్తమును నమూర్తమును నయ్యెఁ; నిట్టి ద
న్నదియు, నిట్టిదనన్ రానిదయ్యె
సాశ్రయంబు నయ్యె నిరాశ్రయంబు నయ్యె
జడముఁ జేతనమును నయ్యెఁ; సత్య మనృత
మయ్యెఁ; బరమార్థ సత్యంబునయ్యె, సర్వ
మయ్యె, సత్యమందురుదీని; మంత్ర మిద్ధ

లేనిదియు, చేతనముజడము సత్యము (=ఆపేక్షికసత్యము) అసత్యము, పరమార్థ సత్యము అయ్యెను. ఈ సర్వప్రపంచమయ్యెను, కనుక ఆ బ్రహ్మము (=సద్రూపము) అందురు, బ్రహ్మము లేదనువారికి సమాధానముగా ఈ బ్రహ్మకార్యములన్నియుఁ జెప్పఁబడెను. ఈ యర్థమునుజెప్పు శ్లోకమిది.

ఇతి

షష్ఠోఽనువాకః

అథ

సప్తమో అనువాకః

అసద్వా ఇదమగ్ర ఆసీత్, తతోవైస దజాయత ఁదాత్మానం
స్వయమకురుత, తస్మాత్తత్సుకృత ముచ్యత ఇతి
యద్వైతత్సుకృతం, రసోవైస, రసంహ్యేవాయం
లబ్ధ్వాఽఽనందీభవతి, కో హ్యేవాన్యాత్ (అన్యాత్=అపానకర్మకుర్యాత్)
కఃప్రాణ్యాత్ యదేష ఆకాశ ఆనందోనస్యాత్ ఏషహ్యేవానందయాతి॥

ఈ బ్రహ్మము మొదట నామరూపాదులులేనిదై యుండెను. దాని నుండియె నామరూపాదులుగల యీ ప్రపంచముపుట్టెను. నామరూపాదులులేని యాబ్రహ్మమే స్వయముగఁ జేసెను. కనుక అది తనకుఁదాను జేసికొనెను గాన సుకృతమని చెప్పఁబడుచున్నది. అతఁడు రస (=ఆనంద) స్వరూపుఁడు. ఇతఁడు రసమునెపొంది ఆనందముగలవాఁడగును, ఇతఁడు ఆకాశరూప హృదయమగు ఆనంతస్వరూపుఁడై యుండకున్న నింకెవఁడు అపానకర్మను ప్రాణకర్మనుజేయును, ఇతఁడె ఆనందపెట్టును.

యదా హ్యేవైష ఏతస్మి న్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తే
అనిలయనే ఽభయం ప్రతిష్ఠాం విందతే అథసోఽభయంగతో భవతి॥

ఎప్పుడైతే ఈ సాధకుఁడు కనిపింపని మాఱని, యిట్టిదనరాని ఆశ్రయములేని యీ బ్రహ్మమందు భయరహితమైన ఆత్మస్వరూపమును బొందునో అప్పు డతఁడు అభయమును బొందినవాఁడగును.

బ్రహ్మము లేదన్నవారికి సమాధానముగా బ్రహ్మకార్యమగు సృష్టి యంతయుఁజెప్పి బ్రహ్మమున్నదని యిందు నిరూపింపబడెను. "సత్య మమృత మయ్యె" అనుచోట సత్యమనఁగా ఆపేక్షికము వ్యావహారికమునగు సత్య స్వరూపము చెప్పఁబడినది.

ఇది

ఆరవఅనువాకము

ఇంక

ఏడవయనువాకము

ఆదిలో నామరూపాదులు లేని య
        వ్యాకృత బ్రహ్మమై యఖిలముండె
అవ్యాకృతమగు బ్రహ్మమునుండి నామ రూ
        పాదులుగల యీ ప్రపంచ మొదవె
అవ్యాకృతమగు బ్రహ్మము తన్ను స్వయముగ
        నీ ప్రపంచముగఁ గావించుకొనియె
తనకుఁ దాఁగర్తయౌటను బుట్టుఁడౌటను
        నాబ్రహ్మము సుకృతంబనఁగఁబడియె।

ఆతఁడు రస స్వరూపుఁడౌ; నతఁడు రసము
ననుభవించి యానందించు; నతఁడు హృదయ
గుహను నానందమై యుండకున్న నెట్లు
నడచుఁ బ్రాణము; లితఁడె యానందపెట్టు.

వ్యాకృతము=నామరూపాలుగలది, అవ్యాకృతము=నామరూపాదులులేనిది

తనువులేని మాటని యిట్టిదనఁగరాని
యాశ్రయములేని యా బ్రహ్మమందు నభయ

యదా హ్యేవైష ఏతస్మి న్నుదర (ఉత్ + అరమ్) మంతరం
కురుతే, అథతస్య భయం భవతి, త త్త్వేవ (తత్తు + ఏవ) భయం
విదుషో౽మన్వానస్య, తదప్యేష శ్లోకో భవతి॥

ఎప్పుడైతే ఈ సాధకుఁడు ఈ బ్రహ్మమందు స్వల్పమైన ఛిద్రమును (ఉత్ + అరం) జేయునో మఱి వానికి భయము కలుగును. ఒకటిగాఁదలఁపని పండితం మన్యునికి ఆబ్రహ్మమే భయమగును. ఈ యర్థమును జెప్పు శ్లోకమిది.

ఇతి

సప్తమో౽నువాకః

అథ

అష్టమో ౽నువాకః

భీషా౽స్మాద్వాతః పవతే, భీషోదేతి సూర్యః
భీషా౽స్మాదగ్నిశ్చేంద్రశ్చ, మృత్యుర్ధావతి పంచమ ఇతి॥

భయముచే ఈ బ్రహ్మమునుండి గాలివీచును. భయముచే సూర్యుఁడుదయించును. భయముచే దీనినుండి యగ్నియు నింద్రుఁడును పనిచేయుదురు. అయిదవదైన మృత్యుదేవత తనపనిచేయఁబరువెత్తును.

సైషా౽౽నందస్య మీమాంసా భవతి, యువాస్యాత్సాధు యువా
అధ్యాయకః, ఆశిష్ఠో ద్రఢిష్ఠో బలిష్ఠః తస్యేయం పృథివీ సర్వా
వి త్తస్య పూర్ణాస్యాత్, స ఏకో మానుష ఆనందః॥

ఇపుడు ఇది యానందముయొక్క మీమాంస చెప్పఁబడుచున్నది మనుజుఁడు యువకుఁడై సాధువయి చదుకొన్నవాఁడై చురుకైనవాఁడై దార్ఢ్యముగలవాఁడై బలవంతుఁడై యుండి వానికి సమస్తభూమియుండి యా భూమి ధనములతో నిండియున్నచో అట్టివానికిఁ గలిగెడి యానందము ఒక మానుషానంద మనఁబడును.

మైన యాత్మస్వరూపము నందు నెపుడు
సాధకుం డభయమొందును సంతతంబు॥

ఇట్టి బ్రహ్మమునెడ నల్పమేని భేద
దృష్టి నుంచ సాధకుండు భీతిల్లు మిగుల
తానునదియునొక్కటెయని తలంపలేని
జ్ఞానికదె బ్రహ్మ భయమౌను మంత్రమిద్ది॥

ఇది

ఏడవ యను వాకము.

ఇంక

ఎనిమిదవయను వాకము

ఆతనివలన భీతిలి గాలి క్షితినివీచు
ఆతనివలన భీతిలి సూర్యుండవని వెలుంగు
అతనివలన భీతిలి యింద్రుండగ్ని నడతు
రతనివలన భీతిలి మృత్యువది చరించు॥

ఇంక నానంద మీమాంసయిపుడిదె చేయంబడును
యువకుండిట సాధుయువకుండై యుక్తాధ్యయనము చేసి
ఘనుండయి దృఢుండై శక్తుండై ధనపూర్ణ భువిప్రభువయి
పడయు నానందమొక మానుషానంద మనంగబడును

ఆనందస్వరూపుండైన బ్రహ్మమును బొందవలయునుగాన జీవులలో నేయేవిధము లైన యానందములు గలవో యెట్టియానందము గొప్పదో యేయానందమును బొంది బ్రహ్మస్వరూపమును బొందవలయునో తెలుపుట కానందమీమాంస చేయ యబడుచున్నది.

తేయేశతం మానుషా ఆనందా స ఏ కోమనుష్యగంధర్వాణా
మానందః, శ్రోత్రియస్య చాఽకామహతస్య॥

అట్టి మనుష్యా నందములు నూఱైనచో అవినూఱు గలిసి మనుష్య గంధర్వులకు (= మనుష్యులై పుట్టి పుణ్యముచే గంధర్వులైన వారికి) ఒకయానందమగును. అది కామములచే హతుడుగాని శ్రోత్రియునికినికలుగును.

తేయే శతం మనుష్యగంధర్వాణామానందాః స ఏకో
దేవగంధర్వాణామానందాః శ్రోత్రియస్యచాఽకామహతస్య ॥

అట్టి మనుష్యగంధర్వుల యానందములు నూఱైనచో అవినూఱుకలిసి సహజముగనున్న దేవగంధర్వులకును ఒకయానందమగును. అది కామములచేత హతుఁడుగాని శ్రోత్రియునికిని కలుగును.

తేయే శతందేవ గంధర్వాణామానందాః స ఏకః పితౄణాం
చిరలోక లోకానామానందః శ్రోత్రియస్య చా కామతస్య॥

అట్టి దేవగంధర్వుల యానందములు నూఱైనచో అవి నూఱుగలిసి సహజముగనున్న దేవగంధర్వులకు ఒక యానందమగును. అది కామములచేత హతుఁడుగాని శ్రోత్రియునికిని కలుగును.

తేయే శతం పితౄణాం చిరలోక లోకానా మానందా
స ఏక ఆజానజానాందేవానామానందః శ్రోత్రియస్యచా కామహతస్య॥

అట్టి చిరస్థాయియగు లోకమునందున్న పితృదేవుల యానందములు నూఱైనచో అవినూఱుగలిసి ఆజానజులను దేవులకు ఒక యానందమగును. అది దేవతలకు కామములచేత హతుఁడుగాని శ్రోత్రియునికిని కలుగును.

తేయే శత మాజానజానాందేవానామానందాః, స ఏకః కర్మదేవానాం
దేవానామానందః యే కర్మణా దేవా నపియంతి, శ్రోత్రియస్యచాకామహతస్య

అట్టి ఆజానలోకమందున్న దేవతలయానందములు నూఱైన అవినూఱుకలిపి వైదికకర్మచే దేవతలను బొందిన కర్మదేవులనే దేవతలకు ఒక యానందమగును అది కామములచేత హతుఁడుగాని శ్రోత్రియునికిని కలుగును.

తేయే శతం కర్మదేవానాం దేవానామానందాః స ఏకో దేవానా
మానందః శ్రోత్రియస్య చాకామతస్య॥

అట్టి మానుషానందములన్ని నూఱైన యెడల
కేవలమ్మొక్క యానందమై విరాజిల్లుచుండు
మానవులయి గంధర్వులౌ మనుజగంధర్వులకును
కామములచేత నిహతుడుగానట్టి శ్రోత్రియునికి॥

అట్టి మనుజగంధర్వుల యానందములును నూఱు
కేవలమ్మొక్క యానందమై విరాజిల్లుచుండు
దివ్యులై సాజముగనున్న దేవగంధర్వులకును
కామములచేత నిహతుడు గానట్టి శ్రోత్రియునికి।

అట్టి దేవగంధర్వుల యానందములును నూఱు
కేవలమ్మొక్క యానందమై విరాజిల్లుచుండు
అచిరస్థాయిలోకాల నగు పితృదేవతలకు
కామములచేత నిహతుడుగానట్టి శ్రోత్రియునికి॥

అట్టి పితృదేవతలైన యానందములును నూఱు
కేవలమ్మొక్క యానందమై విరాజిల్లుచుండు
అవల నాజానమనులోకమందున్న దేవులకును
కామములచేత నిహతుడుగానట్టి శ్రోత్రియునికి।

స్మృత్యుక్త కర్మవిశేషమువల్ల దేవతలైనవారు ఆజానజ దేవతలు.

అట్టియాజాన దేవులయానందములును నూఱు
కేవలమ్మొక్క యానందమై విరాజిల్లుచుండు
ఆవిహిత కర్మచేఁ గర్మదేవులౌ దేవతలకు
కామములచేత నిహతుడుగానట్టి శ్రోత్రియునికి॥

వైదిక కర్మలు చేయుటవలన దేవతలైనవారు కర్మదేవులు.

అట్టి కర్మదేవులకుఁగల్గు నానందములును నూఱు
కేవలమ్మొక్క యానందమై విరాజిల్లుచుండు

అట్టి కర్మదేవుల యానందములు నూతైనచో అవి నూఱుకలిసి దేవతలకు అది కామములచే హతుఁడుగాని శ్రోత్రియునికిని కలుగును ఒక యానంగమగును.

తేయే శతం దేవానామానందాః స ఏక ఇంద్ర
స్యానందః శ్రోత్రియస్య చాకామహతస్య॥

అట్టి దేవుల యానందములు నూతైనచో అవి నూఱుకలిసి దేవపతి యింద్రునికి ఒక యానందమగును అది కామములచే హతుఁడుగాని శ్రోత్రియునికిని కలుగును.

తేయే శతమింద్ర స్యానందాః స ఏకో బృహస్పతే రానందః
శ్రోత్రియస్య చాకామహతస్య

అట్టి ఇంద్రుని యానందములు నూరైనచో అవి నూఱుకలిసి దేవగురువగు బృహస్పతికి ఒక యానందమగును అది కామములచేత హతుఁడుగాని శ్రోత్రియునికిని కలుగును.

తేయే శతం బృహస్పతే రానందాః స ఏకః
ప్రజాపతే రానందః శ్రోత్రియస్య చాకామహతస్య॥

అట్టి బృహస్పతి యానందములు నూరైనచో అవి నూఱుకలిసి సృష్టికర్తయైన ప్రజాపతికి ఒక యానందమగును అది కామములచేత హతుఁడుగాని శ్రోత్రియునికిని కలుగును.

తేయే శతం ప్రజాపతే రానందాః స ఏకో
బ్రహ్మణ ఆనందః శ్రోత్రియస్య చాకామహతస్య

అట్టి ప్రజాపతి యానందములు నూరైనచో అవి నూఱుకలిసి బ్రహ్మకు ఒక యానందమగును అది కామములచేత హతుఁడుగాని శ్రోత్రియునికిని కలుగును.

సయశ్చాయం పురుషే యశ్చాసావాదిత్యే సఏకః, సయఏవంవిత్
అస్మాల్లోకాత్ప్రేత్య ఏతమన్నమయమాత్మాన ముపసంక్రామతి
ఏతంప్రాణమయ మాత్మాన ముపసంక్రామతి ఏతం మనోమయ మాత్మానం

హవిసె భుజియించు ముప్పదిమువ్వురైన దేవతలకు
కామములచేతనిహతుడుగానట్టి శ్రోత్రియునికి॥

ఆహవిర్భుజుల్ దేవుల యానందములును నూఱు
కేవలమ్మొక్క యానందమై విరాజిల్లుచుండు
అఖిలదేవతలకుఁ బ్రభువైనట్టి యింద్రునకును
కామములచేత నిహతుఁడుగానట్టి శ్రోత్రియునికి॥

అట్టి సురపతి యింద్రుని యానందములును నూఱు
కేవలమ్మొక్క యానందమై విరాజిల్లుచుండు
అఖిలసురపతి కాచార్యుఁడైన బృహస్పతికిని
కామములచేత నిహతుఁడుగానట్టి శ్రోత్రియునికి॥

ఆ సురగురు బృహస్పతి యానందములును నూఱు
కేవలమొక్క యానందమై విరాజిల్లుచుండు
అఖిలజగముల సృజియించునట్టి ప్రజాపతికిని
కామములచేత నిహతుఁడుగానట్టి శ్రోత్రియునికి॥

అట్టి స్రష్టప్రజాపతి యానందములును నూఱు
కేవలమొక్క యానందమై విరాజిల్లుచుండు
ఘనుఁడు సర్వమైన హిరణ్యగర్భుఁడౌ బ్రహ్మమునకు
కామములచేత నిహతుఁడుగానట్టి శ్రోత్రియునికి॥

పురుషహృదిఁగలది రవిమండల మధ్యగలది బ్రహ్మ
మొకటి; యిటుగాంచువాఁడటఁబోయి యన్నమయమాత్మఁ

ముపసంక్రామతి ఏతం విజ్ఞానమయ మాత్మాన ముపసంక్రామతి
ఏతమానందమయ మాత్మాన ముపసంక్రామతి, తదప్యేషశ్లోకో భవతి॥

పురుషునియందే బ్రహ్మము గలదో సూర్యునియందే బ్రహ్మము గలదో అదియొక్కటే. దీనినిట్లు దెలిసినవాఁడు ఈ లోకమునుండిపోయి ఈ యన్నమయమందున్న యాత్మను బొందును ప్రాణమయ మనోమయ విజ్ఞానమయానందమయాత్మలను బొందును.

ఇతి

అష్టమో ఽనువాకః

అథ

నవమో ఽనువాకః

యతోవాచో నివర్తంతే అప్రాప్యమనసా సహ
ఆనందం బ్రహ్మణో విద్వాన్ నబిభేతి కుతశ్చన ఇతి

ఎందుండి వాక్కులు మనసస్సుతోఁగూడ దానిని జేరలేక వెనుకకు మరలిపోవుచున్నవో యట్టి యానందరూప బ్రహ్మమును దెలిసిన బ్రాహ్మణుఁ డెప్పుడు భయముపొందఁడు.

ఏతం హ వావ న తపతి, కిమహం సాధు నాఽకరవమ
కి మహం పాప మకరవ మితి॥

"ఎందుకునేను మంచిపని చేయకపోతిని, ఎందుకునేను పాపముచేసితిని" అను దుఃఖములు ఇట్టి బ్రహ్మవేత్తను బాధింపలేవు

స య ఏవం విద్వానేతే ఆత్మానంస్పృణుతే, ఉభేహ్యేవైష ఏతే
ఆత్మానంస్పృణుతే య ఏవం వేద, ఇత్యుపనిషత్॥

బొందుఁ బ్రాణమయాత్మనుబొందు, విజ్ఞానమయముఁ
బొందు నానందమయాత్మఁ బొందును మంత్రమిద్ది॥

ఇందు శిష్యుఁడడిగిన ఆరవయనువాకములోని ప్రశ్నలకు సమాధానము చెప్పఁబడినది. అన్నమయము మొదలు ఆనందమయము వఱకుఁగల కోశములను దెలిసికొన్నవాఁడేగాని మూర్ఖుఁడు బ్రహ్మమును దెలిసికొనలేఁడని భావము.

ఇది

ఎనిమిదవ యనువాకము

ఇంక

తొమ్మిదవయనువాకము.

వాక్కులు మనస్సుతోడనే బ్రహ్మపదము
దరియఁకాలక వెనుకకు మరలిపోవు
నట్టియవ్యయంబై యానంద మెఱుఁగు
బ్రాహ్మణుఁడెపుడు నెచ్చోట భయముగనఁడు॥

మంచిపనియేల చేయక మసలినాఁడ
ఏలపాపినై తిని మృత్యువేళ
కలుగుజడుని పశ్చాత్తాపములు ధరిత్రి
ఇట్టిబ్రహ్మవేత్తకు వ్యథ నిడఁగలేవు॥

ఇటుల మంచిచెడ్డల నెఱుఁగువాఁడు
ఆత్మమును తృప్తిపఱచు; నియ్యదియెఱుంగు

ఈ మంచిచెడ్డలను దెలిసినవాఁడు ఆత్మను సంతృప్తిపఱచును. ఈ యద్వైతమగు నానందబ్రహ్మమును దెలిసినవాఁడు ఈ మంచిచెడ్డలను ఆత్మ స్వరూపముగ సంతృప్తిపఱచును. ఇది బ్రహ్మవిద్యను దెలుపు ఉపనిషత్తు.

ఇతి
నవమోఽనువాకః
బ్రహ్మానందవల్లీ సమాప్తా

అథ

భృగువల్లీ

ప్రథమోఽనువాకః

భృగుర్వై వారుణిః వరుణం పితర ముపససార
అధీహి భగవో బ్రహ్మేతి, తస్మా ఏతత్ ప్రోవాచ, అన్నంప్రాణం
చక్షుః శ్రోత్రం మనోవాచమితి. తంహోవాచ, యతోవా
ఇమాని భూతాని జాయంతే, యేన జాతాని జీవంతి
యత్ ప్రయం త్యభిసంవిశంతి, తద్విజిజ్ఞాసస్వ
తద్బ్రహ్మేతి, సతపోఽతప్యత, సతపస్తప్త్వా॥

వరుణుని కుమారుఁడైన భృగువు తండ్రియైన వరుణుని "ఓ భగవంతుఁడా? బ్రహ్మమును దెలుపుము" అని సమీపించెను. "అన్నము (=అన్నమున కాశ్రయమైన శరీరము) ప్రాణము కన్ను చెవి మనస్సు నాకు ఇవి బ్రహ్మమును దెలిసికొను ద్వారములు" అనిచెప్పెను. "ఎందునుండి యీ భూతములు పుట్టుచున్నవో పుట్టినవి దేనిచే వర్ధిల్లుచున్నవో ఎందులయించుచున్నవో దేని స్వరూపమును బొందుచున్నవో అదే బ్రహ్మము," దానిని తెలిసికొనుము. అదే బ్రహ్మము అని చెప్పెను, అప్పుడాభృగువు తపస్సు చేసెను. అతఁడు తపస్సుచేసి.

ఇతి
ప్రథమోఽనువాకః

బ్రహ్మవేత్త మంచినిచెడ్డ బ్రహ్మముగనె
యెప్పుడుగవి తృప్తి పడు, నిదియుపనిషత్తు॥

ఉపనిషత్తు=బ్రహ్మవిద్యను దెలుపుతత్త్వము.

ఇది

తొమ్మిదవ యనువాకము.

ఇంక

భృగు వల్లి

మొదటియనువాకము.

వరుణుసుతుఁడు భృగువల్ల తనఁ దండ్రి
వరుణు సమీపించి భక్తితోడ
"భగవానుఁడా! నాకుబ్రహ్మమున్ దెల్పవె"
యనుచు నడుగ నాతఁడనియెనిట్లు
అన్నంబు ప్రాణంబు కన్ను చెవి మనస్సు
వాక్కులు బ్రహ్మకున్ ద్వారములగు
ఎందుండి భూతంబు వినియెల్లఁ బుట్టునో
పుట్టియు దేనిచేఁ బుష్టిచెందు
పుష్టిఁజెందియు నాశంబు పొందునపుడు
ఎందులయమొ దు; తాదాత్మ్యమొందునెందు
దీనినే బ్రహ్మమనుచును దెలిసికొనుము
అనఁగ భృగువుతపసు చేసె నట్లుచేసి॥

ఇది

మొదటి యనువాకము.

అథ

ద్వితీయోఽనువాకః

అన్నం బ్రహ్మేతి వ్యజానాత్. అన్నాద్ధ్యేవఖల్విమాని
భూతానిజాయంతే, అన్నేన జాతానిజీవంతి, అన్నం ప్రయంత్యభిసంవిశంతి ఇతి
తద్విజ్ఞాయ పునరేవ వరుణం పితర ముపససార॥

అన్నమునుండియే ఈ ప్రాణులు పుట్టుచున్నవికదా పుట్టినవి అన్నముచే వర్ధిల్లుచున్నవి. అన్నమందె లయించుచున్నవి, అందేతాదాత్మ్య మొందుచున్నవి. కనుక అన్నమును మొదట బ్రహ్మగా దెలిసికొనెను, అది తెలిసికొని అన్నము పుట్టునుగదా అని తిరిగి సందేహముచే తండ్రియైన వరుణుని సమీపించెను.

అధీహి భగవో బ్రహ్మేతి, తంహోవాచ తపసాబ్రహ్మ
విజిజ్ఞాసస్వ తపో బ్రహ్మేతి, సతపోఽతప్యత, సతప స్తప్త్వా॥

భగవంతుఁడా! బ్రహ్మమును దెల్పుమని భృగుసడిగెను. అంత "తపస్సుచే బ్రహ్మమును దెలిసికొనుము తపస్సెబ్రహ్మము (తపస్సెబ్రహ్మను దెలుపుసాధనము) అని తండ్రిచెప్పెను అంత అతఁడు తపస్సుచేసెను. అతఁడు తపస్సుచేసి.

ఇతి

ద్వితీయోఽనువాకః

అథ

తృతీయోఽనువాకః

ప్రాణో బ్రహ్మేతి వ్యజానాత్ ప్రాణాద్ధ్యేవ ఖల్విమాని భూతానిజాయంతే
ప్రాణేన జాతాని జీవంతి ప్రాణం ప్రయం త్యభిసంవిశంతీతి
తద్విజ్ఞాయ పునరేవ వరుణం పితర ముపససార.

ఇంక

రెండవయనువాకము.

అన్నమందుండియెకద యీ యఖిల భూతములుపుట్టు
అన్నమునఁ బెరుగు; నటలయమయి తాదాత్మ్యమొందు
ననుచు మొదట నన్నమును బ్రహ్మంబుగాఁ దెలిసికొనియె
తెలిసికొని సంశయముతోడ. దిరుగఁదండ్రి దరిఁజేరి॥

తండ్రి చెప్పిన దానినిబట్టి మొదటఅన్నమును బ్రహ్మముగాఁ దెలిసికొని అన్నమునకుఁగూడఁ బుట్టుక కనిపించుటచే పుట్టుక కలిగినది బ్రహ్మమెట్టులగు నని సంశయించి తిరుగఁదండ్రిని సమీపించెనని భావము.

బ్రహ్మమునుగూర్చి నాకు దెల్పవె మహాత్మ!
అని భృగువడుగఁగాఁ దండ్రియనియె నిట్లు
తపసుచేసి బ్రహ్మఁదెలియు తపసెబ్రహ్మ
అనఁగ భృగువు తపసుచేసె నట్లుచేసి॥

ఇది

రెండవ యనువాకము.

ఇంక

మూఁడవ యనువాకము.

ప్రాణమందుండియె కద యీ యఖిలభూతములు పుట్టు
ప్రాణమునఁబెరుగు, నటలయమెయి తాదాత్మ్యమొందు
ననుచుఁపిదపఁ బ్రాణమును బ్రహ్మంబుగాఁ దెలిసికొనియె
తెలిసికొని సంశయముతోడఁ దిరుగ ఁదండ్రిదరిఁజేరి॥

ప్రాణమునుండియె ఈ ప్రాణులు పుట్టుచున్నవిగదా పుట్టినవి ప్రాణముచే వర్ధిల్లుచున్నవి. ప్రాణమందె లయించుచున్నవి, అందె తాదాత్మ్యమొందుచున్నవి. కనుక అతఁడు పిదప ప్రాణమును బ్రహ్మగాఁ దెలిసికొనెను. అది తెలిసికొని తిరిగి సందేహముచే తండ్రిని సమీపించెను.

అధీహి భగవో బ్రహ్మేతి. తంహోవాచ తపసా బ్రహ్మవిజిజ్ఞాసస్వ
తపో బ్రహ్మేతి సతపోఽతప్యత, సతప స్తప్త్వా॥

"భగవంతుఁడా! బ్రహ్మమును దెలుపుమని భృగునడిగెను. అంత" తపస్సుచే బ్రహ్మమును దెలిసికొనుము తపస్సె బ్రహ్మము అని తండ్రియనెను అతఁడు తపస్సుచేసెను అతఁడు తపస్సుచేసి

ఇతి

తృతీయోఽనువాకః

అథ

చతుర్థోఽనువాకః

మనోబ్రహ్మేతి వ్యజానాత్ మనసో హ్యేవ ఖల్విమాని
భూతానిజాయంతే, మనసాజాతానిజీవంతి, మనః ప్రయం
త్యభి సంవిశంతీతి, తద్విజ్ఞాయ పునరేవవరుణం పితర ముపససార॥

మనస్సునుండియె యీ ప్రాణులు పుట్టుచున్నవిగదా. పుట్టినవి మనస్సుచేతనే వర్ధిల్లుచున్నవి, మనస్సునందె లయించుచున్నవి. అందె తాదాత్మ్యమొందుచున్నవి కనుక అతఁడు పిదప మనస్సును బ్రహ్మగాఁ దెలుసుకొనెను అది తెలిసికొని తిరుగ సందేహముచే తండ్రినిసమీపించెను.

అధీహి భగవో బ్రహ్మేతి, తంహోవాచ తపసాబ్రహ్మ
విజిజ్ఞాసస్వ తపోబ్రహ్మేతి, సతపోఽతప్యత సతపస స్తప్త్వా॥

ప్రాణమునకుఁగూడఁ బుట్టుక కలిపించుటచేఁ బ్రాణము బ్రహ్మమెట్టులగు నని సంశయించి తిరుగ.దండ్రిని సమీపించెనని భావము.

బ్రహ్మమునుగూర్చి నాకుఁదెల్పవె మహాత్మ!
అని భృగువడుగఁగాఁగాఁ దండ్రియని యెనిట్లు
తపసుచేసి బ్రహ్మఁదెలియు తపసెబ్రహ్మ
అనఁగ భృగువు, తపసుచేసె నట్లుచేసి

ఇది
మూఁడవ యనువాకము.

ఇంక
నాలుగవ యనువాకము.

మనసునుండియె కద యీ యఖిలభూతములు పుట్టు
మనసునఁబెరుగు, నటలయమ ది తాదాత్మ్యమొందు
ననుచుఁబిదప మనసును బ్రహ్మంబుగాఁ దెలిసికొనియె
తెలిసికొని సంశయముతోడ, దిరుగఁ దండ్రిదరిఁజేరె॥

మనస్సునకుఁగూడ పుట్టుక కనిపించుటచే పుట్టునది బ్రహ్మ మెట్టునగునని సంశయించి తండ్రి దగ్గరకుఁ బోయెనని భావము.

బ్రహ్మమునుగూర్చి నాకుఁదెల్పవె మహాత్మ!
అని భృగువడుగఁగాఁ దండ్రియనియె నిట్లు

భగవంతుఁడా! బ్రహ్మమును దెల్పుమని భృగునడిగెను. అంత "తపస్సుచే బ్రహ్మమును దెలిసికొనుము, తపస్సె బ్రహ్మముఅని తండ్రి చెప్పెను. అంత నతఁడు తపస్సుచేసెను. అతఁడు తపస్సుచేసి.

ఇతి
చతుర్థోఽనువాకః

అథ

పంచమోఽనువాకః

విజ్ఞానం బ్రహ్మేతి వ్యజానాత్, విజ్ఞానాద్ధ్యేవ ఖల్విమాని
భూతాని జాయంతే, విజ్ఞానేన జాతానిజీవంతి, విజ్ఞానం
ప్రయం త్యభిసంవిశంతీతి, తద్విజ్ఞాయ పునదేవవరుణం పితర ముపససార.

విజ్ఞానమునుండియె యీ ప్రాణులు పుట్టుచున్నవిగదా. పుట్టినవిజ్ఞానము చేతనె వర్ధిల్లుచున్నవి. విజ్ఞానమందెలయించుచున్నవి. అదెంతాదాత్మ్యమొందు చున్నవి. కనుక ఆతఁడు పిదప విజ్ఞానమును బ్రహ్మగాఁ దెలిసి కొనెను అదితెలుసుకొని సందేహముచే తండ్రిని సమీపించెను.

అధీహి భగవో బ్రహ్మేతి, తంహోవాచ, తపసా
బ్రహ్మ విజిజ్ఞాసస్వ తపో బ్రహ్మేతి సతపోఽతప్యత్, సతప స్తప్త్వా

భగవంతుఁడా! బ్రహ్మమును దెల్పుమని భృగునడిగెను. అంత "తపస్సుచేసి బ్రహ్మమును దెలిసికొనుము, తపస్సె బ్రహ్మము అని తండ్రి చెప్పెను. అంత నతఁడు తపస్సుచేసెను. అతఁడు తపస్సుచేసి.

ఇతి

పంచమోఽనువాకః

అథ

షష్ఠోఽనువాకః

ఆనందోబ్రహ్మేతి వ్యజానాత్, ఆనందాద్ధ్యేవ ఖల్విమాని భూతాని
జాయంతే, ఆనందేనజాతాని జీవంతి, ఆనన్దంప్రయంత్యభిశంవిశంతీతి॥

తపసుచేసి బ్రహ్మఁదెలియు, తపసెబ్రహ్మ
అనఁగ భృగువు తపసుచేసెనట్లు చేసి॥

ఇది
నాల్గవ యనువాకము.

ఇంక
అయిదవ యనువాకము.

అట్టి విజ్ఞానమందుండి యఖిలభూతములు పుట్టు
అందె పెరుగు; నందెలయము పొంది తాదాత్మ్యమొందు
ననుచువిజ్ఞానమునిఁక బ్రహ్మంబుగాఁ దెలిసికొనియె
తెలిసికొని సంశయముతోడఁ దిరుగఁదండ్రి దరిఁజేరి॥

బ్రహ్మమునుగూర్చి నాకుఁదెల్పవె మహాత్మ!
అని భృగువడుగఁగాఁ దండ్రియనియె నిట్లు
తపసుచేసి బ్రహ్మఁదెలియు; తపసెబ్రహ్మ
అనఁగ భృగువు తపసు చేసినట్లు చేసి॥

ఇది
అయిదవయనువాకము.

ఇంక
ఆఱవయనువాకము.

అట్టియానందమునఁ బ్రాణులన్ని పుట్టు
పుట్టియానందమునఁ గడుఁబుష్టిచెందు
అందెలయమునుబొంది తాదాత్మ్యమొందు
అనుచు నానందమె బ్రహ్మమని యెఱింగె॥

ఆనందమునుండియే యీ ప్రాణులు పుట్టుచున్నవి. పుట్టినవి ఆనందముచే వర్ధిల్లుచున్నవి. ఆనందమందె లయించుచున్నవి, ఆనందమందెతాదాత్మ్యమొందు చున్నవి కనుక అతఁడు పిదప ఆనందమును బ్రహ్మముగఁదెలిసికొనెను.

సైషా భార్గవీవారుణీ విద్యా
పరమే వ్యోమన్ ప్రతిష్ఠితా॥

భృగువు తెలిసికొన్న వరుణుండు చెప్పిన యీ విద్య యుత్తమమైన హృదయాకాశమందుఁ బ్రతిష్ఠించి యున్నది.

స య ఏవం వేద ప్రతితిష్ఠతి, అన్నవానన్నాదో భవతి
మహాన్ భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన మహాన్ కీర్త్యా॥

ఎవఁడిట్లు తెలిసికొనునో వాఁడానందబ్రహ్మమందె నిల్చును. అన్నము గలవాఁడై అన్నముతినఁగలవాడగును సంతానముచే పశువులతో బ్రహ్మ వర్చస్సుతో గొప్పవాఁడగును. కీర్తితోగూడ గొప్పవాఁడగును.

ఇతి
షష్ఠోఽనువాకః

అథ
సప్తమోఽనువాకః

అన్నం న నిన్ద్యాత్, తద్వ్రతం, ప్రాణోవా అన్నం శరీరమన్నాదం
ప్రాణేశరీరం ప్రతిష్ఠితం శరీరేప్రాణః ప్రష్ఠితః తదేతదన్నమన్నే ప్రతిష్ఠితం॥

అన్నమును నిందింపరాదు. అది వ్రతము. ప్రాణమె అన్నము. శరీరము అన్నమునుదినునది. ప్రాణమందు శరీరమునిలిచియున్నది శరీర మందు ప్రాణమునిలిచియున్నది. ఇట్టియన్నము అటువంటి యన్నమందు నిలిచి యున్నది.

స య ఏత దన్నమన్నే ప్రతిష్ఠితంవేద, ప్రతితిష్టతి, అన్నవాన్
అన్నాదో భవతి, మహాన్ భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మర్చసేన, మహాన్ కీర్త్యా

ఇటులవరుణుండు బోధింప భృగుపుత్రపసీ
నాచరించి తెలిసికొన్న యమలవిద్య
హృదయ పద్మకోశాకాశవిదితగుహను
నిశ్చలానంద పదమున నిలిచియుండె

ఇట్టియానంద బ్రహ్మంబు నెఱుఁగు వాఁడందెనిల్చి
అధికమౌ నన్నములఁబొందు; నన్నముల్ తినఁగఁజాలు
పశులతో సంతతులతోడ బ్రహ్మవర్చసముతోడ
పరమశుభకీర్తితోఁ గడువర్ధిల్లు మహితుఁడగును॥

ఇది
ఆఱవయనువాకము

ఇంక
ఏడవయనువాకము.

అన్నమును నిందచేయరాదది వ్రతంబు
ప్రాణమును నన్నమె శరీరమన్నముఁదిను
ప్రాణమునమేను. మేనునఁబ్రాణముండె
అట్టి యీ యన్నమే యన్నమందునిలుచు॥

అన్నమందన్నముండుట గన్నవాఁడందె నిల్చి
అధికమౌ నన్నమునఁబొందు నన్నముల్ తినఁగఁజాలు

ఎవఁడిట్లు ఈ యన్నము అన్నమందుండుటను తెలిసికొనువాఁడు అన్నమందె నిలిచియుండును అన్నవంతుఁడై అన్నమును దినువాఁడగును. సంతానముతోను పశువులతోడను బ్రహ్మవర్చస్సుతోను గొప్పవాఁడగును కీర్తిచే గొప్పవాఁడగును.

ఇతి

సప్తమోఽనువాకః

అథ

అష్టమోఽనువాకః

అన్నం న పరిచక్షీత తద్వ్రతం, ఆపోవా అన్నం జ్యోతిరన్నాదం
అప్సుజ్యోతిః ప్రతిష్ఠితం, జ్యోతిష్యాపః ప్రతిష్ఠితాః
తదేదన్న మన్నే ప్రతిష్ఠితం॥

అన్నమును విడిచిపెట్టరాదు. అది వ్రతము నీరే అన్నము, జ్యోతిస్సు అన్నమునుదినునది. నీటియందు జ్యోతినిలిచియున్నది. జ్యోతిస్సునందు నీళ్లు నిలిచియున్నవి. ఆ యీ యన్నము అగ్నియందు నిల్చియున్నది.

సయ ఏత దన్నమన్నే ప్రతిష్ఠితం, సయఏత దన్నమన్నే
ప్రతిష్ఠం వేద ప్రతిష్ఠతి, అన్నవానన్నాదో భవతి,
మహాన్ భవతి, ప్రజయా పశుభిర్బ్రహ్మ వర్చ సేన మహాన్ కీర్త్యా॥

ఎవఁడిట్లు ఈ యన్నము అన్నమందుండుటను దెలుసుకొనునో వాఁడు అన్నమందె నిలిచియుండును. అన్నవంతుఁడై అన్నమును దినువాఁడగును. సంతానముతోను పశువులతోను బ్రహ్మవర్చస్సుతోను గొప్పవాఁడగును కీర్తితోను గొప్పవాఁడగును.

ఇతి

అష్టమోఽనువాకః

పసులతో సంతతులతోడ బ్రహ్మవర్చసముతోడ
పరమశుభకీర్తితోఁ గడువర్ధిల్లు మహితుఁడగును.

ఇది
పదవయను వాకము.

ఇంక
ఎనిమిదవయను వాకము.

అన్నముఁ బరిహరిపరా దదివ్రతంబు
ఆ జలమెయన్నమగు; జ్యోతియన్నముఁదిను
జలమునన్ జ్యోతి, జ్యోతిలో జలమునుండు
అట్టియీా యన్నమే యన్నమందునిలుచు.

అన్నమందన్నముండుట గన్నవాఁడందేనిలుచు
అధికమౌ నన్నములఁబొందు నన్నముల్ తినఁగఁజాలు
పసులతో సంతతులతోడ బ్రహ్మవర్చసముతోడ
పరమశుభకీర్తితోఁ గడువర్ధిల్లు; మహితుఁడగును.

ఇది
ఎనిమిదవయనువాకము

అథ

నవమోఽనువాకః

అన్నంబహుకుర్వీత తద్వ్రతం, పృథివీవా అన్నం
ఆకాశోఽన్నాదః, పృథివ్యామాకాశః ప్రతిష్ఠితః ఆకాశే
పృథివీ ప్రతిష్ఠితా, తదేతదన్నమన్నే ప్రతిష్ఠితం॥

అన్నమును ఎక్కువగాఁ బండింపవలయును అదివ్రతము. భూమియె అన్నము. ఆకాశము అన్నముఁదినునది. భూమియందు ఆకాశమున్నది. ఆకాశమందు భూమియున్నది. ఆ యీ యన్నము అన్నమందు నిలిచి యున్నది.

తదేదన్నమన్నే ప్రతిష్ఠితం, సయ ఏత దన్న మన్నే
ప్రతిష్ఠితం వేద ప్రతిష్ఠితి, అన్నవానన్నాదోభవతి
మహాన్భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మ వర్చసేన మహాన్కీర్త్యా॥

ఎవఁడిట్లు ఈ అన్నమందుండుటను దెలిసికొనునో వాఁడు అన్నమందె నిలిచియిండును. అన్నవంతుఁడై అన్నమును దినువాఁడగును. సంతానము తోడను పశువులతోను బ్రహ్మవర్చస్సుతోను గొప్పవాఁడగును. కీర్తితోను గొప్పవాఁడగును.

ఇతి
నవమోఽనువాకః

అథ

దశమోఽనువాకః

నకంచన వసతౌ ప్రత్యాచక్షీత, తద్వ్రతం, తస్మాద్యయా కయాచ
విధయా బహ్వన్నం ప్రాప్నుయాత్, అరాధి అస్మై అన్నమిత్యాచక్షతే
ఏతద్వైముఖతోఽన్నంరాద్ధం, ముఖతోఽస్మై అన్నంరాధ్యతే

ఇంక

తొమ్మిదవయనువాకము.

అన్నముఁగడుఁ గూర్పవలయునది వ్రతంబు
అవనియునన్న; మాకాశమన్నముఁదిను
అవని నాకస; మాకసమందునవని
యలరు; నిట్టియన్నమె యన్నమందునిలుచు॥

అన్నమందన్నముండుటఁగన్న వాఁడందెనిలుచుట
అధికమౌ నన్నములఁబొందు; నన్నముల్ తినఁగఁజాలు
పశులతో సంతతులతోడ బ్రహ్మవర్చసముతోడ
పరమ శుభకీర్తితోఁ గడువర్ధిల్లు; మహాతుఁడగును॥

ఇది

తొమ్మిదవయనువాకము.

ఇంక

పదవయనువాకము.

తనయింటి కరుదెంచిన వానినెన్నఁడు
నవలఁ బొమ్మనఁగరా దది వ్రతంబు
ఇఁకనందుచే నేదోలాగు న్యాయత
నన్నంబుబ్రోగు చేయంగవలయు
అరుగుదెంచిన వాని "కన్నంబు సిద్ధమై
నది యందు మనమట్లనంగవలయు"

ఎత ద్వై మధ్యతోఽన్నం రాద్ధం మధ్యతోఽస్మా అన్నం రాధ్యతే
ఏతద్వా అంతతోఽన్నం రాద్ధం అంతతో అస్మా అన ం రాధ్యతే
య ఏవం వేద.

ఇంటికి వచ్చినవానినెవనిని వసతి ఇవ్వనని నివారింపరాదు. అది వ్రతము, కనుక తనవిధికృత్యములలో ఏదోవిధముచే ఎక్కువయన్నమును సంపాదింపవలయు. పెద్దలు వచ్చినవానికి అన్నము సిద్ధముగా నున్నదందురు. బాల్యమున ముఖ్యముగా అతిథికి నన్నముస్థిరమైనచో అన్నము పెట్టినవానికి బాల్యమున నన్నము సిద్ధమగును. నడియస్సున అన్నము సిద్ధము అయినచో నడివయస్సునందును అన్నము సిద్ధమగును, చివరివయస్సున అన్నము సిద్ధముగా నున్నదన్నచో జివరివయస్సునం ద ౦కును అన్నముసిద్ధమగును. ఎవఁడిది తెలిసికొనునో వానికిని అన్నము సిద్ధమగును.

క్షేమ ఇతివాచి యోగక్షేమ ఇతి ప్రాణాపానయోః
కర్మేతి హస్తయోః గతిరితి పాదయోః, విముక్తిరితి పాయౌ
ఇతిమానుషీఃసమాజ్ఞాః

బ్రహ్మము వాక్కున క్షేమరూపమున ప్రాణాపానములందు యోగక్షేమ రూపమై చేతులందు కర్మరూపమై పాదములందు గమనరూపమై పాయుద్వారమునందు మల విమోచన రూపమై యున్నది" ఇవి మనుజులు చేయఁదగిన యుపాసనలు.

అథదైవీః, తృప్తిరితి వృష్టౌ, బలమితి విద్యుతి, యశ ఇతి
పశుషు, జ్యోతిరితినక్షత్రేషు, ప్రజాతిరమృతానంద ఇత్యుపస్థే
సర్వమిత్యాకాశే, తత్ప్రతిష్ఠే త్యుపాసీత. ప్రతిష్ఠావాన్భవతి
తన్మహ ఇత్యుపాసీత మహాన్భవతి॥

ఇంక దైవోపాసనలు చెప్పఁబడుచున్నవి, బ్రహ్మము వర్షమందు అన్నాదిహేతువగు తృప్తిరూపముగను మెఱపునందు బలముగను, పశువులందె యశస్సుగను నక్షత్రములందు జ్యోతిగను ఉపస్థమందు సంతానముగ అమృతముగ ఆనందముగను, ఆకాశమందు సర్వ వస్తురూపముగను ఉండును. కనుక అది యన్నిటికి ఆధారమని యుపాసించవలెను. ఉపాసించు వాడు

జిన్నప్పు తనకును నన్నమొదవు
నడివయస్సున శ్రద్ధగా నన్నమిడిన
నడివయస్సునఁ దనకును నన్నమొదవు
అంత్యవయస్సున శ్రద్ధగా నన్నమిడిన
అంత్యవయసునఁ దనకును నన్నమొదవు
మఱి యునిటు గాంచువాఁడు తత్ఫలమునొందు॥

వాక్కులను బ్రహ్మ క్షేమరూపమయి. యపానమునను
ప్రాణమునను యోగక్షేమమయి, కేలఁగర్మ యగును
పాదములగతియై పాయువందు విముక్తి యగును
అనియుపాసింపఁదగు నివిమనుజు సుపాసనములు॥

మఱిః కదైవోపాసనలు చెప్పఁబడు, బ్రహ్మ
తృప్తియై యన్నాత్మ దృష్టి నుండు
మెఱపులో బ్రహ్మంబు బలరూపమై యుండు
పశువుల యశస్సు రూపముననుండు
అమృతమై యానందమై పుత్త్రరూపతన్
బ్రహ్మ ముపస్థమం దమరియుండు
ఒగిని నక్షత్రాల జ్యోతిరూపతనుండు
నాకసంబున సమస్తాత్మకమగు
ఇది ప్రతిష్ఠ యనుచు నుపాసింపవలయు
దీననీయుపాసకుడు, ప్రతిష్ఠపొందు

ప్రతిష్ఠకలవాఁడగును, దానిని మహత్తత్వముగల దానినిగ ఉపాసింపవలయును. ఉపాసించినచో గొప్పవాఁడగును.

తన్మనఇత్యుపాసీత, మానవాన్ భవతి,
తన్నమ ఇత్యుపాసీత, నమ్యంతేఽస్మైకామాః॥

ఆ బ్రహ్మమును మనసు అని యుపాసింపవలెను. మనసశక్తిగలవాఁడగును నమసు అని యుపాసింపవలెను. వీనికిఁ గామములు లొంగియుండును.

తద్బ్రహ్మేత్యుపాసీత బ్రహ్మవాన్ భవతి, తద్బ్రహ్మణః
పరిమర ఇత్యుపాసీత, పర్యేణం మ్రియంతే ద్విషంతః సపత్నాః
పరియేఽప్రియా భ్రాతృవ్యాః, సయశ్చాయం పురుషే యశ్చాసావాదిత్యే స ఏకః

ఆ బ్రహ్మ చాలగొప్పదని యుపాసింపవలయు చాలగొప్పగుణము గలవాడగును, ఆ బ్రహ్మవంటి యాకాశమును పరిమరమని యుపాసింపవలయు ఈ యుపాసకుని ద్వేషించువారు శత్రువులు అప్రియులైన భ్రాతృవ్యులు మరణింతురు, పురుషుని హృదయమందున్న బ్రహ్మమును సూర్యమండల మందున్న దియు నొకటే.

సయ ఏవంవిత్ అస్మాల్లోకాత్ప్రేత్య ఏతమన్నమయ
మాత్మాన ముపసంక్రమ్య, ఏతం ప్రాణమయ మాత్మానముపసంక్రమ్య
ఏతం మనోమయ మాత్మానముప సంక్రమ్య, ఏతం విజ్ఞానమయ
మాత్మన ముపసంక్రమ్య
ఏత మానందమయ మాత్మాన ముపసంక్రమ్య ఇమాల్లోకాన్ కామాన్నీ
కామరూప్యను సంచరన్॥

ఇట్లు దెలిసినవాఁడు ఈ లోకమునుండిపోయి ఈ యన్నమయాత్మను పొంది యీ ప్రాణమయాత్మనుపొంది ఈ మనోమయయాత్మనుపొంది ఈ విజ్ఞానమయాత్మను పొంది యీ యానందమయాత్మను పొంది ఇష్టమైన యన్నముగలవాఁడై ఈలోకముల దిరుగును.

ఏతత్సామ గాయన్నాస్తే, హా౩ వు హా౩ వు హా౩ వు
అహమన్న మహమన్న మహమన్నం, అహమన్నాదో౩ అహమన్నాదో౩
అహమన్నాదః, అహంశ్లోకకృ ద౯ంశ్లోకకృదంశ్లోకకృత్

ఇదె మహత్తుగలదని యుపాసింపవలయు
నవల నీయుపాసకుఁడు మహత్త్వమొందు॥

ఇదియె మననమనుచును నుపాసింపవలయు
మఱియు నీయుపాసకుఁడెంతొ మననమొందు
ఇఁకనమన గుణమని యుపాసింపవలయు
ఈ యుపాసకునికిఁ గోర్కెలెల్ల లొంగు॥

ఇదె బ్రహత్త మనమని యుపాసింప బృహద్గుణుఁడగు
ఆకసంబును బరిమరమని యుపాసింపవలయు
వానిద్వేషులు నశ్రియుల్ భ్రాతృవ్యులు మరణింత్రు
పురుషహృదిలోను రవిమధ్యఁగలది యాబ్రహ్మమొకటె॥

పరిమరము=తెరచాప. మెఱపుసృష్టి, చంద్రుఁడు సూర్యుఁడు అగ్ని అను నైదుదేవతలను గ్రమింగునదిగాన ఆకాశముగూడ పరిమరమనంబడెను.

ఇట్లు విధిగాంచు వాఁడటకేగి యన్నమయమాత్మ
పొందిప్రాణ మయాత్మనుబొంది విజ్ఞాన మయము
పొంది యానందమయమాత్మ పొందియిష్టాన్నముఁదిని
కామరూపుఁడై యిట్టిలోకములలోఁ దిరుగుచుండు॥

ఈయన్న మయాదిరూపములను దెలిసినవాఁడు అన్నమయాదులను క్రమముగా ఆనందమయము వఱకుపొంది స్వేచ్ఛాహారుఁడై యాయాలోకములను దిరుగును. తానేకరూపుఁడైనను సర్వశక్తిమంతుఁడుగాన సర్వరూపుఁడుగానఁ దనకిష్టమైన రూపములను బొందునని భావము.

ఆహా! యాహా! యాహా! యాయన్నమను నేను
ఆయన్నమను నేను నన్నమేను
అన్నభక్షిని నేను అన్నభక్షిని నేను
అన్నభక్షిని నేను ననవరతము.
అన్నాన్నభక్షుల నటఁగల్పువాఁడేను
గల్పువాఁడను నేనుగల్పువాఁడ
సత్యంబునకుమున్నె జనియింతునేను; దే
వులకు ముందేనేను పుట్టినాఁడ

అహమస్మి ప్రథమజాఋుతా 3 స్య, పూర్వందే
వేభ్యోఽమృతస్య నా 3 భాయి. యో మాదదాతి
స ఇదేవ మా 3 వాః, అహ మన్నమన్నమదంత మా 3 ద్మి

ఆహా! ఆహా! ఆహా! నేను అన్నమును నేను అన్నమును నేను అన్నమును నేను అన్నము దినువాఁడను నేను అన్నముదినువాఁడను. నేను అన్నముదినువాఁడను నేను అన్నమును అన్నభక్షకుని గల్పువాఁడను (శ్లోకః—అన్నాన్న భక్షక సంఘాతః) నేను అన్నాన్న భక్షకులఁగల్పు వాఁడను అన్నాన్న భక్షకులఁ గల్పువాఁడను. అన్నిటికంటె ముందుపుట్టిన సత్యమునకుముందె యున్నవాఁడను. దేవతలకంటె పూర్వమె నేను అమృతమునకు మూలమును అన్నరూపుఁడనైన నన్ను అర్థులకిచ్చువాఁడు నన్ను రక్షించువాఁడగును. అర్థులకీయక తనకు తానేతినువానిని నేనే భక్షించెదను.

అహం విశ్వం భువన మభ్య భవా3 మ్
సువర్న జ్యోతీః య ఏవం వేద, ఇత్యుపనిషత్॥

నేనీ సమస్తమైన భువనమును సంహరించి యుపసంహరింతును. నాజ్యోతిస్సు సూర్యునివలెఁ బ్రకాశించును. దీనిని దెలిసినవాఁడు ముక్తిపొందును. ఇది తత్త్వబోధకమైన యుపనిషత్తు

ఓమ్ (చూ. ఉపనిషత్తు మొదట)

శాంతిమంత్రః

ఇతి

దశమోఽనువాకః

భృగువల్లీ సమాప్తా

తైత్తిరీయోపనిషత్ సమాప్తా

అమృతమునకు నాభిని, నన్నమైన నన్ను
అన్నపరుకిచ్చువాఁడినై నన్నుఁ బ్రోచు
అన్నమౌనన్ను వచ్చిన యర్థికిడక
తానెయన్నముఁ దినువాని నేనెతిందు॥

ఏనెయీ సర్వజగము లయింపఁజేతు
అర్కువలెఁ బ్రకాశింతు నేననెడు సామ
గానమును జేయువాఁడు మోక్షమెనయు, నిది
యొగిఁదెలియ ముక్తుఁడౌ నిదియుపనిషత్తు॥

శాంతిమంత్రము (చూ. ఉపనిషత్తు. మొదటి)

ఇది

పదవ యనువాకము.

భృగువల్లి సమాప్తము.

ఇది

బ్రహ్మశ్రీ చర్ల నారాయణ శాస్త్రి జనకగురువర ప్రాప్తవిద్యుఁడును
వెంకమాంబాపుత్రుఁడును నగు గణపతిశాస్త్రిచే ననువదింపఁబడిన

తైత్తిరీయోపనిషత్తు.

ఐతరేయోపనిషత్
ఋగ్వేదబ్రాహ్మణారణ్యకాం డాంతర్గతద్వితీయారణ్యకస్థా॥
ప్రథమాధ్యాయే ప్రథమః ఖండః

శాంతిమంత్రః

ఓమ్

వాఙ్మే మనసి ప్రతిష్ఠితా మనో మే వాచి ప్రతిష్ఠితం
ఆవి రావీర్మ ఏధి, వేదస్య మ ఆణీస్థః శ్రుతంమే
మా ప్రహాసీ, రనే నాఽధీతే నాఽహోరాత్రాన్ సందధామి
ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి తన్మా మవతు
తద్వక్తా రమవతు అవతుమాం అవతు వక్తారం అవతువక్తారం॥

వాక్కు నామనస్సునందు నిలిచియున్నది. నామనస్సు వాక్కునందు నిలిచియున్నది, ఓ ఆత్మ! నాకుఁ బ్రకటమవగుము, ఓ వాఙ్మనసులార! నాకు వేదమును రప్పింపుఁడు. నేను విన్నదానిని మఱవకుందునుగాక, ఈ చదువుచే రాత్రియుఁ బగలును గలిపియుందును పరమార్థ వస్తువును పలుకుదును సత్యమును బలుకుదును, అది నన్నురక్షించుఁగాక, దానినిచెప్పిన గురువును రక్షించుఁగాక, దానిని చెప్పిన గురుని రక్షించుఁగాక గురువునురక్షించుగాక.

ఓమ్

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓం. ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్, నాన్యత్కించనమిషత్
స ఈక్షత లోకాన్ను సృజా ఇతి స ఇమాన్‌లోకా నసృజత
అంభో మరీచీ ర్మరమాపోఽథోఽంభః పరేణ దివం
ద్యౌః ప్రతిష్ఠాఽంతరిక్షం మరీచయః పృథివీ
మరోయా అధస్తాత్ తా ఆపః॥

మొదట ఈ ప్రపంచమంతయు ఒక యాత్మగనె యుండెను. మిగిలిన దేదియుఁ గదలునదిలేదు. లోకములను సృజించెదను అని యా యాత్మ యాలోచించెను, అంత అది (స్వస్వకర్మఫలోప భోగస్థానములయిన) అంభస్సు మరీచులు మరము అప్పులు అను నీలోకములను సృజించెను. ద్యులోకమునకుఁ బైఁగానున్న యాలోకము అంభస్సు. ఈ అంభస్సునకు ద్యులోకము ఆధారము ద్యులోకము క్రిందనున్న అంతరిక్షలోకమె మరీచులు అనులోకము. భూమియె

ఐతరేయోపనిషత్తు

మొదటియధ్యాయమున మొదటి ఖండము.

శాంతిమంత్రము

ఓమ్

నాదువాక్కు మది నిస్థిరంబగుఁగాక, నామనస్సు
వాక్కునస్థిరంబగుత; మాత్మ! ప్రకటంబవగుము నాకు
వాఙ్మనసులార! శ్రుతినాకుఁ బ్రకటింప శక్తులుఁగుడు
నేవినినది పోకుండుత మీవిద్యరాత్రిపవలు
గనెదను యథావిధి వచించెదను సత్యమునె వచింతు
అదియెననుఁ బ్రోచుఁగావుత మదెగురుఁ బ్రోచుఁగాత
నన్నుఁబ్రోచుత, గురు బ్రోచు నదెగురుఁ బ్రోచుఁగాత॥

ఈ ప్రార్థన శిష్యునికి అవిద్యానివృత్తి రూపఫలమును, గురునికి ఉత్తమ శిష్యునికి తత్త్వము చెప్పుటద్వారా విద్యాసంప్రదాయ ప్రవృత్తి రూప ఫలమును గూర్చునని భావము.

ఓం

శాంతి శాంతి శాంతి.

సృష్టికి మునుముందె యీసమస్త జగమం
తయుఁగేవలమొక యాత్మగనెయుండె
అపుడింకఁ జలియించునది మఱొండెదియు లే;
గది జగాలు సృజింతునని తలంచె
ఇటుల సంకల్పించి యెదలోన నయ్యాత్మ
యీ సమస్త జగంబు లిటుసృజించె
అంభస్సును మరీచు లవల మరంబును
అప్పు లనుజగంబు లదిసృజించె॥

అంభసుద్యులోకమునకును నవలనుండె
అంభసుకు ద్యులోకంబె యాశ్రయంబు
అమరీచుల్ దివముక్రింది యంతరిక్ష;
మిందుక్షితి మర; మప్పులాక్రిందనుండె॥

మరముఅనులోకము, దానిక్రిందనున్నదియె అప్పులు అనులోకము. ఈ యాత్మ ఆకాశాదిక్రమముగ బ్రహ్మాండమును సృజించి అంభస్సు మొదలగు లోకములను సృజించెననిభావము.

స ఈ క్షత ఇమేను లోకా, లోకపాలాన్ను సృజా ఇతి
సోఽద్భ్య ఏవ పురుషం సముద్ధృత్యాఽమూర్ఛయత్, తమభ్యతపత్
తస్యాఅభిత ప్తస్య ముఖం నిరభిద్యత యథాఅండం
ముఖాద్వాక్ వాచోఅగ్నిః, నాసికే నిరభిద్యేతాం
నాసికాభ్యాం ప్రాణః ప్రాణాద్వాయుః అక్షిణీ
నిరభిద్యేతాం అక్షిభ్యాం చక్షుః చక్షుష ఆదిత్యః॥

అతఁడీలోకములు ఈ లోకములకుఁ పాలకులను సృజింతును అని యాలోచిందెను. అతఁడు నీటినుండియె పురుషాకారమైన యవయవముల ముద్దను బయలు పఱచి కూర్చెను, పిదప దానిని దలఁచెను. ఆ సంకల్పించిన థానినుండి పక్షిగ్రుడ్డువలె ముఖము బయలు వెడలెను. ముఖమునుండి వాక్కు- వాక్కున కధిదేవత యయిన యగ్నియు వెడలెను ముక్కులనుండి ప్రాణమును ఘ్రాణేంద్రియము దీనినుండి ప్రాణమునుండి యధిదేవతయగు వాయువును వెడలెను, పిదప కన్నులు ఆకన్నులనుండి నేత్రేంద్రియము దానియందు అధి దేవతయగు సూర్యుఁడును వెడలెను.

కర్ణౌనిరభిద్యేతా కర్ణాభ్యాం శ్రోత్రం శ్రోత్రాద్దిశః
త్వక్ నిరభిద్యత త్వచోలోమాని లోమభ్య ఓషధి వనస్పతయః

చెవులు బయలు వెడలెను. చెవులనుండి శ్రోత్రేంద్రియము శ్రోత్రేంద్రియమునుండి అధిదేవతలగు దిక్కులు వెడలెను. త్వక్కు వెడలెను. త్వక్కునుండి రోమములు, రోమములనుండి ఓషధులు వనస్పతులు వెడలెను (అనగా స్పర్శేంద్రియము దీనినుండి వీనినుండి) అధిదేవత వాయువు వెడలెను.

హృదయం నిరభిద్యత హృదయాన్మనో మనసశ్చంద్రమాః
నాభిర్నిరభిద్యత నాభ్యా అపానోఅపానాన్మృత్యుః

హృదయము వెడలెను హృదయమునుండి మనస్సు మనస్సునుండి యధిదేవత చంద్రుఁడు పుట్టెను. పిదప నాభివెడలె నాభినుండి యపానము అపానమునుండి అధిదేవత మృత్యువు వెడలెను.

శిశ్నం నిరభిద్యత శిశ్నాద్రేతో రేతస అపః

మరము=ప్రాణులు ఇందుమరణించునుగాన భూమి మరమని చెప్పఁబడెను.

ఇవ్విధియే లోకంబు లిఁకలోక పాలుర

సృజియింతు ననియాత్మయెదఁ దలంచె
అంభస్సునుండియె యది పురుషుసృజించి
యవయవాకృతి ముద్దయలరఁజేసె
ఆత్మమ ద్దనునెంచె నాముద్దయందుండి
మొదట గ్రుడ్డుకరణి ముఖము వెడలె
ముఖమునుండియు వాక్కు-పొడమె వాక్కున నధి
దేవతయగు నగ్నిదేవుఁడౌదవె

అవల ముక్కు-లౌదవె ముక్కు-లందుఁ బ్రాణ
మలరె నట నధిదేవత యనిలమొదవె
అవలఁగనులొప్పె; నేత్రేంద్రియంబుకనుల
నలరె నటనధిదేవత యర్కు-ఁడౌదవె॥

అవలఁ జెవులుపుట్టెఁ జెవులశ్రవణేంద్రియంబుపుట్టె
దీనియందుఁ గ్రమ్మఱ నధిదేవతల్ దిశలుపుట్టె
మఱియుఁ జర్మపుట్టె; నిటరోమములు చర్మేంద్రియమును
దీననోషధితరుల దేవత వాయువొదవె॥

పిదప హృదయంబు పుట్టె నాహృదినుండి మనసుపుట్టె
దీనియందును మఱియధి దేవుఁడౌ చంద్రుఁడౌదవె
అవలనాభి పుట్టెను నాభియందపానంబుపుట్టె
దీనియందును మఱియధి దేవుఁడౌ మృత్యువొదవె॥

పిదపన్ జననేంద్రియమట
నొదవెను నచ్చోట వీర్యమొదవెను నచటన్

పిదప జననేంద్రియము పుట్టెను జననేంద్రియమునుండి రేతస్సుపుట్టెను రేతస్సునుండి యధిదేవతయగు ప్రజాపతి జలరూపముగ వెడలెను.

ఇతి
ప్రథమః ఖండః

అథ

ద్వితీయః ఖండః

తాపునర్దేవతాః సృష్టా అస్మిన్ మహత్యర్ణవే ప్రాపతన్
త మశనాయాపిపాసాభ్యా మన్వవార్జత్, తా ఏన మబ్రువన్
ఆయతనంనః ప్రజానీహి యస్మిన్ ప్రతిష్ఠితా అన్నమదామేతి
తాభ్యో గామానయత్ తా అబ్రువన్ నవై నోఽయమలమితి
తా భ్యోఽశ్వమానయత్ తా అబ్రువన్ నవై నోఽయమలమితి
తాభ్యః పురుషమానయత్ తా అబ్రువన్ సుకృతంబతేతి॥

ఆ దేవతలైతే సృజింపఁబడినవారై యీ సంసారసముద్రమందుఁబడిరి. ఆ పురుషాకృతిగల ముద్దను ఆకలిదప్పికలతో నతఁడుగూర్చెను. ఆదేవతలు ఆకలిదప్పులచేఁ బాధింపఁబడి యీ సృష్టికర్తను బలికిరి. మాకు ఆశ్రయమును గూర్పుము అందుండి అన్నమును భుజింతుము" అని. వారికొఱకు గోరూపము గల పిండమును ఆ ప్రజాపతి రప్పించెను. అది మాకుసరిపోదు అనివారు పలికిరి అంత వారికి గుఱ్ఱమురూపముగల పిండమును రప్పించెను. ఇదియు మాకుసరి పోదని వారనిరి, పిదప ఆ ప్రజాపతి వారికై పురుషాకృతిగల పిండమును రప్పించెను. సెబాసు మాకిది బాగుగాఁ జేయఁబడినదని వారనిరి.

పురుషోవావ సుకృతం తా అబ్రవీత్ యథా
ఆయతనం ప్రవిశతేతి॥

అందువల్ల పురుషుఁడు సుకృతమనఁబడెను ఈశ్వరుఁడు "ఇది మీకుతగిన యాశ్రయమును బ్రవేశింపుఁ"డని పలికెను.

ఆధిదేవుఁడగు ప్రజాపతి
యొదవెను జలరూపమూని యుచితవుఁ గరణిన్॥

ఇది
మొదటి ఖండము.

ఇంక
రెండవ ఖండము

సృజియింపఁ బడినట్టి యీదేవత లపార
సంసారసాగర శయ్యఁబడిరి.
ఆదేవతల కాదియగు పురుషుని కీశుఁ
డాఁకలి దప్పులనంతఁ గూర్చె
"మాకాశ్రయము గూర్పుమందుండి యన్నంబు
తినెద" మన్నిప్రభుని దేవులనిరి
ఆపయిప్రభువు గోరూపముగల పిండ
మునునీయ; నిదిచాలదనిరివారు
పిదప ప్రభువశ్వరూపంబు వెలయుపిండ
మీయ నిదియుఁజాలదని వచింప, ప్రభువు
వారికై పురుషాకృతి వరలు పిండ
మిడ బళి! యిదిచక్కఁగాఁ జేయఁబడియెననిరి.

ఇక్కడ దేవతలు అనఁగా ఇంద్రియములనియుఁ జెప్పుకొన వచ్చును. అన్ని శరీరములలోను బురుషాకృతియెసరియైనది యనియింద్రియములు వానిని స్వీకరించెనని భావము.

పురుషాకృతిగల పిండము
స్వారిదిన్ జేయుటఁ బురుషుఁడుసుకృతమనఁబడెన్
మఱియీశుం "డీపిండము
చొరుఁడని యధిదేవతలను జూచివచించెన్

అగ్నిర్వాగ్భూత్వా ముఖంప్రావిశత్‌వాయుః ప్రాణోభూత్వా
నాసికేప్రావిశత్ ఆదిత్యశ్చక్షుర్భూత్వాఽక్షిణీ ప్రావిశత్
దిశఃశ్రోత్రం భూత్వా కర్ణౌ ప్రావిశన్ ఓషధి వనస్పతయో
లోమాని భూత్వా త్వచంప్రావిశన్, చంద్రమా మనో
భూత్వా హృదయం ప్రావిశత్, మృత్యురపానో
భూత్వా నాభింప్రావిశత్ ఆపోరేతో భూత్వాశిశ్నం ప్రావిశన్,
తమశనాయా పిపాసే అబ్రూతా మావాభ్యామభిజానీ హేతి
తే అబ్రవీత్॥

అగ్ని వాక్కయి ముఖమును ప్రవేశించెను వాయువు ప్రాణమై ముక్కులను ప్రవేశించెను. సూర్యుఁడు కన్నయి కన్నులను బ్రవేశించెను. దిక్కులు చెవియయి చెవులను బ్రవేశించెను, ఓషధివనస్పతులు రోమములై చర్మను ప్రవేశించెను. చంద్రుఁడు మనస్సై హృదయమును బ్రవేశించెను. మృత్యుదేవత అపానమై నాభిని బ్రవేశించెను. నీరు రేతస్సయి జననేంద్రియమును బ్రవేశించెను, అంత వానిని ఆకలిదప్పులు పలికెను. "మేమెక్కడ నుండవలయు"నని వాటిని రెంటినిగూర్చి యీశుఁడనెను.

ఏ తాస్వేవ వాందేవతా స్వాభజామ్యేతాసు
భాగిన్యౌకరోమీతి, తస్మాద్యస్యై కస్యై చ
దేవతాయై హవిర్గృహ్యతే భాగిన్యా వేవ
అస్యా మశనాయాపిపాసే భవతః॥

ఈ దేవతలందే మీ యిరువురకు ఏర్పరచుచున్నాను వీనియందు భాగము గలవారినిగాఁ జేయుచున్నాను అని యిశుఁడనెను, కనుక ఏదేవతకిచ్చినను ఈ దేవతయందు ఆఁకలిదప్పులు భాగస్వాములే యగును.

ఇతి

ద్వితీయః ఖండః

అగ్ని వాగ్రూపమై యాస్యంబు చొచ్చెను
ఋవిగాలి ప్రాణమై ముక్కుఁజొచ్చె
కన్నయిసూర్యుండు కనులందుజొచ్చెను
చెవియయి దిక్కులు చెవులఁజొచ్చె
క్షితినోషధులు వనస్పతులు రోమంబులై
చర్మేంద్రియంబున జిక్కఁజొచ్చె
చంద్రుండు మనసయి చక్కఁగా హృదిఁజొచ్చె
మృత్యువపానమై మెసలెనాభి

నీరు వీర్యమయి జననేంద్రియముఁజొచ్చె
నింకనాఁకలిదప్పులు నీశునరసి
యేదిమేముండుచో, తెలిఁగింపుమీశ!
ననఁగనీశుండు వానితో నప్పుడనియె॥

మీకు నధిదేవతల స్థానమేర్పఱచితి
నందెపాల్గొనఁజేయుదు ననియెఁగాన
ఎటుల నేదేవతకు హవిస్సిడినఁగాని
యాఁకలియు దప్పి తమ భాగమటనె పొందు॥

ఇది

రెండవ ఖండము

అథ

తృతీయః ఖండః

స ఈక్షత ఇమేను లోకాశ్చ లోకపాలాశ్చ అన్నమేభ్యః సృజా ఇతి
సోఽపోఽభ్యతపత్ తాభ్యోమూర్తి రజాయత
యావైసా మూర్తి రజాయత అన్నంవై తత్॥

ఇవేలోకములు వీరె లోకపాలురు వీరికి అన్నము సృజింతునని ఆత్మ తలఁచెను. అది నీళ్లను (ఇటు నీళ్లు అన్నిభూతములకు ఉపలక్షణము) ధ్యానించెను. ధ్యానించిననీళ్లనుండి రూపమునుపుట్టెను. ఏరూపమైతే పుట్టెనో అదే యన్నమయ్యెను.

తదేన త్సృష్టం పరాఙ్ అత్యజిఘాంసత్, తద్వాచా
అజిఘృక్షత్, తన్నాశక్నో ద్వాచాగ్రహీతుం, సయద్ధైనద్వాచా
అగ్రహైష్య, దభివ్యాహృత్య హైవాన్న మత్రప్స్యత్॥

ఆ యీ సృజిపఁబడిన యన్నము (ఎలుకలు మొదలగునవి పిల్లి మొదలగు వానినిజూచి దాటిపోయి పరువెత్తమొదలిడెను. అది (పిల్లి మొదలగునవి ఎలుక మొదలగువానిని) వాక్కుచేఁ బట్టలేకపోయెను. దానిని వాక్కుచేఁ బట్టుకొనఁగలిగియుండు నెడల నోటితో అన్నమని పలికినంతనే తృప్తిచెంది యుండెడిది.

తత్ప్రాణేన అజిఘృక్షత్ తన్నాశక్నోత్ ప్రాణేన గ్రహీతుం
స యద్ధైనత్ ప్రాణేనాగ్రహైష్యదభిప్రాణ్య హైవాన్న మత్రప్స్యత్॥

అది ఘ్రాణేంద్రియముచేఁ బట్టఁగోలెను. అది ఘ్రాణేంద్రియముచేఁ బట్టలేకపోయెను. ఘ్రాణేంద్రియము పట్టఁగలుగునెడల వాసనచూచినంతనే తృప్తిచెందియుండిరి.

తగ్చక్షుషాఽజిఘృక్షత్ తన్నాశక్నోచ్చక్షుషాగ్రహీతుం
స యద్ధైనచ్చక్షుషా అగ్రహైష్య తత్‌దృష్ట్వా హైవాన్నమత్రస్స్యత్॥

అది కంటిచేఁబట్టగోరెను. అది కంటిచేఁ బట్టలేకపోయెను, కన్నేపట్టఁగలుగునెడలఁ జూచినంతనే తృప్తిచెందియుండును.

ఇంక

మూఁడవ ఖండము.

ఇవియెలోకముల్ వీరె లోకేశులింక
నన్నమును వీరికి సృజింతునని తలంచె
యీశుఁడానీళ్లఁ గూర్చి ధ్యానించె నటఁ జ
రాచరపు రూపొందవె నదే యన్నమయ్యె॥

ఇట "నీళ్లు" అను పదముచేఁ బంచభూతములనుగూడ గ్రహింపవల యును. చరములు=పిల్లులు ఎలుకలు, మొ. అచరములు=పండ్లు కాయలు, మొ. తినఁబడునవి తినునవి యన్నియు నన్నములె.

ఆసృజింపఁ బడిన యన్న మన్నభక్షకునిఁ జూచి
భయముపడి పాఱ నదిదాని వాక్కుచేఁబట్టఁదలఁచె
కాని యది వాక్కుచే దాని గ్రహియింపలేకపోయె
అటులె యయిన నన్నమని పల్కుటఁ దృప్తిఁగనియె యుండు॥

ఆసృజింపఁబడిన యన్నమన్న భక్షకునిఁ జూచి
కలతపడి పాఱ నదిదాని ఘ్రాణానఁబట్టఁ నలఁచె
కాని ఘ్రాణంబుచే దాని గ్రహియింపలేకపోయె
అటులెయయిన నన్నమును మూర్కొనుటఁ దృప్తిగనియె యుండు॥

ఆసృజింపఁబడిన యన్న మన్నభక్షకునిఁజూచి
భయముపడి పాఱఁగంటిచేఁ బట్టఁగాఁదలఁచెదాని
కాని కంటిచే దాని గ్రహియింపలేకపోయె
అటులె యయిన నన్నమును జూచుటఁ దృప్తిగనియె యుండు॥

తచ్ఛ్రోత్రేణ అజిఘృక్షత్ తన్నాశక్నోత్ శ్రోత్రేణ గ్రహీతుం
సయద్ధైన చ్ఛ్రోత్రేణ అగ్రహైష్యత్ శ్రుత్వాహైవాన్న మత్రప్స్యత్॥

అదిచెవిచేఁ బట్టఁగోరెను అదిచెవిచేఁ బట్టలేకపోయెను, చెవియే పట్టఁ గలుగునెడల వినినంతనే తృప్తిచెందియె యుండును.

తత్త్వ చా అజిఘృక్షత్ తన్నాశక్నో త్త్వచాగ్రహీతుం
స యద్ధైన త్త్వచా అగ్రహైష్యత్ స్పృష్ట్వా హైవాన్న మత్రప్స్యత్॥

అది చర్మముచేఁ బట్టఁగోరెను. అది చర్మముచేఁ బట్టలేకపోయెను అది చర్మముచేఁ బట్టగలుగునెడల అన్నమును ముట్టుకొనియె తృప్తిచెందియె యుండెను.

తన్మనసా అజిఘృక్షత్ తన్నాశక్నోత్ మనసాగ్రహీతుం
స యద్ధైన న్మనసా అగ్రహైష్యత్ ధ్యాత్వాహైవాన్న మత్రప్స్యత్॥

అది మనస్సుచేఁ బట్టఁగోరెను. అది మనస్సుచేఁ బట్టలేకపోయెను అది మనస్సుచేఁ బట్టఁగలుగునెడల అన్నమును దలఁచియే తృప్తిచెందియుండెడిది.

తచ్ఛిశ్నేన అజిఘృక్షత్ తన్నాశక్నోత్ శిశ్నేన గ్రహీతుం
స యద్ధైన చ్ఛిశ్నేన అగ్రహైష్యత్ విసృజ్యహైవాన్న మత్రప్స్యత్॥

అది జననావయముచేఁ బట్ట గోరెను. అది జననావయముచే బట్టలేకపోయెను అది జననావయముచేఁ బట్టగలుగునెడల అన్నమును విడిచియే తృప్తి చెంది యుండెడిదా.

తదపానేన అజిఘృక్షత్ తదావయత్ సైష
అన్నస్యగ్రహో యద్వాయు రన్నాయుద్వా ఏష యద్వాయుః

అది ముఖములోనికిపోయెడి యపానవాయువుచేఁ బట్టఁగోరెను. అప్పుడది పట్టుకొనెను కాన అపానవాయువు అన్నమును గ్రహించునది యయ్యెను. ఆ యీ వాయువు అన్నమెజీవనముగాఁ గలవాయువు.

స ఈక్షత కథంన్విదం మదృతే స్యాదితి స ఈక్షత
కతరే ప్రపద్యా ఇతి, స ఈక్షత, యది వాచాఽభివ్యాహృతం
యదిప్రాణేనాఽభిప్రాణితం యది చక్షుషాదృష్టం

ఆ సృజింపఁబడిన యన్నమన్న భక్షకునిఁజూచి
భయముపడి పాఱఁజెవులచేఁ బట్టఁగాఁ దలఁచె దాని
కాని చెవులచే దానిని గ్రహియింపలేకపోయె
అటులె యయిన నన్నమని వినుటఁ దృప్తిగనియె యుండు॥

ఆ సృజింపఁబడిన యన్న మన్న భక్షకునిఁజూచి
భయపడి పాఱనది దానిత్వక్కుచేఁ బట్టఁదలఁచె
కానిత్వక్కుచే దానిని గ్రహియింపలేక పోయె
అటులె యయిన నన్నమును దాకుటఁ దృప్తిగనియె యుండు॥

ఆ సృజింపఁబడిన యన్నమన్న భక్షకుని జూచి
భయముపడి పాఱ మనసుచేఁ బట్టఁగాఁదలఁచె దాని
కాని మనసుచే దానిని గ్రహియింపలేకపోయె
అటులె యయిన నన్నముఁ దలఁచుటఁ దృప్తిగనియె యుండు॥

ఆ సృజింపఁబడిన యన్నమన్న భక్షకునిఁజూచి
భయత పాఱ శిశ్నంబుచేఁ బట్టఁగాఁ దలంచెదాని
కాని శిశ్నముచే దాని గ్రహింపలేక పోయె
అటులె యయిన నన్నమువిడుచుటఁ దృప్తిగనియె యుండు॥

ఆ సృజింపఁబడిన యన్నమన్న భక్షకునిఁజూచి
భయముపడి పాఱ దాని నపానానఁబట్టఁ దలఁచె
అప్పుడది యన్నముగ్రహించె నందుచే నా యపాన
మన్నము గ్రహించునదియయ్యె నందె యన్నజీవనంబు॥

అపానము=ముఖబిలమును బ్రవేశించి యన్నాదులను తినునట్లు చేయుచు లోన సంచరించు వాయువు.

నేనులేక యెటులీమేనుండు; నే మార్గ
మునఁ జొత్తునని యా విభుండు తలఁచె
వాక్కేతనంతటఁ బల్కుచోఁ బ్రాణంబె
త యంత బ్రతికించి తనరు నెడల
కన్నె త నంతటఁగాంచు చున్నచో

యది శ్రోత్రేణ శ్రుతం యదిత్వచా స్పృష్టం యది మనసాధ్యాతం
యది అపానేనాభ్యపానితం యది శిశ్నేన విసృష్టమథకో ఽహమితి॥

ఆయాత్మ "ఇది నేనులేకుండ ఎట్లుండఁగలదని చూచెను. ఏద్వారముగుండ దీనిని ప్రవేశింతునని యాలోచించెను. వాక్కుచేఁ జెప్పఁబడినట్లైతే, ఘ్రాణముచే వాసనచూడబడినచో, కంటిచేఁజూడఁబడినచో చెవిచే వినఁబడినచో చర్మముచే ముట్టుకొనఁబడినచో మనస్సుచే ధ్యానింపఁబడినచో అపానముచే గ్రహింపఁబడినచో శిశ్నముచే విడువఁబడినచో ఇంకనేను ఎవడను అని తలఁచెను.

స ఏతమేతం సీమానం విదార్య ఏతయాద్వారా ప్రాపద్యత
సైషా విదృతిర్నామద్వా, స్తదేతన్నాందనం॥

అతఁడు ఈ తల పాపిడిని జీల్చుకొని యీమార్గముగుండఁ బ్రవేశించెను. ఆ యిది విధృతియనెడు ద్వారము. ఇందు ఆనందించుటచే నిది నాందనమునఁబడె.

తస్యత్ర ఆవసథాస్త్రయః స్వాప్నా
అయమావస థోఽయమావసథోఽయమావసథ ఇతి॥

ఆయాత్మకు అక్కడ మూఁడు నివాసస్థానములు. ఆస్థానములలో ఈ జాగ్రదవస్థ, ఈ స్వాప్నావస్థ, ఈ సుషుప్తావస్థ అను స్వప్నములుగలవు (జాగ్రదాద్యవస్థలు మూఁడును వాస్తవమునకులేవు గాన స్వప్నమువంటివి గాన స్వప్నములను చెప్పఁబడెను) తండ్రిమేను తల్లిమేను గర్భము ఇవియు స్థానములే యగును.

సజాతో భూతా న్యభివ్యైఖ్యత్ కిమిహాన్యంవావదిషదితి
స ఏత మేవ పురుషం బ్రహ్మ తతమమపశ్యదిద మదర్శమితీ ౩॥

ఆత్మపుట్టి (జీవులశరీరమునఁ బ్రవేశించి) భూతములను ఇక్కడ బ్రహ్మముకంటె నింకనేమియున్నదని చెప్పఁగలనని వ్యక్తముగ తెలిసికొనెను. ఆజీవుఁడు ఈ శరీరమునఁజొచ్చిన పురుషుని ఎక్కువగా విస్తరించి బ్రహ్మముగాఁ దెలిసికొనెను.

తనయంతఁ జెవియును వినెడు నెడల
ఇంకఁ ద్వక్కె తనంత స్పృశించు చున్నచో
తనయంతట మనస్సె తలఁచునెడల

మఱి యపానంబె తనయంత మసలు నెడల
శిశ్నమది తనంతనె విసర్జించునెడల
ఇంక నా ప్రయోజనమేమి యెవరు నన్నుఁ
దెలిసికొనఁ జూతురనిలోనఁ దలఁచెనాత్మ॥

ఆతని తలఁచి పాపిడిని జీల్చియందుఁజొచ్చె
ఇదియె విధృతియనెడు ద్వారమిందు గుండ
నరిగి యాపరబ్రహ్మ యానందమొందు
నంచుచే నిది నాందనమనగఁ బడియె॥

అతనికట మూఁడు వాసగేహములు గలవు
స్వప్నజాగత్సుషుప్తులన్ స్వప్నములను
మూఁటినటఁగాంచు; మదిస్వప్నమునకుఁ,
గన్ను జాగ్రతకు, హృదినిద్రకున్ స్థానములగు॥

అన్యజన్మంబులెత్తెడు నప్పుతఁడు
తండ్రిమేన శుక్రంబునఁదల్లి మేన
నుదరగర్భాశయంబునఁ బిదపఁదనదు
నొడలినిల్చి యిట్టులమూఁడు విడిదులొందు॥

(పై పద్యము మూడు స్థానముల వివరణ)

అతఁడు మెయిఁజొచ్చి భూతంబులన్నిటిఁ దెలిసికొనుచు
"ఇందు బ్రహ్మముకంటె వేఱెదియున్నదందు" ననుచుఁ
దలఁచి "వ్యాప్తతముఁడు బృహత్తముఁడు నయిన
యీ పురుషునెగని నాస్వరూపుగంటి" ననితలఁచె॥

తత్మా దిదంద్రోనా మేదంద్రోహ వైనామ, తమిదంద్రం సంతం
ఇంద్ర ఇత్యాచక్షతే పరోక్షేణ పరోక్షప్రియా ఇవహిదేవాః
పరోక్షప్రియా ఇవహదేవాః॥

దీనిని సాక్షాత్కరించుకొనెను గాన ఇదంద్రుఁడనఁబడెను (ఇదంద్రక్ష్య తీతి ఇదంద్రః) ఇదంద్రుఁడనఁబడెను. ఇదంద్రుని ఇంద్రుఁడని సమముగా పేరుతోనేచెప్పక పరోక్షముగాఁ జెప్పెదరు. దేవతలు పరోక్షముగాఁ బిల్వఁబడుటయె ప్రియముగాఁ గలవారువలె నుందురుగదా. పరోక్షముగాఁ బిల్వఁబడుటయె ప్రియముగాఁగలవారువలె నుందురుగదా.

ఇతి
తృతీయః ఖండః
ప్రథమోఽధ్యాయః

అథ
ద్వితీయోఽధ్యాయః

ఓం పురుషే హ వా అయమాదితో గర్భోభవతి య దేతద్రేతః
తదేత త్సర్వేభ్యోఽంగేభ్య స్తేజః సంభూత మాత్మన్యేవాఽఽత్మానంబిభర్తి॥

ఈ గర్భము మొదటఁ బురుషునియందు రేతస్సు రూపముగానుండును. ఈ రేతస్సు అన్నియంగములనుండి పుట్టినదై తనయందు తన్నే భరించి యుండును.

తద్యదాస్త్రియాం సించత్యథై నజ్జనయతి తదస్యప్రథమంజన్మ
తత్స్త్రియా ఆత్మభూయం గచ్ఛతి యథాస్వమంగంతథాస్మాదేనాం నహినస్తి॥

ఆవీర్యము స్త్రీయందెప్పుడు పురుషుఁడుంచునో అపుడు ఈ గర్భమును పుట్టించు నిది మొదటిజన్మ. ఆగర్భముస్త్రీతో తనసొంతయంగమువలె ఐకమొందును, అట్లు అగుటవల్ల ఈ స్త్రీని ఆగర్భముబాధింపదు.

కావున నిది దర్శించుటన్ దేవుఁడిదంద్రుఁడయ్యె
ఈశుఁడె యిదంద్రుఁడనఁబడు నీయిదంద్రుని బరోక్ష
దృష్టినిదలోపమొనరించి యింద్రుఁడనుచు వచింత్రు
దేవులు పరోక్షనామమందె ప్రియులై యుంద్రు గాదె
దేవులు పరోక్షనామమందె ప్రియులై యుంద్రుగాదె॥

ఇది

మూఁడవ ఖండము

మొదటి యధ్యాయము

ఇంక

రెండవ యధ్యాయము

మొట్టమొదట నీగర్భంబు పురుషునందు
వీర్య రూపంబుతోడుత వెలయుచుండు
అంగములనెల్లఁబుట్టు తేజోంశమిదియ
దీని నీయాత్మ తనలోనఁ దానె తాల్చు॥

ఈ యాత్మ స్వకర్మచేఁ జంద్రలోకముచేరి కర్మక్షీణింప వర్షాదుల ద్వారా ఈ లోకముతిరిగి చేరియోషధులై పురుషాగ్నిఁజొచ్చి క్రమముగా వీర్యమగునని భావము.

ఉవిదయను నగ్ని వీర్యమాహుతి యొనర్ప
పొడము గర్భ, మియ్యదెవీని మొదటిజన్మ
అంత నాతేజ మిముంతి నైక్యమొంది
సొంత యంగ మట్లావంత వంత యిడదు॥

సాఽస్యైత మాత్మానమత్ర గతంభావయతి సాభావయిత్రీ
భావయితవ్యా భవతి తంస్త్రీ గర్భం బిభర్తి॥

ఆమె యీ భర్తయొక్క యీ యాత్మను తనయందు గర్భరూపముగా నున్న దాని వృద్ధిపొందించును. వృద్ధిపొందించుచు వృద్ధిపొందించఁ దగినదగును అట్టి గర్భమును స్త్రీ భరించును.

సో అగ్ర ఏవకుమారం జన్మనోఽగ్రేఽధిభావయతి సయత్కుమారం
జన్మనోఽగ్రేఽధిభావయత్యాత్మానమేవతద్భావయతి॥

ఆ తండ్రి తనలో ముందేపుట్టిన కుమారుని జన్మకు పిదప వర్ధిల్లఁ జేయును, అతఁడు జన్మకుఁ బిదప కుమారుని వర్ధిల్లఁజేయుట యనఁగా తన్ను వర్ధిల్లఁజేయుటయే.

ఏషాం లోకానాం సంతత్యా ఏవం సంతతా హి
ఇమే లోకాస్తదస్య ద్వితీయం జన్మ॥

ఈ లోకములయొక్క సంతతిస్థితి కొఱకెట్లు ఈ లోకములు ఎడతెగక యున్నవి. కాన ఈ యాత్మకు ఇది రెండవజన్మము.

సోఽస్యాఽయమాత్మా పుణ్యేభ్యః ప్రతిధీయతే
అథాఅస్యాయమితర ఆత్మాకృత కృత్యోవయోగతః ప్రైతి
స ఇతః ప్రయన్నేవ పునర్జాయతే తదస్య తృతీయం జన్మ॥

ఈ తండ్రియొక్క పుత్రరూపమైన యాత్మ పుణ్యకర్మలకై తండ్రికె బదులుగా ప్రతినిధి యగుచున్నది. మఱి ఈ పుత్రునికంటె ఇతరముగానున్న తండ్రియాత్మ కృతకృత్యమై చనిపోవుచున్నది. ఆ తండ్రియె యాత్మ ఇక్కడ నుండి దేహమును విడచుచునే తిరిగి (తృణజలూకవలె దేహాంతరముపొందు= గడ్డిపురుగువలెనున్నది) పుట్టుచున్నది అది యితని మూడవజన్మ॥

తదుక్తమృషిణా=అది మంత్రముచేఁ జెప్పఁబడినది
గర్భేను సన్ను ఏషామవేదమహం దేవానాంజనిమాని విశ్వా
శతం మాపుర ఆయసీ రరక్షన్నధః శ్యేనోజవసా
నిరదీయమితిగర్భ ఏవ ఏతచ్ఛయానో వామదేవ ఏవము వాచ॥

వనిత తనభర్త తనలోన నునిచినట్టి
తేజమది యుక్తరీతి వర్ధిల్లఁజేయు
ఇటుల వర్ధిలఁజేసి, వర్ధిల్లఁజేయఁ
దగినదై యామెగర్భమొగినిదాల్చు॥

ముందె వీర్యరూపంబుగఁ బుట్టుసుతుని
జన్మపిదప వర్ధిలఁజేయు జనకుఁడంత
చెలిమిఁ దనయుని వర్ధిలఁజేయుటనఁగఁ
దానెతను వర్ధిలఁజేయుఁబూనుచెయగు॥

ఈ విధి నీలోకంబులు
నే విధివిచ్ఛేదమొందనేరవు జగతిన్
ఈ విధి లోకములెడతెగ
కావిర్భవిలు, రెండవ భవమాత్మకునిదియే॥

తనయు రూపమునగనిన యా తండ్రియాత్మ
క్షితిని పుణ్యకర్మలుసేయఁ బ్రతినిధి యగు
జనకునాత్మయొ వయసేగఁ బనియుఁదీఱ
చని మరలఁ బుట్టు మూఁడ జన్మమదియ॥

గడ్డిపురుగు ఎట్లు ఇంకొక గడ్డిపోచను బట్టుకొని వెనుకనున్న గడ్డి పోచను వదలునో యట్లెయాత్మ ఇంకొక దేహమునఁ బ్రవేశించుచు ఈ దేహమును వదలును ఇది మూడవజన్మమని భావము.

ఏనుగర్భంబున వసించి యా యధిదేవతాళి
జన్మలెల్లఁ దెలిసితి, నన్నిన్నుఁబోలిన యనేక
దేహములుప్రోచినవి, డేగతీరున వానిఁజీల్చి
బయటఁబడితని గర్భస్థ వామదేవుండు తెలిసె॥

తల్లిగర్భమున ఉండుచునే ఈ వాక్కు అగ్ని మొదలగు ఇంద్రియాధి దేవతల సర్వజన్మలను తెలిసికొంటిని నాముందున్న అనేకమైన యినుమువలె భేదింపరాని దేహములు నన్నురక్షించినవి. క్రిందకు డేగవలె వానిని వేగముగాఁ జీల్చుకొని బయటఁబడితిని అనిగర్భమందుఁ బరుండినవాఁడై వామదేవుఁడు పలికెను.

స ఏవం విద్వానస్మాచ్ఛరీర భేదాదూర్ధ్వ ఉత్క్రమ్యాముష్మిన్
స్వర్గేలోకే సర్వాన్కామానాప్త్వాఅమృతః సమభవత్ సమభవత్॥

ఆ వామదేవుఁడిట్లు తెలిసినవాఁడైయీ శరీరము భిన్నమయిన తరువాత ఉదరగతుఁడయి పరమాత్మయయి యీ సంసారమువిడిచి యీ స్వర్గలోకమున అనఁగా తన యాత్మరూపమయిన లోకమున సర్వకామములనుబొంది యమృతుఁ డయ్యెను అమృతుఁడయ్యెను.

ఇతి

ద్వితీయో ఽధ్యాయః

అథ

తృతీయో ఽధ్యాయః

ఓం కో ఽయమాత్మేతి వయముపాస్మహే, కతరః స ఆత్మా
యేన వాపశ్యతి, యేన వాశృణోతి, యేనవా గంధానాజిఘ్రతి
యేనవావాచం వ్యాకరోతి, యేనవాస్వాదు చాస్వాదు
చ విజానాతి, యదేతద్ధృదయం మనశ్చైతత్
సంజ్ఞాన మాజ్ఞానం విజ్ఞానం ప్రజ్ఞానం మేధా
దృష్టిర్ధృతి ర్మతిర్మనీషా జూతిః స్మృతిః
సంకల్పః క్రతు రసుః కామో వశః ఇతి॥

ఈ యాత్మయనునదేది, దేనిని మనముపాసించుచున్నాము అదియేది ఇక్కడ ఉపాసింపఁదగినది నిరుపాధిక సోపాధికములలో నేది దేనిచేఁ జూచునో దేనిచే వినునో దేనిచే గంధములను సువాసనచూచునో దేనిచే వాక్కును వివ

సర్వలోకము జన్మమరణాది బంధములంబడి సంసారసముద్రములోపడి యెట్లో శ్రుత్యాదులచేఁ దన్ను తెలిసికొనినప్పుడు సంసారబంధములనుండి ముక్తుఁడగునని యీ శ్రుతి తెలుపుచున్నది.

ఇటు దెలిసి యీ తనువును నశింపఁజేసి
యూర్ధ్వపదమొంది సంస్కృతినుండి వెడలి
ఆత్మరూపమునందె పూర్ణాప్తకాముఁ
డయి యమృతుఁడౌ నమృతుఁడగు నార్షమిద్ది॥

స్వర్గలోకమనఁగా తన స్వరూపమెయని శంకరభాష్యము, సమగ్జ్ఞానార్జితమగు లోకము అనగా స్వరూపము అని విద్యారణ్యులు.

ఇది
రెండవ యధ్యాయము

ఇంక
మూఁడవ యధ్యాయము

ఈ యాత్మ ననేది, యెద్దాని మన ముపా
సింతు, మాయాత్మ యుందేదియగునో
దేనిచేఁ జూతుమో దానినాత్మ యటంద్రె
యాలకించెడు నదె యాత్మ యగున
దేనిచే వాసనతిలకింతుమో యది
యాత్మయే? పల్కున దాత్మయగునె
స్వాదు వస్వాదు వాస్వాదించునది యాత్మ
యే, యాత్మయే చిత్తహృదయములును
జ్ఞాన విజ్ఞతా జ్ఞాన ప్రజ్ఞానములును
మేధ, దృష్టి ధృతి మతియుస్మృతి మనీష

రించునో దేనిచే రుచియైనది రుచికానిదియుఁ దెలిసికొనునో ఏదైతే హృదయము మనస్సు అనునవిగనుండునో ఈ వస్త్వాదిజ్ఞానమును, అజ్ఞము, కళాకౌశలము, ప్రజ్ఞయు, మేధ, విషయజ్ఞానము ధైర్యము, మననము, బుద్ధి, మనోవ్యాధి, స్మృతి, సంకల్పము, నిశ్చయము ప్రాణశక్తి, ఆశ, కామేశ్చ ఇవియన్నియు ఆత్మయగునా?

సర్వాణ్యే వైతాని ప్రజ్ఞానస్య నామధేయాని భవంతి
ఏష బ్రహ్మ ఏష ఇంద్ర ఏషప్రజాపతి రేతేసర్వేదేవాః॥

ఇవియన్నియు చైతన్యముయొక్క నామాంతరములె ఁగు ఇదేబ్రహ్మము ఇదే ఇంద్రుఁడు ఇదే ప్రజాపతి ఆగ్న్యాదిదేవతలును ఇదే.

ఇమానిచపంచ మహాభూతాని పృథివీ
వాయురాకాశ ఆపోజ్యోతీంష్యేతానీమానిక్షుద్రమశ్రాణీవ
బీజానీతరాణిచేతరాణి॥

భూమి గాలి ఆకాశము నీరు వెలుగు అను మహాభూతములైదును విడివిడిగానున్న చిన్నవి పెద్దవి కలిసినవియును ఇదే, ఇంకను ఇతరేతరములగు బీజములునునదే.

అండజానిచ జారుజానిచ స్వేదజానిచోద్భిజ్జానిచ॥

గుడ్డునుండిపుట్టు పక్షి సర్పాదులును మావినుండుపుట్టు పశువులు మనుష్యులు చెమటనుండిపుట్టు పేలు. మొ. నేలనుపెల్లగించువచ్చు చెట్టు మొదలగునవి యన్నియునదే.

అశ్వాగావః పురుషా హస్తినోయత్కించేదం ప్రాణి జంగమంచ
పతత్రిచయచ్చ స్థావరం సర్వంతత్ ప్రజ్ఞానేత్రం ప్రజ్ఞానే ప్రతిష్ఠితం
ప్రజ్ఞానేత్రోలోకః ప్రజ్ఞాప్రతిష్ఠా ప్రజ్ఞానం బ్రహ్మ॥

గుఱ్ఱములు గోవులు పురుషులు ఏనుగులు ఈ సర్వప్రాణులు జంగమములుగాని పక్షులుగాని స్థావరములుగాని సర్వము అది ప్రజ్ఞయైన బ్రహ్మచే నడపఁబడునది, ప్రజ్ఞానమందె యున్నది. లోకము ప్రజ్ఞయైన బ్రహ్మమే నేత్రముగాఁగలది. ప్రజ్ఞయె ఆ ఆధారము ప్రజ్ఞానమె బ్రహ్మము.

యాధి సంకల్పము, స్థిరత, ప్రాణశక్తి
ఆశ, కామేచ్ఛ యివియైన నాత్మయగునె॥

విజ్ఞత=కళాకౌశలము, ఆజ్ఞానము=ఆజ్ఞ మతి=మనము, మనీష=మనస్వా తంత్ర్యము ఆశ=దూరవిషయములందు కోరిక, కామేచ్ఛ=స్త్రీవాంఛ.

అరయుటాదిగఁ గామేచ్ఛవఱకు జ్ఞాన
ములివియన్నియుఁ జైతన్యమునకె పేర్లు
ఇదె ప్రజాపతి, యిదె బ్రహ్మయింద్రుఁడిదియె
ఎల్లదేవతలును గూడ నిదియెసుమ్మి॥

అవని నీరు గాలియు నగ్నియాకసంబు
లనెడి పంచభూతంబులు నదియెసుమ్మి
పురువులాదిగ నల్పజీవులును నదియె
నిఖిలమయిన బీజములకున్ బీజమదియ॥

అండజంబులౌ పక్షిసర్పాదులదియ
జంతుమనుజాదిక జరాయుజములు నదియ
క్రిములు దోమలాదిగ స్వేదజములు నదియ
తరువులాదిగ నుద్భిజ్జములును నదియ

అండములు=గుడ్డునుండి పుట్టినవి. జరాయుజములు=మావినుండి పుట్టినవి, స్వేదజములు=చెమటనుండి పుట్టినవి, ఉద్భిజ్జములు=నేల పెల్లగించుకొని పుట్టినవి.

గుఱ్ఱములు నావులు నరులేన్గులు పక్షు, లవనిఁగలుగు
జంగమ స్థావరాత్మక సకలజీవంబులదియ

స ఏతేన ప్రజ్ఞేనాఽఽత్మనాఽస్మాల్లోకా దుత్క్రమ్య
అముష్మిన్ స్వర్గేలోకే సర్వాన్కామానాప్త్వాఽమృతః సమభవత్ సమభవత్॥

వామదేవుఁడు ఇది తెలిసినవాఁడయి ప్రజ్ఞారూపమైన యాత్మతో ఈ లోకమునుండిపోయి ఈ స్వర్గలోకమున సర్వకామములనుపొంది అమృతుడై యయ్యెను.

శాంతి మంత్రః (చూ. మొదట)

ఇతి

తృతీయో ఽధ్యాయః

ఐతరేయోపనిషత్సమాప్తా

అదియె ప్రజ్ఞచే నడపించునది ప్రజ్ఞయందె నిల్చు
ప్రజకుఁ గన్ను ప్రజ్ఞ, ప్రతిష్ఠ ప్రజ్ఞ బ్రహ్మము ను ప్రజ్ఞ॥

ఇటుల వామదేవుఁడు నీబ్రహ్మ మెఱుఁగువాఁడు
ఇట్టి ప్రజ్ఞాత్మతోడ సంసృతిని వెడలి
జ్ఞానలబ్ధలోకములఁ బూర్ణాత్మకాము
డగుచుముక్తుఁడమృతుఁడయ్యె నమృతుఁడయ్యె॥

శాంతిమంత్రము (చూ. మొదట)

ఇది

మూఁడవయధ్యాయము

ఇది శ్రీ వెంకమాంబనారాయణశాస్త్రుల తనయుండగు

చర్లగణపతిశాస్త్రిచే ననువదింపఁబడిన

ఐతరేయోపనిషత్తు సమాప్తము

ఓమ్
నమో నారాయణాయ॥

ఆర్ష గ్రంథమాల పదునొకండవ మణిపూస.

ఉపనిషత్సుధ

(మూఁడవ యంజలి - ప్రశ్నోపనిషత్తు)

చర్ల గణపతిశాస్త్రి

ఉపనిషత్సుధా
ప్రశ్నోపనిషత్
(అథర్వవేదాంతర్గతా)
ప్రథమః ప్రశ్నః
శాంతిమంత్రః

ఓమ్.

భద్రంకర్ణేభిః శ్రుణుయామ దేవాః భద్రం పశ్యే మాఽక్షభి ర్యజత్రాః,
స్థిరై రంగై స్తుష్టువాంస స్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః.

దేవతలమగుచుమేము చెవులచే శుభము విందుము గాక. యజ్ఞశీలుర మైనమేము కన్నులచే శుభమును జూతుముగాక, స్థిరమైనయంగములతో శరీరము లనెడిమంత్రములతో మిమ్ము స్తుతించుచు దేవులు ప్రసాదించిన దీర్ఘాయువును బొందుదుము గాక.

స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః, స్వస్తి నః పూషా విశ్వవేదాః
స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః, స్వస్తి నో బృహస్పతి ర్దధాతు॥

బృహస్పతి మొదలగు పెద్దలయొద్ద వినెడి యింద్రుఁడు మాకు శుభము గలుగఁ జేయుఁగాక, సర్వమును దెలిసినసూర్యుఁడు మాకు శుభ మిచ్చుఁగాక. అహింసాపాలకుఁడైన గరుత్మంతుఁడు మాకు శుభ మిచ్చుఁగాక.

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః ।

ఉపనిషత్సుధ

ప్రశ్నోపనిషత్తు

(అథర్వవేదములోనిది)

మొదటి ప్రశ్నము.

శాంతిమంత్రము, దండకము.

ఓమ్

చెవులచే భద్రముల్ విందు మాదైవభావంబులన్ బొందుచున్
గండ్లతో భద్రముల్ చూతు మాయజ్ఞశీలంబుతో, నిశ్చలం
బైన యంగంబులన్ దేహమంత్రాలతో స్తోత్రముల్ చేతు;
మెల్లప్డు, దేవుల్ ప్రసాదించు దీర్ఘాయువుల్ గల్గుతన్ మా కిలన్.

మాకున్ శుభం బిచ్చుతన్ బెద్దలన్ భక్తి నాలించు
నింద్రుండు; మాకున్ శుభం బిచ్చుతన్ సర్వవేదుండు
సూర్యుండు; మాకు న్నహింసాపథుం డౌగరు
త్మంతుఁ డిచ్చున్ శుభంబుల్; సురాచార్యుఁ
డిచ్చున్ శుభంబుల్ సదా.

ఓమ్

శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓమ్

సుకేశా చ భరద్వాజః, శైబ్యశ్చ సత్యకామః
సౌర్యాయణీ చ గార్గ్యః, కౌసల్య శ్చాశ్వలాయనో, భార్గవో వైదర్భిః
కబంధీ కాత్యాయన స్తే హైతే బ్రహ్మపరాః।

భరద్వాజ కులమందుఁ బుట్టినసుకేశుఁడును, శిబికులమందు బుట్టిన సత్యకాముఁడును, సూర్యవంశమందలి గార్గ్యుండును, అశ్వ కులస్థుఁ డగు కౌసల్యుఁడును భృగువంశస్థు డగు వైదర్భియు, కాత్య వంశస్థుఁ డగు కబంధియును బ్రహ్మమందు ఆసక్తులై

బ్రహ్మనిష్ఠాః పరం బ్రహ్మఽన్వేషమాణా ఏష హ వై తత్సర్వం
వక్ష్యతీతి తేహ సమిత్పాణయో భగవంతం పిప్పలాదముపసన్నాః -

బ్రహ్మమందు శ్రద్ధ గలవారై పరబ్రహ్మమును వెదుకఁగో యీ పిప్పలాదుఁడె అది యంతయుఁ జెప్పు నని వారు దర్భలు చేత బూని భగవంతుఁడైన పిప్పలాద మహర్షి దగ్గఱకు వచ్చిరి.

తాన్ స ఋషి రువాచ భూయ ఏవ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయ
సంవత్సరం సంవత్స్యథ యథాకామం ప్రశ్నాన్ పృచ్ఛత
యది విజ్ఞాస్యామః సర్వం హ వో వక్ష్యామి ఇతి॥

అపుడు వచ్చినవారితో ఆముని యిట్లనియె. ''తిరిగి తపస్సుతో బ్రహ్మచర్యముతో శ్రద్ధతో ఒకయేడు ఉండుఁడు. తిరిగి వచ్చి మీయిష్టము వచ్చినట్లు ప్రశ్న అడుఁగుడు. మాకుఁ దెలిసినచో అంతయు మీకుఁ జెప్పెదము'' అని.

అథ కబంధీ కాత్యాయన ఉపేత్య పప్రచ్ఛ
భగవన్ కుతో హ వా ఇమాః ప్రజాః ప్రజాయంత ఇతి.

సంవత్సరమైనపిదప కాత్యవంశస్థుఁడగు కబంధి వచ్చి యడిగెన ''ఓ భగవంతుఁడా! ఈ ప్రాణు లన్ని దేనినుండి పుట్టుచున్నవి'' అ

ఓమ్

మధు॥ క్షితి భరద్వాజకులుఁడు సుకేశుఁడు, శిబికులుండు
సత్యకాముఁడు, సూర్యవంశజుఁడు గార్గ్యుండు, నశ్వ
లజుఁడు కౌసల్యుఁడు, భృగుకులజుఁడు వైదర్భి, కాత్య
వంశ్యుఁడు కబంధి యనువీరు బ్రహ్మపరాయణు లయి ౧

ఈ యుపనిషత్తులో సుకేశుఁడు మొదలగువారు పిప్పలాదుని నడిగిన ప్రశ్నలు వానికి సమాధానములు గలవు. ప్రశ్నలనుబట్టి ప్రశ్నోపనిషత్తు అని దీనికిఁ బేరు గలిగినది.

తేగీ॥ బ్రహ్మనిష్ఠులై మఱి పరబ్రహ్మ వెదుకఁ
దలఁచువారై యిదెల్ల నీతండు ప్రకట
పఱచు నంచు దర్భపవిత్రపాణు లయి వె
డలిరి భగవానుఁ డౌ పిప్పలాదుకడకు ౨

తేగీ॥ వారి కాముని యనె "నింక మీరు తపము
సలుపుచున్ బ్రహ్మచారులై శ్రద్ధతోడ
వత్సరం బుండుఁడు; యథేచ్ఛఁ బ్రశ్న లడుగుఁ
డెఱుఁగుదుమ యేని మీ కెఱిఁగింతు మెల్ల॥ ౩

"మాకుఁ దెలిసినచోఁ జెప్పెదము" అని పిప్పలాదుఁడు వినయమునకై చెప్పె నని తెలియవలయును.

కం॥ ఆయెడాదిపిదపఁ గా
త్యాయనుఁడు కబంధి వచ్చి తగ నిట్లనియెన్
ఓయి మహాత్మ! యయిన మఱి
యాయీప్రజ లెందు జన్మ మందెద రనఁగన్॥ ౪

తస్మై స హోవాచ ప్రజాకామో వై ప్రజాపతిః స తపోఽతప్యత
స తప స్తప్త్వాస మిథున ముత్పాదయతే రయిం చ ప్రాణం
చే"త్యేతౌ మే బహుధా ప్రజాః కరిష్యతః" ఇతి. ౪.

ఆ పిప్పలాదుఁ డాకబంధి కిట్లనియె "ప్రాణులను సృజింపఁ దలఁచిన యా ప్రజాపతి సంకల్పించెను. అతఁడు సంకల్పించి ఇవి నాకు అనేకవిధప్రాణులను సృజించునని తలఁచి అన్నము ప్రాణము అను జంటను సృజించెను.

ఆదిత్యో హ వై ప్రాణో రయి రేవ చంద్రమా రయిర్వా ఏతత్సర్వం
యన్మూర్తం చాఽమూర్తం చ, తస్మా న్మూర్తి రేవ రయిః ౫

సూర్యుఁడె ప్రాణము. చంద్రుఁడె యన్నము. స్థూలసూక్ష్మ రూప మైన మూర్తా మూర్తము లన్నియు అన్నమే. అమూర్త మైన ప్రాణము చేఁ దినఁబడుటవలన మూర్తి గలదె యన్న మగు నని తెలియవలెను.

అథా ఽఽ దిత్య ఉదయన్ యత్ప్రాచీం దిశం ప్రవిశతి తేన
ప్రాచ్యాన్ ప్రాణాన్ రశ్మిషు సంనిధత్తే। య ద్దక్షిణాం య త్ప్రతీచీం
య ద ధో యదూర్ధ్వం యదంతరా దిశో యత్సర్వం ప్రకాశయతి
తేన సర్వాన్ ప్రాణాన్ రశ్మిషు సంనిధత్తే॥ ౬

మఱి సూర్యుం డెప్పుడు తూర్పుదిక్కును బ్రవేశించునో యపుడు తన దీప్తిచే, తూర్పున నున్న ప్రాణములను తన కిరణములందుఁ జేర్చును. ఎప్పుడు దక్షిణముగాను పడమరగను క్రిందుగను పైని మధ్యను మూలలను అంతట ప్రకాశించునో యపుడు సర్వప్రాణములను తన కిరణములందుఁ జేర్చును.

స ఏషవైశ్వానరో విశ్వరూపః ప్రాణోఽగ్ని
రుదయతే, తదేతదృచా ఽభ్యుక్తం॥ ౭

ఆ యీ ప్రాణమె సర్వప్రాణి స్వరూపుఁడైన సర్వరూపములు గల యగ్ని, అదె అన్నభక్షకుఁడై యుదయించును. ఈ సంగతి వేద మంత్రముచేతను జెప్పఁబడెను.

తే॥ గీ॥ అంతటఁ గబంధితోఁ బిప్పలాదుఁ డనియె
"ఆప్రజాపతి ప్రజఁ గోరి ధ్యాన ముండె
ఇటుల నుండి నానాప్రజ లివి సృజించు
ననుచుఁ ప్రాణ మన్న మను జంటను సృజించె. ౪

అన్ని ప్రాణులకు ముఖ్యముగ నున్నవి ప్రాణము అన్నమె గనుక ఆ రెండింటిని మొదట బరమేశ్వరుఁడు సృజించె నని భావము.

తే॥ గీ॥ అర్కుఁ డా ప్రాణ మగుఁ; జంద్రుఁ డన్న మగును.
సకల మగునమూర్తము మూర్త మన్నమగును.
అయినను నమూర్త మగుప్రాణ మన్ని తినెడి
దగుట మూర్తి గలదె యన్న మనఁగ బడును. ౫

తేజము ద్వార సకలపోషకుఁ డగుటచే సూర్యుఁడు ప్రాణ మనఁ బడెను. అదే సర్వభక్షకుఁడైన యగ్నియును. సూర్యుని ద్వారా తేజస్సును బొంది యోషధీపతి యైనచంద్రుఁ డన్న మనఁబడెను.

తే॥ గీ॥ సూర్యుఁ డుదయించి మఱి తూర్పు చొచ్చి యచటి
ప్రాణములు కిరణములందుఁ బఱుపు; మఱియు
నలుదిశలఁ గ్రిందఁ బయి మధ్య వెలుఁగఁ జేసి
యచటి ప్రాణముల్ కిరణంబులందుఁ గూర్చు ౬

ప్రాణము సూర్యుఁడుగఁ జెప్పఁబడెను గాన ప్రాణము సర్వాత్మక మైనటు, సూర్యుండును సర్వాత్మకుఁడై యుండెనని తెలుపుట కిందు సూర్యుఁడు సర్వదిక్కులం దున్నవాఁడుగ జెప్పి యక్కడి ప్రాణములను సూర్యుఁడు తన కిరణములందుఁ జేర్చుకొనెనని చెప్పఁబడెను.

కం॥ అఖిలాత్మకంబు తా నయి
యఖిలాకారములఁ దనరు నాయాప్రాణం
బఖిలదిశ నగ్నియై న
మ్ముఖ మగు; నిది ఋక్కుచేతఁ బ్రోక్తం బయ్యెన్ ౭

విశ్వరూపం హరిణం జాతవేదసం పరాయణం జ్యోతి
రేకం తపంతం సహస్రరశ్మిః శతధా
వర్తమానః ప్రాణః ప్రజానా ముదయ త్యేష సూర్యః ౮

అన్ని రూపములు గలిగి, జ్ఞానము కలదై, అన్నిటి కాధారమై వెలిగెడి యొక జ్యోతిని బ్రహ్మవేత్తలు చూచిరి. ఆజ్యోతి వేయి కిరణములు కలదై అనేక ప్రాణులుగ నుండి ప్రజలకు ప్రాణమై వెలుగుచున్నది. ఇదే సూర్యుడు.

సంవత్సరో వై ప్రజాపతి స్తస్యాఽయనే దక్షిణం
చోత్తరం చ. తద్యే హ వై తదిష్టా పూర్తే కృత
మిత్యుపాసతే తే చాంద్రమస మేవ లోక మభిజయంతే॥ ౯

సంవత్సరముగూడ ప్రజాపతియే, ఆ ప్రజాపతికి దక్షిణము ఉత్తరము అనునవి రెండును మార్గములు, ఎవరు అనిత్యమైన ఇష్టమును (= యాగాదికము) పూర్తమును (నూయి మొదలగు వానిని) ఉపాసింతురో వారు చంద్రలోకమును బొందుదురు.

త ఏవ పున రావర్తంతే తస్మా దేత ఋషయః ప్రజాకామా
దక్షిణం ప్రతిపద్యంతే, ఏష హ వై రయి ర్యః పితృయాణః ౧౦

వారె తిరిగి భూమికి దిగి వచ్చెదరు. కనుక సంతానకాములైన యీ ఋషులు గృహస్థులై దక్షిణాయనరూపమైన చంద్రునినె పొందుదురు. ఈయన్నమైన చంద్రుడే పితృయాణమార్గము.

అథోత్తరేణ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా
విద్యయాఽఽత్మాన మన్విష్యాఽఽదిత్య మభిజయంతే ౧౧

మఱికొందఱు తపస్సుచేత బ్రహ్మచర్యముచేతను శ్రద్ధచేతను విద్యచేతను ఆత్మను గనుగొని యుత్తరాయణ మార్గముద్వారా సూర్యలోకమును బొందుదురు.

మధు॥ విశ్వరూపమై దీప్తమై విజ్ఞానవంత మగుచు
విశ్వమూలమై వెలిఁగెడి వెలుఁ గొండె బుధులు గనిరి
అదియె వేలకిరణములు గల్గి ప్రాణిభేదమునఁ బ్రజలఁ
గలుగు ప్రాణ, మీ సూర్యుఁడుగా నుదయించుచుండె ౮

తే॥గీ॥ వత్సరమె ప్రజాపతి, రెండె వానిగతులు
అవ్వి దక్షిణాయన ముత్తరాయణములు
చలము లైన యిష్టాపూర్తముల భజింపఁ
గల రెవరు, వారె చంద్రలోకంబు గాంత్రు॥ ౯

అగ్నిహోత్రము, తపస్సు, సత్యము, వేదపాఠము, అతిథిపూజ, వైశ్వదేవము ఇవి యిష్టము అనఁబడును. నూయి, చెఱువు, గుడి, అన్నదానము తోట ఇవి పూర్తము అనఁబడును.

తే॥ గీ॥ పుణ్యము నశింప మఱి వారె పుడమి జన్మ
మృత్యువులఁ బొందెద రిఁక నీ ఋషులు పుత్రి
కాములై దక్షిణాయనగతినె గాంత్రు
అట్టి చంద్రాన్నమే పితృయాణ మగును. ౧౦

తే॥ గీ॥ శ్రద్ధచేఁ దపస్సున బ్రహ్మచర్యమునను
విద్యచేఁ గొంద ఱాత్మను వెదకి యింక
నుత్తరాయణ మార్గము నొగి గ్రహించి
దరియుదురు సూర్యలోకంబు దానిద్వార. ౧౧

ఏత ద్వై ప్రాణానా మాయతన మేత దమృత మభయ
మేత త్పరాయణ మేతస్మా న్న పున రావ ర్తంత
ఇత్యేష నిరోధ స్తదేష శ్లోకః ౧౨

ఈ సూర్యలోకంబు ప్రాణముల కాధారము. ఇది యమృతము ఇది భయములేనిది. ఇది ముఖ్యమార్గము దీనినుండి తిరిగిరారు గాన ఇది అజ్ఞానుల కందనిది. ఇది ఈ యర్థమును జెప్పు శ్లోకము.

పంచపాదం పితరం ద్వాదశాకృతిం, దివ ఆహుః పరే అర్థే పురీషిణం
అథేమే అన్య ఉ పరేవిచక్షణం సప్త చక్రే షడర ఆహు రర్పితమితి ౧౩

కాలవేత్తలు సంవత్సరరూప మైనసూర్యుని ఋతువు లనెడి యయిదుపాదములు గలవానిగను (హేమంతశిశిర ఋతువులను ఒకటిగా గ్రహించి యయిదు అనఁబడెను.) అన్నిటిని గలిగించుతండ్రిగను నెలలు అనెడిపండ్రెండు ఆకారములు గలవానిగను ద్యులోకముయొక్క పైభాగమునుండి వర్షించు వానినిగను అందురు. మఱికొందఱు సూర్యుని సర్వజ్ఞానిగను ఏడురంగులనెడి ఏడుగుఱ్ఱము లనుకాలచక్రములు గలిగి ఆయిదుఋతువు లను బండియాకులుగల చక్రమందు ఉన్నవానినిగను అందురు.

మాసో వై ప్రజాపతి స్తస్య కృష్ణపక్ష ఏవ రయిః శుక్లః ప్రాణ
స్తస్మా దేవ ఋషయః శుక్ల ఇష్టం కుర్వం తీతర ఇతరస్మిన్. ౧౪

నెలకూడఁ బ్రజాపతియె, దానికిఁ గృష్ణపక్షము అన్నము శుక్లపక్షము ప్రాణము, కనుక ఈ ఋషులు శుక్లపక్షమందె యజ్ఞమును జేయుదురు, ఇతరులు కృష్ణపక్షమందుఁ జేయుదురు.

అహో రాత్రో వై ప్రజాపతి స్త స్యాఽహ రేవ ప్రాణోరాత్రిరేవరయిః
ప్రాణం వా ఏతే ప్రస్కందంతి యే దివా రత్యా సంయుజ్యంతే
బ్రహ్మచర్య మేవ తత్ యద్రాత్రౌ రత్యా సంయుజ్యంతే. ౧౫

రేయింబవళ్లుగూడఁ బ్రజాపతియె. ఆప్రజాపతికిఁ బవలె ప్రాణము రాత్రియె యన్నము, ఎవరుపగలు స్త్రీసంగమము చేయుదురో వారు ప్రాణము నశింపఁజేసికొందురు. ఎవరు రాత్రియందు స్త్రీసంగమము చేయుదురో వారిది బ్రహ్మచర్యమె.

తే. గీ. ప్రాణముల కాశ్రయం బిది యమృత మిద్ది
యభయ మిది పరాయణ మిది యందువలన
జననమరణంబు లొందర; రజ్ఞానుల కిది
యందనిది పద్య మిది యేత దర్థకంబు. ౧౨

మధు. ఋతు లయిదుకాళ్లు, నెలలు పంద్రెండ్రుడురూపముగ జనకుఁ
డగుచు దివి నీరిడుచు సూర్యుఁ డనువత్సరేశుఁ డెసఁగు
నందు; రావత్సరబ్రహ్మ యాజ్ఞకు ఋతుల నలరి
సప్తకాల చక్రము లొప్పుజ్ఞానిగా నందు రొకరు. ౧౩

హేమంతశిశిరము లొకటిగా గ్రహించి ఋతువు లయిదుఅనఁ బడెను. సప్తకాలచక్రములు = సూర్యరథమున కేడుగుఱ్ఱముల కాల చక్రములు, సూర్యకిరణములందలి సప్తవర్ణములు గుఱ్ఱములుగాఁ బూర్వులు కల్పించి యుండవచ్చును. కాలచక్రము వేగముగఁ బరుగెత్తునపుడు ఆ యేడు రంగులొక తెల్పురంగుగా గనిపించును. కాలము అన్నిటికి కారణము గాన బ్రహ్మత్వకల్పనము.

తే. గీ. ఇఁక నెలయె ప్రజాపతి యగుఁ గృష్ణపక్ష
మన్న మగు; శుక్లపక్షంబు ప్రాణమగును
కావున యజింత్రు శుక్లపక్షమున ఋషులు;
పరులు యజియింత్రు మఱి కృష్ణపక్షమందు ౧౪

నెలయుఁ గాలరూపమైనదె గానఁ బ్రజాపతిగాఁ జెప్పఁబడినది.

తే. గీ. పవలు రేయుఁ బ్రజాపతి; పవలె ప్రాణ;
మన్న మగును రాత్రె; పగటియందు రతిని
నెసఁగువారు ప్రాణంబు క్షీణింపఁజేతు;
రగును బ్రహ్మచర్యమె రేల రతిని జెంద. ౧౫

రేయింబగళ్లును గాలములోనివే గానఁ బ్రజాపతి యని చెప్పఁ బడెను.

అన్నం వై ప్రజాపతి స్తతో హ వై తద్రేత
స్త స్మా దిమాః ప్రజాః ప్రజాయంత ఇతి॥ ౧౪

అన్నము కూడఁ బ్రజాపతియె. అన్నమువల్లనే యా రేతస్సు గలుగుచున్నది. దానివలననె ఈ ప్రజలు పుట్టుచున్నారు.

తద్యే హ వై తత్ప్రజాపతివ్రతం చరంతి తే మిథున ముత్పాదయంతే
తేషా మేవైష బ్రహ్మలోకో యేషాం తపో బ్రహ్మచర్యం
యేషు సత్యం ప్రతిష్ఠితం॥ ౧౫

కాన ఎవరు "స్త్రీ ఋతుమతియైనపుడుఁగలియుట" యను ప్రజాపతివ్రతమును చేయుదురో వారె కొడుకులను కుమార్తెలను గనుదురు. ఎవరికి తపస్సు బ్రహ్మచర్యము గలదో ఎవరియందు సత్యమున్నదో వారికే పితృలోక రూప మైన బ్రహ్మలోకము గలుగును.

తేషా మసౌ విరజో బ్రహ్మలోకో
న యేషు జిహ్మ మనృతం న మాయా చేతి ౧౬

ఎవరియందుఁ గపటము అసత్యము, మాయయు లేవో వారికిఁ బరిశుద్ధ మైనదేవయానరూప మైనసూర్యలోకము గలుగును.

ఇతి

ప్రథమః ప్రశ్నః

అథ

ద్వితీయః ప్రశ్నః

అథ హైనం భార్గవో వైదర్భిః పప్రచ్ఛ, భగవన్ కత్యేవదేవాః
ప్రజాంవిధారయంతే, కతర ఏతత్ప్రకాశయంతే కఃపునరేషాంవరిష్ఠ ఇతి.

పిదప భృగువంశస్థుఁడగు వైదర్భి యా పిప్పలాదుని నడిగెను. "ఓ భగవానుఁడా! ఎంతమంది దేవత (ఇంద్రియ శక్తులు) లీ శరీరమును దాల్తురు. ఎంత మంది దీనిని వెలిగింతురు. వీరిలో ఎవరు శ్రేష్ఠులు" అని.

కం॥ అన్నము ను బ్రజాపతియే
యన్నంబుపలనరె గాదె యావీర్యంబు
త్పన్న మగు; దానిచే ను
త్పన్నము లయిరి యీసమస్తప్రజలు ధరిత్రిన్. ౧౬

తే. గీ. ఋతుగమన మన్ ప్రజాప్రతివ్రతము పూను
నరులె పుత్త్రికా పుత్త్రులన్ గనుచు నుంద్రు
తపము బ్రహ్మచర్యంబు సత్యంబు నెవరి
కడ నిలుచు వారె బ్రహ్మలోకంబు గాంత్రు. ౧౭

స్త్రీలు ఋతుమతులైనపిదపఁ బదునాఱుదినములె ఋతుకాలము. ఆ కాలమునఁ గలిసినచె సంతానము గలుగును. ఆ ఋతుగమనమె ప్రజాతంతువిచ్ఛేదము కాకుండఁ జేయునది గాన అది ప్రజాపతి వ్రతమనఁబడెను. ఇట బ్రహ్మలోక మనఁగా పితృలోకము.

కం॥ అనృతము, కపటము మాయయు
మనుజులలో నెవనియందు మసలవొ యతఁడే
యనయంబు నిర్మలం బయి
పొనరెడునీబ్రహ్మలోకమున వర్ధిల్లున్. ౧౮

ఇది
మొదటి ప్రశ్నము

ఇంక
రెండవ ప్రశ్నము.

తే. గీ. పిదప భృగుజుండు వైదర్భి పిప్పలాదు
దెసకుఁ జని యడిగె "మహాత్మ! దేవు లెంద
జీతనువుఁ దాల్తు; రెవరు భాసింపఁజేతు
రెవరువీరిలో శ్రేష్ఠులై యెసంగుచుంద్రు. ౧

మొదటి ప్రశ్నలో ప్రాణము భక్షకుఁడని ప్రజాపతియని చెప్పఁ బడెను. ఇందు ఆ భక్షకత్వాదులు ఈ శరీరమందు నిర్ధారణ చేయఁబడుచున్నవి.

తస్మై సహోవాచాఽఽ“కాశోహ వా ఏషదేవో వాయురగ్ని
రాపః పృథివీ వాఙ్మనశ్చక్షుః శ్రోత్రంచ తే ప్రకా
శ్యాభివదంతి వయమేతద్బాణ మవష్టభ్య విధారయామః”

అతనికిఁ బిప్పలాదుఁ డిట్లనెను. “ఆకాశము, గాలి, అగ్ని,
నీరు, నేల, వాక్కు, మనస్సు, కన్ను, చెవి యను దేవులు తమ శక్తి
జూపి యెవరికివారు “మేమే యీ శరీరమును దాల్చుచుంటిమి” అనిరి.

తాన్ వరిష్ఠః ప్రాణ ఉవాచ, మా మోహ మాపద్య థాఽహ
మే వైత త్పంచథాఽఽత్మానం ప్రవిభ జ్యైత ద్బాణ
మవష్టభ్య విధారయా మీతి తేఽ శ్రద్ధధానా బభూవుః ౩

అపుడు వానితో శ్రేష్ఠ మైనప్రాణ మిట్లనెను. ”మీరు మోహము
పొందకుఁడు నేనె నన్ను ఐదువిధములుగ విభజించుకొని యీశరీరమున
పట్టుకొని దాల్చుచున్నాను” అని, అవి యీ మాటలను లెక్కపెట్ట
వయ్యెను.

సోఽభిమానా దూర్ధ్వ ముత్క్రమత ఇవ తస్మి న్నుత్క్రామ
త్యథేతరే సర్వ ఏవోత్క్రామంతే తస్మింశ్చ ప్రతిష్ఠమానే
సర్వే ఏవ ప్రాతిష్ఠంతే, తద్యథా మక్షికా మధుకరరాజాన
ముత్క్రామంతం సర్వా ఏవోత్క్రామంతే తస్మింశ్చ ప్రతిష్ఠ
మానే సర్వా ఏవ ప్రాతిష్ఠంత ఏవం వాఙ్మన శ్చక్షుః
శ్రోత్రంచ తే ప్రీతాః ప్రాణం స్తున్వంతి॥ ౪

ఆప్రాణ మభిమానముచేఁ బైకి లేచిపోవుచున్నదానివలెఁ గాఁగా
అదిలేచుచుండ నన్నియు లేవఁదొడఁగినవి. అది నిలవఁగా అన్నియు
నిలవఁదొడఁగినవి. తేనెటీఁగలు తమరాణి లేచిపోఁగా లేచిపోవుచు
నిలవఁగా నిలుచుచు ఉన్నట్లు వాక్కు మనస్సు కన్ను చెవి యుండెను.
పిదప అవి సంతోషముతో ప్రాణమును ఇట్లు పొగడెను.

ఏషోఽగ్ని స్తప త్యేష సూర్య ఏష పర్జన్యో మఘవా నేష
వాయు రేష పృథివీ రయి ర్దేవః సదస చ్చామృతం చ యత్. ౫

తే॥ గీ॥ అనఁగఁ బిప్పలాదుఁడు చెప్పె "నాకసంబు
వాయు, వగ్ని, నీరును, నేల వాక్కు మనసు
కనులు చెవు లను దేవుల్ స్వకాంతిచూపి
యెవరికిని వారె "నిల్పితి మియ్య"దనిరి. ౨

ద్యోతన స్వభావము గలవి గాన దేవులు అని వ్యుత్పత్తినిబట్టి దేవులనఁగా నింద్రియములు, ఆ యా యింద్రియాధి దేవతలనియుఁ జెప్పనగును.

తే॥ గీ॥ వాటితో నిట్లు శ్రేష్ఠమౌ ప్రాణమనియె
భ్రాంతి వీడుఁడు నను నేనె పంచగతుల
నమరి యీమేను నిల్పుదు నని వచింపఁ
బిదప నా మాట లవిలక్ష్య పెట్టవయ్యె, ౩

ప్రాణము ఒకటియె కన్నులు చెవులు ముక్కులు నాలుక చర్మము అను నింద్రియములకు శక్తి నిచ్చి యా యా పనులను జేయించుచున్నదని భావము.

మధు॥ ప్రాణ మభిమానపడి పైకి నరిగి నట్లేగ నవియు
నెల్లఁ బైకేగు, నదె నిల్చునెడ నిల్చుఁ దేనెటీఁగ
లెట్లు తమ రాణి యెగురంగ నెగురు నిల్వ నిలుచునటె
వాక్కు మనసు కన్నులు చెవుల్ వఱలి ప్రాణమునుబొగడె ౪

అన్ని యింద్రియముల శక్తి ప్రాణశక్తి వలననె గలిగినది గాన అ ప్రాణము లేచిపోవుటకుఁ బ్రయత్నింపఁగా వాక్కు పలుకలేనిదై, మనస్సు సంకల్పింపలేనిదై కన్ను చూడలేనిదై చెవి వినలేనిదై యీ శక్తి ఆ ప్రాణమునుబట్టి కలిగినదని తలఁచి తా మన్నిటికిఁ బ్రాణమె ఆధారమని గుర్తించి తనకు మూలాధారమైన ప్రాణమును వాగాదులు పొగడఁదొడఁగెనని భావము.

గీ॥ "అగ్నియై మండు నిది, సూర్యుఁడయి వెలుంగు
మబ్బయి కురియు, నింద్రుఁడై మనుచు; గాలి

ఈప్రాణ మగ్నియై మండును. సూర్యుఁడై వెలుఁగును. మేఘ కురియును. ఇంద్రుఁడై పాలించును వాయువై వీచును. భూమి నిలుపును. ఇతఁడు దేవుఁడైన చంద్రుఁడు సత్తు అసత్తు అమృతము ఈ ప్రాణమే.

అరా ఇవ రథనాభౌ ప్రాణే సర్వం ప్రతిష్ఠితం
ఋచో యజూంషి సామాని యజ్ఞః క్షత్త్రం బ్రహ్మచ।

బండినాభియందు ఆకులువలె ప్రాణమందు ఋక్కులు యజుస్సులు సామములు యజ్ఞము క్షత్త్రియధర్మము బ్రహ్మధర్మము అన్నిఁ నిలిచి యున్నవి.

ప్రజాపతి శ్చరసి గర్భే త్వమేవ జాయసే, తుభ్యం ప్రాణ
ప్రజా స్త్విమా బలిం హరంతి యః ప్రాణైః ప్రతితిష్ఠసి॥

ఓ ప్రాణమా! నీవీ ప్రజలకుఁ ప్రభువై తల్లిదండ్రుల గ మందుఁ జరించుచున్నావు. నీవే సంతానమవై పుట్టుచున్నావు. రసన మొదలగువానిద్వారా ఈ ప్రజలు రూపము మొదలగు పూజాద్రవ్యము నిచ్చుచున్నారు. నీవు శరీరమున కన్ను మొదలగువానిచే ని యున్నావు.

దేవానా మసి వహ్నితమః పితౄణాం ప్రథమా స్వధా
ఋషీణాం చరితం సత్య మథర్వాంగిరసా మసి॥

నీవు దేవతలకు హవిస్సును దీసికొనుపోవువారిలో శ్రేష్ఠుఁడ పితరుల కిచ్చెడు మొదటి స్వధ(అన్నము)నీవే. అథర్వుఁడు అంగిరసుఁ మొదలగుఋషులయొక్కయు లేక అంగములు గలశరీరమున సారమైన ప్రాణము కన్ను మొదలగు నింద్రియములయొక్కయు స చరిత్రము నీవే యయి యున్నావు.

ఇంద్ర స్త్వం ప్రాణ తేజసా రుద్రోఽసి పరిరక్షితా
త్వ మంతరిక్షే చరసి సూర్య స్త్వం జ్యోతిషాం పతిః

ఓ ప్రాణమా! నీవే యింద్రుఁడవు (=పరమేశ్వరుఁడవు) తేజస్సుచే రుద్రుఁడవు పాలకుఁడవు. నీవు సూర్యుఁడవై యాకాశమున జరింతువు. నీవు నక్షత్రాది జ్యోతిస్సులకు ప్రభుఁడవు.

యయి నిలుపు; భూమియై తాల్చు, నమృత కిం ఖుం
డయి ముదమిడు, మూ ర్త మమూ ర్త యమృత మిదియే. ౫

తే. గీ. బండినాభి నాకులు నిల్పుపగిది ఋక్కు
లాయజుస్సులు సామముల్ యాగములును
క్షత్త్రిధర్మము బ్రహ్మవిజ్ఞాన మనెడు
నివ్వియెల్లఁ బ్రాణము నాశ్రయించి యుండు. ౬

కం॥ ప్రజకుఁ బతివై చరించెద
వు జనని జనకులకు గర్భమున బీజమవౌ
చు జనింతువు, ప్రాణమ! యీ
ప్రజ బలి నీకిడు; నిలుతువు ప్రాణాపతితో. ౭

కం॥ దేవులకు హవి సిడుననలుఁ
డీ వె పితరులకుఁ దొలిస్వధయిడు పతివీవే
నీవె ఋ షులసత్యచరిత,
మీవె యథర్వాంగిరసులఋత మాగతియున్. ౮

ఋష గతౌ = నడకయందు అను ధాతువును బట్టి ఋషు లనఁగా మునులను చక్షురాదు లైనయింద్రియములను 'ప్రాణోవా ఽథర్వా' అను శ్రుతినిబట్టి అథర్వు డనఁగాఁ బ్రాణమును. అంగికి అనగా శరీరమునకు రసములు సారములైన యిందిర్రియములు, ఋషులయొక్క యింద్రియములయొక్క సత్యచరిత్ర ప్రాణ మని భావము.

కం॥ నీ వింద్రుఁడవు ప్రాణమ!
నీవే రుద్రుఁడవు శక్తి; నీవే పతివిన్
నీవె దివిఁ దిరుగు సూర్యుఁడ
వీవే జ్యోతులకు నెల్ల నీశానుఁడవున్. ౯

యదా త్వ మభివర్ష స్యథేమాః ప్రాణ తే ప్రజాః
ఆనందరూపా స్తిష్ఠంతి కామా యాన్నం భవిష్య తీతి. ౧౦

నీవు మేఘుఁడవై వాన కురిసినపుడు ఈ ప్రజలు బ్రతుకుచున్నారు. అపుడువారు ఆనందరూపులై యుందురు. వారి కోరికను బట్టి యన్నము గలుగుచున్నది.

వ్రాత్య స్త్వం ప్రాణైకఋషి రత్తా విశ్వస్య సత్పతిః
వయ మాద్యస్య ధాతారః పితా త్వం మాతరిశ్వనః ౧౧

ఓ ప్రాణమ! సంస్కారము లేకయె శుద్ధుఁడవై యున్నావు. ఏక ఋషి యని పేరుగల యగ్నివి, హవిర్భక్షకుఁడవు, సర్వమునకుఁ బతివి. మేము నీకు హవిస్సు నిచ్చెదము. వాయువా నీవు మాకుఁ దండ్రివి.

యా తే తనూ ర్వాచి ప్రతిష్ఠితా యా శ్రోత్రే యాచ చక్షుషి
యా చ మనసి సంతతా శివాం తాం కురు మోత్క్రమీః ౧౨

ఏ శరీరము నీది వాక్కునందు నిలిచియుండెనో ఏది చెవియందు ఏది కంటియందు ఏది మనస్సునందు వ్యాపించియున్నదో యా శరీరము శుభ మైనదానినిగఁ జేయుము. విడిచిపెట్టిపోవకు.

ప్రాణ స్యేదం వశే సర్వం త్రిదివే యత్ప్రతిష్ఠితం
మాతేవ పుత్రాన్ రక్షస్వ శ్రీశ్చ ప్రజ్ఞాం చ విధేహి న ఇతి. ౧౩

ఇదియంతయుఁ బ్రాణముయొక్క వశమం దున్నది. దివమం దున్నదంతయును బ్రాణవశమందె యున్నది. పుత్త్రులను దల్లివలె మమ్ము నీవు రక్షింపుము. లక్ష్మిని బ్రజ్ఞను మా కిమ్ము.

ఇది

ద్వితీయః ప్రశ్నః

కం॥ జలదుఁడవై యెన్నఁడు జల
ములఁ గురియుదువో యపుడు జనములకుఁ బ్రతుకో
ఇల జనులు చిదానందమ
యు లయ్యెదరు, వారి యిచ్ఛ కోగి నన్న మగుఁ ౧౦

కం॥ ఎవి నిన్ను సంస్కరింపఁగ
ల, వేకఋషి వఖిలలోకరక్షకుఁడవు భో
క్తవు, ప్రాణమః మాకును దం
డ్రివి గద యర్పింతు మివిగో నీకు హవిస్సుల్ ౧౧

కం॥ ఎది వాక్కున నిలచెనో యె
య్యది చెవులఁ గనుఁ మనసున వ్యాపించెనో య
య్యది నీతనువు నిట శుభ
ప్రదముగ నొనరింపు మింక పదలక దీనిన్. ౧౨

కం॥ ఇందును నెందును ద్రిదివము
నం దఖిలము ప్రాణము వశమందె తనర్చున్
నందనులఁ దల్లివలెఁ బ్రో
వందగుదువు; మాకు శ్రీలు ప్రజ్ఞయు నిడుమీ. ౧౩

ఇది

రెండవ ప్రశ్నము

అథ
తృతీయః ప్రశ్నః

అథ హైనం కౌసల్యశ్చాశ్వలాయనః పప్రచ్ఛ; భగవన్ కుత ఏష ప్రాణో
జాయతే, కథ మాయా త్యస్మిన్ శరీర, ఆత్మానం వా ప్రవిభజ్య కథం
ప్రాతిష్ఠతే కేనోత్క్రమతే కథం బాహ్య మభిధత్తే కథ మధ్యాత్మమితి. ౧

పిదప అశ్వలవంశస్థుఁడైన కౌసల్యుఁడు వచ్చి పిప్పలాదుని నడిగెను. "(1) భగవానుఁడా ! దేనినుండి యీ ప్రాణము పుట్టుచున్నది, (2) పుట్టి యే విధముగా ఈ శరీరమునందుఁ బ్రవేశించుచున్నది. (3) ఈ ప్రాణము తన్ను వేఱు వేఱుగా విభజించుకొని యెట్లు నిలిచి యున్నది. (4) ఏ వ్యాపారముచే ఈ శరీరమునుండి వెడలిపోవుచున్నది. (5) ఇట్లు పై నున్నభూతములను (6) లోని యాత్మను ధరించుచున్నది." అని

తస్మై స హోవాచాఽతిప్రశ్నాన్ పృచ్ఛసి
బ్రహ్మిష్ఠోఽసీతి, తస్మాత్తేఽహం బ్రవీమి. ౨

అపుడు కౌసల్యునికిఁ బిప్పలాదుఁడనియె. "నీవు విషమప్రశ్నలడుగుచున్నావు. నీవు మిక్కిలిగ బ్రహ్మమునుదెలిసినవాఁడ వని నీకు నేను జెప్పుచున్నాను.

ఆత్మన ఏష ప్రాణో జాయతే, యథైషా పురుషే ఛాయైతస్మిన్.
ఏత దాతతం మనః కృతే నాఽఽయా త్యస్మిన్ శరీరే. ౩

(1) పరమాత్మ నుండియీ ప్రాణము పుట్టుచున్నది. ఎట్లు లోకమందు కరచరణాదులు గలపురుషునుండి నీడ బయలు దేఱుచున్నదో యట్లే యీ పరమాత్మనుండి ప్రాణము వ్యాపించినది. (2) ఇది మనస్సంకల్పముచే శరీరములోనికి వచ్చుచున్నది.

ఇంక

మూఁడవ ప్రశ్నము.

ండు కౌసల్యుఁ డీఁక వచ్చి యతని కనె "మ
ందు ప్రాణము పుట్టు, నది యెట్లు మేను చొచ్చు
డియై యెటులుండు, నది యెట్లు మేను విడుచు
శ్శరీరము దాల్చు, నెటుల నధ్యాత్మమాను. ౧

పిప్పలాదుఁడు ప్రాణశక్తిని గూర్చి చెప్పెను. పిదపఁ
వైదర్భి తెలిసికొన్న ప్రాణమునుగూర్చి వివరముగా
డి పుట్టుచున్నది మొదలగు ప్రశ్నలడుగుచున్నాఁడు.
సన చెప్పఁబడుచున్నది. వీనికీ ప్రశ్నములో సమా
బడుచున్నవి.

యడుగఁ బిప్పలాదుం
"నీవడుగునవి విషమ మగుప్రశ్నంబుల్
యె మధికబ్రహ్మవిదుఁడ
నేనిదె చెప్పుచుంటి నయ్యవి నీకున్. ౨

రమాత్మనుండి ప్రాణము
లును; మఱిపురుషునందుఁ బ్రతిబింబ మటుల్
రమాత్మను బ్రాణము వి
రిలి తనువుఁ జొచ్చుఁ జిత్తసంకల్పముచే. ౩

యథా సమ్రాడ్ దేవాధికృతాన్ వినియుంక్తే, ఏతాన్ గ్రామా
నేతాన్ గ్రామా నధితిష్ఠ స్వేత్యేవ మేవైష ప్రాణ ఇతరాన్ ప్రాణాన్
పృథక్ పృథ గేవ సంనిధత్తే. ౪

(3) ఈ గ్రామములందు నీవుండుముఅని చక్రవర్తి యుద్యోగస్థుల
కాజ్ఞ యిచ్చినట్లు ఈ ప్రాణము కన్ను మొదలైన ఇతర ప్రాణములను
వానిచోటుల వేఱువేఱుగా నియోగించును.

పాయూపస్థేఽపానం, చక్షుః శ్రోత్రే ముఖనాసికాభ్యాం ప్రాణః స్వయం
ప్రాతిష్ఠతే, మధ్యే తు సమానః ఏష హ్యేతత్ హుత మన్నం సమం నయతి
తస్మా దేతాః సప్తార్చిషో భవంతి, ౫

మలమూత్ర ద్వారములందు ఆపానమై, కన్ను చెవి నోరు
ముక్కుల దగ్గఱ స్వయముగఁ దానే ప్రాణమైయుండును. మధ్య మగునాభి
ప్రదేశము సమాన మనుపేరుతో నుండును, ఇది శరీరమున హోమము
చేయఁబడిన అన్నమును సమానముగనడపును. అందువల్ల మధ్య
మున్న జఠరాగ్నినుండి చెవులు౨ కన్నులు౨ ముక్కులు౨ ముఖము
౧ను ఏడు జ్వాలలు గలుగుచున్నవి.

హృది హ్యేష ఆత్మా, అత్రైత దేకశతం నాడీనాం; తాసాం శతం శత
మేకైకస్యాం, ద్వాసప్తతి ర్ద్వాసప్తతిః ప్రతిశాఖానాడీ సహస్రాణి భవం
త్యాసు వ్యాన శ్చరతి. ౬

హృదయమందు యీ యాత్మ యున్నది. ఈ హృదయమందు
నూటయొకనాడు లున్నవి. వాటిలో ఒకొక్కనాడియందు నూఱునూఱేసి
చిన్ననాడు లున్నవి. ప్రతినాడియందు డెబ్బది రెండువేల చిన్ననాడు
లున్నవి. వీనియందు వ్యానవాయువు సంచరించును.

కం॥ ఈయూళ్లు నీవు చూడుమి
యాయూళ్లను నీవు చూడు మని భూపతి యా
యాయుద్యోగి నడపు న
ట్లే యది నేత్రాదిప్రాణబృందము నడుపున్. ४

ఇది మూఁడవప్రశ్నకు సమాధానము.

మధు॥ మలము మూత్రంబు త్రోయుచోటుల నపాన మన నొప్పి
కన్ను చెవి ముక్కు మోములకడఁ దానె ప్రాణముండు
మధ్యనో సమాన, మిది హుత మన్నంబు సమత నడపు
అందుఁ జెవి ముక్కు కను మోము లనెడి సప్తార్చు లమరు. ౫

ప్రాణవాయు వొకటి స్థానభేదమునుబట్టి అపానాదినామ భేదములను బొందెను. శరీరమధ్య మున్నసమానవాయువె యాహారమును సరిగా నడుపును. అక్కడి జఠరాగ్నినుండి చెవులు౨ ముక్కులు౨ కన్నులు౨ ముఖము౧ అను దీప్తులు వెడలుచున్నవి. జఠరాగ్నివలనఁ బక్వమైన యన్నరసబలముచే వినుట మొదలగుక్రియలు జరుగుచున్నవి గాన చెవులు మొదలగునవి జ్వాలలుగా ఆరోపింపఁబడెను.

మధు॥ హృదయగుహ నుండు జీవాత్మ యిది. యందె నూట యొకటి
నాడు లుండు; నొక్కొక్కనాడి నమరు నూఱేసి, మఱియు
నాడినాడి డెబ్బదిరెండువేలనాడులు చెలంగు
వీని యన్నిటియందును వ్యాన మన్ గాలి తిరుగు, ౬

మొత్తము శరీరమునఁ జిన్నవి పెద్దవి కలిపిన డెబ్బది రెండు కోట్ల డెబ్బది రెండులక్షల పదివేల రెండువందల యొకటి నాడు లున్న వని భావము. వ్యాపించుటచే వ్యానమని పేరుగలిగెను.

అథైక యోర్ధ్వ ఉదానః పుణ్యేన పుణ్యం లోకం నయతి
పాపేన పాప ముభాభ్యా మేవ మనుష్యలోకం.

(4) మఱి సుషుమ్న యనునాడిచేఁ బైకిఁ బోయి కంఠమందలి యుదానవాయువు కేవల పుణ్యకర్మచేఁ బుణ్యలోక మయిన దేవలోకమును గేవల పాపకర్మలచేఁ బాపలోకమగు తిర్యగ్యోన్యాదులను సమప్రధానమైన పాప పుణ్యకర్మలచే మనుష్యలోకమును జీవులను బొందించును.

ఆదిత్యో హ వై బాహ్యః ప్రాణ, ఉదయత్యేష హ్యేనం చాక్షుషం
ప్రాణ మనుగృహ్ణానః, పృథివ్యాం యా దేవతా సైషా పురుష
స్యాపాన మవష్టభ్యాంతరా యదాకాశః స సమానో, వాయుర్వ్యానః

(5) సూర్యుఁడె వెలుపలి ప్రాణము. ఇదే కన్నులయం దున్న ప్రాణమును అనుగ్రహించుచు నుదయించుచుండెను. భూమియందలిదేవత (భూదేవత) పురుషునియపాన వ్యాపారమును వశపఱచుకొని యనుగ్రహము చూపుచున్నది. భూమ్యాకాశములమధ్య నున్న యాకాశమునందున్న వాయువు సమానము ననుగ్రహించుచున్నది. బాహ్యవాయువు వ్యానవాయువు ననుగ్రహించుచున్నది.

తేజో హ వా ఉదాన స్తస్మా దుపశాంత తేజాః
పునర్భవ మింద్రియై ర్మనసి సంపద్యమానైః.

బాహ్యతేజస్సె యుదానవాయువు ననుగ్రహించును. జీవనమును నిల్పు కర్మలు ముగియఁగా ఆ వాయువుయొక్క యనుగ్రహము పోఁగా జీవుఁడు శాంతించిన తేజస్సు గలవాఁడై అనఁగాఁ జనిపోయి మనస్సునందు లీనమై పోయినయింద్రియములతోఁ గూడ మఱియొక శరీరమును బొందును.

తే। గీ। మఱి సుషుమ్నాఖ్యానాడితో శిరసుపైకిఁ
గని యుదానవాయువు పుణ్యకర్మచేతఁ
బుణ్యలోకమున్ మఱిపాపములను బాప
లోక, ముభయకర్మల మర్త్యలోక మొసఁగు ౭

కంఠమం దున్నవాయువు ఉదాన మనఁబడును. శరీరమునుండి విధ మిందు చెప్పఁబడినది. ఇది 4వ ప్రశ్నకు సమాధానము.

తే। గీ। అర్కుఁడే బాహ్య మగుప్రాణ, మతఁడు కనుల
నెసఁగు ప్రాణశక్తి ననుగ్రహించి వెలుఁగు
ప్రజ యపానమున్ భూదేవి పట్టినిలుపు
పయిని గాలి వ్యానసమానవాయు లూను. ౮

ఇదె ౫వ ప్రశ్నకు జవాబు. భూదేవి ప్రజల యపానవాయువును ముఁజేసి నిలుపుచున్నది. లేనిచో శరీరము బరువుగా నుండుటచేఁ పోయి యుండెడిది. అపకాశమందు ఎగిరిడిదేయని భావము. దీనినే మ్యాకర్షణశక్తి యని నవీనవిజ్ఞానులు.

